29-10Pg1exHMNWJQE:Layout 1 1/1/02 6:29 AM Page 1



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

29-10-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 269, పేజీలు : 10+6 వెల : 8.00

యుపిలో 50 దాటిన పోలీసులకు రిటైర్‌మెంట్

ఒకే కుటుంబంలోని ఏడుగురు ఆత్మహత్య

5లో

## షెడ్యూలు మేరకే అసెంబ్లీ ఎన్నికలు



ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా

### మార్చిలో నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం: ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు. ప్రాథమిక అంచనాలను అనుసరించి మార్చిలో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందన్నారు. ఎపి ఎన్నికల సంఘం ఇప్పటికే ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. ఇందుకు సంబంధించి తాజాగా మరి కొన్ని వివరాలు ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్న ఓటర్ల ముసాయిదా జాబితాను పరిశీలించాలన్నారు. ఓటర్ల జాబితా సవరణల విషయంలో ఎవరైనా అక్రమాలకు ప్రయత్నించినట్లు తమ దృష్టికి వస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. పర్చూరు నియోజకవర్గం పరిధిలో ఓటర్ల జాబితా తయారీలో పోలీసు సిబ్బంది జోక్యం చేసుకున్నట్లు ఆరోపణలు రావడంతో తగిన చర్యలకు ఆదేశించామన్నారు. ఎన్నికల సంఘానికి ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు అందినా స్పందిస్తామన్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాను అనుసరించి రాష్ట్రంలో మొత్తం 4,02,21,450 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో మహిళా ఓటర్లు 2,03,85,851

≫2

# పేద విద్యార్థికి ధనిక విద్య

## గత నాలుగేళ్లలో విద్యా రంగాన్ని పరుగులు పెట్టించాం

## డిజిటల్ విద్యావిధానంలో తెలుగుకు ప్రాధాన్యం

### అంతర్జాలం, యుట్యూబ్‌సహా అన్ని ఆధునిక విధానాల్లో బోధన: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యారంగంలో ప్రభుత్వం తీసుకుని వస్తున్న ప్రతి మార్పు పేద విద్యార్థులకు అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందని సిఎం జగన్ స్పష్టం చేసారు. పెట్టుబడిదారి యాజమాన్య పాఠశాలల్లోలేని సదుపాయాలు మన ప్రభుత్వ బడుల్లో ఉంటాయన్నారు. నాలుగు విద్యా సంవత్సరాల నుంచి ప్రభుత్వం తీసుకుని వచ్చిన వరుస మార్పులు ఒక సామాన్య విద్యార్థి ఓ ధనిక విద్యార్థితో దీటుగా నిలిచి ఏ విషయాన్నయిన వివరించే దిశకు తీసుకుని వచ్చాయన్నారు. పేద విద్యార్థులు చక్కటి ఉచ్చరణతో ఆంగ్లంతో పాటు తెలుగులో మాట్లాడటాన్ని స్వయంగా చూస్తున్నప్పుడు ఎంతో సంతృప్తికరంగా ఉందన్నారు.

ప్రభుత్వం సిఎం జగన్ సారధ్యంలో విద్యావ్యవస్థలో తీసుకుని వస్తున్న సంస్కరణల ప్రభావం పేద విద్యార్థులను ప్రభావితం చేసే దిశలో ముందుకు సాగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో కచ్చితంగా పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఆంగ్లమాధ్యమాన్ని అమలు చేస్తున్నది ప్రభుత్వం. సమాంతరంగా తెలుగుకు ప్రాధాన్యతను ఇస్తూ బైలింగువల్ పాఠ్యంశాలు అందుబాటులో ఉంచి. ఒక పాఠం ఒక పేజీలో ఆంగ్లంలో ఉంటే, అదే పాఠం మరో పేజీలో తెలుగులో ఉండే విధంగా చర్యలు తీసుకుంది. దీని వలన విద్యార్థులకు పాఠ్యంశాల అధ్యయనం సులభతరంగా ఉంటుందని సిఎం జగన్ స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం విద్యాసంస్కరణలో భాగంగా ప్రాథమిక విద్యాస్థాయి, ఆపై స్థాయి నుంచి ప్రభుత్వ పాఠశాలలను డిజిటలైజేషన్ చేస్తోంది. ఈ విధానంలో తెలుగులోను సులభగ్రాహ్యమైన బోధన పద్ధతులు అనుసరిస్తారు. విద్యార్థులకు బోధించే భాషా పాఠాలు డిజిటల్ రూపం సంతరించుకున్నాయి. 3వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు అనువుగా ఈ-పాఠాలను ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎస్సీఈఆర్టీ) రూపొందించింది. ఇప్పటికే సబ్జెక్టు పాఠ్యాంశాలను ఈకంటెంట్‌లో బోధిస్తుండగా ఇప్పుడు తెలుగు, ఇంగ్లీష్, హిందీ డిజిటల్ పాఠ్యాంశాలను సైతం సిద్ధం చేసింది. ఆయా సబ్జెక్టుల్లో నిపుణులైన ప్రభుత్వ

≫2

# తప్పు లేకుండా 50 రోజులు శిక్షా?

చంద్రబాబుపై జగన్ వ్యక్తిగత కక్ష సాధింపు

అవినీతికి పాల్పడ్డారని ఒక్క రుజువైనా చూపారా?

కంటి డాక్టర్‌పై ఒత్తిడితెచ్చి రిపోర్టు మార్పించారు..

బాబాయిని చంపిన వారు బయట తిరుగుతుంటే, ఏ తప్పు చేయని చంద్రబాబును జైల్లో పెట్టారు..

ములాఖత్ అనంతరం మీడియాతో లోకేష్



శనివారం రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతున్న నారా లోకేష్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 28, ప్రభాతవార్త:** చంద్రబాబు నాయుడును జైలులో బంధించి 50రోజులైంది. ఏతప్పు చేయక పోయినా వ్యవస్థలను మేనేజ్ చేసి ఆయనను ప్రజల మధ్యకు రాకుండా చేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజమండ్రి సెంట్రల్ జైలులో చంద్రబాబు నాయుడుతో ములాఖత్ అనంతరం యువనేత లోకేష్ విలేకరులతో మాట్లాడారు. గతంలో రాజకీయ కక్ష సాధింపు చూశాం, ఇప్పుడు వ్యక్తిగత కక్షసాధింపులు ఇప్పుడు చూస్తున్నాం. వ్యక్తిగత కక్షతో జగన్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు చంద్రబాబును చంపేస్తామని చెప్పడం ఎపి ప్రజలు చూస్తున్నారు. అనంతపురంలో ఎంపి స్టేట్మెంట్ చూశాం, జైలులోనే చనిపోతారని చెబుతున్నారు. కేసుకు ఎలాంటి సంబంధం లేని మా తల్లిని జైలుకు పంపుతామని మహిళా మంత్రి స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారి స్టేట్‌మెంట్లను చూశాక చంద్రబాబు భద్రతపై మాకు సందేహాలు ఉన్నాయని లోకేష్ అన్నారు.

గత 50 రోజులుగా ఒక్క ఆధారమైన ప్రభుత్వం బయట పెట్టిందా ఇదంతా వ్యవస్థల మేనేజ్‌మెంట్‌గాక మరే మిటి ప్రభుత్వం చంద్రబాబును జైలులో ఉంచడా నికి పదేసి కోట్లు లాయర్లకు ఖర్చు పెడుతోంది. ముకుల్ రోహత్గీతో వారం వారం వాయిదాలు అడుగుతూ బెయిల్ రాకుండా జాప్యం చేస్తున్నారు. ప్రభుత్వంలో పిపిలు, ఎజిలుగా పనిచేసిన వారు జగన్ కేసులు వింటున్నారు, మాకు సందేహాలు ఉన్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో గరిష్టంగా ఒకవ్యక్తి 38రోజులు రిమాండ్‌లో ఉన్నారు. ఏ ఆధారం లేకుండా చంద్రబాబు నాయుడును 50 రోజులుగా రిమాండ్‌లో ఉంచడం వ్యవస్థల మేనేజ్‌మెంట్ కాదా

≫2



## బిసిల కులగణనతోనే అసలైన సాధికారత

### పిసిసి చీఫ్ గిడుగు రుద్రరాజు

**విజయవాడ, అక్టోబరు 28, ప్రభాతవార్త :** కులగణనతో అన్ని వర్గాలకు లబ్ది చేకూరుతుందని పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల వారికి కులగణనతోనే సాధికారత లభిస్తుందని, ఓబిసిలకు లభించే ప్రయోజనాలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ మద్దతునిస్తూ ఆదివారం 29న గుంటూరులో ఓబిసిలతో భారీ సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఆలిండియా కాంగ్రెస్ కమిటీ, ఓబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్, మాజీ మంత్రి కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్‌తో పాటు సిడబ్ల్యుసి సభ్యులు, మాజీమంత్రి డా.ఎన్.రఘు

≫2

## గరీబీ హఠావో ప్రభుత్వ లక్ష్యం

### ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకు సముచిత స్థానం: బస్సుయాత్ర సభలో మంత్రి జోగి రమేష్





సామాజిక సాధికారకత బస్సు యాత్ర సభలో మాట్లాడుతున్న గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్

**బాపట్ల,అక్టోబరు 28,ప్రభాతవార్త :** రాష్ట్రంలో సమాజిక న్యాయమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ పాలన సాగిస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో శనివారం ఏర్పాటు చేసిన సామాజిక సాధికారత బస్సుయాత్రసభలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గంలో సంగుపాలెం కోడూరు నుంచి బాపట్ల సెంటర్‌వరకు సుమారు 20 కిలో మీటర్ల మేర సామాజిక సాధికారత బస్సు యాత్ర విజయవంతంగా నడిచిందన్నారు. అభిమానంతో వచ్చిన ప్రజలందరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 75 సంవత్సరాల స్వాతంత్ర భారతదేశ చరిత్రలో ఏముఖ్యమంత్రి చేయని అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించిన ఘనత వైఎస్‌జగన్‌కే దక్కుతుందన్నారు. జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుదేశానికే అదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కాని రాష్ట్రంలో కొంతమందికి కడుపు మంటగా ఉందన్నారు. దేశ చరిత్రలో నాలుగున్నర సంవత్సర కాలంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు సామాజిక సాధికారత కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్

≫2

# రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ అపహాస్యం

### రిజిస్ట్రార్లు చేసే పనిని గ్రామ కార్యదర్శులకు అప్పగించటం సబబేనా?

### గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లకు చట్టబద్ధత ఉంటుందా?

### మీడియా సమావేశంలో టిడిపి ఎమ్మెల్సీ అశోక్‌బాబు ధ్వజం



**అమరావతి, అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యవస్థల్లో జగన్‌రెడ్డి జోక్యం పరాకాష్టకు చేరిందని, మైనింగ్, రిజిస్ట్రేషన్, ఎక్సైజ్‌శాఖల వంటి ఆదాయార్జన శాఖలను కూడా వైఎస్సార్సీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని, 1.4.2022 నుంచి రిజిస్ట్రేషన్‌శాఖలో ఎందుకూ పనికిరాని మార్పులు చేసిన ప్రభుత్వం, క్రమక్రమంగా ఆశాఖను చివరకు పేరుగొప్ప ఊరు దిబ్బ అన్నతీరుగా మార్చిందని టిడిపి ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు అన్నారు. శనివారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్‌రెడ్డి ఎప్పుడైతే ప్రజారాజధాని అమరావతిపై తన రాజకీయ కుట్రల పడగ విప్పారో అప్పటి నుంచే రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చే ఆదాయానికి గండిపడిందన్నారు.

**పారదర్శకంగా, పకడ్బందీగా జరగాల్సిన రిజిస్ట్రేషన్లను ప్రభుత్వం అపహాస్యం చేసింది:**

వైఎస్సార్ ప్రభుత్వం 1.4.2022 నుంచి దేశంలో వ్యవహారాలను గ్రామ సచివాలయాలకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలోని 4,200 పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసే అధికారం కట్టబెట్టిందని, గతంలో రిజిస్ట్రార్ కార్యాలయాల్లో జరిగే రిజిస్ట్రేషన్లు అన్నీ ఎంతో పారదర్శకంగా పకడ్బందీగా జరిగేవని అన్నారు. కానీ జగన్ సర్కార్ తీసుకొచ్చిన కొత్త విదానంతో రిజిస్ట్రేషన్ల వ్యవహారమంతా చిల్లర వ్యాపారంగా మారిపోయిందన్నారు. రిజిస్ట్రేషన్ల తంతుని సచివాలయ వ్యవస్థకు అప్పగించిన ప్రభుత్వం అసలు గ్రామ పంచాయతీ కార్యలయంలో ఉండే సిబ్బంది, అక్కడ పరికరాలు, ఇతర పరిజ్ఞానం ఎంతవరకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సమర్థవంతగా నిర్వహిస్తుందని ఆలోచించిందా అని ప్రశ్నించారు. రిజిస్ట్రేషన్ అనంతరం డాక్యుమెంట్లుకూడా తమవద్దే ఉంచుకుంటామని, క్రయ, విక్రయదారులకు కేవలం జిరాక్స్ పత్రాలు మాత్రమే ఇస్తామని అధికారులు చెబుతున్నారని అన్నారు. ఒరిజినల్ డాక్యుమెంట్లు తమకు ఇవ్వకుండా, తూతూ మంత్రంగా జరిగే రిజిస్ట్రేషన్లకు ఎంతవరకు చట్టబద్ధత

≫2

# రాష్ట్ర ఆర్థికం ఆందోళనకరం

### 'కాగ్' 2021-22 నివేదిక ప్రకారం మూడేళ్లలోనే రూ.3.25 లక్షల కోట్లు అప్పు చేసిన వైఎస్సార్సీ ప్రభుత్వం!

### అప్పు, స్థూల ఉత్పత్తి నిష్పత్తి 40 నుంచి 45 శాతం వరకు ఉందని ఆశ్చర్యపోయా!

### ఆర్థికశాఖ మంత్రి 'బుగ్గన'కు 'యనమల' లేఖ



యనమల రామకృష్ణుడు



బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**అమరావతి, అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని రాష్ట్ర ప్రజలందరూ నమ్ముతున్నారని ఎపి లెజిస్లేటివ్ కౌన్సిల్ ప్రధాన ప్రతిపక్షనేత, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు రాష్ట్ర అర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి లేఖ రాశారు.. కాగ్ సంస్థ 2021-22 ఆడిట్ నివేదికలో ఇచ్చిన గణాంకాలను చూసిన తర్వాత గత ఆగస్టు 23, 2023న తాను ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రావత్‌కు ఒక లేఖరాసి కొంత సమాచారాన్ని కోరానని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లెజిస్టేటివ్ కౌన్సిల్ ప్రధాన ప్రతిపక్షనేతగా ఉన్న తనకు ఆర్థిక శాఖ కార్యదర్శి నుంచి ఏ విధమైన సమాచారం రాకపోవటం శోచనీయమని మీ దృష్టికి తెస్తున్నానని యనమల లేఖలోపేర్కొన్నారు.

కాగ్ 2021-22 నివేదిక ప్రకారం మీరు ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత మూడేళ్లలోనే రూ.3.25 లక్షల కోట్లు అప్పుచేశారని మరియు అప్పు, స్థూల ఉత్పత్తి నిష్పత్తి 40 నుంచి 45 శాతం వరకు ఉందని చూసి ఆశ్చర్యపోయానని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల పాలనలో టిడిపి ప్రభుత్వం రూ.1.39 లక్షల కోట్లు అప్పు చేస్తే ప్రతిపక్షంలో ఉన్న మీరు రాష్ట్ర పరిస్థితి గురించి అసెంబ్లీ సాక్షిగా ఆందోళన చెందారో నాకు ఇప్పటికి గుర్తుందని పేర్కొన్నారు.. అటువంటిది మూడు సంవత్సరాల్లో రెండున్నరరెట్లు అప్పు చేయటమే కాకుండా ఎంత అప్పు చేశారనేది కాగ్ కూడా తన నివేదికలో మార్చుకునే పరిస్థితి వచ్చిందంటే గణాంకాలను తప్పుగా చూపిస్తున్నారని అర్థమవుతోందన్నారు. 2021 - 22 ఆడిట్ తర్వాత

≫2

## ఇజ్రాయెల్ దాడిలో హమాస్ వైమానిక దళాధిపతి హతం

5లో

## కనువిందు చేసిన చంద్ర గ్రహణం

### దేవాలయాల మూసివేత

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఈ ఏడాది చివరి చంద్ర గ్రహణం శనివారం అర్ధరాత్రి కనువిందు చేసింది. భారత్ సహా ఆసియా దేశాల్లో పాక్షికంగా కనిపించిన ఈ చంద్ర గ్రహణం అర్ధరాత్రి 1.05 గంటలకు మొదలుకాగా ఔత్సాహికులు నల్ల కళ్లద్దాలతో వీక్షించారు. కాగా పాక్షిక చంద్ర గ్రహణం నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా దేవాలయాలన్నీ శనివారం మధ్యాహ్నం నుంచే మూతపడ్డాయి. ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు తిరుపతి, శ్రీశైలం, యాదగిరి గుట్ట సహా అన్ని ముఖ్య దేవాలయాలు ఆగమన శా స్త్రం ప్రకారం శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పూజలునిర్వహించి తలుపులు మూసివేయగా తిరిగి ఆదివారం ఉదయం సంప్రోక్షణ తరువాత తెరు చుకోనున్నాయి.

కాగా ఈ చంద్ర గ్రహణం పశ్చిమ పసిఫిక్ మహా సముద్రం, అట్లాంటిక్ సముద్రం, ఆస్ట్రేలియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా, ఆసియా దేశాల సహా భా రత్‌లోని తూర్పు, ఉత్తరాది రాష్ట్రాలలో సంపూర్ణంగా కనిపించగా భారత్‌లోని దక్షిణాది రాష్ట్రాలు, శ్రీలంకసహా మరికొన్ని దేశాల్లో పాక్షికంగా కనిపించింది. కాగా ఈ చంద్ర గ్రహణం కుమార పౌర్ణమి రోజున ఏర్పడుతున్నందున ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పూరి ఆలయంతోపాటు రాహువు, కేతువులు పూజలందుకునే చిత్తూరులోని శ్రీకాళహస్తి భక్తుల సందర్శనార్థం తెరిచి వుంచారు. ఈ రెండుచోట్ల శనివారం రాత్రి నుంచి ప్రత్యేక పూజలు మొలయ్యాయి. భారత్‌లో కనువిందు చేసిన చంద్ర గ్రహణం ఔత్సాహికులతో పాటు శాస్త్రవేత్తలను అలరించింది. ఆకాశంలో శనివారం రాత్రి మరో ఖగోళ అద్భుతం ఆవిష్కృతమయ్యింది. ఈ ఏడాది చివరి చంద్ర గ్రహణం ఔత్సాహికులతో పాటు శాస్త్రవేత్తలను గంటన్నర పాటు కనువిందు చేసింది.



మధ్యప్రదేశ్‌లోని ధూల్‌కోట్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గిరిజనులతో కలిసి డాన్స్ చేస్తున్న ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

# ప్రక్రియ అపహాస్యం

>> ఉంటుందనే సందేహం ప్రజల్లో ఉందని అన్నారు. సచివాలయాల్లో జరిగే రిజిస్ట్రేషన్లకు సంబంధించిన డాక్యుమెంట్లును బ్యాంకులు పరిగణలోకి తీసుకోవటం లేదన్నారు. గ్రామ సచివాలయాల్లో జరిగే రిజిస్ట్రేషన్లకు ఎంత వరకు చట్టబద్ధత ఉంటుందో ప్రజలకు తెలియజేయాలన్నారు. కొత్త రిజిస్ట్రేషన్ విధానం పాలకులకే మేలు చేస్తుందని, ప్రజల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్‌ను తనఖాపెట్టి ప్రభుత్వమే రుణాలు పొందుతుందనే ప్రచారం ఎక్కువైందన్నారు.. ఇలా జరిగే ప్రచారాన్ని ప్రజలు కూడ నమ్ముతున్నారని అన్నారు. ఎందుకంటే జగన్ సరాకర్ ఇప్పటికే ప్రభుత్వ భూములు, కార్యాలయాలు, ప్రభుత్వ ఆధీనంలోని సంస్థల ఆస్థుల్ని తాకట్టుపెట్టి ఇష్టానుసారంగా అప్పులుచేసేసిందని అన్నారు.

**రిజిస్ట్రార్లు చేసే పనిని గ్రామ కార్యదర్శులకు అప్పగించిన ప్రభుత్వం:**

రాష్ట్రంలోని 294 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉంటే, ఏడాదికి 20లక్షల వరకు రిజిస్ట్రేషన్లు జరిగటమే గొప్ప అయ్యిందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో 22 లక్షల నుంచి 24 లక్షల రిజిస్ట్రేషన్లు జరిగాయని తెలిపారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు తోడు ప్రభుత్వం గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలుపెట్టటంతో, మొత్తంగా 4,500 రిజిస్ట్రార్ కార్యాలయాలు తయారయ్యాయని అన్నారు. వీటన్నింటిలో ఎన్ని రిజిస్ట్రేషన్లు జరగుతున్నాయంటే ప్రభుత్వం వద్ద సమాధానం లేదన్నారు.. తమ ఆస్తులు, భూములు అత్యవసరంగా అమ్ముకోదల్చిన పరిస్థితి వచ్చినపుడు, గ్రామ సచివాలయాల్లో చేసే చట్టబద్ధం కాని రిజిస్ట్రేషన్ల వల్ల అమ్ముకునే వారికి ఎంతవరకు ఉపయోగం అని ప్రశ్నించారు.

# పేద విద్యార్థికి ధనిక విద్య

>> ఉపాధ్యాయులను ఎంపిక చేసి, వారి ద్వారా 3 నుంచి 10వ తరగతి వరకు ఆయా భాషల పాఠ్యాంశాలను తయారు చేసింది. పదో తరగతి మినహా మిగిలిన తరగతుల కంటెంట్‌ను ప్రభుత్వ పాఠశాలలకు అందించేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ ఏడాది నుంచి ఉన్నత పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్ల (ఐఎఫ్‌పి) ద్వారా డిజిటల్ బోధనను అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం.. సబ్జెక్టు పాఠాలను డిజిటల్ రూపంలోకి మార్చి విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అందించింది. ఇప్పటివరకు ఒకటి నుంచి 9వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం పాఠాలను ఎస్సీఈఆర్టీ రూపొందించింది. వచ్చే ఏడాది పదో తరగతి ఇంగ్లీష్ మీడియం పూర్తిస్థాయిలో అమల్లోకి రానున్న నేపథ్యంలో ఆ తరగతి పాఠాలను సైతం డిజిటల్ రూపంలో సిద్ధం చేశారు.విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి కలిగించేందుకు డిజిటల్ పాఠాలను డైరెక్ట్ టు హోమ్ (డిటిహెచ్) విధానంలో 'ఈ-విద్య' చానళ్ల ద్వారా టీవీల్లో కూడా ప్రసారం చేస్తోంది. ఒకటి నుండి ఐదు తరగతులకు ఒక చానెల్ ద్వారాను, ఆరు నుంచి 9వ తరగతి వరకు మరో చానెల్ ద్వారాను పాఠ్యాంశాలను టెలీకాస్ట్ చేస్తున్నారు. అలాగే యూట్యూబ్‌లోని ఈ-పాఠశాల చానల్ ద్వారా ఎప్పుడు కావాలన్నా పాఠాలు వినేందుకు అవకాశం కల్పిస్తూ అన్ని పాఠాలను అప్‌లోడ్ చేశారు. ఆన్‌లైన్‌లో కూడా విద్యార్థులు పాఠాలు చదువుకునేందుకు ఉపాధ్యాయులు చెప్పినవి వినేందుకు అనువుగా ఈ-పాఠశాల మొబైల్ యాప్‌ను సైతం అందుబాటులోకి తెచ్చారు. ఐఎఫ్‌పి, ట్యాబ్, డిటిహెచ్, యూట్యూబ్, మొబైల్ యాప్.. అన్ని మాధ్యమాల్లోను ఒకే తరహా కంటెంట్, బోధన ఉండేలా వీడియోలను ఉంచారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన సబ్జెక్టులోని పాఠాల కంటెంట్‌ను ఇప్పటికే బైజూజ్ రూపొందించి విద్యాశాఖకు అందించింది. వీటిని విద్యార్థులకు ఐఎఫ్‌పిల్లో బోధించడంతో పాటు ట్యాబ్స్‌లోను అప్‌లోడ్ చేశారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు లాంగ్వేజెస్ కొన్ని సబ్జెక్టుల వీడియో పాఠాలను ఎస్సీఈఆర్టీ రూపొందించింది. ఇందులో ప్రధానంగా మూడో తరగతి విద్యార్థులకు తెలుగు ఇంగ్లీష్ మాథ్స్ - ఈవిఎస్, నాలుగు అయిదు తరగతులకు తెలుగు, ఇంగ్లీష్ ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు తెలుగు ఇంగ్లీష్ హిందీ సబ్జెక్టుల్లో వీడియో పాఠాల కంటెంట్‌నుపాఠశాల విద్యాశాఖ అందుబాటులోకి తీసుకుని వచ్చింది.ఆయా సందర్భాల్లో నాడు, నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్ళలో అదే సమయానికి ట్యాబులు పంపిణీతో పాటు,ఐఎఫ్‌బీ ప్యానెల్స్ ఏర్పాటు కావాలని సిఎం జగన్ ఆదేశించారు. నాడు,నేడు కింద నిర్దేశించిన ప్రతి పని ఈ డిసెంబరు మాసాంతానికి పూర్తి చేయాలన్న సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా విద్యాశాఖ చర్యలు చేపట్టింది.

పలు పర్యాయాలు సిఎం జగన్ విద్యార్థులపై అంతర్జాతీయ స్థాయిలో దృష్టి ఉందన్నారు. అందుకు తగిన రీతిలో రాష్ట్రంలో విద్యాబోధన అమలు చేయాల్సివుంద న్నారు. మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇటీవల అమెరికాలో వ్యక్త పరిచిన ప్రతిభ ప్రపంచాన్ని ఆశ్చర్యచికితులను చేసింది.మనం ఈ సందర్భంలో పాఠశాలల స్థాయి నుంచే ప్రపంచస్థాయిలో విద్యను అందిస్తున్నామన్న విషయం గుర్తు పెట్టుకోవాలన్నారు. అంతర్జాతీయ పరీక్షా విధానం లోనే అనువ్యాంగా మార్పులు ఉంటాయన్నారు. అంతర్జాతీయ స్థాయి పరీక్షా విధానాలను మనం మన విద్యావ్యవస్థలో తీసుకుని రావాలన్నారు. ఇస్పుడు ప్రపంచ విద్యారంగంలో పోటీని సృష్టించే దిశలో మన విద్యావిధానంలో మార్పు రావాల న్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కారణంగా ఈ విద్యాసంవత్సరం సుమారు 6వేల ప్రభుత్వ పాఠశాలలు డిజిటలైజేషన్ పరిధిలోకి రానున్నాయి.



శనివారం చంద్రగ్రహణం సందర్భంగా వారణాసిలో అర్చకులు 'గంగాహారతి' ఇస్తున్న దృశ్యం

# గరీబీ హఠావో ప్రభుత్వ లక్ష్యం

>> అని అన్నారు. కేబినెట్‌లో 25 మంది మంత్రులు ఉండగా వారిలో 15 మంది బిసిలకే స్థానం కల్పించారన్నారు. అటువంటి వ్యక్తి మరలా 20 సంవత్సరాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటే రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు .అదే విధంగా బాపట్లను అభివృద్ధి చేసిన కోన రఘుపతిని వచ్చేఎన్నికల్లో అత్యదిక మెజార్టితో గెలిపించాలన్నారు.2024 ఎన్నికల్లో వైఎస్సార్సీ 175 స్థానాల్లో విజయం సాధిస్తుందన్నారు.రాజ్యసభ సభ్యులు,జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షులు మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎస్సీ,ఎస్టీ బిసిలకు రాజకీయంగా,ఆర్థికంగా, సామాజిక పరంగా సమన్యాయం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో సామాజిక సాధికారత యాత్రను ప్రారంభించారన్నారు. గరీభీహఠావో అనే నినాధం పేరుతో జగన్ పాలనసాగిస్తున్నారన్నారు. పేద వారి జీవితాల్లో వెలుగులు నింపాలని అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారన్నారు. లబ్ధి పొందిన ప్రతిలబ్ధిదారుడు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎంపి నందిగామ సురేష్ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీలకే కాకుండా అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించి అనేక సంక్షేమ పదకాలను పేదవారికి అందిస్తున్ననాయకుడు జగన్ అని అన్నారు. అమలు అవుతున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలంటే రానున్న ఎన్నికల్లో జగన్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు.

# అసలైన సాధికారత

>> వీరా రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై బిసి సాధికారత, కులగణన తరువాత వారికి లబించే మరింత మెరుగైన సంక్షేమ అంశాలు వివరిస్తారన్నారు. నవంబర్ 9, 10, 11 తేదీల్లో శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నాలలో ఓబిసి సమావేశాలను నిర్వహిస్తామని, ఉత్తరాంధ్ర జిల్లాలో బిసి జనాభా ఎక్కువగా ఉన్న నేపధ్యంలో ఈ సమావేశాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ నెల 30న విజయవాడ ఆంధ్రరత్నభవన్‌లో నూతన కార్యవర్గం భేటీ అవుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి ఏఐసిసి ఏపి అధ్యక్షులు క్రిష్టోఫర్ తిలక్, మయప్పన్‌లు హాజరవుతారని, ప్రజల తరపున పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి మీడియా కూడా సహకరించాలని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు విజ్ఞప్తి చేశారు.

# ఆందోళనకరం

>> సంవత్సరన్నర కాలంలో సుమారు రూ.1.25లక్షల కోట్లు అప్పుచేశారని, అంటే నాలుగున్నర సంవత్సరాల్లో 4.5 లక్షల కోట్లు అప్పుతో ఈ ప్రభుత్వం నడుస్తోందన్నారు.. ఇంతేకాకుండా 97 పబ్లిక్ సెక్టార్ సంస్థలకుగాను కేవలం కేవలం 30 సంస్థలు మాత్రమే ఆడిట్‌కు లెక్కలు సమర్పించాయని కాగ్ ఆక్షేపించిందన్నారు. లక్ష కోట్ల రూపాయల అప్పును ప్రతి ఏటా చేస్తూ వచ్చే సంవత్సరం నుంచి (2024-25) సంవత్సరానికి రూ.50వేల కోట్లకు మించిన చెల్లింపుల భారాన్ని ప్రజల మీద పెట్టారని కాగ్ చెబుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వివరాలను తెలియజేయాలని కనీసం కాగ్ లెక్కలను నిర్ధారించాలని తాను ఆర్థికశాఖ కార్యదర్శికి కోరానని తెలిపారు.

ఆయన నిర్లిప్తత నా అనుమానాలను మరింత బలపరుస్తోందన్నారు.

1. 30.9.2023 నాటికి రాష్ట్ర అప్పుల వాస్తవ పరిస్థితిని ప్రజల ముందు ఉంచాలి.
2. ఉద్యోగస్తులకు, కాంట్రాక్టర్లకు, విద్యుత్ సంస్థలకు మరియు మిగిలినవారికి పెండింగ్ ఉన్న బకాయిలను ప్రజల ముందు ఉంచండి.
3. ఎస్సీ,ఎస్టీ, బిసి సబ్‌ప్లాన్స్‌లో కేటాయించి మొత్తాన్ని ఆ వర్గాలకు మాత్రమే సంబంధించి పథకాల్లో ఎంత ఖర్చుచేశారో ఈ నాలుగుసంవత్సరాల గణాంకాలను ప్రజలు ముందు ఉంచండి.

మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్థిక పరిస్థితులపై శ్వేతపత్రాన్ని ప్రచురించి గత ప్రభుత్వం కంటే ఎంతో మిన్నగా పరిపాలన కొనసాగిస్తున్నామని మీరు చెప్పిన మాటలు నాకు ఇంకా గుర్తున్నాయని పేర్కొన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:28/10/23

DAY - SINGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 573546
2nd Prize Rs.7000/- 31513
3rd Prize Rs.3500/-
04452 22289 56426 59757 61518
69376 72587 74998 75043 83576
4th Prize Rs.200/-
1703 2357 2390 3744 4505 5173 6450
7706 9364 9714
5th Prize Rs.100/-
0117 3843 4209 4859 5386 5832 6326
7304 8566 9476
6th Prize Rs.50/-
0188 1341 2280 4749 6471 7457 9395
0467 1425 2312 4779 6571 7569 9505
0478 1593 2539 4996 6718 7635 9599
0645 1665 2677 5049 6823 7661 9679
0697 1706 3003 5177 7035 7684 9785
0747 1716 3023 5248 7037 7745 9826
0793 1723 3044 5573 7047 7856 9832
0818 1758 3160 5641 7106 7962 9844
0876 2045 3235 5699 7114 8277 9859
0891 2090 3514 5822 7134 8406 9867
0925 2091 3575 5917 7183 8561
1122 2144 3994 5950 7254 8673
1137 2184 4254 6057 7301 8860
1168 2185 4596 6398 7316 8876
1202 2267 4693 6442 7414 9195

DAY - KUIL SERIES Dr No:210
1st Prize Rs.100000/- 786279
2nd Prize Rs.7000/- 35418
3rd Prize Rs.3500/-
16629 23003 31619 59340 60902
61731 72212 75192 94519 96968
4th Prize Rs.200/-
1356 1642 1753 2361 3782 4789 5036
5269 7260 9052
5th Prize Rs.100/-
0795 1058 2358 4178 5158 6526 8315
8842 9068 9446
6th Prize Rs.50/-
0002 1552 2591 4041 4931 7297 9061
0327 1667 2732 4146 5509 7367 9146
0343 1813 2931 4147 5590 7389 9339
0514 1829 3000 4270 5659 7426 9565
0520 1909 3126 4288 5736 7477 9622
0642 1967 3203 4309 5847 7715 9751
0856 1968 3256 4337 5963 8078 9755
0997 2054 3287 4395 6177 8101 9804
1011 2122 3423 4513 6337 8335 9897
1048 2223 3531 4549 6441 8529 9934
1203 2229 3596 4577 6575 8547
1235 2365 3809 4629 6617 8707
1286 2379 3997 4645 6682 8724
1360 2409 3999 4680 6701 8873
1409 2417 4017 4829 6970 8964

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:28/10/23

DAY - ROSA SERIES Dr No:210
1st Prize Rs.100000/- 539892
2nd Prize Rs.7000/- 99278
3rd Prize Rs.3500/-
05995 12692 14845 19305 23260
43765 50135 50936 70041 75208
4th Prize Rs.200/-
0138 1161 3247 4525 4526 5221 6594
7757 9093 9715
5th Prize Rs.100/-
1532 1777 1967 2737 3582 4667 4789
6255 6517 9833
6th Prize Rs.50/-
0012 1265 2382 4130 6310 7664 8789
0120 1308 2414 4354 6312 7789 8976
0346 1362 2459 4651 6457 7864 9098
0422 1407 2549 5173 6519 7911 9193
0459 1549 2664 5190 6662 7951 9308
0486 1556 2749 5275 6732 8151 9367
0516 1574 2750 5500 6836 8184 9435
0701 1621 2995 5522 6960 8260 9670
0755 1901 3268 6027 7037 8264 9841
0852 1931 3327 6126 7061 8403 9957
0962 1952 3411 6137 7205 8434
0969 1972 3604 6171 7210 8436
1063 2084 3834 6198 7367 8558
1081 2108 3842 6231 7378 8646
1221 2206 3934 6275 7394 8731

DAY - DEAR SERIES Dr No:210
1st Prize Rs.100000/- 726263
2nd Prize Rs.7000/- 94005
3rd Prize Rs.3500/-
06869 11038 18713 33360 35998
37145 46140 53934 81751 88799
4th Prize Rs.200/-
1212 2867 3840 4351 5340 5423 5576
8400 9484 9645
5th Prize Rs.100/-
2580 2984 3598 3618 4616 5398 5833
6559 7916 9667
6th Prize Rs.50/-
0013 1332 2693 4094 5713 7099 8315
0270 1546 3008 4164 5730 7155 8421
0284 1556 3010 4234 5770 7181 8697
0302 1589 3267 4431 5859 7229 8709
0309 1665 3424 4497 5907 7254 9071
0537 1979 3464 4652 6029 7291 9620
0618 2179 3559 4708 6222 7317 9627
0745 2215 3564 4739 6353 7328 9692
0847 2334 3608 4815 6443 7403 9823
0856 2422 3617 5107 6456 7801 9984
0931 2448 3645 5117 6810 7824
1096 2498 3682 5373 6814 8027
1186 2520 3690 5416 6845 8074
1256 2611 3913 5537 6851 8191
1263 2659 4089 5569 6917 8282

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:28/10/23

DAY - THANGAM SERIES Dr No:210
1st Prize Rs.100000/- 425500
2nd Prize Rs.7000/- 35397
3rd Prize Rs.3500/-
20293 24046 42042 59321 71339
72182 93591 94203 94830 99079
4th Prize Rs.200/-
1476 2337 2500 3393 5078 7766 7774
8477 8603 9171
5th Prize Rs.100/-
2755 3231 3326 3598 6095 6161 6576
8883 8985 9722
6th Prize Rs.50/-
0051 1199 2442 4542 6003 7699 9115
0128 1257 2572 4634 6011 7709 9254
0208 1302 2797 4766 6030 7784 9258
0400 1424 3112 4770 6607 7808 9559
0715 1574 3183 4807 6647 7960 9614
0822 1677 3190 4832 6719 8055 9794
0837 1689 3401 4848 6779 8090 9833
0869 1725 3409 4937 6793 8401 9843
0966 1860 3433 5462 6896 8647 9981
0992 1892 3475 5490 7190 8657 9992
1000 1894 3579 5540 7354 8658
1012 2044 3587 5560 7394 8822
1034 2197 3679 5563 7438 8882
1120 2223 3781 5639 7519 8983
1125 2254 4146 5702 7620 9013

DAY - VAIRAM SERIES Dr No:69
1st Prize Rs.50000/- 859181
2nd Prize Rs.7000/- 24337
3rd Prize Rs.3500/-
04394 12126 16433 29912 42640
67467 67741 73169 76440 97385
4th Prize Rs.200/-
3749 3991 4506 4987 5410 6649 7022
7074 9443 9733
5th Prize Rs.100/-
0455 2290 2665 2825 2911 3938 4228
4734 7284 8525
6th Prize Rs.50/-
0002 1451 2722 4320 5564 7047 8595
0191 1533 2864 4366 5827 7058 8651
0279 1746 3006 4378 5834 7064 8750
0465 1781 3185 4577 5887 7085 8872
0491 1912 3260 4633 5930 7140 9154
0577 2067 3425 4655 6036 7358 9427
0648 2079 3545 4894 6039 7434 9719
0788 2204 3686 4970 6201 7686 9791
0994 2228 3744 4989 6236 7694 9806
1030 2393 3950 5027 6349 7816 9926
1053 2471 3970 5048 6491 7857
1086 2491 4170 5064 6637 7892
1174 2498 4294 5121 6698 8094
1411 2574 4316 5356 6926 8305
1420 2610 4318 5470 7036 8415

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:28/10/23

DAY - NALLANERAM SERIES Dr No:210
1st Prize Rs.50000/- 454790
2nd Prize Rs.7000/- 95962
3rd Prize Rs.3500/-
06213 36210 45579 52293 54726
55198 71622 74992 80714 87282
4th Prize Rs.200/-
0526 0702 3142 3852 4614 5870 6544
7921 8151 9828
5th Prize Rs.100/-
0645 2458 3764 4908 7755 8466 9183
9272 9574 9755
6th Prize Rs.50/-
0198 1223 2522 3889 5006 7414 9058
0288 1371 2644 3922 5029 7445 9082
0348 1697 2713 3998 5041 7826 9350
0429 1823 2992 4092 5444 7871 9391
0447 1852 3041 4459 5702 7992 9481
0593 1881 3263 4468 5946 8029 9803
0606 1894 3269 4585 6129 8084 9931
0627 1951 3357 4650 6246 8177 9943
0677 2039 3407 4653 6345 8204 9988
1089 2067 3445 4688 6407 8212 9996
1102 2266 3488 4719 6676 8241
1120 2304 3513 4733 6832 8707
1163 2331 3635 4788 6926 8880
1195 2386 3771 4792 7194 9011
1206 2484 3828 4841 7406 9037

DAY - MANI SERIES Dr No:69
1st Prize Rs.50000/- 494946
2nd Prize Rs.7000/- 32818
3rd Prize Rs.3500/-
01887 03690 05474 18436 43351
44487 64587 73590 78556 85881
4th Prize Rs.200/-
0381 0855 2103 2803 5410 6039 7211
8282 8883 9556
5th Prize Rs.100/-
0191 1226 1799 6072 7601 8309 8319
8459 9291 9796
6th Prize Rs.50/-
0050 1463 3064 4818 6041 7843 9323
0082 1513 3093 4934 6203 7899 9473
0198 1797 3175 4977 6513 7917 9504
0229 1847 3255 5235 6556 8092 9583
0412 1935 3391 5333 6620 8103 9656
0613 1975 3480 5388 6709 8191 9734
0669 2033 4096 5390 6786 8226 9825
0849 2040 4128 5431 6874 8267 9852
0938 2163 4262 5432 6986 8268 9909
0957 2196 4346 5448 7005 8635 9954
1017 2480 4395 5521 7071 8681
1027 2528 4468 5544 7165 8718
1222 2780 4506 5623 7179 8815
1250 2789 4520 5751 7245 8953
1300 3057 4625 5797 7390 9219

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:28/10/23

DAY - KUMARAN SERIES Dr No:210
1st Prize Rs.50000/- 827185
2nd Prize Rs.7000/- 76220
3rd Prize Rs.3500/-
13163 25564 32169 39851 43583
56981 72751 81374 83868 97659
4th Prize Rs.200/-
2257 2822 4376 4599 4740 4837 5247
6891 7473 8514
5th Prize Rs.100/-
1312 2391 2392 3291 6003 6526 6769
7641 8045 9252
6th Prize Rs.50/-
0096 1816 2744 3907 6110 7353 8716
0310 1853 2818 4469 6199 7406 8851
0353 1914 3015 4502 6345 7411 9027
0374 1956 3053 4535 6467 7501 9112
0612 1992 3251 5039 6610 7547 9382
0632 2053 3361 5113 6712 7606 9570
0716 2054 3389 5200 6728 7720 9631
0774 2165 3598 5209 6815 7766 9679
0962 2208 3606 5277 6842 7891 9881
1048 2298 3708 5323 6917 7904 9992
1075 2322 3752 5356 6980 7955
1126 2587 3758 5819 7062 8239
1395 2608 3770 5893 7130 8280
1414 2618 3875 5931 7140 8436
1460 2699 3889 6099 7298 8592

DAY - VISHNU SERIES Dr No:210
1st Prize Rs.50000/- 156800
2nd Prize Rs.7000/- 36661
3rd Prize Rs.3500/-
02121 09870 11975 20344 36901
45229 72398 87405 93169 93575
4th Prize Rs.200/-
0659 1081 1756 2187 4573 6078 6091
6416 9182 9303
5th Prize Rs.100/-
0696 0711 1326 1458 1512 3014 3945
5846 7210 9976
6th Prize Rs.50/-
0343 2097 3610 5236 6893 8311 9414
0485 2105 3822 5409 7011 8365 9546
0598 2154 3893 5412 7164 8565 9612
0864 2155 3966 5468 7208 8570 9684
0898 2265 4206 5486 7269 8632 9701
0972 2387 4239 5513 7347 8802 9814
1132 2635 4355 5669 7375 9015 9826
1138 2708 4492 5713 7452 9036 9962
1180 2759 4701 5898 7767 9079 9968
1314 2813 4761 5929 7815 9128 9974
1504 2836 4763 6391 7849 9214
1535 2874 4853 6414 7860 9299
1747 2892 4912 6592 7998 9318
1785 2978 5027 6723 8109 9379
1937 3464 5113 6812 8267 9380

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:28/10/23

SWARNALAXMI SERIES Dr No:210
1st Prize Rs.50000/- 262839
2nd Prize Rs.7000/- 95997
3rd Prize Rs.3500/-
16129 16514 27826 38230 49946
51756 73988 84302 84649 95153
4th Prize Rs.200/-
0034 1619 3143 3437 3875 5774 5915
6183 9467 9793
5th Prize Rs.100/-
1086 5490 6613 8033 8040 8228 8547
8596 9607 9861
6th Prize Rs.50/-
0022 0855 2324 3619 5144 6851 7981
0024 0918 2551 3642 5194 6857 8185
0060 0957 2574 3708 5439 6887 8218
0073 1045 2616 4080 5498 6967 8466
0167 1222 2728 4108 5540 7187 8648
0208 1341 2793 4118 5562 7461 8888
0214 1346 2917 4128 5592 7462 9089
0275 1501 3100 4281 5701 7481 9227
0456 1913 3163 4292 5890 7544 9393
0462 1920 3216 4324 5984 7623 9522
0468 1962 3232 4516 6016 7696
0510 1964 3308 4523 6297 7701
0621 1979 3315 4667 6388 7723
0683 2123 3417 4847 6725 7833
0771 2183 3581 5043 6759 7979

DAY - LION SERIES Dr No:69
1st Prize Rs.50000/- 494440
2nd Prize Rs.7000/- 59136
3rd Prize Rs.3500/-
15588 15776 26540 37115 37941
48749 59573 61388 72614 83252
4th Prize Rs.200/-
0314 1817 1891 1973 3317 4548 4865
5689 7229 9950
5th Prize Rs.100/-
0586 1489 1610 2608 2887 3532 4705
6665 7147 7441
6th Prize Rs.50/-
0134 1381 3309 4883 6825 8153 9111
0151 1472 3380 5282 6864 8167 9400
0247 1608 3523 5316 6883 8285 9513
0251 1633 3697 5351 7156 8324 9526
0316 1755 3761 5452 7199 8368 9625
0322 1813 3939 5470 7207 8370 9631
0596 1832 4005 5527 7311 8465 9744
0645 2142 4008 5730 7528 8490 9814
0723 2342 4102 6136 7545 8563 9915
0812 2413 4272 6166 7602 8669 9925
0992 2438 4441 6239 7640 8720
1023 2449 4469 6479 7895 8801
1197 2853 4660 6735 7901 8816
1270 3022 4665 6771 8055 8861
1303 3306 4868 6813 8144 8927

# అసెంబ్లీ ఎన్నికలు

>> మంది ఉన్నారు. పురుష ఓటర్లు 1,98,31,791మంది ఉన్నారు. సర్వీసు ఓటర్లు 68,158 మంది ఉన్నారు. ముసాయిదా జాబితాలోని అభ్యంతరాల స్వీకరణకు ఆఖరి తేది డిసెంబరు 9గా నిర్ణయించారు.2024 జనవరి 5న ఓటర్లు తుది జాబితాను విడుదల చేస్తారు.2023 జనవరి 5వ తేది తరువాత ఓటర్లుగా నమోదైన వారి సంఖ్య 15,84,789 మంది, వారిలో 18-19 సంవత్సరాల నడుమ కొత్త ఓటర్లు సంఖ్య 2,88,155 మంది.ముసాయిదా జాబితా ప్రకటించే నాటికి తొలిగించిన ఓట్లు 13,48, 203గా ఉన్నాయి.ఇందులో మృతి చెందిన ఓటర్లు సంఖ్య 7,10,000,ఇతర ప్రాంతాలకు బదిలీ అయిన ఓటర్లు 5,78,625,పునారావృతమైన ఓటర్లు సంఖ్య 81,185,రాష్ట్రంలో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 46,165. అనంతపురం జిల్లాలో అత్యధికంగా 19,79,775 మంది ఓటర్లు, అత్యల్పంగా అల్లూరి జిల్లాలో 7,40,857 మంది ఓటర్లు ఉన్నారు.2022 జనవరి 6 నుంచి 2023 ఆగస్టు 30 వరకు అన్ని స్థాయిల్లో ఓటర్లు జాబితా సవరణ ప్రక్రియ చేపట్టినట్లు ఇసి వెల్లడిం చింది. 21,18,940 ఓట్ల తొలిగింపు ప్రక్రియను పునః సమీక్షించారు.ఆగస్టులో చేపట్టిన ఇంటింటి సర్వేలో జీరో డోర్ నెంబర్లుతో 2,51,767 ఓట్లు గుర్తించినట్లు ఇసి స్పష్టం చేసింది.1,57,939 ఇళ్లలో 10 మంది కంటే ఎక్కు ఓటర్లు నమోదైనట్లు గుర్తించారు. ప్రత్యేక డ్రైవ్‌చూట్టి జీరో డోర్ నెంబర్లులో నమోదైన ఓటర్లును 66,740కి కుదించామని ఇసి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. 10మంది ఓటర్లు కంటే ఎక్కువ ఉన్న ఇళ్లను కుడా తనిఖీ చేసి,దానిని 71,581కి తగ్గించినట్లు వెల్లడి చేసారు.2023 సెప్టెంబరు 18వ తేది నుంచి ఓటర్లు జాబితా ప్రక్రియను ఫ్రీజింగ్ పెట్టడం వల్ల తనిఖీ ప్రక్రియ ముందుకు సాగలేదన్నారు. ముసాయిదా జాబితాపై అభ్యంతరాలు, మార్పులు,చేర్పులు సరిదిద్దుకునేందుకు డిసెంబరు 9 వరకు అవకాశం ఉందన్నారు. ప్రతి శాసనసభా నియోజకవర్గంలోని ప్రతి పోలింగ్‌కేంద్రం వద్ద ఇందుకు రెండు సార్లు ప్రత్యేక కార్యక్రమం ఉంటుందన్నారు. నవంబరు 4,5 డిసెంబరు 2,3 తేదీల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అక్కడ వెళ్లి అభ్యంతరాలు, సవరణలకు దరఖాస్తు చేసుకో వచ్చునన్నారు.

# తప్పు లేకుండా 50 రోజులు శిక్షా?

>> అని ప్రశ్నించారు.

**'దమ్ముంటే ఆధారాలు బయటపెట్టండి'**

ఈ ప్రభుత్వానికి ఛాలెంజ్ చేస్తున్నాం, దమ్ముంటే ఆధారాలు బయట పెట్టండి. అన్నింటికీ సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాం. 50 రోజులుగా మీరు పీకింది ఏమిటి స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్ గ్రిడ్, ఇన్నర్ రింగ్ రోడ్డులో ఒక కొత్త ఆధారమైనా బయటపెట్టరా స్కిల్ డెవలప్‌మెంట్ ఛైర్మన్ అజయ్ రెడ్డి అన్ని సెంటర్లు నడుస్తున్నాయని చెప్పారు. మొదటి నుంచి మేం చంద్రబాబు ఏ తప్పు చేయలేదనే చెబుతున్నాం. మా అకౌంట్లు కూడా ప్రజల మధ్య పెట్టాం. వ్యవస్థలను మేనేజ్ చేసి 15 ఏళ్ల సిఎంగా, 15 ఏళ్ల ప్రతిపక్షనేతగా పనిచేసిన వ్యక్తిని జైలులో బంధించడం అన్యాయమన్నారు. మా తల్లి నిజం గెలవాలని ప్రజల్లోకి వెళితే మా తల్లిని కూడా జైలుకు పంపుతామని అనడం వ్యక్తిగత కక్ష సాధింపు కాకపోతే మరేమిటి మాకుగానీ, కుటుంబ సభ్యులకు స్కిల్ డెవలప్ మెంట్‌లో ఎలాంటి పాత్ర లేదు. చంద్రబాబు ఎలాంటి అవినీతి చేయలేదు. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో 2.13 లక్షల మందికి శిక్షణ ఇచ్చింది నిజం, 85వేల మందికి ఉద్యోగాలు ఫైబర్‌గ్రిడ్‌లో 10లక్షల కనెక్షన్లు ఇచ్చింది నిజం, ఏటా వందకోట్ల టర్నోవర్ చేసి ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టు ఏర్పాటు నిజం. నాలుగేళ్లలో ఒక్కసారి ఐటిరిటర్న్లు స్క్రూటినీ జరగలేదు, మేం నిజాయితీగా ఉన్నామని లోకేష్ ముక్త కంఠంతో చెప్పారు.

**'న్యాయ పోరాటం కొనసాగిస్తాం'**

వ్యవస్థలను మేనేజ్ చేసి మా నాయకుడ్ని బంధిస్తే ఊరుకోం, న్యాయ పోరాటం చేస్తాం. 17ఎపై జడ్జిమెంట్ రిజర్వ్ అయ్యింది. రాబోయే రెండు వారాల్లో 17 ఏపై జడ్జిమెంట్ వస్తుంది. అందు కోసం వేచి చూస్తున్నాం. వ్యవస్థలను మేనేజ్ చేశారు కనుకే చంద్రబాబు జైలులో ఉన్నారు. నేను సూటిగా అడుగుతున్నా. మేనేజ్ చేయకపోతే పదేళ్లుగా లక్ష కోట్ల అవినీతి చేసిన జగన్ పదేళ్లుగా బెయిల్‌పై ఎలా బయట ఉన్నారు. బాబాయి హత్య కేసులో అవినాష్ ఎలా బయట తిరుగుతున్నారు. సిబిఐ అరెస్టు చేయడానికి వస్తే ఎందుకు అడ్డుకున్నారు. తప్పులుచేసిన, అవినీతిని చేసిన వ్యక్తి రోడ్లపై హాయిగా తిరుగుతాడు. బాబాయిని గొడ్డలితో చంపినవ్యక్తి రోడ్లపై తిరుగుతాడు. మైనింగ్ దోచేసిన పాపాల పెద్దిరెడ్డి బయట ధైర్యంగా తిరుగుతారు. ఇదంతా వ్యవస్థలను మేనేజ్ చేయడం గాక మరేమిటని ప్రశ్నించారు.

**'కంటి డాక్టర్ రిపోర్టు ఎలా మారిపోయింది'**

బాబు గారికి నెలలోగా ఆపరేషన్ చేయాలని ఒక రిపోర్టులో ఉంది. అదే అప్తాల్మజిస్ట్ తొందరేం లేదని మరో రిపోర్టులో ఉంది. 24 గంటల్లో అప్తాల్మలజిస్ట్ ఎలా మనసు మార్చుకున్నారు. వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారనడానికి ఇంకా ఎన్ని ఆధారాలుకావాలి. ఈప్రభుత్వంపై నమ్మకంకోల్పోయాం. పరీక్షల పేరుతో ఏం చేస్తుందోనన్న భయం మాలో ఉంది. దక్షిణ భారతదేశంలో ఎన్ఎస్‌జి రక్షణలో ఉన్న ఒకేఒకవ్యక్తి చంద్రబాబు, ప్రతిపక్షంలో ఉన్నా ఆయనకు కేంద్రం రక్షణ కల్పించింది. చంద్రబాబును చంపుతామని మావోయిస్టులు లేఖ రాశారు. జైలులో డ్రోన్లు ఎగురుతున్నాయి, గంజాయి సరఫరా జరుగుతోంది, ఇంత జరుగుతుంటే భద్రతపై సందేహం ఉండదా డిఐజి, డిజి, హోంమంత్రిని సూటిగా ప్రశ్నిస్తున్నా, బాబు విజువల్స్ ఎలా బయటకు వచ్చాయి. దానికి సమాధానం చెప్పమనండి. సీల్డ్ కవర్ ప్రజల్లో పెట్టమనండి అని లోకేష్ సవాల్ విసిరారు.

**'అంతా ప్యాలెస్ బ్రోకర్ సజ్జల నేతృత్వంలోనే'**

ప్యాలెస్ బ్రోకర్ నాయకత్వంలోనే అంతా జరుగుతోంది. ఆయన డిజి, డిఐజిలకు ఎలా సమీక్ష చేస్తారు. అందుకే మేం కాల్ డేటా అడుగుతున్నాం. తప్పు చేయకపోతే కాల్ డేటా ఇవ్వడానికి ఎందుకు భయం. ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారో తెలిసిపోతుందని భయమా చంద్రబాబు 6 కిలోలు బరువు తగ్గిన మాట వాస్తవం. 72 ఉండేవారు. 66 కిలోలకు తగ్గారు. ఆయన రెగ్యులర్‌గా ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటారు. ఆయనకు గుండె సంబంధిత సమస్య ఉన్నమాట వాస్తవం. చంద్రబాబు నాయుడు నంద్యాలలో ప్రజల మధ్య భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఉంటే ఈ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసింది. జైలు అధికారులకు స్వేచ్ఛ ఉన్నట్లుగా కన్పించడం లేదు. మేం ములాఖత్‌కు వెళ్లాక అధికారికి పదిసార్లు ఫోన్లు వచ్చాయి. ఈ ప్రభుత్వ పర్యవేక్షణలో మేం వైద్య పరీక్షలకు సిద్ధంగా లేము. మాకు నమ్మకం లేదు. సొంత బాబాయిని చంపినోడు, చెల్లిని మెడబట్టి బయటకు గెంటేసిన వాడు మా ముఖ్యమంత్రి, ఆయనను ఎలా నమ్ముతామని లోకేష్ అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 29-10-2023, ఆదివారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
బ.పాడ్యమి రా.11.53, అశ్విని ఉ.8.02,
వ.ము.3.01-4.32,
దు.సా.4.05-4.51
శుభసమయం ఉ.6.00-7.00, స్వాతి కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** బంధుమిత్రులపై మీ అభిప్రాయం మార్చుకోవడం మంచిది. దైవదర్శనం చేసుకుంటారు.

**వృషభం:** చేపట్టిన పనులలో విజయం కలుగుతుంది. నూతన వ్యాపారం ప్రారంభిస్తారు.

**మిథునం:** ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించాలి. ఉద్యోగ ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు.

**కర్కాటకం:** ఆదాయనికి మించిన ఖర్చులు ఉంటాయి. చేపట్టిన పనులలో అవరోధాలు పోతాయి.

**సింహం:** ఉద్యోగంలో అధికారుల సహాయంతో వివాదాలు పరిష్కరించుకుంటారు.

**కన్య:** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. రాని బాకీలు వసూలవుతాయి.

**తుల:** వృత్తి, వ్యాపారాలు అంతంతమాత్రంగా వుంటాయి. నిరాశ, నిస్పృహ ఉంటుంది.

**వృశ్చికం:** గతంలో వ్యాపారపరంగా తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు ఉపయోగపడతాయి.

**ధనుస్సు:** చేపట్టిన పనులలో అవాంతరాలు కలుగుతాయి. దైవచింతన కలిగి ఉంటారు.

**మకరం:** వృత్తి వ్యాపారాలు లాభాల బాటలో ఉంటాయి. అనుకోని అవాకాశాలు లభిస్తాయి.

**కుంభం:** ఆకస్మిక ధనప్రాప్తి కలుగుతుంది. మానసిక ప్రశాంతతను కలిగి ఉంటారు.

**మీనం:** చేపట్టిన పనులలో కష్టానికి తగిన ప్రతిఫలం కనిపించదు. వస్తు లాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## ఆర్టీసీ డ్రైవర్‌పై హత్యాయత్నం చేసిన జగన్ ఫ్యాన్స్

### -లోకేష్ ఆరోపణ

**అమరావతి, అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ అధినేత తన అవినీతి దందాలకు అడ్డొస్తున్నారని సొంత బాబాయ్‌ని వేసేస్తే, ఆయన సైకో ఫ్యాన్స్ హారన్ కొట్టారని ఆర్టీసీ డ్రైవర్‌పై హత్యాయత్నం చేశారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు.. కావలిలో రోడ్డుకి అడ్డంగా ఉన్న బైక్ తీయాలని ఆర్టీసీ బస్సు డ్రైవర్ బిఆర్‌సింగ్ హారన్ కొట్టటమే నేరమైందన్నారు.. నడిరోడ్డుపై పట్టపగలు వైఎస్సార్సీ నేతలు గూండాల కంటే ఘోరంగా దాడిచేశారని పేర్కొన్నారు.. ఆంధ్రప్రదేశ్ సైకో జగన్ ఫ్యాక్షన్ ప్రదేశ్‌గా మారిపోయిందన్నారు.

## కపిలేశ్వరునికి శాస్త్రోక్తంగా అన్నాభిషేకం

**తిరుమల,అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని ప్రసిద్ధ శైవాలయం తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో శనివారం అన్నాభిషేకం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో ఏకాంతంగా స్వామివారికి శుద్ధోధక అభిషేకం, ఏకాంతంగా అన్నాభిషేకం, దీపారాథన చేపట్టారు. మధ్యాహ్నం భక్తులకు అన్నలింగ దర్శనం కల్పించారు. భక్తులకు పంపిణీ చేశారు. సాయంత్రం సుగంధద్రవ్య అభిషేకం ఏకాంతంగా జరిపించారు. పాక్షిక చంద్రగ్రహణం కారణంగా సాయంత్రం 6.45గంటలకు ఆలయ తలుపులు మూసివేసి ఆదివారం ఉదయం 4గంటలకు ఆలయ తలుపులు తెరిచారు. ఆలయ శుద్ధి అనంతరం భక్తులకు కపిలేశ్వరుని దర్శనం కల్పించారు.

## శ్రీవారి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి

### తిరుమలేశుని సేవలో హైకోర్టు సిజెఐ జస్టిస్ ఠాకూర్



**తిరుమల,అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని వేడుకున్నట్లు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్‌ఠాకూర్ తెలిపారు. వేంకటేశ్వరస్వామి దర్శనంతో మంచిజరుగుతుందని ఆకాంక్షించారు. కుటుంబసమేతంగా శనివారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఠాకూర్‌కు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభం మొక్కారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి డ్రైఫ్లవర్ చిత్రపటం అందించారు. అలాగే తిరుచానూరుకు చేరుకుని కుటుంబ సమేతంగా పద్మావతిఅమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద జెఇఒ వీరబ్రహ్మం స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకన్న ఆశీస్సులందుకున్న హైకోర్టు జడ్జి జస్టిస్ శ్యామ్‌సుందర్



**తిరుమల, అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రహైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యామ్‌సుందర్ కుటుంబంతో కలసి శనివారం ఉదయం తిరుమలేశుని దర్శించుకున్నారు.టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభం మొక్కారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## చంద్రగ్రహణం ఎఫెక్ట్!

# తిరుమల ఆలయం మూసివేత

### తెల్లవారుజామున 4గంటలకు తెరచుకున్న ఆలయం



**తిరుమల,అక్టోబరు 28ప్రభాత వార్త ప్రతినిధి:** పాక్షిక చంద్రగ్రహణంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయ తలుపులు శనివారం రాత్రి 7.05 గంటలకు మూత బడ్డాయి. గ్రహణసమాయానికి ఆరుగంటలు ముందు ఆలయ తలుపులు మూసివేసి దర్శనాలు నిలుపుదల చేయడం ఆనవాయితీ. ఇదే విధానంలో శనివారం రాత్రి 7.05గంటలకు ఆలయ తలుపులు టిటిడి అధికారులు, అర్చకులు మూసివేశారు. శనివారం అర్ధరాత్రి 1.05గంటలకు గ్రహణం ప్రారంభమవుతుంది. తెల్లవారూజామున 2.23గంటలకు విడుపుసమయం కావడంతో 1.19గంట సమయం భారత్‌లో ఈ చంద్రగ్రహణం కనిపించింది. గ్రహణం వీడిన తరువాత ఆదివారం తెల్లవారుజామున 3గంటలకు యధావిధిగా ఆలయ తలుపులు తెరిచిన అర్చకులు, పరిచారకులు ఆలయాన్ని శుద్ధిచేసి ఏకాంతంగా సుప్రభాతం, తోమాల,అర్చన నిర్వహించారు. ఉదయం 5గంటలనుండి భక్తులను తిరిగి స్వామివారి దర్శనానికి అనుమతించారు.

ఇదిలా ఉండగా పాక్షికచంద్రగ్రహణంతో తిరుమలలో మాతృశ్రీ వెంగమాంబ అన్నప్రసాద భవనాన్ని మూసివేశారు. అన్నప్రసాదాలు తయారీని నిలుపుదలచేశారు. భక్తులను వైకుంఠం 1,2, క్యూకాంప్లెక్స్‌లలో ఖాళీచేయించారు. సాయంత్రం నుండి అన్ని దర్శనాలు రద్దయ్యాయి. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం కూడా గ్రహణం కారణంగా మూతబడింది. ఆలయ అధికారులు, అర్చకులు దగ్గరుండి రాత్రి ఆలయ తలుపులు మూసివేశారు. భక్తులను సాయంత్రం నుండి ఆలయంలోనికి అనుమతించలేదు.

## మండపల్లి పంచాయతీలో పెద్దపులి సంచారం

### పాదముద్రలు గుర్తించిన అటవీశాఖ అధికారులు

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



**కంచిలి (శ్రీకాకుళం), అక్టోబరు 28 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలంలోని మండపల్లి పంచాయతీ పరిధిలోని బంజరి నారాయణపురం, అమ్మవారిపుట్టుగ, మండపల్లి గ్రామాల పరిసరాల్లో పెద్దపులి సంచరించినట్లు జిల్లా అటవీశాఖ అధికారులు అడుగుజాడలను గుర్తించడంతో స్థానిక ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించింది. మండల పరిసర గ్రామాల్లో పెద్దపులి సంచరిస్తున్నట్లు స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తూ ఇచ్చిన సమాచారంపై శనివారం ఉదయం జిల్లా ఫారెస్ట్ అధికారి నిషాకుమారి ఆధ్వర్యంలో డివిజన్‌స్థాయి అధికారులు పరిశీలన చేశారు. ఈ సందర్బంగా ఆమెతోపాటు కాశీబుగ్గ రేంజ్ అధికారి మురళీ కృష్ణనాయుడు, డిప్యూటీ రేంజ్ అధికారి రాము, బారువ సెక్షన్ ఆఫీసర్ రాజేంద్ర తదితరులు పంటపొలాల్లో పులి అడుగుజాడలను పరిశీలించారు. గ్రామానికి చెందిన మాదిన చౌదరి నాయుడు పంట పొలం వద్ద పులి అడుగుజాడలను పరిశీలించి కొలతలు సేకరించారు. ఈ సందర్భంగా నిషాకుమారిమాట్లాడుతూ ఇటీవల ఒడిశాసరిహద్దుల్లోనూ, పలాస మండల పరిధిలో పులి సంచరించినట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ సైతం పెద్దపులి సంచారంపై ప్రజలు ఎవరు ఆందోళనలు చెందాల్సిన అవసరం లేదన్నారు. ఎవరికైనా పులిసంచారంపై సమాచారం తెలిస్తే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం తెలియజేసి సహకరించాలన్నారు. అటవీ వన్య ప్రాణిపై ఎటువంటి చర్యలకు పాల్పడకూడదన్నారు. దురదృష్టవశాత్తు పెద్దపులి దాడిలో ఏమైనా పశు సంపదకు నష్టం జరిగినట్లయితే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. సాయంత్రం వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లవద్దని సూచించారు. అయితే గ్రామ పరిసరాల్లో పులి సంచరిస్తుందన్న సమాచారం తప్ప పులిని కంట పడకపోవడం కొంత ఊరట విషయమని అన్నారు.

**భయాందోళనలో మండల ప్రజలు:**

పెద్దపులి సంచార విషయం తెలియడంతో కంచిలి మండల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈప్రాంతంలో ఎప్పుడూ లేనటువంటి పెద్దపుల్లి సంచరిస్తున్నట్లు సమాచారం అందడంతో ప్రతి ఒక్కరు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువగా ఈ ప్రాంతంలో కొబ్బరి తోటలు, జీడితోటలు ఉండడం వలన పశువులు తోటల్లో కట్టడమే కాకుండా తాము కూడా తోటలో ఉంటున్నామని ఎప్పుడు ఏమి జరుగుతుందోనని భయంతో గడుపుతున్నారు అధికారులు పెద్దపులి ఈ ప్రాంతంలో లేదు అని సమాధానం ఇచ్చేంత వరకు తాము భయంతో గడపాల్సి వస్తుందని పలువురు పేర్కొంటున్నారు.

## అతి త్వరలో ఫార్మసీ కౌన్సెలింగ్

### సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ చదలవాడ



**విజయవాడ,అక్టోబరు28, ప్రభాతవార్తప్రతినిధి:** ఫార్మసీ కళాశాలల అనుమతి పొడిగింపుకు ప్రభుత్వం అంగీకరించిందని సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి తెలిపారు.ఫార్మసీ విద్యా కోర్సుల కన్వీనరుగాను బాధ్యతలు నిర్వహిస్తున్న చదలవాడ నాగరాణి శనివారం మీడియాతో మాట్లాడుతూ కళాశాలల అనుమతిని పొడిగించిన నేప థ్యంలో బీఫార్మసీ,ఫార్మ్-డీ కోర్సుల అడ్మిషన్ షెడ్యూల్‌ను అతి త్వరలో విడుదల చేయనున్నామన్నారు. ఎంపిసి అభ్యర్థులకు తొలుత 5 రోజుల అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. బీ-ఫార్మసీ, ఫార్మ్-డీ కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకునే అభ్యర్ధులు ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన ధృవీకరణ పత్రాలతో సిద్దంగా ఉండాలన్నారు. ఒకసారి కౌన్సిలింగ్ షెడ్యూల్ విడుదల అయిన తరువాత ఈ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతుందన్నారు. ఈ విద్యా సంవత్సరం కొన్ని ఫార్మసీ కళాశాల అనుమతి పొడిగింపు విషయంలో ప్రభుత్వం నిర్ణయం ప్రకటించే విషయంలో కొన్ని సాంకేతికంశాలను పరిగణనలోకి తీసుకొంది. దీంతో ఫార్మశీ కళాశాలల పొడిగింపు అంశంపై పలు అను మానాలు వ్యక్త మయ్యాయి. ఈ క్రమంలో ప్రభుత్వం ఫార్మసీ కళాశాలల అనుమతి పొడిగింపుకు అంగీకరించింది. దీంతో ఫార్మసీ విద్యాకోర్సుల్లో ప్రవేశానికి సంబంధించిన కౌన్సిలింగ్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు సాంకేతిక విద్యాశాఖ సన్నద్ధమవుతుంది.

## టెన్త్ పబ్లిక్ పరీక్షల ఫీజు షెడ్యూల్‌ను ప్రకటించిన ప్రభుత్వం

### అపరాధ రుసుం లేకుండా నవంబరు 10వ తేదీలోపు చెల్లించాలి

### రూ.500 అపరాధ రుసుముతో నవంబరు 30వరకు చెల్లింపునకు అవకాశం

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో 2023-24 టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ప్రభుత్వం పూర్వరంగం సిద్ధం చేస్తోంది. టెన్త్ పబ్లిక్ పరీక్షలకు ఫీజు షెడ్యూల్‌ను ప్రకటించింది.టెన్త్ తుది పరీక్షలకు ఈ నెల 28 నుంచి నవంబరు 10వరకు పరీక్ష ఫీజు చెల్లించేందుకు అవికాశం కల్పించింది. ఎపి ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు దేవానంద రెడ్డి ఈ విషయాన్ని ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు.అపరాధ రుసుముతో రూ.50తో నవంబరు 16 వరకు, నవంబరు 22 వరకు రూ.200 అపరాధ రుసుం చెల్లింపుపై అవకాశం కల్పించింది.నవంబరు 30వరకు రూ.500 అపరాద రుసుం చెల్లింపుపై పదవ పబ్లిక్ పరీక్షలకు అవకాశం కల్పించింది. ప్రభుత్వ పాఠశాలలు,ఎయిడెడ్ స్కూల్స్,గుర్తింపు పొందిన హైస్కూళ్ల నుంచి విద్యార్థుల వివరాలను నవంబరు 10లోపు పంపాలని ప్రధానోపాధ్యాయులు నవంబరు 10లోపు పంపించాలని దేవానందరెడ్డి ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు.టెన్త్‌లో ఎన్‌రోలైన విద్యార్థి డ్రాపవుట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలల టెన్త్‌లో నూటికి శాతం ఫలితాలు సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## సిఎం జగన్‌పై ఉద్దేశ పూర్వకంగా టిడిపి, జనసేన నాయకులు

# విషం కక్కుతున్నారు: మాజీమంత్రి కొడాలి నాని



**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్‌పై ఉద్దేశ పూర్వకంగా టిడిపి,జనసేన నాయకులు,వారి అనుకూల సామాజిక మాధ్య మాలు కావాలనే విషంగక్కుతున్నాయని మాజీ మంత్రి కొడాలి వెంకట్రామయ్య ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రంలో ఘోరరోడ్డు ప్రమాదం జరిగి 12మంది మరణించారన్నారు. సిఎం జగన్ వెంటనే స్పందించి మన రాష్ట్రానికి చెందిన మృతుల కుటుంబానికి అండగా నిలిచారన్నారు. ఆర్థికంగా పరిహారం అందిస్తామన్నారు.అయితే వారు కర్నాటక వెళ్ళడం,అక్కడ కారు యాక్సిడెంట్‌లో మృతి చెందడం దురదృష్టకరమన్నారు. పవన్, చంద్రబాబు తాబేదారులు దీనికి మన ప్రభుత్వాన్ని బాధ్యులను చేస్తూ మాట్లాడటం, మృతుల కుటుంబాలను అవహేళన చేసేరీతిలో వ్యాఖ్యానిం చడం, ప్రచారం చేయడం దారుణమన్నారు.సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అన్ని వర్గాలకు పనులు కల్పించారన్నారు. అయితే కొన్ని పనుల్లో నిపుణులు పనుల కోసం బయటకు వెళ్లడం సహజామన్నారు. ఇందుకు ఎవ్వరు బాధ్యులన్నారు.చంద్రబాబు కాలంలో వేల సంఖ్యలో కార్మికులు ఊళ్లు విడిచిపోయారన్నారు.వారి పనులేక వెళ్లారంటే నమ్మాలన్నారు.సాధారణంగా వ్యవసాయ పనుల్లో నిపుణులు ఆయా రాష్ట్రాలకు వెళ్తారన్నారు.ఖమ్మం జిల్లా నుంచి ప్రతి రోజు విజయవాడకు వస్తారన్నారు. ఒడిశా నుంచి ఉత్తరాంధ్రకు,కర్ణాటక నుంచి ఆంధ్రప్రదేశ్‌కు, రాజస్తాన్, ఉత్తరప్రదేశ్ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు కూడా వలస వస్తారన్నారు. కర్ణాటకకు వెళ్లిన కార్మికుల మరణం నిజంగా దురదృష్ట కరమన్నారు. దీనికి సిఎం జగన్ ఎలా బాధ్యులవుతారన్నారు. టిడిపి, జనసేన పిచ్చి కూతలు వేయడం,రాతలు రాయించడం మానుకోవాలన్నారు. టిడిపి ఎంతగా దిగజారుతుందంటే శుభకార్యాలసందర్భంలో నాయకుల పలకరింపులు, సంస్కారానికి చిహ్నామనే విషయాన్ని విస్మరిస్తున్నారన్నారు.



శనివారం విశాఖలో ఎఎంసి పైలాన్ ఆవిష్కరిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్కడ్

## ఎఎంసి పైలాన్ ఆవిష్కరించిన ఉపరాష్ట్రపతి

### ఘనంగా ఎఎంసి శతాబ్ది ఉత్సవాలు

**విశాఖపట్నం,అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత ఉపరాష్ట్రపతి జగదీష్ ధన్కడ్ ఆంధ్రా వైద్య కళాశాలకు చేరుకొని ముందుగా మొక్కలునాటారు. అనంతరం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరించారు. శనివారం నిర్వహించిన ఆంధ్ర వైద్య కళాశాల శత వసంతాల వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. వైద్యుల విరాళాలతో 20 కోట్ల రూపాయలతో నిర్మించనున్న క్లినికల్ అండ్ బయోమెడికల్ రీసెర్చ్ సెంటర్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఆంధ్ర వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన నాటి నుంచి నేటివరకు ఉన్న పరిస్థితుల ఛాయా చిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సెషన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ, విదేశాల్లో స్థిరపడిన మూడు వేల మంది వరకు ప్రతినిధులు హాజరయ్యారు. కెజిహెచ్‌తో సహా పలు భవనాలను ఆధునీకరించారు. భారీగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి ధన్కడ్‌కి ఐఎన్ఎస్ డేగాలో ప్రభుత్వం తరపున పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య వైద్య శాఖ మంత్రి విడదల రజని, నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి, జిల్లా పరిషత్ అధ్యక్షులు సుభద్ర, రాజ్య సభ సభ్యులు జీవిఎల్ నరసింహరరావు, సీఎం రమేష్, పార్లమెంట్ సభ్యులు బివీ సత్యవతి, ఎంవివి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున, వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ జె.నివాస్, జివిఎంసి కమిషనర్ సాయికాంత్ వర్మ, డాక్టర్ టి.రవిరాజు, కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ తదితర్లు పాల్గొన్నారు.

## నేడు 'కళ్లు తెరిపిద్దాం' : టిడిపి పిలుపు

**అమరావతి, అక్టోబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న జనగనాసురుడికి 'కళ్లు తెరిపిద్దాం' అంటూ తెలుగుదేశం పార్టీ పిలుపునిచ్చింది.. ఆదివారం రాత్రి 7 గంటల నుంచి 7.05 గంటల మధ్యలో కళ్లకు గంతలు కట్టుకుని ఇళ్ల వద్దే బాల్కనీ, వీధులు, వాకిళ్లలోకి వచ్చి టిడిపి అధినేత చంద్రబాబుకు మద్దతుగా 'నిజం గెలివాలి' అని నినదించా లని పార్టీ శ్రేణులు పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్‌మీడియాలో షేర్ చేయాలని పార్టీ వర్గాలు కోరారు.

## 2024 టిటిడి క్యాలండర్లు, డైరీలు వచ్చేశాయ్!



**తిరుమల,అక్టోబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ముద్రించి భక్తులకు ఆంగ్ల నూతన సంవత్సర కానుకగా విక్రయించే పలు రకాల క్యాలండర్లు, డైరీలు అందుబాటులో ఉంచింది. ఇప్పటికే గతనెలలో సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆవిష్కరించిన ఈ క్యాలండర్లు, డైరీలు, పంచాంగం తిరుమల,తిరుపతిలో భక్తులకు విక్రయాలు జరుగుతున్నాయి. ఇప్పుడు దేశ విదేశాల్లోని భక్తులకు అందుబాటులో ఉంచింది. వీటిని ఆన్‌లైన్‌లో కూడా భక్తులు బుక్‌చేసుకుంటే పలు రకాలుగా టిటిడి సరఫరా చేస్తుంది. టిటిడికి చెందిన 2024 సంవత్సరం 12పేజీల వివిధ రంగుల క్యాలండర్ 130 రూపాయలు, పెద్ద డీలక్స్‌డైరీ 150 రూపా యలు, చిన్నడైరీ 120 రూపాయలు, టేబుల్‌టాప్ క్యాలండర్ 75రూపాయలు, ఆరుషీట్ల రంగుల క్యాలండర్ 450 రూపాయలు, శ్రీవేంకటేశ్వరస్వామి పెద్దక్యాలండర్ 20రూపాయలు, స్వామి, పద్మావతి అమ్మవార్లు ఉన్న క్యాలండర్ 15రూపాయలు, పద్మావతి అమ్మవారి పెద్దక్యాలండర్ 20 రూపాయలు, తెలుగు పంచాంగం క్యాలండర్ 30రూపా యలుగా ధర నిర్ణయించారు. ఇవన్నీ కూడా తెలుగు రాష్ట్రా ల్లోని టిటిడి సమాచార కేంద్రాల తోబాటు చెన్నై, బెంగు ళూరు, హైదరాబాద్, విజయా వాడ, విశాఖపట్నం, ముంబై, న్యూఢిల్లీ నగరాల్లోని సమాచార కేంద్రాలు, తమిళనాడు వేలూరు, నెల్లూరు, రాజమండ్రి, కాకినాడ, కర్నూలు, కాంచీ పురంలోని టిటిడి కల్యాణమండపాలల్లో ఇవి అందుబాటులో ఉన్నాయి.

## నేడు బీదర్-యశ్వంత్‌పూర్ రైలు ప్రారంభం

**గుంతకల్లు, రైల్వే, అక్టోబరు 28 ప్రభాతవార్త:** రాయలసీమ జిల్లాల మీద ుగా బీదర్-యశ్వంతపూర్-బీదర్‌ల మధ్య కొత్తగా మంజూరు చేసిన వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ఆదివారం బీదర్ నుంచి ప్రారంభించనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బీదర్‌నుంచి యశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 07020 ప్రారంభోత్సవ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఈ నెల 29న ఆదివారం సాయంత్రం 4:00 గంటలకు బీదర్ నుంచి బయల్దేరి హమ్నాబాద్ 5:00/01, కమలాపూర్ 5:30/31, గుల్బర్గా 07:10/11, షృాహబాద్ 07:30/31, వాడి రాత్రి 08:05/10, యాద్గీర్ 08:31/32, రాయచూర్ 09:48/50, మంత్రాలయం రోడ్ 10:13/15, గుంతకల్లు 11:30/35, అనంతపురం అర్ధరాత్రి 12:39/40, ధర్మవరం తెల్లవారుజామున 03:35/40, హిందూపురం 3:48/49, గౌరిబిదనూరు 04:10/11, యలహంక 06:00/02, యశ్వంతపూర్‌కు ఉదయం 07:00 గంటలకు చేరుకుంటుంది.

**EASTERN POWER DISTRIBUTION COMPANY OF A.P. LTD**
**OPERATION CIRCLE : VIZIANAGARAM**

**e-Tender Notice. No.SE/O/VZM/PUR/ 13/2023-24**

E-tenders are invited from registered 'A' Grade 33KV electrical licensed Contractors in APEPDCL for **"Execution of work for Extension of HT supply for a CMD of 2500KVA i/f M/s.GMR Visakhapatnam International Airport Ltd., at Gudepuvalasa (V), Bhogapuram (M) of Vizianagaram Dist. HT Cat IIA(i) at 11KV Potential with proposed 11KV Dedicated feeder from 33/11KV Savaravilli SS"** as per the A.P.E.P.D.C.Ltd., General terms and conditions. For downloading detailed Tender Notice explore website www.eprocurement.gov.in or Contact office of the Superintending engineer, Operation, Vizianagaram & Contact Phone No. **9490610848.** Last date & Time for receipt of Tenders through online is **17.11.2023 upto 13:00 Hrs** Advt-64 **Superintending Engineer**

**CSB Bank** Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 6th November2023 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 26-10-2023 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 76 | SALUR | MOTARPALLI SREENIVASULU | 7365565 | 1 | 81990.29 | 17.7 |
| 77 | SALUR | MURAPAKA JYOTHI LAKSHMI | 7476273 | 1 | 557672.25 | 122.2 |
| 78 | SALUR | NADIGATLA APPALASATYAM | 4595355 | 1 | 162677.23 | 35 |
| 79 | SALUR | NULU JAGANMOHANARAO | 7373327 | 1 | 179661.2 | 38.7 |
| 80 | SALUR | NUTHI JAGHADEESH | 4361099 | 1 | 11591.39 | 2.7 |
| 81 | SALUR | PAPPALA ADHILAKSHMI | 4578888 | 1 | 100260.07 | 22 |
| 82 | SALUR | PATNANA SAIKUMAR | 4485814 | 2 | 29956.61 | 8.4 |
| 83 | SALUR | PINNINTI RADHA | 4423552 | 1 | 209174.99 | 45.2 |
| 84 | SALUR | POTNURU SATISH | 4584948 | 1 | 32385.44 | 7.1 |
| 85 | SALUR | ROWTU APPALA NAIDU | 4344554 | 1 | 227564.89 | 52.6 |
| 86 | SALUR | S V N CHANDRAMOULI | 7381825 | 1 | 644911.59 | 140 |
| 87 | SALUR | SALURU VENKATESH | 4588829 | 1 | 120877.81 | 26.2 |
| 88 | SALUR | TYADA GURAMMA | 4351473 | 2 | 73857.27 | 17.5 |
| 89 | S KOTA | ALAMANDA MADHAVI | 4558715 | 1 | 101649.97 | 23.4 |
| 90 | S KOTA | BONI GAJALAXMI | 4584485 | 1 | 62993.69 | 13.9 |
| 91 | S KOTA | CHAPPA SATISH | 7534395 | 1 | 60950.1 | 13.4 |
| 92 | S KOTA | CHIPPADA MUTYALA NAIDU | 7675203 | 3 | 383177.92 | 86.2 |
| 93 | S KOTA | DASARI DEMUDU | 4550620 | 1 | 144129.64 | 32.6 |
| 94 | S KOTA | KOTA GOPI | 4592044 | 1 | 33357.39 | 8.8 |
| 95 | S KOTA | KOTTHA RAMESH | 4485447 | 1 | 99642.06 | 22.47 |
| 96 | S KOTA | KURAPATHI SEKHAR | 4591274 | 1 | 170766.41 | 40.75 |
| 97 | S KOTA | NOWDASARI RAJESH | 7668981 | 2 | 464629.22 | 99.71 |
| 98 | S KOTA | PATRANA RAVI | 4587044 | 1 | 180202.89 | 38.8 |
| 99 | S KOTA | RAVI KUMAR GANTYADA | 4489952 | 1 | 92368.19 | 20.85 |
| 100 | S KOTA | SARAPATI SURESH KUMAR | 7381365 | 1 | 184349.09 | 40.23 |
| 101 | S KOTA | SILAPARASETTY AYYAPPA | 4586721 | 2 | 331864.98 | 75.5 |
| 102 | S KOTA | SKAIK HASAN | 4586808 | 2 | 104138.88 | 23.3 |
| 103 | S KOTA | VABBINA VINOD KUMAR | 7350489 | 2 | 280196.71 | 64.61 |
| 104 | S KOTA | YELLANKI ESWARA RAO | 4554394 | 5 | 324749.15 | 72.4 |
| 105 | KOTHAVALASA | KANTA RANADEEP | 4592587 | 1 | 38887.55 | 8.4 |
| 106 | KOTHAVALASA | VANAMADA DEVI | 7494663 | 1 | 16942.07 | 4 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

**Authorised Officer CSB Bank** **SRIKAKULAM 29 October 2023**

29-10Pg4 :Layout 1 1/1/02 6:30 AM Page 1



నాగార్జున సాగర్ నుంచి నీటిని కిందకు వదిలే పరిస్థితులు లేవు. దీనితో కృష్ణా, గుంటూరు జిల్లాలోని అనేక మండలాలు కరవు పీడిత ప్రాంతాలుగా మారాయి. దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కరవు తాండిస్తున్నాఅక్కడి ప్రభుత్వాలు ప్రత్యా మ్నాయ ఏర్పాట్లును చేస్తున్నారు, కేంద్ర ప్రభుత్వం అధికార బృందాలను పరిశీలను రాష్ట్రాలకు పంపించినప్పుడు అక్కడి ప్రభుత్వాలు సమర్థవంతంగా నివేదికలు అందించి కేంద్రం నుంచి సహాయాన్ని పొందుతున్నాయి. అయితే ఇక్కడ అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా సాగునీటి ప్రాజెక్టలలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించు కుని పొలాలకు అంతరాయం లేకుండా నీటి ని అందించే ప్రణాళికలు సిద్ధం చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.గత సంవత్సరంలో భారీగానే వర్షాలు కురిసినా ఈసారి వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి, ఆగస్టు నెలలో 12 జిల్లాల్లో సగటు వర్షం కంటే 54శాతం తక్కువ వర్షం కురిసింది. ఉత్తర కోస్తాలో కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంది. ఒకపక్క వర్షాలు కురియకపోగా,మరోపక్క రిజర్వాయర్లలో నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితిఏర్పడింది. రుతుపవనాల సమ యంలో వర్షాలు ఆశించిన మేరకు లేనిసమయంలో తుఫానుల వల్ల వర్షాలు కురిసే పరిస్థితి ఉంటుంది.ఈసారి అందుకు భిన్నంగా తుపానుల సమయంలో కూడా సరైన వర్షాలు కురి యలేదు. నాలుగు రోజుల క్రితం బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంవల్ల ఉత్తర కోస్తాతోపాటు దక్షిణకోస్తాకు కూడా భారీ వర్షాలు ఉంటాయని అంచనా వేశా రు అయితే అందుకు భిన్నమైన వాతావరణం నెలకొంది. వర్షాలు లేకపోగే వేసవిని తలపించే రీతిలోఎండలు కాయడంతో పైర్లు ఎండిపో తున్నాయి.కూలీలు వలసలు వెళ్లిపోతున్నారు.ఈ తరుణంలో ప్రభుత్వం ఈ రంగం సంక్షోభాన్నిగుర్తించి తగిన ప్రణాళికలను సిద్ధం చేసి రైతాంగాన్ని ఆదుకోక పోతే ఉత్పత్తి రంగంపై తీవ్రప్రభావం చూపేఅవకాశం ఉంది.

# ఆంధ్రప్రదేశ్‌పై కరవు మేఘాలు

**మంజుల,రఘునాధ**

అప్పులోడు అడగొచ్చే,,,, చేతికి చిప్పవచ్చే,,,అటూ ఓ కవి రాసిన కరవు పాట ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో కరవు పరిస్థితి స్పష్టం చేస్తుంది. గతంతో సస్యశ్యామలంగా ఉన్న పలు ప్రాంతాలు ఈ ఏడాది కరవు పీడిత ప్రాంతాలుగా మారాయి. ఆంధ్రలో 679 మండలాల్లో సుమారు 315 మండలాల్లో కరవు తాండవిస్తోంది. వాస్తవానికి గత ఏడాది వర్షాకాలంలో భారీగానే వర్షాలు పడ్డాయి, దాదాపుగా అన్ని రిజయర్వాయర్లు నిండు కుండగా మారాయి. అయితే నీటి నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. రాష్ట్రంలో అన్నదాతగా గుర్తింపు పొందిన ఉభయ గోదావరి జిల్లాలో సైతం కరవు పరిస్థితులు కనిపిస్తున్నాయి. గత సెప్టెంబరు నెలలో వేల టిఎంసీల నీటిని ధవళేశ్వరం బ్యారేజీ నుంచి సముద్రంలోకి వదిలారు. తెలంగాణలోని కాళేశ్వరం ప్రాజెక్ట్ నుంచి భారీగా నీటిని వదలడంతో ఆ ప్రభావం పోలవరం ప్రాజెక్ట్ కాఫర్ డ్యామ్‌పై పడింది. దీనితో తూర్పుగోదావరి, అల్లూరు జిల్లాలోని పలు మండలాలు ముంపునకు గురయ్యాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అయితే ఈ వరద నీటిని వడిసిపట్టుకోవడంలో అధికారం యంత్రాంగం పూర్తిగా విఫలం అయింది. ఇక రాయలసీమ పరిస్థితి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అన్నమయ్య ప్రాజెక్ట్ దెబ్బతిని గేట్టు కొట్టుకుపోవడంతో రైతులకు భారీ నష్టం కలిగింది. ముఖ్యంగా పలు ప్రాజెక్టల నిర్వహణ విషయంలో శ్రద్ధ చూపించకపోవడంతో ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ విషయంలో అనంతపురంతో పాటు రాయలసీమకు చెందిన పలు మండలాల రైతులు పోరాటం చేస్తున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారు. ఈ ఏడాది రాయలసీమలో తీవ్ర క్షామ పరిస్థితులు కనిపిస్తున్నాయి.కరవు కరాల నృత్యం చేస్తోంది. ఆరుగాలం పంటల సాగుచేసిన అన్నదాతలు విలవిలలాడుతున్నారు. వర్షాదార పంటలను సాగు చేసిన రైతులు ఆకాశం వైపుకు ఎదురు చూస్తూన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు డెడ్ స్టోరేజికి చేరింది. కెసి కెనాల్‌లో నీటి జాడ లేదు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో పరిస్థితి అగమ్యగోచరం. అదే విధంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కూడా వర్షాభావ పరిస్థితులు అన్నదాతను కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. లక్షల ఎకరాలలో సాగు చేసిన పైరు చేతికందక రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూన్నారు. రిజర్వాయర్‌లు కనీస నీటి మట్టానికి పడిపోయాయి. భూగర్భ జలాలు రోజు రోజుకో అడుగంటిపోతున్నాయి. కరవు ఘంటికలు మ్రోగాయి. అన్నదాతను ఆదుకోవాలనే ఆలోచనే పాలక పక్షానికి లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది జూన్ నుంచి అక్టోబర్ వరకూ కనీస వర్షపాతం కూడా లేక



రైతులు లబోదిబోమంటుంన్నారు. కడప,చిత్తూరు, అనంతపురం, కర్నూలు జిల్లాలలో ఖరీఫ్ సాధారణ సాగుతో పోలిస్తే సగటున 50 శాతం కూడా నమోదు కాలేదు. అన్నమయ్య జిల్లాలోని ఐదు వ్యవసాయ డివిజన్లని పరిధిలో 40 శాతం కూడా పైర్లు సాగు కాలేదు. వర్షాభావ పరిస్థితులతోనే దేశంలోనే ప్రసిద్ధిమదనపల్లెలో సాగు చేసిన టమోటా పైర్లపై పెద్ద దెబ్బపడి చరిత్రలోనే అత్యంత రేటు నమోదు కావడానికి కారణం అయింది.ఈ జిల్లాలో ఖరీఫ్‌లో సాధరణంగా పంట విస్తీర్ణ 47,881 హెక్టర్లా కాగా కేవలం 18,339 హెక్టార్లలో మాత్రమే సాగు చేసారు. వైఎస్‌ఆర్ కడప జిల్లాలో ఖరీఫ్‌లో వేరు శనెగ సాగు 5,740 హెక్టార్లలో సాగు చేయాల్సి ఉండగా కేవళం 4,303హెక్టార్లలో మాత్రమే సాగుచేసారు. ఈదారుణ పరిస్దితిలో జిల్లాలోని బుగ్గవంక,ఎగువ సగిలేరు, వానికొండ, ఎస్సార్ 1ఎస్సార్2 రిజర్వాయర్ సాగర్ ప్రాజెక్టు మైలవరం లాంటి తదితర ప్రాజెక్టులలో నీటిమట్టం పూర్తాగా డెడ్‌స్టోరేజ్‌కి చేరుకున్నాయి. అయితే బ్రహ్మంగారి మఠం, వెలుగళ్లు, పైడిపాల్లె. గండికోట రిజర్వాయర్లలో కేవలం 30శాతం మాత్రమే నీరు ఉంది, ఈ మేరకు సాగు చేసిన వరి పైరు గట్టుఎక్కే పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని ఆయా గ్రామాలకు చెందిన రైతులు ఆవేదననువ్యక్తం చేస్తున్నా రు. కనీసం వరుణుడైనా కరుణించకపోతే తమ పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారుతుందని రైతులు కలత చెందుతున్నారు. దీన్నిబట్టిచూస్తే కడప అన్నమయ్య జిల్లాలలో వర్షాబావ పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.అలాగే రాయలసీమ రైతాంగానికి వరప్రసాదిని అయిన శ్రీశైలం ప్రాజెక్టుకు ఎగువ కృష్ణా బేసిన్ నుంచి వరద నీరు రాకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం అవుతుంది. శ్రీశైలం ప్రాజెక్టు ఆధారంగానే ఉమ్మడి కర్నూలు, ఉమ్మడి కడప, ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సాగు నీరు అందుతుండేది. ఒక్క కడప జిల్లాలోనే కేసి కాలువ కింద 90వేలఎకరాలల్లో పంటలను సాగు చేసేవారు. కృష్ణా జలాలు ఆశించినస్థాయిలో శ్రీశైలంకు చేరకపోవడంతో కేసి కాలువ కింద ఆయకట్టు వెలవెలపోతోంది. కర్నూలు జిల్లాలో కరువు పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయి. సాగు చేసిన పైర్లు గట్టు ఎక్కే పరిస్థితి కనిపించడం లేదు. సత్యసాయి జిల్లాలో కరువు పరిస్థితులు మరింత దారుణంగా ఉన్నాయి. మెత్తా నికి సీమ క్షామం ఈ ఏడాది దేశానికి పట్టేడు అన్నం పెట్టే అన్నదాతను అప్పుల ఊబిలోకి నెట్టనుంది. కడప జిల్లాలో 14 రిజర్వాయర్లు ఉండగా వాటి నీటి నిల్వసామర్థ్యం 88 టిఎంపిలు కాగా గండి కోటప్రాజేక్టు మినహా ఏ రిజర్వాయర్‌లోను కనీస నీటి మట్టం నిల్వలేదు. కేవలం 40 టిఎంసిల నీరు మాత్రమే అన్ని రిజర్వాయర్లలో నీరు నిల్వ ఉంది. ఫలితంగా అయా రిజర్వాయర్ల కింద పంటలు సాగు చేసేందుకు రిజర్వాయర్ల కింద ఆయకట్టు రైతులు ధైర్యం చేయలేక పోతున్నారు. రాయల సీమ జిల్లాలలో ఖరీఫ్ సీజన్‌లో 2.75 మీటర్ల మేర భూగర్భ జలాలు తగ్గిపోవడం పరిశీలిస్తే కరువు పరిస్దితులు ఎంత తీవ్రంగా ఉన్నాయే అర్థం చేసుకోవచ్చు. పాలకులు కరువు పరిస్థితులను అంచనా వేసేందకు పంట కోత ప్రయోగాలు చేపట్టి కరవు మండలాలుగా ప్రకటించి కరవు రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పక తప్పదు.గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది కరవు తీవ్రరూపం దాల్చింది. కనీసం కరవు రైతుల పరిస్థితి గురించి ఇంతవరకూ పాలకులుఏమాత్రం పట్టించుకోకపోవడం రైతులు మరింత ఆందోళనకు గురౌతున్నారు. నాగార్జున సాగర్ నుంచి నీటిని కిందకు వదిలే పరిస్థితులు లేవు. దీనితో కృష్ణా, గుంటూరు జిల్లాలోని అనేక మండలాలు కరవు పీడిత ప్రాంతాలుగా మారాయి. దేశ వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కరవు తాండిస్తున్నాఅక్కడి ప్రభుత్వాలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లును చేస్తున్నారు, కేంద్ర ప్రభుత్వం అధికార బృందాలను పరిశీలను రాష్ట్రాలకు పంపించినప్పుడు అక్కడి ప్రభుత్వాలు సమర్థవంతంగా నివేదికలు అందించి కేంద్రం నుంచి సహాయాన్నిపొందుతున్నాయి.అయితే ఇక్కడ అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొని ఉంది. ఇప్పటికైనా సాగునీటి ప్రాజెక్టలలో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకుని పొలాలకు అంతరాయం లేకుండా నీటిని అందించే ప్రణాళికలు సిద్ధం చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.గత సంవత్సరంలో భారీగానే వర్షాలు కురిసినా ఈసారి వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి, ఆగస్టు నెలలో 12 జిల్లాల్లో సగటు వర్షం కంటే 54శాతం తక్కువ వర్షం కురిసింది. ఉత్తర కోస్తాలో కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంది. ఒకపక్క వర్షాలు కురియకపోగా,మరోపక్క రిజర్వాయర్లలో నీరు లేక పంటలు ఎండిపోయే పరిస్థితిఏర్పడింది. రుతుపవనాల సమయంలో వర్షాలు ఆశించిన మేరకు లేనిసమయంలో తుఫానుల వల్ల వర్షాలు కురిసే పరిస్థితి ఉంటుంది.ఈసారి అందుకు భిన్నంగా తుపానుల సమయంలో కూడా సరైన వర్షాలు కురియలేదు. నాలుగు రోజుల క్రితం బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం ప్రభావంవల్ల ఉత్తర కోస్తాతోపాటు దక్షిణకోస్తాకు కూడా భారీ వర్షాలు ఉంటాయని అంచనా వేశా రు అయితే అందుకు భిన్నమైన వాతావరణం నెలకొంది. వర్షాలు లేకపోగే వేసవిని తలపించే రీతిలోఎండలు కాయడంతో పైర్లు ఎండిపోతున్నాయి.కూలీలు వలసలు వెళ్లిపోతున్నారు. ఈ తరుణంలో ప్రభుత్వంఈరంగం సంక్షోభాన్ని గుర్తించి తగిన ప్రణా ళికలను సిద్ధం చేసి రైతాంగాన్ని ఆదుకోక పోతే ఉత్పత్తి రంగంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.●

---

మధ్యప్రదేశ్

# కూటమిలో బీటలు!

**ఎ.వి.వి ప్రసాద్**

బిజెపికి జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయంగా ఏర్పడిన 'ఇండియా' కూటమిలో అప్పుడే బీటలు మొదలయ్యాయా? అందుకు మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలే బాటలు వేస్తున్నాయా? అనే ప్రశ్నలకు అవుననే సమాధానమే లభిస్తుంది. నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే ఐదు రాష్ట్రాలలో మధ్యప్రదేశ్ ఒకటి. ఇక్కడ బిజెపి అధికారంలో ఉన్నా, ఈసారి తప్పకుండా పూర్తి మెజారిటీతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ ఉవ్విళ్లూరుతోంది. ఇండియా కూటమిలో అతిపెద్ద పార్టీ అయిన కాంగ్రెస్‌కు అదే కూటమిలోని మరో రెండు పెద్దపార్టీలైన జనతాదళ్ (యు), సమాజ్‌వాది పార్టీ (ఎస్పీ)లు కూడా మద్దతునిస్తాయి గనుక గెలుపు ఇక నల్లేరుపై నడకలా సాగిపోతుందని కాంగ్రెస్ భావించింది. ఆ కూటమి ఏర్పడిన తర్వాత జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ఇవే. అందువల్ల కూటమి ఎలాంటి ప్రభావం చూపనున్నదో అనే ఆలోచన కూడా చాలా మందిలో వచ్చింది.కూటమి ప్రభావం ఈ ఎన్నికలలో బాగా కనిపిస్తే, తర్వాత నాలుగైదు నెలల్లో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కూడా అనుకూల ఫలితాలే లభిస్తాయనీ, తమకు విజయావకాశాలు మెరుగుపడతాయనీ ఆ పార్టీల నాయకులు కూడా భావించారు. కానీ పురిట్లోనే సంధికొట్టినట్లు కూటమి ఏర్పడిన నాలుగైదు నెలల్లోనే బీటలువారే సూచనలు కూడా కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ మిత్రపక్షాలలో ప్రధానమైన ఎస్‌పి, జెడి(యు) సీట్ల పంపకంలో తిరుగుబాటు స్వరం వినిపించడంతో అసెంబ్లీ ఎన్నికలలో ఈ పార్టీలు ఉమ్మడి అభ్యర్థులను నిలిపే అవకాశం కనిపించడం లేదు. నవంబర్ 17న జరిగే ఎన్నికలకు నామినేషన్ల ఘట్టం పూర్తి కావస్తున్నా 'మిత్ర'పక్షాల మధ్య ఏకీభావం కనిపించకపోవడంతో కాంగ్రెస్ మరోసారి గట్టి దెబ్బతినే అవకాశం ఉన్నదనే పరిశీలకులు భావిస్తున్నారు. మిత్రపక్షాలతో సీట్లు సర్దుబాటు కాకపోవడం ఒక తలనొప్పి అయితే, పార్టీలో అంతర్గతంగా కుమ్ములాటలు పెరిగిపోవడం కాంగ్రెస్‌కు మరో పెద్దతలనొప్పిగా మారింది. చివరి నిముషం దాకా అభ్యర్థులను మార్చడాన్ని బట్టి పార్టీలో అసంతృప్తులు ఏ స్థాయిలో ఉన్నాయో తెలుస్తోంది. ముఖ్యంగా 'ఇండియా' కూటమిలో వినిపిస్తున్న అపస్వరాలు భవిష్యత్తులో కాంగ్రెస్‌కుమరిన్ని సమస్యలు తేగలవని కూడా భావిస్తున్నారు. ఏ ఎన్నికలు వచ్చినా కలిసి పనిచేయాలని కూటమిలోని కాంగ్రెస్‌కు, ఇతర పార్టీలకు మధ్య ప్రారంభంలోనే అవగాహన కుదిరింది. అయితే మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమకు ఒక్కసీటు కూడా కేటాయించకపోవడం పట్ల ఎస్పీఅధినేత అఖిలేష్ యాదవ్ మండిపడుతున్నారు. రాష్ట్రంలోని మొత్తం 230 సీట్లలో ఒక్కటి మినహా మిగిలిన అన్ని చోట్ల కాంగ్రెస్ తన అభ్యర్థులను ప్రకటించింది.



కమల్‌నాథ్

దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అఖిలేష్ తమ పార్టీ అభ్యర్థులను కూడా ప్రకటించారు.ఎస్పీకి ఐదు సీట్లు ఇస్తామని కాంగ్రెస్ తొలుత వాగ్దానం చేసింది. ఆ మేరకు ఆ రెండుపార్టీల మధ్య ఒక అవగాహన కుదిరింది కూడా. కానీ చివరికి 229 సీట్లలో కాంగ్రెస్ తన అభ్యర్థులను ప్రకటిచింది. ఇందుకు ప్రధాన కారణం కాంగ్రెస్‌లోని నేతల ఒత్తిడులే. ఏ సీటు విషయంలోను నేతల నుంచి రాజీ ధోరణి కనిపించకపోవడంతో చివరికి వారికే టిక్కెట్లు ఇచ్చింది. కాంగ్రెస్ అగ్రనేతలు కమల్‌నాథ్, దిగ్విజయ్ సింగ్‌లు తమపార్టీ నేతలను చివరివరకు చుట్టూతిప్పుకొని చివరికి మొండిచేయి చూపారంటూ అఖిలేష్ చేసిన వ్యాఖ్య సంచలనం సృష్టించింది. ముందు ముందు ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ కూడా ఇదే పరిస్థితి ఎదుర్కొనవలసి వస్తుందని అప్పుడే హెచ్చరిక కూడా ఆయన చేశారు. కాంగ్రెస్ పిసిసి చీఫ్ అయిన కమల్‌నాథ్ ఇటు అభ్యర్థుల నుంచి, అటు అధిష్టానం నుంచి వచ్చే ఒత్తిడులు తట్టుకోలేక తప్పించుకు తిరుగుతున్నారని కూడా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక జెడి(యు) కూడా ఎస్పీ తరహాలోనే కాంగ్రెస్‌ను నిశితంగా విమర్శిస్తోంది. కాంగ్రెస్ తమకు కూడా అటువంటి అన్యాయమే చేసిందనీ, అందువల్ల తాము కూడా స్వతంత్రంగా బరిలోకి దిగుతున్నామనీ ఆ పార్టీ అధినేత, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ప్రకటించ డాన్ని బట్టి కూటమిలోని మరో పెద్దపార్టీ కూడా కాంగ్రెస్‌ను వ్యతిరేకిస్తున్నదనే అభిప్రాయమే వినిపిస్తోంది. కాంగ్రెస్‌కు మిత్రపక్షం కారణంగా మధ్యప్రదేశ్‌లో తన ఉనికిని చాటుకోవాలని భావించి కనీసం ఐదు సీట్లివ్వాలని జెడి(యు) కోరింది. తొలుత ఆ డిమాండ్‌ను కూడా కమల్‌నాథ్ ఆమోదించారు గాని, చివరికి జెడియుకు ఒక్క సీటు కూడా కేటాయించలేకపోయారు. దానితో తాము కూడా ఒంటరిగా పోటీ చేస్తామని నితీష్ ప్రకటించారు. అయితే ఎస్పీకి ఉన్న బలం మధ్యప్రదేశ్‌లో జెడి(యు)కు లేకపోవడంతో ఒంటరి పోటీవల్ల ఆపార్టీకి ఎలాంటి ప్రయోజనం ఉండదని పరిశీలకులు భావిస్తున్నారు. ఎస్పీకి మధ్య ప్రదేశ్‌లోని కొన్ని నియోజకవర్గాలలో బలమైన ఓటు బ్యాంకు ఉండడంతో రెండు,మూడు స్థానాల వరకు గెలుపొందే అవకాశాలున్నాయి. ఎస్పీ తొమ్మిది మంది అభ్యర్థులతో తొలుత జాబితా విడుదల చేసింది. తర్వాత మరో 24 స్థానాలకూ అభ్యర్థులను ప్రకటించింది. వాటిలో చాలా చోట్ల కాంగ్రెస్, ఎస్పీ అభ్యర్థులు ముఖాముఖి తలపడుతున్నారు. ఎస్పీ చీల్చే ఓట్ల వల్ల బిజెపికి మేలు జరుగుతుందనీ, కాంగ్రెస్ మరింత నష్టపోతుందనీ వినిపిస్తోంది. కూటమి వైఫల్యాలు ఇలా పెరిగితే జాతీయ ఎన్నికల్లో 'ఇండియా' ఏం ప్రభావం చూపుతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఆ పార్టీల తీరు ఇలాగే ఉంటే, లోక్‌సభ ఎన్నికల్లో కూడా 'ఇండియా' కూటమి ఏమీ ప్రభావం చూపకపోవచ్చనే అభిప్రాయమే వినిపిస్తోంది. జెడియు, ఎస్పీ కూటమిలో లేనట్లయితే మిగిలిన పార్టీలు ఉన్నా ఎక్కువ ప్రభావం ఉండదనే అంటు న్నారు. ముందు ముందు ఈ పార్టీల వైఖరి ఎలా ఉంటుందో చూడాలి. ●


---

పాకిస్థాన్

# దశ తిరిగిందా!

**గన్ని మోహన్**

మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ గతవారం తిరిగి పాక్‌లోకి ప్రవేశించడంతో రాజకీయ కార్యకలాపాలలో ఒక్కసారిగా 'చురుకుదనం' వచ్చింది. నాలుగేళ్ల 'అజ్ఞాతవాసం' తర్వాత ఆయన మళ్లీ స్వదేశానికి రావడంతో ఆశ్చర్యమేమీ లేకపోయినా అప్పుడు ఎందుకు వెళ్లారు? ఇప్పుడెందుకొచ్చారు? అనే ప్రశ్నలే అందరిలో తలెత్తుతున్నాయి. ఎందుకంటే నాలుగేళ్ల క్రితం ఆయన లండన్ వెళ్లిపోయి చికిత్స కోసమంటూ చాలాకాలం ఉన్నారు. తర్వాత స్వస్థత చేకూరినా తిరిగిరాలేదు. లండన్‌లోనే ఉన్నారో, ఇంకెక్కడైనా వెళ్లారో కుటుంబ సభ్యులు, అంతరంగిక మిత్రులకూ మాత్రమే తెలిసి ఉండవచ్చు.దానికి ప్రధాన కారణం ఆయన బలవంతంగా అప్పుడు పాక్ నుంచి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడడమే. గతంలో మూడుసార్లు ప్రధానమంత్రిగా ఉన్నా,దాని వెనుక సైన్యం మద్దతు బలంగా ఉండడంతో మళ్లీమళ్లీ అధికారంలోకి రాగలిగారు. చివరికి పదవిని కోల్పోయింది కూడా ఆ సైన్యం వల్లనే. అయితే, గతవారం తిరిగి లాహోర్‌కు వచ్చినపుడు కనిపించిన జనస్పందనను చూస్తే,ప్రజలలో ఆయనకు గలఆదరణ ఎంతమాత్రం తగ్గలేదనే అనిపిస్తుంది.ఆయన పునరాగమనంలో కూడా 'సైనికపాత్ర' ఉండవచ్చు. ప్రస్తుతం జైలులో ఉన్న తాజా మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కు దీటైన నేత అవసరం ఉన్నందునే నవాజ్‌ను సైన్యం మళ్లీ రప్పించి ఉంటుందనే అభిప్రాయం అందుకే వినిపిస్తోంది. ఆయన వచ్చిన మూడురోజుల్లోనే కోర్టు నుంచి బెయిల్ లభించడం కూడా నాటకీయంగానే జరిగింది.'లయన్ ఆఫ్ పంజాబ్'గా పేరు తెచ్చుకున్న నవాజ్ షరీఫ్ రాజకీయాలలో 'ఎదురులేని మనిషి' అనిపించుకొన్నా, కొన్ని సందర్భాలలో సైనిక పాలకులకు తలొగ్గక తప్పలేదు. 2017లో సైన్యం ఆగ్రహానికి గురై ప్రధాని పదవిని కోల్పోవడం, తర్వాత అవినీతి కేసుల్లో శిక్షపడి లండన్‌కు వెళ్లిపోవడం బాహ్యంగా కనిపించే అంశాలే అయినా,తల్లి, భార్య చనిపోయినా ఆయన స్వదేశానికి రాలేకపోయారంటేనే అంతకుమించిన బలమైన కారణాలు ఇంకా ఏవో ఉంటాయనే అనిపిస్తుంది. ఆయన స్థాపించిన 'పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్' (పిఎంఎల్ఎన్) పార్టీ కూడా ఈనాలుగేళ్లుగా స్తబ్దుగానే ఉండిపోయింది. మూడుసార్లు ప్రధాని అయినా ఒక్కసారి కూడా పదవీకాలాన్ని పూర్తి చేయలేకపోయారు.ఆయన సోదరుడు షహబాజ్ ఒక సందర్భంలో సంకీర్ణ ప్రభుత్వానికి నాయకత్వంవహించినా, ఆయన కూడా పదవిని నిలుపుకొనలేకపోయారు. బెనజీర్ భుట్టో, హత్య తర్వాత ఆమె పార్టీ కూడా రాణించకపోవడం,మరో పెద్దపార్టీ లేకపోవడంతో పాక్ రాజకీయరంగంలో 'పెద్ద వెలితి' ఏర్పడింది.ఇప్పుడునవాజ్ తిరిగిరావడంతో ఆ వెలితి భర్తీ కావచ్చనే పరిశీలకులు భావిస్తున్నారు.సైన్యం2017లో నవాజ్‌ను పదవీచ్యుతిని చేసిన తర్వాత గత ఐదేళ్లలో ఐదుగురు ప్రధానమంత్రుల య్యారు. క్రికెట్‌స్టార్‌గా ఒకప్పుడు రాణించిన ఇమ్రాన్ ఖాన్ కూడా రాజకీయాల్లోకి వచ్చి ఓ కుదుపు కుదిపినా అవినీతి కుంభకోణాల ఊబిలో చిక్కుకొని ప్రస్తుతం జైలుశిక్ష అనుభస్తున్నాడు. తర్వాత సైన్యంతో నవాజ్ రాజీపడడం వల్లనే అతని తమ్ముడు షహబాజ్‌కు అధికారం లభించిందని భావించారు. రెండు తీవ్రమైన అవినీతి కేసుల్లో అరెస్టయిన నవాజ్ చికిత్స నిమిత్తం లండన్ వెళ్లిపోయినా,సైన్యంతో మంతనాలు సాగిస్తూనే ఉన్నారని, రాజీ కుదరడం వల్లనే తిరిగి సొంత గడ్డపైకి రాగలిగారనీ అంటున్నారు.గతంలో అల్-అజీజియా కేసులో ఆయనకు పడిన ఏడుసంవత్సరాల జైలుశిక్షను పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది. మరో రెండు అవినీతి కేసుల్లో ప్రత్యేక కోర్టులు ఆయనకు బెయిలు మంజూరు చేశాయి. దానితో ఆయన ఎన్నికల పోటీకి ఇక అడ్డులేదని పరిశీలకులు భావిస్తున్నారు. జనవరిలో జరిగే సాధారణ ఎన్నికల్లో మళ్లీ నవాజ్ ప్రభుత్వాన్ని రప్పించి ఇమ్రాన్‌ను




నవాజ్ షరీఫ్

శాశ్వతంగా జైలులో ఉంచడం సైన్యం ఎత్తుగడ అయి ఉండవచ్చు. ప్రస్తుతం అటువంటి సంకేతాలే కనిపిస్తున్నాయి. అధికారిక రహస్యాల వెల్లడి కేసులో కూడా ఇమ్రాన్ అరెస్టవడంతో ఆయనను విడుదల చేయడంగాని, బెయిలు ఇవ్వడంగాని జరగకపోవచ్చనే తెలుస్తోంది.తన నిర్బంధంపై ఆయన గత బుధవారం ఇస్లామాబాద్ హైకోర్టుకు అప్పీలు చేశారుగాని, ఆయనకు ఎలాంటి ఊరట లభించే అవకాశాలు లేకపోవచ్చు.గత సంవత్సరం ఏప్రిల్‌లో అవిశ్వాస తీర్మాణం ద్వారా ఇమ్రాన్ ప్రభుత్వాన్ని తొలగించడం, తర్వాత ఆయనకు జైలుశిక్ష విధించడంలో పాక్‌లో తీవ్ర అనిశ్చిత పరిస్థితి ఏర్పడిందనే చెప్పాలి. ఆపద్ధర్మ ప్రభుత్వం ఏర్పాటైన, షెహబాజ్‌ను నాయకత్వ పటిమ లేకపోవడం వల్ల అంతర్జాతీయంగా పాక్ మరికొన్ని సమస్యలు ఎదుర్కొనవలసిన పరిస్థితి కూడా ఏర్పడింది. ఈ దశలో నవాజ్ సైన్యంతో రాజీపడడం, ఎన్నికల కమిషన్ జనరి చివరిలోగా సాధారణ ఎన్నికలు జరుపుతామని ప్రకటిండంతో మళ్లీ రాజకీయ వాతావరణం వేడెక్కింది. అమెరికా కూడా నవాజ్ పట్ల సానుభూతితో ఉందని అంటున్నారు. ఇమ్రాన్ కంటే నవాజ్ ప్రధానిగా ఉంటేనే తనకు మేలని అమెరికా భావిస్తున్నట్లు న్యూయార్క్ పత్రికలు పేర్కొంటున్నాయి. ఈ కారణాలన్నింటిని వల్లనే నవాజ్ కోర్టు శిక్షల నుంచి తేలికగా బయటపడ్డారనీ, గతవారం ఆయనను హైకోర్టులో హాజరుపరచినప్పుడు కొద్ది నిమిషాలలోనే తేలికగా స్వేచ్ఛ లభించిందనీ తెలుస్తోంది. రెండు అవినీతి కేసులలో ఆయనకు పడిన శిక్షను కూడా హైకోర్టు సస్పెండ్ చేయడంతో ఆయనకు పూర్తి స్వేచ్ఛ లభించినట్లయింది. వచ్చే ఎన్నికల్లో నవాజ్‌పార్టీ పిఎంఎల్(ఎన్) విజయం సాధిస్తే సైన్యం చెప్పినమాట నవాజ్ వింటారో, లేక ఆయన చెప్పిన మాటను సైన్యమే వింటుందో చూడాలి. నాలుగోసారి ప్రధాని అయిన తర్వాతనైనా ఆయన పూర్తికాలం పదవిలో కొనసాగగలిగితే పాక్ రాజకీయం మారినట్లే అనుకోవాలి. ●

---

# ఆధిపత్య భావజాలం అంతరించడం అవసరం



సుంకవల్లి సత్తిరాజు

స్వేచ్ఛగా జీవించే హక్కును కాలరాయడం, కోట్లాది మంది విధిరాతలను తామే నిర్ణయించడం,తమ దురహంకారానికి, ఉన్మాదానికి, ఉద్వేగానికి అమాయకుల ప్రాణాలను బలిపెట్టడం, మానవ ప్రపంచంలో చోటు చేసుకుంటున్న వికృత నైజానికి పరాకాష్ఠ.నాగరిక ప్రపంచంలో ఆధిపత్యం కోసం ప్రజలను హింసించడం అత్యంత అనాగరికం.ఇప్పటికే ఈ ప్రపంచంలో ఎన్నోయుద్ధాలు జరిగాయి. రెండు మహాప్రపంచ సంగ్రామాలు మిగిల్చిన చేదు అనుభవాల ఫలితాలను ఇంకా మనం చవిచూస్తూనే ఉన్నాం. అయినా ఈ యుద్ధాల నుండి గుణపాఠాలు నేర్చుకోలేకపోయాం.మానవ కళేబరాల గుట్టల్లో విజయంకోసం శ్రమిస్తున్న యుద్ధోన్మాదులు వాస్తవం గ్రహించాలి. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం తర్వాత ప్రచ్ఛన్న యుద్ధం పరిసమాప్తమైందని,ప్రపంచ శాంతి నెలకొంటుందని ఊహించాం.కానీ అమెరికా, రష్యాల ఆధిపత్య భావజాలం అంతరించలేదు. ప్రపంచానికి యుద్ధోన్మాద ముప్పు తొలగలేదు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్యకొనసాగుతున్న యుద్ధం ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. రోజుల్లో ముగుస్తుందనుకున్న యుద్ధం గత ఇరవై నెలలుగా అప్రతిహతంగా కొనసాగుతున్నది. ఇప్పటికే ఈ యుద్ధంలో వేలాది మంది సైనికులు హతులయ్యారు. వందలాది మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.ఎంతో మంది క్షతగాత్రులయ్యారు.ఇరువైపులా భారీనష్టం సంభవించింది. ఎక్కడ చూసినా ఆక్రందనలు.ఎక్కడ చూసినా పీనుగుల గుట్టలు, ఎక్కడ చూసినా కన్నీటి సుడిగుండాలు.మానవ రక్తం ఏరులైపారుతున్నది. అయినా చలనం లేని ప్రపంచం చోద్యం చూస్తున్నది. మా వరకూ రాదులే అనుకుంటూ మొద్దునిద్దుర నటిస్తున్నది. అమెరికా సారధ్యంలోని నాటో హుంకరింపులు, అణ్వాయుధ బలిమితో రష్యా కవ్వింపులు వెరసి ఉక్రెయిన్ రణక్షేత్రంలో రక్తపుటేరులను పారిస్తున్నది. ఎవరి ప్రయోజనాలు వారికి ముఖ్యం. యుద్ధాల వలన వినాశనమే తప్ప ప్రపంచానికి ఒరిగేదేమీ లేదు. గతించిన చరిత్ర మిగిల్చిన గాయాల నుండి గుణపాఠాలు నేర్వకుండావివిధ దేశాలు అహంకారంతో యుద్ధమేఘాలను సృష్టించి ప్రజలను భయోత్పాతానికి గురి చేయడం క్షంతవ్యం కాదు. చిరుచినుకులే పెనువానగా మారి, మహాప్రళయానికి దారితీసినట్టు వివిధ దేశాల మధ్యనెలకొన్న చిన్నచిన్న తగాదాలు యుద్ధానికి దారితీసే పరిస్థితులు ఏర్పడడం ఆందోళనకరం. గతమంతా రుధిరంతో తడిసిన నేలంతా యుద్ధాల వలనకలిగే విలయాలకు సాక్షీభూతం. అయినప్పటికీ యుద్ధంవైపే మానవ పయనం మరుభూమికి మరో దగ్గర దారిలా అగుపిస్తున్నది.అమెరికా దురహంకారానికి అప్పటి సోవియెట్ యూనియన్ అడుగడుగునా అడ్డుపడేది. ప్రపంచ దేశాల మెప్పుకోసం ప్రజాస్వామ్యంవైపు పరిపాలన అంటూ అప్పటిసోవియెట్ సారధి మిఖాయిల్ గోర్బచేవ్ తీసుకొచ్చిన సంస్కరణలు సోవియెట్ యూనియన్‌ను విచ్ఛిన్నం చేశాయి. బైపోలార్ వరల్డ్ విచ్ఛిన్నమై అమెరికా నాయకత్వంలో యూనిపోలార్ వరల్డ్ ఆవిర్భవించింది. అయినా అమెరికా,రష్యాల మధ్య విభేదాలు అంతం కాలేదు.ఆధిపత్యపోకడలు అంతరించలేదు.ఒకప్పటి తన భూభాగమైన ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరాలని నిర్ణయించుకోవడాన్ని రష్యా జీర్ణించుకోలేకపోయింది. అమెరికా కుటిలనీతిని పరిపాలనా అనుభవం లేని జెలెన్‌స్కీ అర్థంచేసుకోలేదు.ప్రస్తుతంజరుగుతున్న ఉక్రెయిన్, రష్యాయుద్ధ బీభత్సం.ఈ యుద్ధంలో ఎవరు గెలిచినా నిజంగా ఓడింది ఉక్రెయిన్ మాత్రమే అవుతుంది. కుప్పకూలిన ఆర్థికవ్యవస్థ శిథిలమైన ఆకాశహార్మ్యాలు దెబ్బతిన్న ప్రజాజీవనం, ఇలా ఎటు చూసినా ఉక్రెయిన్ భారీమూల్యమే చెల్లించింది. ఉక్రెయిన్ పునర్నిర్మాణం ఇప్పట్లో సాధ్యంకాని పని. ఇకనైనా ప్రపంచం ఈ యుద్ధాలను నివారించాలి. నడుస్తున్నచరిత్రను ఒకసారి పరిశీలించుకోవాలి. ఉగ్రవాదం పేరుతో సామ్రాజ్య వాదకాంక్షతో ప్రస్తుతం ప్రపంచంలో చోటుచేసుకుంటున్న పరిణామాలను గమనించి అప్రమత్తంగా మెలగాలి. ప్రపంచంలో మరోబలమైన దేశం చైనా కూడా సామ్రాజ్యవాద కాంక్షతో చెలరేగిపోతున్నది.ప్రస్తుతం భారత్‌పట్ల చైనా ప్రదర్శిస్తున్న మొండివైఖరి ఆక్షేపణీయం. ఇరు దేశాల నడుమ యుద్ధం కనుక సంభవిస్తే కలగబోయే విపత్కర



పరిణామాలు కేవలం ఇరుదేశాలకే కాదు యావత్ ప్రపంచ మానవాళి మనుగడకే శరాఘాతం.1956 నుంచి భారత్ చైనాల మధ్య సంబంధాలు క్షీణించడం ప్రారంభించాయి. భారత్,చైనా, మయన్మార్‌ల మధ్య కుదిరిన పంచశీల ఒప్పందానికి ఆరున్నరదశాబ్దాలు దాటింది.చైనాతో సత్సంబంధాలు మాత్రం నెలకొనలేదు. భారత్, చైనాల మధ్య సరిహద్దురేఖ వాస్తవాధీన రేఖను చైనా గౌరవించదు. చైనా కన్ను సియాచిన్ గ్లేసియర్‌పై ఉంది. లడఖ్‌లో చైనా కవ్వింపులు దేనికి సంకేతం? భారత ఈశాన్య రాష్ట్రాలపై చైనా కన్నుపడడం ఆక్షేపణీయం. అందువలనే భారత్ చైనా పట్ల కఠిన వైఖరి అవలంభిస్తున్నది. చైనా-మయన్మార్, ఇండియా, చైనాల మధ్య సంబంధాలు క్షీణించాయి. భారతదేశానికి, ఇతర దేశాలకు విదేశాంగ విధానాల్లో చాలా వ్యత్యాసం ఉన్నది. అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి ఉండడం కూడా భారత్‌కు ప్రపంచంలో విశ్వసనీయత సంపాదించి పెట్టింది. అదే సందర్భంలో భారతదేశ శాంతి వచనాలు పరాయి పాలకులు అసమర్థతగా భావించారు. అయితేక్రమేపీ భారతదేశం కూడా ఈవాస్తవాన్ని గ్రహించి, దూకుడుగా ముందుకు సాగడం హర్షదాయకం.భారతదేశానికి ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఇతర దేశాలవల్ల పీడించబడ్డ వారికి ఆశ్రయం కల్పించిన నేపథ్యం ఉంది. బంగ్లాదేశ్ విమోచనలో కీలక భూమిక పోషించడంలోనూ,టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు ఆశ్రయం కల్పించడంలోను, అప్పటి పాలస్తీనా నాయకుడు దివంగత యాసర్ అరాఫత్‌కు మద్దతు నివ్వడంలోను,ఎల్.టి.టి.ఇ దాడుల నుండి శ్రీలంకను కాపాడటంలోనూ భారతదేశం పోషించిన పాత్ర శ్లాఘనీయం. అయితే ఈ చర్య వలన భారత్‌కు జరిగిన నష్టం భర్తీ చేయలేనిది. ఇటీవల ఇజ్రాయిల్‌పై హమాస్ జరిపిన దాడి అమానుషం.ఈ విషయంలో భారత్‌తోసహా పలుదేశాలు ఇజ్రాయిల్‌కు అండగా నిలబడ్డాయి.మనదేశ ప్రయోజనాలను సైతంపక్కన పెట్టి, బలహీన దేశాల పట్ల భారతదేశం చూపించిన ఔదార్యం చరిత్రకు అందని త్యాగాల సమాహారం. చైనా అండ చూసుకుని, రెచ్చిపోయిన నేపాల్, పాకిస్థాన్‌లు ఇప్పుడు భారతదేశాన్ని స్తుతించడం 'అందితే జుట్టు అందకపోతే కాళ్లు' అన్న చందంగా ఉంది. భారతదేశం అణ్వస్త్ర దేశమైనప్పటికీ, మొదటగా తాను ఏదేశంపైనా అణ్వస్త్రాలను ప్రయోగించబోనని భారత్ స్వీయనియంత్రణ విధించుకుంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ అడుగడుగునా భారత్ భద్రతకు ముప్పుగా మారిన పాకిస్థాన్‌తో ఎన్నో శాంతి ఒప్పందాలు కుదుర్చుకుంది.పాక్ పాలకులు అన్ని ఒప్పందాలను కాలరాస్తూ భారత్‌ను ఇబ్బందులకు గురిచేశారు. పంజాబ్ కాశ్మీర్‌లలో పాక్ దురాగతాలను చరిత్ర మరువరాదు. కాశ్మీర్ యువతను రెచ్చగొట్టి భారత్‌పై విద్వేషాలను రెచ్చగొట్టడం,జీహాద్ పేరుతో ఉగ్రవాదులను తయారు చేసి, ప్రజల ధన,మాన ప్రాణాలతో చెలగాటమాడిన పాక్ ప్రస్తుత పరిస్థితి అత్యంత ఘోరంగా ఉంది. దశాబ్దాల తరబడి భారత్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ చైనాతో అంటకాగడం వలన పాక్‌కు ఒనగూడిన ప్రయోజనం శూన్యం. పాక్ తాను నాశనమైనప్పటికీ భారత్‌ను అన్ని రకాలుగా ఇబ్బంది పెట్టాలనిప్రయత్నించింది. ఇప్పుడు ఆ దేశ ప్రజలే పాకిస్థాన్‌ను భారత్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేయడం గమనార్హం.కాగల కార్యం గంధర్వులే తీర్చినట్టుగా పాక్ ప్రజలే భారత్ వైపు నిలబడుతున్నారు. భారతదేశానికి పొరుగున ఉన్న శ్రీలంకలోకి అడుగుపెట్టాలని చైనా ప్రయత్నించింది. హిందూ సముద్ర జలాల్లో తిష్టవేసి భారత్ సమగ్రతను దెబ్బతీయాలని చైనా విశ్వప్రయత్నం చేసింది. శ్రీలంకను అప్పట్లో ముంచింది గతంలో ఎల్‌టిటిఇని అదుపుచేయాలనే నెపంతో శ్రీలంకలోకి అడుగుపెట్టడానికి యత్నించిన చైనాకు అప్పటి రాజీవ్ గాంధీ ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. రెండవ ప్రపంచ సంగ్రామం చివరిదశలో జపాన్ నగరాలైన హిరోషిమా నాగసాకి నగరాలు అణువిధ్వంసంతో అతలాకుతలమైపోయాయి. ఈనాటికీ అక్కడి ప్రజలు నాటి అణుయుద్ధ ప్రభావం నుండి కోలుకోలేదు.విధ్వంసం చేయడంసులభం. నిర్మాణమే కష్టం.గత ప్రపంచ యుద్ధాల అనుభవ సారాంశమిదే. ప్రస్తుత ప్రపంచ మనుగడ వివిధ దేశాల ముఖ్యంగా అగ్రరాజ్యాల విజ్ఞతపైనే ఆధారపడి ఉంది.సామ్రాజ్య విస్తరణకు, యుద్ధకాంక్షకు స్వస్తిచెప్పి, శాంతియుతమైన వాతావరణంలో సమస్యల పరిష్కారానికి నిష్పక్షపాతమైన, అరమరికలు లేని ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనాలి.యుద్ధతంత్రానికి స్వస్తి చెప్పి శాంతిమంత్రం జపించడమే ప్రస్తుత ప్రపంచసమస్యలకు,యుద్ధ నివారణకు ఏకైక సూత్రం. విద్వేషాలు రగిలి ఉన్మాదమే సామ్రాజ్యవాదమై గర్జిస్తే నింగినంటిన మానవఖ్యాతి మసకబారి మానవత్వం మోడుగామారుతుంది.గతకాలంలో జరిగిన యుద్ధఫలితాలు ప్రపంచానికి విషాదగేయాలను మిగిల్చాయి. చెడు ఫలితాలతో చేదు అనుభవాలను పాఠాలుగా నేర్వాయి. ఈ పాఠాలు గుణపాఠాలు కావాలి. భవిష్యత్తులో యుద్ధాలంటే భయోత్పాతం కలగాలి.ప్రపంచ శాంతి కోసం పాటుబడే మరో అంతర్జాతీయ వేదిక కావాలి. ●

29-10Pg5:Layout 1 1/1/02 6:31 AM Page 1







# ఇజ్రాయెల్ దాడిలో హమాస్ వైమానిక దళాధిపతి హతం

## భూతలదాడులు పెరగడంతో హోరాహోరీ పోరు

**జెరుసలెం,అక్టోబరు 28**: హమాస్‌కు చెందిన వైమానిక దళ అధిపతి ఇస్సామ్ అబూ రుక్బే.. ఇజ్రాయిల్ వైమానిక దాడుల్లో హతమయ్యాడు. శుక్రవారం రాత్రి జరిగిన దాడిలో అతను చనిపోయినట్లు ఇజ్రాయెల్ పేర్కొన్నది. హమాస్ ఉగ్రగ్రూపుకు చెందిన డ్రోన్లు, ఏరియల్ వెహికల్స్, ప్యారాగ్లైడర్స్ ఏరియల్ డిటెక్షన్ సిస్టమ్స్‌ను అబూ రేక్బ మేనేజ్ చేసేవాడని ఇజ్రాయిల్ మిలిటరీ పేర్కొన్నది. అక్టోబర్ 7వ తేదీన అబూ ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన భీకర రాకెట్ దాడిలో అబూ రుక్బే కీలక పాత్ర పోషించనట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. రుక్బే ఆదేశాల ప్రకారమే హమాస్‌కు చెందిన పారాగ్లైడర్లు దక్షిన ఇజ్రాయెల్ భూభాగంలోకి వచ్చినట్లు ఐడీఎఫ్ తెలిపింది. తమ రక్షణ దళాల పోస్టుపై డ్రోన్లతో దాడి చేసింది కూడా రేక్బేవల్లే అని ఇజ్రాయిల్ పేర్కొంది. అక్టోబర్ 14వ తేదీన జరిగిన దాడిలో హమాస్ ఏరియల్ ఫోర్సెకకుచెంది మాజీచీఫ్ మురాద్ అబూ హతమైనట్లు గతంలో ఐడీఎఫ్ పేర్కొన్న విషయం తెలిసిందే.

### 100 ఫైటర్ జెట్స్‌తో గాజాపై అటాక్

శుక్రవారం రాత్రి వంద ఫైటర్‌జెట్స్‌తో విరుచుకుపడింది. ఇజ్రాయెల్ హమాస్ టార్గెట్లను ధ్వంసం చేసింది. సుమారు 150 టార్గెట్లను పేల్చివేసినట్లు ఐడీఎఫ్ తెలిపింది. గాజాపై స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ భీకర దాడి చేసింది. శుక్రవారంరాత్రి సుమారు 100ఫైటర్ జెట్‌తో అటాక్‌చేసినట్లు తెలుస్తోంది.హమాస్‌కు చెందిన వందలాది టార్గెట్లను ధ్వంసం చేశారు. సుమారు వంద ఫైటర్ జెట్స్‌తో అటాక్ చేశామని ఇజ్రాయెల్ ఎయిర్‌ఫోర్స్ ఆపరేషన్స్ బ్రి గేడర్ జనరల్ గిలాడ్ కీనన్ తెలిపారు. గాజా స్ట్రిప్‌లోఉన్న ఉత్తర భాగాన్ని ఇజ్రాయెల్ దళాలు లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. గ్రౌండ్ ఆపరేషన్‌కు చెందిన టెంపోను ఇజ్రాయిల్ ఆర్మీ పెంచుతున్నట్లు స్పష్టమవుతోంది. భారీస్థాయిలో పేలుళ్లు జరిగినట్లు ప్రత్యేక్ష సాక్ష్యులు చెబుతున్నారు.వైమానిక దాడితో కమ్యూనికేషన్ వ్యవస్థలన్నీ దెబ్బతింటున్నాయి.

### 200 హెలికాప్టర్లతో ఇరాన్ యుద్ధ విన్యాసాలు!

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం మధ్య ఇరాన్ సైన్యం 200 హెలికాప్టర్లతో యుద్ధ విన్యాసాలు ప్రారంభించింది. ఇరాన్ మీడియా ఈ సమాచారాన్ని ప్రపంచం ముందు వెల్లడించింది. మధ్య ప్రాచ్యంలో యుద్ధ భయాల మధ్యప్రణాళికా బద్ధంగా ఇరాన్‌కు చెంది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ .. ఎస్ఫహాన్‌లో రెండు రోజుల సైనిక విన్యాసాలను ప్రారంభించారు. ఇఆర్ ఆర్మీ కమాండర్ ఒకరు ఇరాన్ ప్రభుత్వ మీడియాతో మాట్లాడుతూ' ఈ మాక్ డ్రిల్ వెనుక ఉన్న ఉద్దేశనయం ఇరాక్‌కున్న శత్రువులను హెచ్చరించడమేనని అన్నారు. ప్రస్తుతం ఇజ్రాయెల్ హమాష్ మధ్య యుద్ధంలో హమాస్‌కు ఇరాన్ బహిరంగంగా



మద్దతు ఇస్తోంది.ఇరాన్ సైన్యం యుద్ధ విన్యాసాలు చేపట్టిన నేపథ్యంలో ఇరాన్ విదేశాంగ మంత్రి హోస్సేన్ అమీర్ అబ్దుల్లా హియాన్ ఒక ప్రకటన విడుదల చేసి, ఇజ్రాయెల్‌కు బహిరంగ హెచ్చరిక జారీ చేశారు.' గాజాపై ఇజ్రాయెల్ తన యుద్ధ నేరాలను ఆపకపోతే, ఆ దేశం ఇతర కూటములతో కూడా పోరాడవలసిన దుస్థితికిచేరుకుంటుందని, అప్పుడు ఆదేశం ఎదుర్కొబోయే పరిస్థితులను ఆపడం అసాధ్యమని హెచ్చరించారు. కాగా ఇరాన్ హెచ్చరికలు మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసేలా ఉన్నాయని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అతిపెద్ద ఆస్పత్రే కాదు.. హమాస్ ప్రధాన కార్యాలయమూ అదే: ఇజ్రాయెల్ ఆరోపణ

గాజాలోని అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి.. హమాస్ ఉగ్రవాద కార్యకలాపాలకు ప్రధాన కార్యాలయంగానూ ఉందని ఇజ్రాయెల్ ఆరోపించింది. ఉగ్రసంస్థ హమాస్ నెట్‌వర్క్‌ను నాశనం చేయడమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులకు పాల్పడుతోంది. పూర్తిస్థాయి భూతల దాడులకు సన్నాహకంగా కొన్ని రోజులుగా గాజాలోని లక్షిత ప్రాంతాలపై విరుచుకుపడుతోంది. ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ సైన్యం ఐడిఎఫ్ కీలక విషయం వెల్లడించింది. గాజాలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆస్పత్రి అయిన 'అల్-షిఫా' కేవలం హాస్పిటల్ మాత్రమే కాదని, అది హమాస్ ఉగ్ర కార్యకలాపాలకు ప్రధాన కార్యాలయంగా కూడా ఉందని ఆరోపించింది. దీనికి సంబంధించి నిఘా వర్గాల ఆధారిత ఓ యానిమేటెడ్ విడియోను ఎక్స్' వేదికగా విడుదల చేసింది.

ఆస్పత్రి భవనం కింద భూగర్భంలో ఓ నివాసం ఉన్నట్లు విడియోలో ఐడిఎఫ్ చూపించింది. గాజాలోని రహస్య ఉగ్రవాద స్థావరాలను బట్టబయలు చేస్తామని హెచ్చరించింది. మరోవైపు శుక్రవారం రాత్రి జరిపిన వైమానిక దాడుల్లో హమాస్ ఉగ్రవాది అబు రకాబా హతమైనట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. హమాస్ యుఎవిలు, డ్రోన్లు పారాగ్లైడర్లు, ఏరియల్ డిటెక్షన్, డిఫెన్స్‌కు అతడే బాధ్యత వహించినట్లు తెలిపింది. ఈ నెల 7న ఇజ్రాయెల్‌పై జరిపిన దాడి ప్రణాళికలో అబురకాబా పాలుపంచుకున్నాడని, పారాగ్లైడర్‌లతో ఇజ్రాయెల్‌లోకి చొరబడిన ఉగ్రవాదులకు సూచనలు ఇచ్చాడని పేర్కొంది. ఇజ్రాయెల్ పోస్టులపై డ్రోన్ దాడులకూ బాధ్యత వహించినట్లు ఆరోపించింది.

ఇదిలా ఉండగా ఇంధనం, ఆహారం, విద్యుత్ కొరతతో అల్-షిఫా ఆస్పత్రిలో పరిస్థితులు దయనీయంగా మారాయి. వైమానిక దాడుల నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు గానూ పౌరులు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో ఆస్పత్రి కిక్కిరిసి పోయింది. ఇక్కడి ఇంక్యుబేటర్లలో ఉన్న శిశువుల విషయంలో ఎన్ఐసియు వైద్యులు ఆందోళన చెందుతున్నారు. ఇంక్యుబేటర్లకు విద్యుత్ సరఫరా నిలిచి పోతే అనేకమంది శిశువులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన చెందుతున్నారు. వెంటనే అవసరమైన వైద్య సామగ్రిని పంపించాలని, లేదా భారీ విపత్తు ఎదురవుతుందని అల్-షిఫా ఆస్పత్రి వైద్యుడు నాసర్ బుల్బుల్ అన్నారు.

### ఇజ్రాయెల్‌తో భూతల పోరుకు సిద్ధమే : హమాస్

గాజాపై భూతల దాడులకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్న ఇజ్రాయెల్.. ఆ దిశగా క్రమంగా ముందడుగేస్తోంది. కొన్ని లక్ష్యాలపై ఇప్పటికే దాడిచేసింది. అయితే, ఇజ్రాయెల్ దాడులను తిప్పికొట్టేందుకు తాము కూడా పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని హమాస్ తాజా ప్రకటించింది.' హమాస్ మిలిటరీ విభాగంలోని అల్ కస్సామ్ బ్రిగేడ్లు, ఇతర బలగాలు.. ఇజ్రాయెల్ దూకుడును ఎదుర్కొనేందుకు, ఆ దేశ చొరబాట్లను భగ్నం చేసేందుకు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి. నెతన్యాహు, అతడి సైన్యం గాజాలో ఎటువంటి విజయాన్ని సాధించలేరు' అని పేర్కొంది.

# ఒకే కుటుంబంలోని ఏడుగురు ఆత్మహత్య

## సూరత్‌లో విషాదం.., ముగ్గురు చిన్నారులు సైతం మృతి

### ఆర్థిక సమస్యలవల్లేనంటున్న పోలీసులు

**గాంధీనగర్, అక్టోబరు 28:** ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు ఆత్మహత్య చేసుకున్నారు. మృతుల్లో ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. ఆ ఇంటిలో సూసైడ్ నోట్ లభించినట్లు పోలీసులు తెలిపారు. ఆర్థిక సమస్యల వల్ల ఈ కఠిన నిర్ణయం తీసుకుని ఉంటారని అనుమా నిస్తున్నారు. గుజరాత్‌లోని సూరత్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం ఉదయం అడాజన్ ప్రాంతంలోని అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నుంచి దుర్వాసన రావడాన్ని పొరుగువారు గమనించారు. తలుపుతట్టి బెల్ మోగించినప్పటికీ ఎవరూ స్పందించకపోవడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా, అక్కడకు చేరుకున్న పోలీసులు ఇంటి డోర్‌ను పగులగొట్టి లోనికి వెళ్లి చూశారు. అందులో నివసిస్తున్న కుటుంబం సామూహిక ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రహించారు. మృతులను 35 ఏళ్ల మనీష్ సోలంకి, 32 ఏళ్ల భార్య రీటా, పిల్లలు ఏడేళ్ల దిశ, అయిదేళ్ల కావ్య, మూడేళ్ల ఖుషాల్, మనీష్ తల్లిదండ్రులైన 65 యేళ్ల కాంతిలాల్ సోలంకి, 60యేళ్ల శోభనగా గుర్తించారు. కుటుంబంలోని ఆరుగురు వ్యక్తులు విషం తాగి చనిపోగా మనీష్ ఉరివేసుకున్నాడు. ఆర్థికసమస్యల వల్ల ఆత్మహత్య చేసుకున్నట్లుగా రాసి ఉన్న నోట్, విషం బాటిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు ఫర్నీచర్ వ్యాపారంతోపాటు కాంట్రాక్టర్‌గా పని చేస్తున్న సోలంకి ఆ అపార్ట్‌మెంట్ బిల్డింగ్‌లో నాలుగు ఫాట్లు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. చాలా కాలంగా కుటుంబంతో కలిసి ఉంటున్న అతడు చాలా మందికి డబ్బులు అప్పుగా ఇచ్చినట్లు చెప్పారు. దీపావళి పండుగ సమీపిస్తున్నందున డబ్బులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశాడని, వారు ఇవ్వకపోవడంతో తన కుటుంబ సభ్యులకు విషం ఇచ్చి తర్వాత ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు వివరించారు. అయితే ఆ ఫ్యామిలీ సామూహిక సూసైడ్‌కు కారణం ఏమిటన్నదానిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఈజిప్టులో ఘోరం.. ఒకదాన్నొకటి ఢీకొన్న కార్లు, బస్సులు: 32 మంది మృతి



**కైరో,అక్టోబర్ 28:** ఈజిప్టులో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రాజధాని కైరోనుంచి అలెగ్జాండ్రియా నగరాన్ని కలిపే హైవేపై పలు కార్లు ఒకదాన్నినొకటి ఢీకొన్నాయి. ఈఘటనలో కనీసం 32 మంది మృతి చెందగా మరో 63 మంది గాయపడినట్లు ఈజిప్ట ఆరోగ్యమంత్రిత్వశాఖ వెల్లడించింది. స్థానిక కాలమానం ప్రకారం. శనివారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. రహదారిపై మూడు ప్యాసింజ్ బస్సులు, 10కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో ఓ కారు నుంచి ఆయిల్ లీక్ అయి మంటలు చెలరేగాయి. చూస్తుండగానే అవి మిగతా వాహనాలకు వ్యాపించనట్లు అధికారులు వెల్లడించారు. మృతుల్లో పలువురు వాహనాల్లోనే సజీవదహనమైనట్లు తెలిపారు. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయం చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషయమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు ఆందోళ వ్యక్తం చేశారు. ప్రమాదానికి సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.




# 51,000 మందికి నియామక పత్రాలను పంపిణీ చేసిన ప్రధాని

**న్యూఢిల్లీ,అక్టోబరు 28:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా కొత్తగా ప్రభుత్వ శాఖల్లోకి తీసుకున్న51,000 మందికి నియామక పత్రాలను పంపిణీ చేశారు. శనివారంనాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వాఆర ఈ నియామక పత్రాలను ఆయన పంపిణీ చేశారు. రోజ్‌గార్ మేళా కింద ఇంత వరకు లక్షలాది మంది యువకులకు నియామక పత్రాలను అందజేసినట్లు ప్రధాని మోడీ ఈ సందర్భంగా మాట్లాడతూ అన్నారు. కొత్తగా ఉద్యోగాల్లో తీసుకున్న వారికి అభినందనలు తెలిపారు.కొత్తగా రిక్రూట్ అయిన వారితో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని సంభాషించారు. గత ఏడాది అక్టోబర్‌లో రోజ్‌గార్ మేళా ప్రారంభమైంది. కేంద్రం, ఎన్డీయే, బేజేపీ పాలిత రాష్ట్రాల్లో వీటిని ఆర్గనైజ్ చేస్తున్నారు. ఇంతవకు లక్షలాది మంది యువకులకు ప్రభుత్వ ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు.

ఈ రోజు 50,000 మందికి పైగా ఉద్యోగాలు ఇచ్చాం. ఏటాదీపావళి పండుగ వస్తుంటుంది. ఈరోజు 50 వేలకుపైగా కుటుంబాల వారు ఈ నియామకపత్రాలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా దీపావళి పండుగకు ఏమాత్రం తక్కువ కాద్ను అని ప్రధాని అన్నారు.

# గాజాపై ఇజ్రాయెల్ దాడికి వ్యతిరేకంగా ఓటింగ్.. భారత్ దూరం



**న్యూయర్క్,అక్టోబరు 28:** గాజాపై ఇజ్రాయెల్ చేస్తోన్న దాడికి వ్యతిరేకంగా ఐరాసలో ప్రవేశపెట్టిన తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు భారత్ గైర్హాజరైంది. హమాస్ ఉగ్రదాడితో ఇజ్రాయెల్ గాజాపై ప్రతిదాడులు చేస్తోంది. ఈ తీవ్ర ఘర్షణ వేళ మానవతా దృక్పథంతో తక్షణమే ఇరువర్గాల మధ్య సంధికి పిలుపునిస్తూ ఐక్యరాజ్యసమితిలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఎలాంటి అవరోధం లేకుండా గాజాకు మానవతా సాయం అందాలని అందులో పేర్కొన్నారు. అయితే ఈ తీర్మానంపై జరిగిన ఓటింగ్‌కు భారత్ దూరంగా ఉంది. దానిలో హమాస్ దాడి గురించి ప్రస్తావన లేకపోవడమే భారత్ గైర్హాజరీకి కారణంగా కనిపిస్తోంది. మొత్తం 40 దేశాల మద్దతుతో జోర్డాన్ ఐరాస అత్యవసర ప్రత్యేక సెషలో ముసాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టింది.పౌరుల రక్షణ చట్టపరమైన మానవతా బాధ్యతలను సమర్థించడయ పేరిట తీసుకువచ్చిన ఈ తీర్మానం ఆమోదం పొందింది. 120 దేశాలు ఈ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయగా, 14 దేశాలు వ్యతిరేకించారు.45 దేశాలు ఓటింగ్‌కు గైర్హాజరయ్యాయి. భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, జపాన్, ఉక్రేయిన్,యూకే,ఓటింగ్‌కు దూరంగా ఉన్న దేశాల జాబితాలో ఉన్నాయి.జోర్డాన్ ప్రవేశపెట్టిన ఈ తీర్మాణంలో మిలిటెంట్ గ్రూప్ గురించి ఎలాంటి ప్రస్తావన లేదు. దీనిని అమెరికా తీవ్రంగా ఖండించింది. చెడును విస్మరించారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఓటింగ్‌కు ముందు అమెరికా మద్దతుతో కెనడా ఈ తీర్మానానికి సవరణ ప్రతిపాదించింది. ఆ పేరాను తీర్మానంలో చొప్పించాలని కోరింది.' అక్టోబర్7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిని, పౌరులను బందీలుగా చేసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అంతర్జాతీయ చట్టాలకులోబడి ఎటువంటి షరతులు లేకుండా బందీలను తక్షణమే విడుదల చేయాలి అని సవరణలో పేర్కొంది. ఆ ప్రతిపాదనకు భారత్‌తో సహా 87 దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి. 55 దేశాలు వ్యతిరేకించగా.. 23 దేశాలు దూరంగా ఉన్నాయి. అయతే ఆ సవరణకు మెజార్టీ రాకపోవడంతో దానిని తీర్మానంలోకి తీసుకోవడం వీలుపడలేదు. ఈ మేరకు ఐరాస 78వ సాధారణ అసెంబ్లీ అధ్యక్షుడు డాన్నిస్ ఫ్రాన్సిస్ వెల్లడించారు.

అక్టోబర్ 7న జరిగిన ఉగ్రదాడి దిగ్భ్రాంది కలిగించింది. దానిని తీవ్రంగా ఖండిస్తున్నాం. మా ఆలోచనంతా బందీలుగామారి వారి గురించే ఎటువంటి షరతులు విధించకుండా ఆ తక్షణమ వాని విడుదల చేయాలని పిలుపునిస్తు న్నాం. ఉగ్రవాదం ప్రాణాంతకరమైంది. దానికి ఎలాంటి హద్దులు లేవు. ఇలాంటి ఉగ్రవాద చర్యలకు ఎలాంతి సమర్ధన ఉండకూడదు. విభేదాలు పక్కన పెడదాం.ఉగ్రవాదాన్ని ఎమాత్రం సహించం అతాగే మానవతా సాయాన్ని స్వాగతిస్తున్నాం. దీనిని భారత్ కూడా తనవంతుసాయం అందించింది. శాంతి చర్చలకు అనుకూలమైన వాతావారణాన్ని సృష్టించే దిశగా కృషి చేయాలని కోరుతున్నాం. ఈ దిశగా సభ స్పష్టమైన సందేశాన్ని పంపుతుందని ఆశిసిస్తున్నాం అని ఐరాసలో భారత్ స్పష్టం చేసింది.

# గీతాప్రెస్ ట్రస్టీ బైజ్‌నాథ్ అగర్వాల్ కన్నుమూత

**లక్నో,అక్టోబరు 28:**గీతా ప్రెస్ ట్రస్టీ బైజ్‌నాథ్ అగర్వాల్ (90)కన్ను మూశారు. ఆయన 1950లో ఉత్తరప్రదేశ్ గోరఖ్‌పూర్‌లోని గల గీతా ప్రెస్‌లో ట్రస్ట్‌లో చేరారు. నగరంలోని సివిల్ లైన్స్‌లో గల హరిఓమ్‌నగర్ నివాసముంటున్న బైజ్‌నాథ్ అగర్వాల్ శుక్రవారం తుది శ్వాస విడిచారు. బైజ్‌నాథ్ అగర్వాల్ మృతిపై యూపీ సీంఎ యోగి ఆదిత్యనాథ్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన తన



ట్విట్టర్(ఎక్స్) ఖాతాలో ఇలా రాశారు. గోరఖ్‌పూర్ లోని గీతా ప్రెస్ ట్రస్టీ బైజ్‌నాథ్ అగర్వాల్ మరణం విచారకరం. గత 40 సంవత్సరాలుగా గీతా ప్రెస్‌కు ధర్మకర్తగా బైజ్‌నాథ్ వ్యవహరించారు. ఆయన జీవితం ప్రజా సంక్షేమానికే అంకితమయ్యింది. శ్రీరాముడు తన పాదాల చెంత ఆయన ఆత్మకు చోటు కల్పించాలని వేడుకుంటున్నానని' అన్నారు.

# గురుద్వారాలో చోరీ చేశాడని వ్యక్తిని కొట్టిచంపిన స్థానికులు

**చండీగఢ్, అక్టోబర్ 28:** ఒక వ్యక్తి గురుద్వారాలో దొంగతనం చేసినట్లు జనం ఆరోపించారు. ఈ నేపథ్యంలో అతడిని కట్టేసి కొట్టి చంపారు. పంజాబ్‌లోని మోగా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 16న గురుసర్ మడి గ్రామానికి చెందిన కరమ్‌సింగ్‌ను కొందరు గ్రామస్తులు ఆసుపత్రిలో చేర్చారు. స్థానిక గురుద్వారాలో చోరీకి పాల్పడి పారిపోతుండగా తీవ్రంగా గాయపడినట్లు చెప్పారు. ఆ యువకుడు చికిత్స పొందుతూ మరణించాడు. అయితే గ్రామపెద్దలు, స్థానికుల ఒత్తిడితో కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. కాగా, కరమ్‌సింగ్ మరణించిన పది రోజుల తర్వాత అతడిని కట్టేసి దారుణంగా కొట్టిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. స్థానికంగా ఇది కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఆ యువకుడి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దీంతో ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. మరో 16 మంది పేర్లను కూడా చేర్చి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వెల్లడించారు.

# యుపిలో 50యేళ్లు దాటిన పోలీసులకు రిటైర్మెంట్



**లక్నో,అక్టోబరు 28:**పోలీసుల రిటైర్మెంట్ యూపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 50ఏళ్లు దాటిన పోలీసుల నిర్బంధ పదవీ విరమణ కోసం స్క్రీనింగ్‌కు సంబంధిం ఉత్తర్వులు వెలువడ్డాయి. 50 ఏళ్లు నిండిన పోలీసుల ట్రాక్ రికార్డును పరిశీలించి, తప్పనిసరి పదవీ విరమణ చేయనున్నట్లు అందులో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన పోలీసుల జాబితాను నవంబర్ 30లోగా ఇవ్వాలని సంబంధిత అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.2023, మార్చి 31నాటికి 50 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సిబ్బందికి తప్పని సరిగా పదవీ విరమణ కోసం స్క్రీనింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని ప్రభుత్వం తన ఆదేశాలలో పేర్కొంది. 50ఏళ్లు పైబడిన పోలీసుల ట్రాక్ రికార్డును పరిశీలించిన తర్వాత, నిర్ణీత తేదీలోగా నిర్బంధ పదవీ విరమణ చేయాల్సిన పోలీసుల జాబితాను అధికారులు ప్రధానకార్యాలయానికి పంపించనున్నారు.తమ సర్వీసులో అవినీతికి పాల్పడినట్లు లేదా చెడు ప్రవర్తన ఉన్నట్లు తేలితే అతనిని రిటైర్ చేయనున్నారు. పోలీసుల స్క్రీనింగ్‌లో వారి వార్షిక కాన్ఫిడెన్సియల్ రిపోర్టును పరిశీలించనున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను మెరుగుపరిచే లక్ష్యంతో యోగి ప్రభుత్వం పని చేస్తోంది. కొన్నిరోజుల క్రితం పోలీసుశాఖ నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం లేని అధికారులు, ఉద్యోగులను తొలగించి, వారి స్థానంలో సమర్ధవంతులైన వారికి బాధ్యతలు అప్పగించాలని సీఎం యోగి ఆదేశించారు.

# మాఫియా నేత ముక్తార్‌కు పదేళ్ల జైలు, రూ. 5 లక్షల జరిమానా

**ఘాజీపూర్ /లక్నో, అక్టోబరు 28:** మాఫియా నాయకుడి రాజకీయ నేతగా మారిన ముక్తార్ అన్సారీకి ఘాజీపూర్‌లోని ఎంపి-ఎమ్మెల్యే కోర్టు శుక్రవారం పదేళ్ల కారాగార శిక్ష విధించింది. దీంతోపాటు రూ. 5 లక్షల జరిమానాను అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి అరవింద్‌కుమార్ విధించారు. అలాగే అన్సారీ ముఠా సభ్యుడైన సోనుయాదవ్‌కు అయిదేళ్ల జైలుశిక్షతోపాటు రూ. 2 లక్షల జరిమానా వేశారు. ఈ మేరకు ఘాజీపూర్ జిల్లా అదనపు ప్రభుత్వ న్యాయవాది నీరజ్ శ్రీవాస్తవ వెల్లడించారు. ఉపాధ్యాయుడైన కపిల్‌దేవ్‌సింగ్ హత్య, వ్యాపారి మీర్ హసన్‌పై హత్యాయత్నం ఘటనల్లో అన్సారీపై 2010లో కరంద పోలీసు స్టేషన్‌లో గ్యాంగ్‌స్టర్ల చట్టం కింద కేసు నమోదయింది.

# 18 మంది ప్రాణాలు తీసిన నరహంతకుడి మృతి

## 2రోజుల తర్వాత ఊపిరి పీల్చుకున్న స్థానికులు





**న్యూయర్క్,అక్టోబరు 28:** అమెరికాలో రెండు రోజుల క్రితం కాల్పుల ఘటనలో నిందితుడు రాబర్ట్ మృతి చెందాడు. అతడు ఆత్మహత్యచేసుకుని ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికాలోని మైన్ రాష్ట్రంలో ఇటీవ చోటుచేసుకున్న భీకర కాల్పుల ఘటన నిందుతుడు రెండు రోజుల తర్వాత శవమై కన్పించాడు. శుక్రవారం రాత్రి అతడి మృతదేహాన్ని పోలీసులు గుర్తించి ధ్రువీకరించారు. దీంతో రెండు రోజుల గాలింపు ఆపరేషన్‌ను పోలీసు ముగించగా.. నిందితుడి మృతితో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అమెరికా కాలమానం ప్రకారం బుధవారం రాత్రి మైన్ రాష్ట్రంలోని లెవిస్టన్ కాల్పుల ఘటన చోటుచేసుకు విషయం తెలిసిందే. స్థానికంగా ఓ రెస్టారెంట్లో, టెన్‌పిన్ బౌలింగ్ వేదిక వద్ద జరిపిన కాల్పుల్లో కనీసం 18 మంది ప్రాణాలు కోల్పోయారు.13 గాయపడ్డారు. నిందితుడిని 40 ఏళ్ల రాబర్ట్‌కార్డ్‌గా గుర్తించారు. ఘటన తర్వాత రాబర్ట్ అక్కడి పరారయ్యాడు.దీంతో పోలీసులు అతడి కోసం గాలింపు చేపట్టారు. నిందితుడి వద్ద ఆయుధం ఉండటంతో మళ్లీ కాల్పులకు తెగబడే అవకాశం ఉందని పోలీసులు అనుమానించారు. లివిస్టన్ నుంచి లిస్బన్ వరకు ప్రజలు, వ్యాపారులు ఇళ్ల నుంచి బటయకు రావొద్దని అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కాల్పుల సమయంలో నిందితుడి ఫోటోను విడుదల చేశారు. అతడు తుపాకీతో కన్పించాడు. దీంతో లెవిస్టన్, లిస్బన్ ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. రెండు రోజులు నిద్ర లేని రాత్రులు గడిపారు. ఈ క్రమంలోనే శుక్రవాం రాత్రి లిస్బన్‌లో ఓ రీసైకింగ్ సెంటర్ సమీపంలో ఓ వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు అతడు రాబర్ట్ కార్డ్ అని గుర్తిం బుల్లెట్ గాయాలతో మరణించనట్లు పోలీసులు తెలిపారు. అయితే, రాబర్ట్ అతహత్య చేసుకున్నాడా? అని మాత్రం స్పష్టత నివ్వలేదు. గతంలో కార్డ్ ఇదే రీసైక్లింగ్ సెంటర్‌లో కొంతకాలం పని చేసినట్లు పోలీసులు తెలిపారు. తాజా పరిణామాలపై మైన గవర్నర్ జానెత్ మిల్స్ స్పందిస్తూ రాబర్డ్ కార్డ్‌తో ఇక ఎవరికీ ముప్పు ఉండదని తెలిసి ఊపిరి పీల్చుకున్నాం అని అన్నారు. రాబర్డ్ గతంలో ఆర్మీ రిజర్వాయర్లు ఒక శిక్షణ కేంద్రలో ఆయుధ వినియోగ శిక్షకునిగా ఉన్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇంతకు ముందు గృహహింస కేసులో అరెస్టయి విడుదలయ్యాడని, మానసిక సమస్యలతో వేసివిలో రెండు వారాలపాటు చికిత్స పొందాడని తెలిపారు.

# రాజస్థాన్‌లో రూ.200కోట్లకు పైగా ఎన్నికల ఉచితాలు స్వాధీనం





**జైపూర్, అక్టోబరు 28:** రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 25న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మురం చేశారు. మూడు వారాల్లో సుమారు రూ.200 కోట్లకుపైగా ఎననఇనకల ఉచితాలకు సంబంధించిన డబ్బు, మద్యం, బంగారు ఆభరాణాలు వంటి వాటి స్వాధీనం చేసుకున్నారు.

మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిన అక్టోబర్ 9నుంచి రాజస్థాన్ పోలీ సులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఐటీ వికాస్ కుమార్ నేతృత్వంలో 12 మంది అధికారుల బృందాలతో స్టోర్మ్ క్లబ్‌ను' ఏర్పాటు చేశారు.

29-10Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:31 AM Page 1



# నువ్వు చేయలేనప్పుడు డిఇఒ పోస్టు ఎందుకు?

## మళ్లీ ఒక నెల తర్వాత వస్తా, అప్పటికి మీలో మార్పు రాకపోతే జూనియర్ అసిస్టెంట్‌గా రివర్షన్ ఇస్తా, డీఈవో పై విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ఆగ్రహం

**అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ శనివారం ఉదయం 10:25 గంటలకు నగరంలో తారకరామ కొట్టాలులోని మున్సిపల్ ప్రైమరీ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ డీఈవో వి.నాగరాజు, డీవైఈవో పద్మప్రియ, ఎంఈవో వెంకటస్వామిలను పిలిచి అనంతపురంలో 30 మంది టీచర్లను ఎందుకు సర్‌ప్లస్ ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే 3వ తరగతి గదిలోకి వెళ్ళి ఆ క్లాస్ టీచర్ విద్యార్హత, సబ్జెక్టును అడిగి తెలుసుకున్నారు. తెలుగు టీచర్ మ్యాథ్స్ చెబుతున్నాని, మ్యాథ్స్ టీచర్ తెలుగు చెబుతున్నారని గుర్తించారు. అప్పన అనే ఒక విద్యార్థి పుస్తకాలను తీసుకొని పరిశీలించగా...టీచర్ ఒక్క పేజీ కూడా కరెక్షన్ చేయలేదని, ఓ టీచర్ సెప్టెంబర్‌లో పూర్తి చేయాల్సిన సిలబస్‌ను అక్టోబర్ 28 వచ్చినా పూర్తి చేయలేదని గుర్తించారు. ఈ స్కూల్‌ను మీరు ఇన్‌స్పెక్షన్ చేశారా? లేదా? అని ఎంఈవోను ప్రశ్నించారు. తాను ఇన్‌స్పెక్షన్ చేయలేదని, కేవలం తనిఖీ మాత్రమే చేశానని చెప్పడంతో ఆయన తీరుపై ప్రిన్సిపాల్ సెక్రెటరీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆ తర్వాత డీఈవోగా నువ్వు ఎప్పుడు జాయిన్ అయ్యావని, ఎప్పటి నుంచి విద్యాశాఖలో పనిచేస్తున్నావని, గత రెండు నెలల నుంచి నువ్వు ఏమి చేశావో చెప్పు అని ప్రిన్సిపాల్ సెక్రెటరీ డీఈవో నాగరాజును ప్రశ్నించగా...తాను సెప్టెంబర్ 25వ తేదీ డీఈవోగా బాధ్యతలు స్వీకరించానని, దాదాపు 30 ఏళ్లుగా విద్యాశాఖలో పనిచేస్తున్నానని చెప్పడంతో ఆయన తీరుపై కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. తెలుగు టీచర్ మ్యాథ్స్, మ్యాథ్స్ టీచర్ తెలుగు చెబుతున్నారు, స్టూడెంట్ బుక్స్ కరెక్షన్ చేయలేదు, ఎంఈవో కూడా ఇన్‌స్పెక్షన్ చేయలేదు...నువ్వు అయినా ఈ స్కూల్‌ని ఇన్‌స్పెక్షన్ చేశావా? లేదా? అని డీఈవోను ప్రశ్నించగా...తాను ఈ స్కూల్‌ను ఒక్క సారి కూడా ఇన్‌స్పెక్షన్ చేయలేదని చెప్పడంతో ఆయన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ...నువ్వు చేయలేనప్పుడు డీఈవో పోస్టు ఎందుకు తీసుకున్నావని ప్రశ్నించారు. నీకు జూనియర్ అసిస్టెంట్‌గా పోవాలని ఆశ ఉందా ? చెప్పు రివర్షన్ ఇస్తానని ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం తనకు సెలవు ఉన్నప్పటికీ స్కూల్స్ తనిఖీ చేస్తున్నాను. కానీ మీరెందుకు జిల్లాలో ఉండి స్కూల్స్ ఇన్‌స్పెక్షన్లు చేయడం లేదని గట్టిగా ప్రశ్నించారు. డీఈవో పోస్టు దేవుడు ఇచ్చిన వరం అని, అలాంటి పోస్టులోకి నువ్వు వచ్చి ఏం చేశావో చెప్పు అని డీఈవోను ప్రశ్నించారు. నీపై యాక్షన్ తీసుకోవడానికి ఆరాటపడుతున్నావా?, ఇప్పటి వరకు నువ్వు ఏమి చేశావో చెప్పు అని ప్రశ్నించారు. నేను రెండు రోజులు ముందు నుంచి నీతో ఫోన్లో మాట్లాడుతున్నానని, అయినా కూడా మీరు హుషారుగా లేకుంటే ఎలాగని ప్రశ్నించారు. వారంలో నీకు జూనియర్ అసిస్టెంట్‌గా రివర్షన్ ఇస్తానని, నేను ఆర్డర్ ఇస్తే ఏ కోర్టుకు వెళ్ళినా స్టే ఇవ్వదనే విషయాన్ని గుర్తు పెట్టుకో అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీకు ఒక నెల టైం ఇస్తున్నానని, షెడ్యూల్ ప్రకారంగా సిలబస్ చెప్పని టీచర్‌కు ఇచ్చే పనిష్మెంట్ ఎలా ఉండాలంటే మిగతా టీచర్లు అందరిలో కూడా మార్పు వచ్చేలా ఉండాలని ఆదేశించారు. ఆ తర్వాత 12:05 గంటలకు కోర్టు రోడ్డులోని నెహ్రూ మున్సిపల్ స్కూల్‌కి వెళ్ళి తనిఖీ చేశారు. ఆరో తరగతి గదిలోకి వెళ్ళి టీచర్లను పిలిచి వారి విద్యార్హత, ఏ సబ్జెక్టు చెబుతున్నారోనని ఆరా తీయగా...ఒక్క స్కూల్ అసిస్టెంట్ కూడా లేరని గుర్తించారు. అప్పుడు డీఈవో ఆఫీసులో ఏపీవోగా పనిచేస్తున్న నాగరాజును పిలిచి విద్యార్హత, సబ్జెక్టు అడగగా....ఫలాన సబెక్టు టీచర్ అని చెప్పారు. అలాంటి సబ్జెక్టు టీచర్‌ను డీఈవో ఆఫీసులో పెట్టుకోని ప్రిన్సిపాల్ సెక్రెటరీ వచ్చినప్పుడల్లా టీ, టిఫెన్ అందిస్తున్నారని, నాకు టీ, టిఫెన్ అందించడానికి సబ్జెక్టు టీచర్ అవసరమా?, సబ్జెక్టు టీచర్‌ను డీఈవో ఆఫీసులో పెట్టుకుంటే ఈ స్కూల్లో ఎవరు సబ్జెక్టు బోధిస్తారో చెప్పండి అని డీఈవో, డీవైఈవోలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో 444 మంది సర్‌ప్లస్ టీచర్లు ఉన్నారని, ఈ స్కూల్లో చూస్తే ఒక్క సబ్జెక్టు టీచర్ కూడా లేరని డీఈవో పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థుల పుస్తకాలను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ స్కూల్లో 1 నుంచి 8వ తరగతి వరకు ఎప్పుడెప్పుడు ఎంత సిలబస్ కంప్లీట్ చేశారు, షెడ్యూల్ ప్రకారంగా పూర్తి చేశారా? లేదా? అని విచారించి రిపోర్టు పంపించాలని డీఈవో, డీవైఈవోను ఆదేశించారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1:48 గంటలకు కోర్టు రోడ్డులోని గవర్నమెంట్ ఐటిఐ కళాశాలను తనిఖీ చేశారు. అక్కడ లెక్చరర్లకు పలు ప్రశ్నలు అడగగా...సరైన సమాధానాలు చెప్పకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులతో కూడా మాట్లాడారు. ఆ తర్వాత మధ్యాహ్నం ఆత్మకూరు మండలం పి.యాలేరు ప్రైమరీ స్కూల్‌ని తనిఖీ చేశారు. ఆ తర్వాత సాయంత్రం 5 గంటలకు తిరిగి అక్కడ నుంచి అనంతపురం బయలుదేరి 5:43 గంటలకు మానినేని హోటల్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత 5:55 గంటలకు రైల్వేస్టేషన్‌కు చేరుకొని 6:55 గంటలకు కొండవీడు ఎక్స్‌ప్రెస్ రైల్‌లో విజయవాడకు బయలుదేరి వెళ్లారు. దీంతో విద్యాశాఖ, ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిసి వరప్రసాద్‌రావు, ఈఈ శివకుమార్, డీఈ జయరామ్, డీవైఈవోలు పద్మప్రియ, శంకర ప్రసాద్, సమగ్రశిక్ష ఏఎంవో చంద్రశేఖర్‌రెడ్డి, అసిస్టెంట్ సెక్టోరియల్స్ గోపాల్‌కృష్ణ, గోవిందురెడ్డి, ఏఎస్‌వో గురుముని, ఏపివో నారాయణస్వామి, ఆర్ఐవో వెంకటరమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.


డీఈవోపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్


'ప్రపంచ వ్యాప్త పోటీతత్వం దిశగా పాలిటెక్నిక్ విద్యా విధానంలో మార్పు' సదస్సును జ్యోతి ప్రజ్వలనతో ఆరంభిస్తున్న రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్

# ఉపాధిని సృష్టించే విధంగా పాలిటెక్నికల్ కోర్సులు

## రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్

**విజయవాడ,అక్టోబరు28,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధి సృష్టించేలా పాలిటెక్నిక్ విద్య రూపాంతరం చెందాలని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ అన్నారు. ఉపాధి కోసం విద్య అన్న నానుడిని తిరగరాసే దిశలో ఈ మార్పు జరగాలన్నారు.రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ,సాంకేతిక విద్య శిక్షణా మండలి సంయుక్త అధ్వర్యంలో శనివారం విజయవాడలో "ప్రపంచ వ్యాప్త పోటీతత్వం దిశగా పాలిటెక్నిక్ విద్యా విధానంలో మార్పు" అనే అంశంపై ప్రభుత్వ ప్రైవేటు పాలిటెక్నిక్‌ల ప్రిన్సిపాల్స్‌తో ప్రత్యేక సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సురేష్‌కుమార్ సాంకేతిక విద్యామండలి కమీషనర్ చదలవాడ నాగరాణితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసారు.ఈ సందర్భంగా సురేష్‌కుమార్ మాట్లాడుతూ నేటి సమాజానికి పాలిటెక్నిక్ విద్యార్థుల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. పాలిటెక్నిక్ అంటే ఇంజనీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశం అనే ధోరణిని విడనాటి స్వతంత్ర పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తన కెరీర్‌ను అద్భుతంగా మలచుకునేందుకు ఆన్‌లైన్ అప్ డేటెడ్ కోర్సులు నేర్చుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చివరి సంవత్సరం పాలిటెక్నిక్ నాటికి ఒక ఆర్టికల్ రాయగలిగిన స్థాయిలో తీర్చిదిద్దబడాలన్నారు. తప్పుదారి ప్రయాణంలో ఎంతదూరం వెళ్ళినా విజయం సమకూరదన్న విషయాన్ని విద్యార్థులు మరువరాదన్నారు. యురోపియన్ దేశాల్లో జనాభా తగ్గుతోందని, ఇండియా వంటి దేశాలలో మానవ వనరుల కొరత లేదన్నారు. ఇది రానున్న కాలంలో మనకు మరింతగా అంతర్జాతీయ ఉపాధిని అందిస్తుందని, అయితే నైపుణ్యం కలిగి ఉంటేనే అవకాశాలు దక్కుతాయన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సాంకేతిక విద్యాశాఖ కమీషనర్,సాంకేతిక విద్యా శిక్షణా మండలి చైర్మన్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రపంచ పారిశ్రామిక రంగంలో అత్యుత్తమ ఉద్యోగులుగా నిలిచేలా జాతీయ విద్యా విధానం-2020 రూపుదిద్దుకుంటుందన్నారు. ఎస్ఎస్ క్యూఎఫ్ మార్గదర్శకాలకనుగుణంగా యాడ్ ఆన్ కోర్సులను రూపొందిస్తున్నామని, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఆ కోర్సులో ఇంటెన్సివ్ ట్రైనింగ్ పొందే అవకాశం కల్పిస్తామని తెలిపారు. నేషనల్ క్రెడిట్ ఫ్రేం వర్క్ సూచించిన ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ డాక్టర్ ఏంఏవీ రామకృష్ణ 2023-24 విద్యా సంవత్సరంలో విద్యార్థు.ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్యాశాఖ అదనపు సంచాలకులు వి.పద్మారావు,ఎస్‌బీటీఈటీ కార్యదర్శి కెవి రమణబాబు,ఏయూ రీజియన్ ఆర్జెడీ సత్యన్నారాయణమూర్తి,ఎస్వీయూ రీజియన్ ఆర్జెడీ నిర్మల్‌కుమార్ ప్రియ,కేంద్ర కార్యాలయ ఉన్నతాధికారులు విజయభాస్కర్, జానకిరాం, కళ్యాణ్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు సిఎం జగన్: సామినేని



అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీచేస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను, ప్రభుత్వవైద్యశాలకు బెడ్స్ బహూకరిస్తున్న రాంకో సిమెంట్స్ ప్రతినిధులు

**జగ్గయ్యపేట, అక్టోబరు 28, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైద్యరంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇస్తున్న ప్రాధాన్యత దేశంలోని ఏరాష్ట్రంలో కూడా లేదని, ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు మాదిరిగా సిఎం జగన్మోహనరెడ్డే వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ విప్, టిటిడి పాలకవర్గ సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో శనివారం వైద్యసేవలు పొందేందుకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను పలు వురు బాధితులకు ఆయన అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఒకవైపు ఆరోగ్యశ్రీ పథకంతో ఎందరో పేదలు ఉచిత వైద్య సేవలు పొందుతుంటే మరొకవైపు సిఎంఆర్ఎఫ్ కింద అత్యవసరంగా మరింత మందికి బాసటగా నిలుస్తున్నారని, ప్రతి కుటుంబానికి ఆర్థికాభివృద్ధి కల్పించేందుకు సిఎం కృషిచేస్తున్నారని అన్నారు.

**మృతుని కుటుంబానికి భోజనాలు ఏర్పాటు:** రాజన్న ఉచిత భోజన కార్యక్రమాన్ని ఒకపక్క కొనసాగిస్తూనే ఎవరి కుటుంబంలోనైనా మరణం సంభవిస్తే వారికి, వారి బంధులకు రాజన్న క్యాంటీన్ ద్వారా దాదాపు 100మందికి సరిపడ భోజనాలను ఉదయభాను పంపిణీ చేస్తూ వితరణ ప్రదర్శించారు. జగ్గయ్యపేట మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన ఆదిమళ్ళ రామయ్య మరణించగా అంత్యక్రియులు జరిగే లోపు ఉచిత భోజనశాల నిర్వాహకులు జివిడి ప్రసాదు, పిపిడి ప్రసాదు ఉదయభాను సూచనలతో వారికి భోజనాలను అందజేశారు. శనివారం భోజన శిబిరంలో1240మందికి భోజనాలు పంపిణీ చేశారు.

**డయాలసిస్ కేంద్రానకి బెడ్స్ అందజేత:** జగ్గయ్యపేట ప్రభుత్వవైద్యశాలలోని డయాలసిస్ కేంద్రానికి ప్రభుత్వవిప్ ఉదయభాను కృషితో రాంకో సిమెంట్స్ యాజమాన్యం వారు త్రీ ఫోల్డ్ బెడ్స్‌ను వితరణగా అందించారు. శనివారం ప్రభుత్వవైద్యశాల అభివృద్ధి కమిటి సభ్యులు కఠారి హరిబాబు (ఆర్యా)కు డాక్టర్ అజయ్‌రెడ్డి రూ.70 వేల విలువచేసే బెడ్స్‌ను అందజేశారు. కాగా ఇప్పటికే ఉదయభాను కృషితో ప్రభుత్వ వైద్యశాలకు మూడుకోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు చేపట్టగా 30 పడకల నుండి 50 పడకలకు ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేశారు. అంతే కాకుండా ఆసుపత్రి ఆవరణలో రూ.30 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్లు, ఇన్-అవుట్ గేట్లు కూడా ఏర్పాటుచేశారు.

కాగా ఈకార్యక్రమంలో రాంకో సిమెంట్స్ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీవత్సవ్, జనరల్ మేనేజర్ రాజ కేశవ ప్రసాదు, జిఎం ఫరూక్ మహ్మద్, డిజిఎం సీతారామరాజు కూడా పాల్గొన్నారు.

# 'నిజం గెలవాలి' నినాదంతో వైఎస్సార్సీ, తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రకంపనలు

## జగన్ మెప్పుకోసం రోజా ఇష్టానుసారంగా దిగజారుడు వ్యాఖ్యలు

## బాధాతప్త హృదయంతో భువనేశ్వరి ప్రజల్లోకి వస్తే ఆమెపై విమర్శలా?

## మీడియా సమావేశంలో తెలుగు మహిళ నాయకురాలు సందిరెడ్డి గాయత్రి

**అమరావతి, అక్టోబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి మెప్పుకోసం రోజా తాను మహిళననే విషయం మర్చిపోయి మాట్లాడుతున్నారని తెలుగుమహిళ నాయకురాలు సందిరెడ్డి గాయత్రి విమర్శించారు. చెక్‌బౌన్స్ కేసు నుంచి తప్పించుకోవటానికి ఈ రాష్ట్రానికి వచ్చి దాక్కున్న రోజాకు భారీవిల్లాలు, లగ్జరీకార్లు, వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయని ఆమె ప్రశ్నించారు. శనివారం టిడిపి జాతీయ కార్యాలయంలో గాయత్రి మీడియాతో మాట్లాడారు. మంత్రిగా ఉన్న రోజా, తన అన్న జగన్‌తో మాట్లాడి తన ఆస్తులపై సిబిఐ విచారణ జరిపించుకోకుండా ఉత్తుత్తి మాటలు చెప్పి తప్పించుకుంటున్నారని అన్నారు. నిజం గెలవాలి' అనే నినాదం వైకాపాలో, తాడేపల్లిప్యాలెస్‌లో ప్రకంపనలు సృష్టిస్తోందని అనటానికి మంత్రి రోజా దిగజారుడు వ్యాఖ్యలే నిదర్శనమని అన్నారు. నిజం గెలవాలని చంద్రబాబుకు మద్దతుగా ప్రజల్లోకి వెళ్లిన భువనేశ్వరిని విమర్శించే ముందు జగన్‌రెడ్డి తన బాబాయ్‌ను చంపినవారికి శిక్షపడాలని, ఆయన హత్యోదంతంలో నిజం గెలవాలని ఎందుకు ప్రజల్లోకి వెళ్లలేకపోయారో చెప్పగల ధైర్యం రోజాకు ఉందా? అని నిలదీశారు. వివేకానంద రెడ్డి హత్యకేసు విచారణ ఏళ్లతరబడి సాగుతున్నా, అసలైన దోషులు న్యాయస్థానాలు, దర్యాప్తు సంస్థల కళ్లుగప్పి బయట తిరుగుతున్నా జగన్‌గానీ, మంత్రులు గానీ, ఎందుకు ఆ విషయంపై పోరాడలేదన్నారు. సొంత బాబాయ్ కోసం జగన్ ముందుకు రాకపోవటానికి ప్రధాన కారణం ఆయనే అసలు దోషి కాబట్టి అని అన్నారు. తన భర్తకు జరిగిన అన్యాయంకంటే, రాష్ట్రానికి, ప్రజలకు జరిగే అన్యాయంపై తీవ్ర కలతచెంది, బాధాతప్త హృదయంతో భువనేశ్వరి



ప్రజల్లోకి వస్తే సిగ్గులేకుండా అలాంటి అమెపై విమర్శలుచేస్తారా? అని ప్రశ్నించారు. భువనమ్మ ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా చేసిన సేవా కార్యక్రమాలు వెలకట్టలేవని, ఎన్నో వేల కుటుంబాలు, ఎందరి జీవితాల్లోనో తన సేవా కార్యక్రమాల ద్వారా వెలుగులు నింపారన్నారు. అలాంటి మానవవతా మూర్తిని విమర్శించే ముందు రోజా తన బతుకు ఏంటో ఒక్కసారి ఆలోచించుకుంటే మంచిదన్నారు. ప్రజల సొమ్ము కొట్టేసి భారీ ప్యాలెస్‌లు కట్టుకుని వాటిలో రాజభోగాలు అనుభవిస్తున్న జగన్‌రెడ్డి పేదవాడా? అని అన్నారు. రోజాకు, జగన్‌రెడ్డికి ఈ నాలుగున్నరేళ్లలో వచ్చిన అవినీతి సొమ్ము వివరాలు బయటపెట్టే ధైర్యం రోజాకు ఉందా? అని నిలదీశారు. ఎంపి గోరంట్ల వ్యాఖ్యలు జగన్‌రెడ్డి చావు రాజకీయాలకు నిదర్శనంగా నిలిచాయన్నారు. గతంలో కూడా స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తి ఎన్ఎస్‌జి భద్రత లేకపోతే చంద్రబాబు ఫినిష్ అని మాట్లాడారని, వైకాపా ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా పలు సందర్భాల్లో పేట్రేగిపోయి మాట్లాడారని అన్నారు. జగన్‌రెడ్డి సహా ప్రభుత్వ పెద్దల మాటలు గమనిస్తే , వారు ఎంత రాక్షసత్వంగా, కర్కశత్వంతో ఆలోచిస్తున్నారో అర్ధమవుతోందని గాయత్రి అన్నారు.

# తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి గొప్ప మానవతా వాది

## 75వ జయంతి వేడుకల్లో పలువురు వక్తలు వెల్లడి


సభలో మాట్లాడుతున్న తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త బ్యూరో :** తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి గొప్ప మానవతా వాది అని, రక్తదాతల ఉద్యమాన్ని దశ, దిశలా చాటి చెప్పిన మహా ఉద్యమ నేత అని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. జనవిజ్ఞాన వేదికలో ఏతువాద సంఘంలో పనిచేసి మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ఎంతో ప్రచారం చేశాడని, మానవతా రక్తదాతల బృందం కన్వీనర్‌గా రక్తదాతల ఉద్యమంలోకీలకంగా పని చేసి ఎందరికో ఆదర్శుడయ్యారని ఆయన జీవితాంతం సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగించాలని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. స్థానిక 3వ రోడ్డులోని జిఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం రాత్రి మానవతా రక్తదాతల బృందం వ్యవస్థాపకులు తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి 75వ జన్మదిన వేడుకలను నిరాడంబరంగా మిత్రులు, శ్రేయోభిలా షులు, ప్రజా సంఘాలు, బంధువుల సమక్షంలో కన్నుల పండువగా ఈ సందర్భంగా రచయితలు, ప్రజా సంఘాల నేతలు రాజకీయ నేతలు తమ ప్రసంగాల్లో తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్కే యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ రామకృష్ణారెడ్డి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కెవిఎస్.వెంకటేశ్వర్‌రావు, ఏపిపిఎస్‌సి మాజీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రులు కాలవ శ్రీనివాసులు, డాక్టర్ శైలజానాథ్, మాజీ జడ్పి చైర్మన్ తోపుదుర్తి కవిత, జిల్లా పరిషత్ మాజీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వెన్నపూస రవీంద్రారెడ్డి, బెస్త కార్పోరేషన్ డైరెక్టర్ కెవి.రమణ, వైసీపీ నాయకులు డి.ఎరిస్వామిరెడ్డి, సిపిఐ నాయకులు రమణ, ప్రముఖ న్యాయవాది ఐదుకల్లు రవీంద్రనాథ్, తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి, కుమారులు లెనిన్‌బాబు, మాజీ సర్పంచు బికె.ప్రదీప్‌రెడ్డి, బికె.రంగారెడ్డి, గేట్స్ ఇంజినీరింగ్ కళాశాల అధినేతలు రఘునాథరెడ్డి, వి.కె.వాణి, ప్రముఖ డాక్టర్లు డా.గేయానంద్, డాక్టర్ ప్రసూన, డా.అరుణ, డా.కొండయ్య, డా.శివకుమార్, ప్రముఖ రచయితలు రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ శాంతి నారాయణ, డా.నాగేంద్ర, సిపిఐఎంఎల్ పెద్దన్న, రైతు కూలీ సంఘం నాయకులు నాగరాజు తదితరులు ఎందరో ప్రజా సంఘాల ప్రతినిధులు రిటైర్డ్ అధికారులు శ్రేయోభిలాషులు, బంధువులు కార్యక్రమంలో పాల్గొని తరిమెల అమర్‌నాథ్‌రెడ్డి సేవలను కొనియాడటంతోపాటు 75వ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు.


హాజరైన శ్రేయోబిలాషులు, మిత్రులు

# గ్రహణం కాలంలో ఆలయ కవాట బంధనం

## అంగరంగ వైభవంగా గిరి ప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం వైదిక కమిటీ సూచనల మేరకు శనివారం రాత్రి రాహుగ్రస్త పాక్షిక చంద్ర గ్రహణం సందర్భంగా ప్రదోష కాలమందు అమ్మవారికి పంచహారతుల సేవ నిర్వహించిన అనంతరం ప్రధానాలయం మరియు ఉపాలయాలు కవాట బంధనం చేయడం జరిగినది. గ్రహణానంతరం కవాట ఉద్ఘాటన గావించి ప్రధాన మరియు ఉపాలయాల దేవతా మూర్తులకు స్నపనాది అభిషేకాలు పూజాధికాలు నిర్వర్తించి ఉదయం 9గంటలకు భక్తులను యథా విధిగా దర్శనము ఆర్జిత సేవలు తదితరాలకు అనుమతించబడతారని ఆలయ అధికారులు తెలిపారు.

ఈఇ లింగం రమాదేవి, ఏఈవో పి.చంద్రశేఖర్ మరియు ఆలయ అధికారులు గిరిప్రదక్షిణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ గిరిప్రదక్షిణ భక్తుల నీరాజనాల నడుమ పూలు పండ్లు కొబ్బరి కాయల సమర్పణలతో కుమ్మరిపాలెం, నాలుగు స్తంభాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మసెంటర్, బ్రాహ్మణవీధి గుండా ఉదయం 9 గంటలకు కనకదుర్గానగర్ మహామండపానికి చేరుకున్నది.

**స్వామి అమ్మవార్ల సన్నిధిలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థమై మాజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్ అండ్ డి చైర్మన్ మరియు కేంద్ర రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు డా.జి.సతీష్‌రెడ్డి రాగా ఆలయాధికారులు ఆలయ మర్యాదలతో వారిని స్వాగతించి, వారికి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కల్పించిన అనంతరంవేదపండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదము, అమ్మవారి చిత్రపటము, శేషవస్త్రము అందచేశారు.


పల్లకిలో నగరోత్సవంలో స్వామి అమ్మవార్లు

**అంగరంగ వైభవంగా గిరి ప్రదక్షిణ :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ గంగా పార్వతి సమేత మల్లేశ్వర స్వామివార్లు శోభకృత్ నామ సంవత్సరం పౌర్ణమి సందర్భంగా కొండదిగి భక్తుల మధ్య గిరి ప్రదక్షిణగా నగర విహారంలో కనువిందు చేశారు. వేద పండితుల మంత్రోచ్చారణలతోమంగళ వాయిధ్య నడుమ భక్తులు అమ్మవారి నామస్మరణ ఘోషతో ఘాట్‌రోడ్డు ఆరంభంలో కొలువైన శ్రీ కామధేను అమ్మవారి ఆలయం ఎదుట ఆలయ స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ ఆద్వర్యంలో వైదిక సిబ్బంది శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి గిరి ప్రదక్షిణ ప్రారంభించగా ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు బచ్చు మాధవీ కృష్ణ, ఆలయ


గ్రహణం సందర్భంగా ఆలయ కవాట బంధనం


ఆలయ ఆశీర్వచన మండపంలో కేంద్ర రక్షణమంత్రి సాంకేతిక సలహాదారు జి.సతీష్‌రెడ్డి

# తెలంగాణ కందిపప్పు ఎపికి

**హైదరాబాద్, అక్టోబరు 28, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు తెలంగాణ కందిపప్పు సరఫరా కానుంది. దీనికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లోని జగన్మోహన్‌రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆ రాష్టంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డులు ఉన్న వారందరికీ కందిపప్పు పంపిణీ చేయాలని నిర్ణయించింది. వచ్చే నెల నుండి క్రమం తప్పకుండా రేషన్‌దారులకు కిలో చొప్పున కందిపప్పు అందించనుంది. దీని కోసం ఆంధ్రప్రదేశన అధికారులు 10 వేల టన్నుల కందిపప్పును కొనుగోలు చేస్తోంది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్‌కు (హాకా) ఆర్డర్లు ఇచ్చింది. అయితే అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ తమ వద్ద తగినంతగా కందిపప్పు నిల్వలు లేవని, ఇందువల్ల 7,200 టన్నులను సరఫరా చేస్తామని స్పష్టం చేసింది. ఇందులో ముందుగా తొలి విడగా 3,660 టన్నులు, రెండో విడతలో 3,540 టన్నులను అందించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ అధికారులకు తెలియ చేసింది.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26
ఆదివారం, 29 అక్టోబర్, 2023




## మహిళా పారిశ్రామిక వేత్తల శిక్షణా సమావేశంలో పాల్గొన్న జీవీఎల్


11లో



### అపురూపం... విశాఖ అందాలు

# ఏఎంసి వైద్యులకు దేశవ్యాప్తంగా గుర్తింపు


11లో

ఉప రాష్ట్రపతి జగదీష్ ధన్కర్









## ఉప రాష్ట్రపతికి సాదర స్వాగతం


11లో

ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా

## ఏఎంసీ పైలాన్ ఆవిష్కరణ


11లో



ఘనంగా ఏఎంసీ శతాబ్ది ఉత్సవాలు



## విశాఖ ఉత్తర నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

టీడీపీ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు





విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గంలో విస్తృత స్థాయి సామావేశం నిర్వహించారు ఈసమావేశంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామా రావు, ఎమ్మెల్సీ వేపాడు చిరంజీవి, విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిశీల కులు రాజాన రమేష్, విశాఖ ఉత్తర నియోజకవర్గ మిగతా 11లో

జనసంద్రంగా మారిన గాజువాక నియోజకవర్గ

## వైఎస్సార్‌సీపీ నాయకులు సమావేశం

సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా అమలు : వైవి సుబ్బారెడ్డి




12లో

## ప్రజలకు నాణ్యమైన పాలనే లక్ష్యం

ఎంపీ ఎంవివి సత్యనారాయణ


11లో

## ఘనంగా ప్రారంభమైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక సాధికార బస్సుయాత్ర


11లో

పాల్గొన్న పలువురు మంత్రులు



## సంపులో ఐదేళ్ళ బాలుడు మృతదేహం

తల్లిపై అనుమానం -కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన గాజువాక పోలీసులు


11లో

ఎంపీ గోరంట్ల అనుచిత వ్యాఖ్యలపై

## టీడీపీ నిరసన


11లో

## రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు దుర్మరణం


12లో

# రోడ్డు ప్రమాద బాధితులకు 'కొండదొరల సంఘం' చేయూత

## సెగ్గెరమణబాబు కుటుంబానికి రూ.11వేలు అందజేత

కొయ్యూరు, అక్టోబర్28, ప్రభాతవార్త



జటీవల రోడ్డుప్రమాదంలో మృతిచెందిన మండలం లోని చిట్టింపాడు పంచాయితీ, గోపవరం గ్రామానికి చెందిన సెగ్గెరమణబాబు కుటుంబాన్ని శనివారం కొండదొరల సంక్షేమసంఘం ప్రతినిధులు పరామర్శించారు. ఆకస్మిక రోడ్డుప్రమాదంతో ఇంటియజమాని సెగ్గెరమణబాబు మృతిచెందడంతో దిక్కుతోచని స్థితిలోఉన్న కుటుంబానికి రూ.11వేలు అంతదజేసారు. ఎటువంటి ఆపదవచ్చినా తమవంతుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కొండదొరల సంక్షేమసంఘం గౌరవ అధ్యక్షులు కోటాసోమయ్య, రాష్ట్రకోశాధికారి వలసనేని కొండలరావు, సలహాదారులు కూడాలక్ష్మణరావు, అల్లూరి యువజనసేవాసంఘం అధ్యక్షులు తుంబెరి మల్లేను, సమన్వయకర్త కోమటిబాలయ్య, పాడేరు మండలాధ్యక్షులు ముదిలిత్రినాథ్, అలాగే మండలాధ్యక్షులు కురుబుశ్రీనుబాబు,కాకర దారబాబు, పెట్లగాంధీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వాల్మీకి రామాయణం గొప్ప విశిష్టత పొందింది

## . యంపిపి గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, అక్టోబరు 28, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో శనివారం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాజవొమ్మంగి వాల్మీకినగర్‌లో వాల్మీకి నేత వజ్రపు అప్పారావు, యూత్ సభ్యులు ఆద్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన యంపిపి గోము వెంకటలక్ష్మి, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, మండల సచివాల యాల కన్వీనర్ కొంగర మురళీకృష్ణ, యంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, పలువురు వాల్మీకి విగ్రహాలకు పూలమాలలను వేసారు. ఈసందర్భంగా యంపిపి వెంకటలక్ష్మి మాట్లాడుతూ వాల్మీకి రామా యణం విశిష్టత పొందిందన్నారు. వాల్మీకి 24వేల శ్లోకాలు, ఏడు ఖండాలుగా రామాయణాన్ని వ్రాయడం జరిగిందన్నారు. వాల్మీకి గొప్ప కవి అని శింగిరెడ్డి రామకృష్ణ అన్నారు. జెడ్డంగి వాల్మీకినగర్‌లో వాల్మీకి విగ్రహానికి వాల్మీకి నేతలు ముంగారి గణపతిరావు, ముఖ్యఅతిధి బొంకు ప్రభాకరరావు, పలువురు పూలమాలలను వేసారు. ఈకార్యక్రమంలో ముంగారి గణపతిరావు, బొంకు ప్రబాకరరావు, మఠం సత్తిబాబు, పులిమెట్ల వెంకటరమణ, బారంగి రాజబాబు, బొంకు దొరబాబు, గుండుబిల్లి చంద్రకుమార్, యువకులు ముంగారి శ్రీనివాసరావు, దబ్బా దివాకర్, బారంగి అనుదీప్, గుండారి సిద్ధు, తలారి అర్జునబాబు, బారంగి రాజేష్ పాల్గొన్నారు. వాతంగి గ్రామంలో జిల్లా వాల్మీకి సంఘ సహాయ కార్యదర్శి రాళ్ళగడ్డ అర్జున్ అద్యక్షతన శనివారం వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వాల్మీకి మహర్షి చరిత్రను అర్జున్ వెల్లడించారు. వాతంగి సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి పలువురు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి పూజలను చేసారు. పెద్ధవయస్సుగల వారిని ఈసందర్భంగా పూలమాలలను వేసి శాలువాలను కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా వాల్మీకి సంఘ సహాయ కార్యదర్శి రాళ్ళగడ్డ అర్జున్, సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ యంపిపి జుర్రా రాజేశ్వరి,జుర్రా జాన్‌బాబు, వార్డుమెంబర్లు జె.పుష్పలత, నాగేశ్వ రరావు, ఏ.బాబూరావు, యం.శాంతిబాబు, ఎల్.చంటిబాబు, జె.లక్ష్మయ్య, కె.రాంబాబు, కె.నాగరాజు, యువకులు జె.పెద్దిరాజు, బి.కృష్ణ, సిహెచ్.రాజు, ఏ.తిమోతి, బి.అన్నపూర్ణ, ఎస్.రాజామణి, జె. కుమారి, జె.రాణి, జె.రాహెలమ్మ, మహిళలు, విద్యార్ధులు, చిన్నారులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# 136 మంది రైతులు ఈకెవైసి చేయించుకోవాలి

## మండల వ్యవసాయధికారి పెరవలి రమేష్‌నాయుడు

రాజవొమ్మంగి, అక్టోబరు 28, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో 2023..24సం.ఖరీఫ్ సీజనులో భాగంగా 136 మంది రైతులు 510 ఎకరాల్లో సాగు చేసిన పంటల వివరాలను ఇకెవైసి చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి పెరవలి రమేష్‌నాయుడు తెలిపారు. కింద్రలో జరిగిన కార్యక్రమంలో రమేష్‌నాయుడు మాట్లాడుతూ మండలంలో 3982 మంది రైతులు 11, 022 ఎకరాల్లో వివిధ పంటలను సాగు చేస్తున్నారన్నారు. కాని 3,846 మంది రైతులు మాత్రమే 10,512 ఎకరాల్లో సాగు చేసిన పంటలు వివరాలు మాత్రమే ఇకెవైసి నమోదు జరిగిందన్నారు. మండలంలో ప్రతీ రైతుబరోసా కేంద్రంలో ఇకెవైసి చేసుకున్న రైతులు, సాగు పంటల వివరాలను నోటీసు బోర్డులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు అభ్యంతరాలు ఉంటే ఈనెల 30 తేదీ లోపు తెలుపాలన్నారు, ఈకార్యక్రమంలో కింద్ర సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎందుకు ఆంధ్రాకి జగన్ కావాలిపై కన్వీనర్లతో సమావేశం

రాజవొమ్మంగి, అక్టోబరు 28, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ ఆవరణలో శనివారం ఎందుకు ఆంధ్రాకి జగన్ కావాలి అనే కార్యక్రమంపై 16 సచివాలయ కన్వీనర్లుతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా మండల వైసిపి కన్వీనరు శింగిరెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ జగన్ ఎందుకు కావాలి అనే అంశంపై ప్రజలకు వివరించాలన్నారు. ఈకార్యక్రమం ఇంకా ఎలా చేయాలనే అంశంపై వివరించారు. ఈకార్యక్రమంలో సింగిరెడ్డి రామకృష్ణ, యువజన అద్యక్షులు నాగులపల్లి కుశరాజు, వైస్ యంపిపిలు జుర్రా రాజేశ్వరి, చప్పా సత్యచంద్రరాణి, ఎంపిటిసిలు సుంద్రు లోవలక్ష్మి, కనిగిరి గంగదుర్గ, సర్పంచులు చీడి శివ, ఆగూరి శుభలక్ష్మి, బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, తొంటా ఆదిరాజు, సవిరాల చంద్రుడు, మండల మహిళా అద్యక్షురాలు చీడిపల్లి శాంతకుమారి, జిల్లా బిసి సెల్ అద్యక్షులు అధికారి సత్యనారాయణ, వ్యవసాయ సలహామండలి చైర్మన్ బొడ్డు వెంకటరమణ, జుర్రా జాన్‌బాబు, జెసిఎస్ మండల ఇన్‌చార్జి కొంగర మురళీకృష్ణ పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా వైసిపి సామాజిక సాధికార బస్సు యాత్ర

## పాడేరు బస్సు యాత్రకు భారీ ఎత్తున జనసమీకరణ- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి - పదివేల మందితో బస్సుయాత్ర సభకు జనసమీకరణ -రాష్ట్ర మంత్రులు బొత్స,రోజా,రాజన్నదొర, సజ్జల,వైవి సుబ్బారెడ్డి,గుడివాడ అమర్ రాక

పాడేరు,అక్టోబర్ 28,ప్రభాతవార్త:



ఈనెల 30వ తేదీన పాడేరులో జరగనున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సామాజిక సాధికార బస్సు యాత్ర భారీ ఎత్తున విజయవంతం అయ్యేలా పాడేరు ఎమ్మెల్యే,అల్లూరిసీతారామరాజు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కృషి చేస్తున్నారు.వైసిపి అధిష్టాణం సామాజిక బస్సు యాత్రనుప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ యాత్రను నియోజకవర్గాల ల్లో నిర్వహిస్తూ ప్రభుత్వ పథకాలను వివరించడమే కాకుండా ప్రజలతో మమేకం అయ్యేలా బస్సు యాత్రను చేపట్టింది.రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తుండటంతో బస్సు యాత్ర ఆయా నియోజకవర్గాలో ఎమ్మెల్యే ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం అయ్యేలా కృషి చేయాలని పార్టీ అధిష్టం ఆదేశించడంతో భారీ ఎత్తున విజయవంతం అయ్యేలా ఎమ్మెల్యే కృషి చేస్తున్నారు.ఆ దిశగా ఏర్పాట్లు చేస్తున్నారు.పాడేరు నియోజకవర్గం కేంద్రం పాడేరులో ఈనెల 30వ తేదీన సామాజిక బస్సు యాత్ర ప్రారంభం కావడంతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.భారీ ఎత్తున జనసమీకరణ చేసేందుకు నియోజవర్గంలో ఉన్న అన్ని మండలాల్లో గ్రామ పంచాయితీల్లో,గ్రామాల్లో విస్తృతంగా పార్టీ నాయకులు,మండల పార్టీ అధ్యక్షులు,జెడ్పీటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు,డైరెక్టర్లు,చైర్మన్లతో పార్టీ అభిమానులు,కార్యకర్తలతో విస్తృతంగా బస్సు యాత్రపై ప్రచారం చేస్తూ ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బస్సు యాత్రలో పాల్గొనేలా జనసమీకర చేసే ప్రయత్నంలో నిమగ్నమూఐ ఉన్నారు.గ్రామాలకు వాహనాల్లో జనాలను పాడేరు తరలించడానికి వాహనాలు ఏర్పాటు చేస్తున్నారు.అలాగే నియోజవర్గంలో ఉన్న నాయకులను,ప్రజా ప్రతినిధులను,మండల కమిటీలను, కార్యకర్తలను, జెడ్పీటిసిలు, ఎంపిపిలు,ఎంపిటిలను,వివిద కార్పోరేషన్ చైర్మన్లు,డైరెక్టర్లను సమన్వయం చేస్తూ గ్రామాల్లోకి వెళ్లి ప్రజలను చైతన్యం చేస్తూ బస్సు యాత్రకు వేలాదిగా తరలించే ప్రయత్నాలు చేస్తున్నారు.ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఈ బస్సు యాత్రను ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఈ యాత్ర విజయవంతానికి శ్రమిస్తున్నారు.పార్టీలో కొంత మంది అసంతృప్తులు ఉన్నా వారిని కూడా తన వైపు తిప్పుకొని పార్టీఆదేశించిన మేరకు బస్సు యాత్ర విజయవంతం అయ్యేలా అందరూ సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సూచించడంతో వారంతా బస్సు యాత్ర విజయవంతానికి గ్రామాల్లో పర్యటిస్తూ జనసమీకరణలో నిమగ్నమై ఉన్నారు.నియోజవర్గంలో ఏప గ్రామాలు,మండలాల నుంచి జనసమీకరణ చేయాలనే దానిపై బాధ్యతలను ఆయా మండలాల నాయకులకు అప్పగించడంతో జనసమీకరణలో అందరూ బిజీగా ఉన్నారు.పాడేరులో జరగనున్న సామాజిక బస్సు యాత్రకు నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల నుంచి సుమారు 10 వేల మందికి పైగా జనాలు బస్సు యాత్రలో పాల్గొనేలా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి కృషి చేస్తున్నారు,పాడేరు మెయిన్ రోడ్డులో బస్సు యాత్ర బహిరంగ పభను ఏర్పాటు చేస్తున్నారు.

**రాష్ట్ర మంత్రులు రాక:**

పాడేరులో ఈనెల 30వ తేదీన జరగనున్న వైసిపి సామాజిక బస్సు యాత్రకు రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, విడదల రజని,పీడిక రాజన్నదొర,ఆర్‌కె రోజా,గుడివాడ అమర్‌రనాథ్, రాష్ట్రప్రభుత్వ ముఖ్యసలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి,ఉత్తరాంధ్ర వైసిపి రీజనల్‌కోఆర్డీనేటర్ వైవి సుబ్బారావు తో పాటు వివిద ప్రాంతాల నుంచి ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు. బస్సు యాత్రకు ముందు పాడేరులో వైసిపి శ్రేణులతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు.

# పేదవాడిచెంతకు ఉన్నతవైద్యం..ఇదే ప్రభుత్వ లక్ష్యం..!

## మర్రివాడ 'జగనన్న ఆరోగ్యసురక్ష'లో ఎంపిపి బడుగు రమేష్

కొయ్యూరు, అక్టోబర్28, ప్రభాతవార్త



రాష్ట్రంలోని ప్రతీపేద వాడి చెంతకు ఉన్నతవైద్యం అందుబాటు లోనికి తేవాలన్నదే 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమ లక్ష్యమని, ఇదే ప్రభుత్వధ్యేయమని ఎంపిపి బడుగురమేష్ అభివర్ణించారు. శనివా రం మండలంలోని మర్రి వాడ గ్రామ సచివాల యంలో నిర్వహించిన జగనన్నఆరోగ్యసురక్ష కార్యక్రమానికి హాజరైన ఆయన కార్యక్రమం జరుగుతున్న తీరును పరిశీలించారు. అటుపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ–గతంలో ఏ రాష్ట్రంలోనూ ఏ ప్రభుత్వం ఇటువంటి మహత్తర కార్యక్రమం చేపట్టలేదన్నారు. ప్రజలముంగిటకు వైద్యనిపుణులు విచ్చేసి, వైద్యపరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీచేయడం ఎంతో అభినందనీయమన్నారు. అలాగే సీరియస్ వ్యాధులకు సంభంధించి సంభంధించి రోగులను ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు రిఫర్‌చేసి ఉన్నతవైద్యం అందించడం జరుగుతుందని, అక్కడ భత్యంక్రింద కూడా ప్రభుత్వం ఆర్ధికసాయం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇటువంటి కార్యక్రమంతో గ్రామాల్లో అనారోగ్యం అన్నది కానరాదన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు. చుట్టుప్రక్కల గ్రామాలప్రజలు హాజరై వైద్యసేవలు పొందిన ఈ కార్యక్రమంలో స్థానికసర్పంచ్ మాదలసత్యవతి, జెడ్పీటిసి వారానూకరాజు, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, బిసిడైరెక్టర్ గాడినా గమణి, జిసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, వైసిపినేతలు గాడి సత్యనారాయణ, పొట్టికపోతురాజు, కాళ్లవనంబాబు, పొత్తూరుతాతారావు, తహాశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఓ లాలంసీతయ్య, విఆర్వో మరియమ్మ , అలాగే సచివాలయకార్యదర్శి ఆగూరుఅశోక్, వైద్య సిబ్బంది, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు,అంగనవాడికార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు

# కశింకోటలో రిలయన్స్ స్మార్ట్ బజార్ ప్రారంభం

కశింకోట,అక్టోబర్ 28 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోటలోని పాత భవానీ సినిమా హాలులో రిలయన్స్ స్మార్ట్ బజార్ శనివారం ప్రారంభించారు.స్థానిక వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు చేతుల మీదుగా ప్రారంభించారు.వైసిపి పార్లమెంటు పరిశీలకుడు దాడి రత్నాకర్ పాల్గొన్నారు.

# గుర్తు తెలియని కారు ఢీకొని ఒకరిమృతి

కశింకోట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



మండలంలోని జబ్బువరెడ్డిగూడెం గ్రామానికి చెందిన వియ్యపు కృష్ణ(47) అనే వ్యక్తి శుక్రవారం రాత్రి కారు ఢీకొట్టిన ప్రమాదంలో మృతి చెందాడు.కశింకోట ఎస్ఐ ఎస్పీ జె.నాగేశ్వరరావు తెలిపిన వివరా లు ఇలా ఉన్నాయి.కృష్ణ రాత్రి 8.30 గంటల సమయంలో కిరాణా షాపుకు ఇంటి నుండి బయలు దేరాడు.జాతీయ రహదారి కాలినడకన బయలుదేరి రోడ్డు దాటుతుండగా యలమంచిలి నుండి అనకాపల్లి వైపు వస్తున్న గుర్తు తెలియని కారు బలంగా డీకొట్టడంతో కృష్ణ అక్కడిక్కడే మృతి చెందాడని తెలిపారు.మృత దేహాన్ని అనకాపల్లి ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం చేసి బంధువు లకు అప్పగించినట్లు తెలిపారు.మృతునికి భార్య,ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నట్టు తెలిపారు. మృతుడు భార్య వియ్యపు వరలక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# నక్కపల్లి ఎస్ఐగా విభూషణరావు

నక్కపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



అనకాపల్లిజిల్లా నక్కపల్లి మండల ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన విభూషణరావును ఆంధ్రమతకార జేఏసీ సంఘసభ్యుల ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసారు. అలాగే పుష్పగుచ్ఛం అందచేసి నక్కపల్లి మండలపరిధిలో ఉన్నటువంటి మత్స్యకార సమస్యలపైన పలుఅంశాలపై చర్చించారు. ఈకార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కంబాలఅమ్మోరియ్య, రాష్ట్రజనరల్‌సెక్రటరీ కోదండరావు, ఉమ్మడివిశాఖజిల్లాల ఉపాధ్యక్షులు గరికిన నూకరాజు అనకాపల్లి జిల్లా జనరల్‌సెక్రటరీ చింతకాయలశ్రీనివాస్, నక్కపల్లి మండలఅధ్యక్షులు పిక్కినూకరత్నం, మత్స్యకారనాయకులు తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌బికెలో ఈక్రాప్ సామాజిక తనిఖీకు ముసాయిదా జాబితా

నక్కపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



నక్కపల్లి మండలంలో ఖరీఫ్2023కు గాను 17077 ఎకరాలకు ఈక్రాప్ నమోద ుచేసారు. రైతులకు వ్యవసాయపథకాలు వర్తించడం కోసం నమోదు తప్పనిసరి. రైతుల సౌలభ్యం కోసం మండలంలో అన్నిరైతు భరోసా కేంద్రాలలో సిబ్బంది సామాజిక తనికీకోసం ముసాయిదా జాబితాని ప్రచురించారు. రైతులు వాటిని పరిశీలించి తప్పుగా నమోదైతే అభ్యంతరాలు తెలియచేసి సరిచేయించు కోవాలన్నారు. వ్యవసాయశాఖపథకాలు సున్నావడ్డీ పంటరుణాలు వైఎస్సాఆర్ ఉచితపంటలభీమా రైతుభరోసా పండించిన పంటను ప్రభుత్వం కొనాలన్నా అమ్మాలన్నా ఇన్పుట్ సబ్సిడీ అందాలంటే ఈక్రాప్ నమోదు తప్పనిసరిగా తెలిపారు. శనివారం వివిధరైతుభరోసా కేంద్రాలలో క్షేత్రపర్యటనచేసి సిబ్బందికి సూచనలు అందచేసారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖాధికారి ఉమాప్రసాద్, ఆర్‌బీకె సిబ్బంది, వాలంటీర్సు రైతులు పాల్గొన్నారు.

# టిడిపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం విజయవంతం

నక్కపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు చంద్రబాబు న్యాయకత్వంలో తెలుగుదేశంపార్టీని ఎంతవేగంగా అధికారంలోనికి తీసుకురావాలనే ఆలోచనతో ఉన్నారని దాన్ని దృష్టిలో ఉంచుకుని వారిని చైతన్య వంతులు చేసే బాధ్యత ప్రతిఒక్కరూ తీసుకుందామని మండలపార్టీఅధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ కోరారు. ఎస్‌రాయవరం మండలం అడ్డుకోడ్డులో పార్టీముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామాలవారీగా బాధ్యతలు ఉన్నవారితో భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. రాష్ట్రపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు వంగలపూడిఅనిత వంటి నాయకురాలు మననియోజకవర్గానికి దొరకడం మన అదృష్టమ న్నారు. అటువంటి వ్యక్తిని రానున్న 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపించుకుంటే మంచిభవిష్యత్ ఉంటుందని గతంలో ఆమె చేసిన అభివృద్ధి ప్రజలకు తెలియచేసి అభివృద్ధి అంటే అనిత అనేవిధంగా చైతన్యవంతుల్ని చేద్దామని అందరూ సహకరించాలని కోరారు. టిడిపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జయప్రదం చేసేందుకు అంతా సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు మెరుగునాగేశ్వరరావు, పార్టీనాయకులు కొప్పిశెట్టిబుజ్జి, ఆకేటిశాంతి, మాజీ జెడ్పీటిసిసభ్యులు వెంకటరమణ, బీసీనాయకులు గోసలచినతాతారావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను ఆదుకుంటాం..అండగా ఉంటాం!

కొయ్యూరు, అక్టోబర్28, ప్రభాతవార్త



విపత్తులు సంభవించి నిరాశ్రయులుగా మారిన కుటుంబాలను ఆదుకుంటామని, అండగా ఉంటామని ఎంపిపి బడుగురమేష్ అన్నారు. ఈనెల22న మండలంలోని మర్రివాడపంచాయితీ, పిడతమామిడ గ్రామంలో జరిగిన ఒకఅగ్నిప్రమాదంలో గ్రామానికిచెందిన సుర్లబాలకృష్ణ కుటుంబానికిచెందిన పూరిల్లు పూర్తిగా కాలిపోవడంతో ఆ కుటుంబం కట్టుబట్టలతో నిరాశ్రయులుగా మారిన సంగతి విధితమే. ఈమేరకు శనివారం గ్రామానికివెళ్లిన ఎంపిపి బడుగు రమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైసిపిమండలాధ్యక్షుడు జల్లిబాబులు, బిసిడైరెక్టర్ గాడినాగమణి, జిసిఎస్ కన్వీనర్ బండిసుధాకర్, డౌనూరుఎంపిటిసి బిడిజనఅప్పారావు, వైసిపినేతలు గాడిసత్యానారాయణ, పొట్టికపోతురాజు, కాళ్లవనంబాబు, పొత్తూరుతాతారావు, స్థానికసర్పంచ్ మాదలసత్యవతి, తహాశీల్దార్ తిరుమలరావు, ఎంపిడిఓ లాలంసీతయ్య, విఆర్వో మరియమ్మ తదితరులు బాధిత సుర్లబాలకృష్ణ కుటుంబాన్ని పరామర్శించారు. మూకుమ్మడిగా రూ.8,500లు ఆర్ధికసాయమందించారు. ప్రమాదం జరిగినతీరును, కాలిబూడిదైన సమాగ్రి,ధృవపత్రాలు,పట్టాల వివరాలను ఆరాతీసారు. ఈ సంధర్భంగా ఎంపిపి బడుగురమేష్ మాట్లాడుతూ–బాధితకుటుంబాన్ని ప్రభుత్వంద్వారా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అలాగే కాలిపోయిన వివిధ రకాల ధృవపత్రాలు బాధితులకు అందించడానికి అధికారులు ప్రత్యేకశ్రద్ధవహించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానికసచివాలయ కార్యదర్శి ఆగూరుఅశోక్, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు, స్థానికనేతలు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

## ఎన్నికల పొత్తులపై పార్టీ అధిష్టానం నిర్ణయం - అరకు మాజీ ఎంపి కొత్తపల్లిగీత

పాడేరు,అక్టోబర్ 28,ప్రభాతవార్త:



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి అమ్మవా రికి అరకుపార్లమెంట్ మాజీ సభ్యురాలు, భారతీయజనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొత్తపల్లి గీత,తన భర్త కోటేశ్వరరావు,కుమార్తె,కుమారుడులతో కలిసి 26 లక్షల 70వేల రూపాయలతో తయారు చేయించిన బంగారు ఆభరణాన్ని అమ్మవారికి ఆలయ కమిటీచైర్‌పర్సన్,పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు,ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు సమక్షంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బంగారు ఆభరణాన్ని మాజీ ఎంపి కొత్తపల్లి గీత సమర్పించారు.ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఎంపి కొత్తపల్లి గీతా మాట్లాడుతూ పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆశిస్సుల తోనే తాను ఈ స్థాయిలో ఉన్నానని అలాగే అమ్మవారి ఆశిస్సు రాష్ట్రంలో దేశంలో ఉన్న ప్రజలందరిపై ఉండాలని ఆమె కోరారు.అలాగే ఆంధ్ర రాష్ట్రం సుభిక్ష ంగా ఉండాలని ప్రతీ గిరిజనులను అమ్మవారు చల్లని దీవెనలు ఉండలలన్నారు. అమ్మవారి 26లక్షల రూపాయల విలువగల బంగారు ఆభరణం సమర్పించడం జరిగిందన్నారు. ఆభరణం ఎంతో అందంగా తయారు చేసిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అమ్మవారిని ఆభరణం లో చూసి తాను ఉద్వేగానికి గురయ్యానన్నారు.వచ్చే అమ్మవారి ఉత్సవాలకు ఎన్నికలు పోలింగ్ పూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయని ఫలితాలు వచ్చినా రాకపోయినా అమ్మవారి ఉత్సవాలకు తన వంతుగా 20 లక్షల రూపాయలు ఉత్సవాలకు ఇవ్వనున్నా నని మాజీ ఎంపి కొత్తపల్లి గీత ప్రకటించారు.పొత్తులపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుం దన్నారు. పొత్తులపై ఎన్నికలు సమయంలో పార్టీ అదిష్టాణం నిర్ణయం ఉంటుందన్నారు. పాడేరు ఎమ్మెల్యేకొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారికి 26 లక్షలు రూపాయలు విలువగల బంగారు ఆభరణాన్ని మాజీ ఎంపి గీత సమర్పించ డంతో వారికి ఆలయ కమిటీ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు ఎమ్మెల్యే తెలియజేసారు.అమ్మవారు అంటే అందరికీ భక్తి విశ్వసం ఉందని ఈఅమ్మవారి చల్లని దీవెనలు వలనే పంటలు బాగా పండుతూ గిరిజన ప్రాంతం ప్రజలు సంతోషంగా ఉంటున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అరకు జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు,అరకు జిల్లా ఇన్‌చార్జి పెనుమత్స పరశురామరాజు,రాష్ట్ర బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర కార్యదర్శి పెనుమాక రవికుమార్,అరకు జిల్లా ప్రధానకార్యదర్శి సల్లారామకృష్ణ,రాఘవేంద్రరావు,అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు,అరకు అసెంబ్లీ కన్వీనర్ ధర్మరాజు,మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు తాంగుల సత్యవతి, సోషల్ మీడియా కన్వీనర్ ఈశ్వరరావు,పార్టీ నాయకులు శరభవేమనబాబు,కాకర చిన్నయ య్య,పాంగి మత్స్య కొండబాబు, అంగనైని ఆనంద్,మండల అధ్యక్షులు పాంగి రవీంద్ర,ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు, ఉప్పల వెంకటరత్నం,దోకుపర్తి అప్పలరాజు(మూర్తి),మాజీ ఎంపిపి సీదరి మంగ్లన్నదొర పాల్గొన్నారు.


వార్త

**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి,, అనంతగిరి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 31-10-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974


# పేదలు జగనన్న సురక్షను ఉపయోగించుకోండి

## ఎమ్మెల్యే గొల్లబాబూరావు

నక్కపల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త




రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మికంగా చేపట్టిన జగనన్న సురక్షాకార్యక్రమం గ్రామీణప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. మండలంలోని జానకయ్యపేట సచివాలయపరిధిలో ఉన్న గ్రామంలో ఎండీఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరి సీతారామరాజు, తాసిల్ధార్ అంభేధ్కర్ సచివాలయ కార్యదర్శుల సారథ్యం లో ఆయన చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం శిబిరంలో వైద్యపరీక్షలు చేయించుకున్న వారివివరాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గొల్లబాబూరావు చేతులమీదుగా మందులను పంపిణీచేసారు. సురక్షా కార్యక్రమం ఆవరణలో ఏర్పాటుచేసినపౌష్టికాహారస్టాల్‌ను పరిశీలించారు. సియం జగన్మోహన్‌రెడ్డి పేదబడుగు బలహీన వర్గాలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఈజగనన్న సురక్షాకార్యక్రమాన్ని మనవద్దకే తీసుకువచ్చారని ఇది చాలా గొప్ప కార్యక్రమం అన్నారు. ఇప్పటికే ఆరోగ్యశ్రీద్వారా ఎంతోమంది పేదవాళ్ళను వైద్య పరంగా ఆదుకుంటున్నారని ఇంకాగ్రామీణప్రాంతాల్లో ఉన్న పేదవాళ్ళకు ఈజగనన్న సురక్షా ఉపయోగపడేవిధంగా ఇంటివద్ద వైద్యం వారి ఆరోగ్యపరిస్థితులను తెలుసుకునే విధంగా ఈకార్యక్ర మాన్ని రూపొందించారని దేశంలో ఎక్కడా ఇటువంటి కార్యక్రమాలు లేవన్నారు. ఈకార్యక్ర మంలో ఎలమంచిలి తాతబాబు, మాజీఎంపిపి బొల్లం బాబ్జి, సర్పంచ్ కురందాసు సింహాచలం, మామిడి సత్తిబాబు, బాబ్జి, గింజాలనాగేశ్వరరావు, అప్పలరాజు, పంపన బోయిన నూకరాజుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బాబూరావుతో పాటు ఎండీఓ శ్రీనివాసరావు, డాక్టర్ మురళీకృష్ణారెడ్డిలతో పాటుగా ఏవో దెందుకూరి సీతారామరాజు, నక్కపల్లి 50పడకల ఆసుపత్రి సూపరెండెంట్ లను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో సిబ్బంది ఏఎన్ఎంలు ఆశాకార్యకర్తలు సచివాలయసిబ్బంది పిహెచ్‌సి పరిధిలో ఉన్న వైద్యులు వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బస్సుయాత్రను విజయవంతం చేయాలి!

## వైసిపి రాష్ట్రకార్యదర్శి, మండల పరిశీలకులు కొలుసు మోహనయాదవ్

కొయ్యూరు, అక్టోబర్28, ప్రభాతవార్త



వైసిపిప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధికార్యక్రమాలను ప్రజలకు వివరించడం ద్వారా పార్టీని బలోపేతంచేసే లక్ష్యంతో పార్టీఅధిష్టా నం ఆదేశాలమేరకు 'సామాజిక బస్సుయాత్ర'ను విజయవంతం చేయాలని వైసిపిరాష్ట్ర కార్యదర్శి, బస్సుయాత్ర మండలపరిశీలకులు కొలుసు మోహనయాదవ్ మండలనేతలకు సూచించారు. శనివారం మండలకేంద్రానికి విచ్చేసిన ఆయన వైసిపినేతలు ఎంపిపి బడుగురమేష్, జెడ్పీటిసి వారానూకరాజు, వైసిపిమండలాధ్యక్షులు జల్లిబాబులు, వైస్‌ఎంపిపి అంబటినూకాలమ్మ, బిసిడైరెక్టర్ నాగమణి, మండలసచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, నేతలు గాడిసత్యనారాయణ, ఎంపిటిసి బిడిజనఅప్పారావు, కాళ్లవనంబాబు, పాటిశేఖర్, తిరుపతి తదితరులతో కలిసి కార్యక్రమం నిర్వహనతీరుపై సమాలోచనలు చేసారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ప్రతీఒక్క వైసిపినేతలు నడుంబిగించి, కార్యకర్తలను భాగస్వామ్యంచేసి తద్వారా ప్రభుత్వం వివిధ సామాజికవర్గాలకు చేకూర్చుతున్న లబ్ధిని వివరించాలన్నారు. అలాగే ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడంద్వారా ప్రభుత్వ,పార్టీ ప్రతిష్టను పెంచాలని ఆయన సూచించారు.

# మండలంలో 31,803 మంది ఓటర్లు

## తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి

రాజవొమ్మంగి, అక్టోబరు 28, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో 52 పోలింగ్ కేంద్రాలు పరిధిలో31,803 మంది ఓటర్లు ఉన్నారని మండల తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి తెలిపారు. ఇప్పటివరకూ 50 పోలింగ్ కేంద్రాలు ఉండగా నూతనంగా కొత్తకింద్ర, చినరెల్లంగిపాడు గ్రామాల్లో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. 540 మంది నూతన ఓటర్లు పెరిగారన్నారు.నవంబరు 4, 5తేదీల్లో ఓటర్లు నమోదు కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహాశీల్ధారు అల్లి సత్యనారాయణ, త్రినాద్, విఆర్వోలు పాల్గొన్నారు.

# ఉప రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు





విశాఖసిటీ, ప్రభాతవార్త:

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ విశాఖ నగరానికి ఒకరోజు పర్యటనకు శనివారం విచ్చేశారు. కార్యక్రమం అనంతరం సాయంత్రం ఐఎన్ఎస్ డేగాలో గవర్నర్, నేవీ అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఆంధ్రా వైద్య కళాశాల శతాబ్ది వేడుకల్లో పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేసి తిరుగు పయనమైన ఆయనకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ జ్ఞాపికను అందజేశారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్‌నజీర్, పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి విడదల రజని, తూర్పు నావికాదళ అధికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్కర్, రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు, కలెక్టర్ డాక్టర్ మలిఖార్జున, పోలీసు కమిషనర్ ఎ.రవిశంకర్ ఉప రాష్ట్రపతికి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రులోన్స్ మొదటి వార్షికోత్సవం

### -సీఈఓ కౌశిక్‌మెహతా



విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

విశాఖపట్నం అన్ని వర్గాల వారికి ఆర్థిక చేయూత అందించాలనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా సుమారు రెండువేలకు పైగా బ్రాంచ్‌లను నెలకొల్పి లోన్స్ (రుణాలు) అవసరమైన వారికి వాటిని పొందడంలో సహాయం సేవలు అందిస్తున్న ప్రముఖ కార్పొరేటర్ సంస్థ రులోన్స్ మొదటి సంవత్సర వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా రులోన్స్ డిస్ట్రిబ్యూషన్ సర్వీసెస్ ఎం డి, అండ్ సీఈఓ కౌశిక్ మోహతా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. గౌరవ అతిధిగా రులోన్స్ డైరెక్టర్ సయ్యద్ ప్రోగ్రామ్ కన్వీనర్ రులోన్స్ ఏరియా డైరెక్టర ఎస్ వి బి ఎస్ ఎస్ సుందర్ లు పాల్గొని ప్రసంగించారు. కౌశిక్ మెహతా మాట్లాడుతూ అన్ని రకాల లోన్స్ పొందడానికి తమ సంస్థ సహాయడుతుందని తెలిపారు. అన్ని బ్యాంక్స్‌తో వారికి ఆర్థిక సంబంధాలు ఉన్నాయన్నారు. సంస్థ డైరెక్టర్ సయ్యద్ మాట్లాడుతూ తమ సంస్థను సంప్రదిస్తే ఆర్థిక అవసరాలకు తగ్గట్టుగా వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. సంస్థ ఏరియా డైరెక్టర్ సుందర్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర తిరుపతి తదితరప్రాంతాల్లో కూడా తన పర్యవేక్షణలో నూతన బ్రాంచిలు విస్తరించామన్నారు. దిగువ, మధ్య ఉన్నత స్థాయిలో ఉన్నవారు సైతం తమ సంస్థకు కస్టమర్స్‌గా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో సీపీడిఎం రావు , హిందూ డైలీ పేపర్ ఆర్ జి ఏం శ్రీనివాసరావు, సంస్థ ప్రతినిధులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద సంస్థలో ఘనంగా సిస్టర్ నివేదిత జయంతి



జగదాంబ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

శ్రీస్వామి వివేకానంద శిష్యురాలు సిస్టర్ నివేదిత జయంతి వేడుకలు వివేకానంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపి యువనాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ పాల్గొని ముందుగా సిస్టర్ నివేదిత చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాఇ వివేకానంద భోధనలకు ప్రభావితురాలై, ఐర్లాండ్‌లో జన్మించిన హిందూమతాన్ని స్వీకరించిన ఇదేశీ మహిళ ఆమె అసలుపేరు మార్గరెట్ ఎలిజబెత్ నోబెల్, వివేకానందుని బోధనలకు ప్రభావితమై ఆయన శిష్యురాలిగా, సిస్టర్‌నివేదితగా రిందని వివరించారు. బంగ్లాదేశ్‌లో ప్లేగువ్యాధి సంభవించినప్పుడు వ్యాధిగ్రస్తులకు ఎన్నో సేవలందించిన సేవామూర్తి. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వీరవనిత నివేదితగా కొనియాడారు.ఆమెను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులంతా సేవాభావంతో మెలగాలని పిలుపునిచ్చారు. అనంతరం ట్యూషన్ విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, ట్యూషన్ విద్యార్థులుల, సంస్థ సభ్యులు సుజాత,భవాని, రాణి,రత్న, నాగమణి, ఉపాధ్యాయులు లక్ష్మణ్ కీర్తి,రమాప్రియ పాల్గొన్నారు.

# ఏఎంపీపీ ఇండియా నుంచి సైన్స్ అండ్ టెక్నాలజీ

### -అవార్డును అందుకున్న డాక్టర్ రఫీ మహమ్మద్




విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

అసోసియేషన్ ఫర్ మెటీరియల్స్ పెర్ఫార్మెన్స్ అండ్ ప్రొటెక్షన్ ఇండియా చాప్టర్ నుంచి 2023 సంవత్సరానికి గానూ డిస్టింక్షన్ ఇన్‌కొరొషన్ సైన్స్ అండ టెక్నాలజీ అవార్డును విశాఖ నగరానికి చెందిన డాక్టర రఫీమహమ్మద్ అందుకున్నారు. కోరోషన్ సైన్స్ అండ్ టెక్నాలజీలో విద్య పరిశోధనలో గణనీయమైన కృషికి గానూ డాక్టర రఫీ ఈ అవార్డు అందుకున్నారు. ఆయన పీర్ రివ్యూడ్ ఇంటర్నేషనల్ జరనల్‌స, ప్రొసీడింగ్స్‌లో 25కి పైగా కథనాలను, 50కి పైగా పరిశోధన పత్రాలు ఇంటర్నేషనల్, నేషనల్ కాన్ఫరెన్స్‌లలో సమర్పించారు. ఏయూ నుంచి మెటలర్జికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్‌స మాస్టర్స్ పిహెచ్‌డి పట్టాలను పొందారు. ప్రస్తుతం ఆయన ఏపీలోని ఎన్ఐటీలో మెటలర్జికల్ మెటీరియల్స్ ఇంజినీరింగ్ విభాగంలో అసిస్టెంట్ ప్రొ. పిహెచ్‌డి గా పనిచేస్తున్నారు. వెల్డ్‌మెంట్‌ల తుప్పు పట్టడంలో ఆయన చేసిన పరిశోధనలకు గానూ ఐ టి మిర్చందానీ మెమోరియల్ రీసెర్చ్ అవార్డు 2018లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వెల్డింగ్ నుంచి వీనస్ వైర్స్ అవారు , కార్కాన్ 2021, కొర్రొషన్ మానిటరింగ్ కేటగిరీలో బెస్ట్ పేపర్ అవార్డులు, 6వ వెల్డింగ్ రీసెర్చ్ అండ్ కోలాబరేషన్ కొలోక్వియం లో బెస్ట్ పోస్టర్ అవార్డును అందుకున్నారు.

# గోల్డ్ పాయింట్ సెంటర్ ప్రారంభించిన ముత్తూట్ ఎగ్జిమ్

అల్లిపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

భారీ వ్యాపార సమ్మేళనం ముత్తూట్ సప్పచన్ గ్రూప్ విలువైన లోహపు విభాగం ముత్తూట్ ఎగ్జిమ్ లిమిటెడ్ తమ నూతన కేంద్రం ను రాజమండ్రి లోని కోటిపల్లి బస్టాండ్ టీ నగర వద్ద జీఎస్‌రావు కాంప్లెక్స్‌లో కొత్త ముత్తూట్ గోల్డ్ పాయంట్ సెంటర్నుఉ ప్రారంభించింది, ఈ గోల్డ్ పాయింట్ సెంటర్ రాష్ట్రంలో ముత్తూట్ ఎగ్జిమ్ ప్రారంభించిన మూడవ సెంటర్ అవుతుందని ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. వినియోగదారులకు తమ బంగారాన్ని విక్రయించడానికి విశ్వసనాయమైన నమ్మకమైన కేంద్రాన్ని అందించాలనే లక్ష్యంతో దీనినిఏర్పాటు చేసామన్నారు. వినియోగదారులు తమ బంగారాన్ని సౌకర్యవంతమైన పారదర్శక విధానములో విగ్రయించవచ్యనని 18గోల్డ్ పాయింట్ సెంటర్‌లను కలిగి ఉందన్నారు. ఇందులో రెండు మొబైల్ ముత్తూట్ గోల్డ్ పాయింట్ సెంటర్లు కూడా ఉన్నాయని ఇవి కస్టమర్ల ఇంటి నుంచి బంగారాన్ని సేకరిస్తాయని సెంటర్‌ల ద్వారా పాత ఉపయోగించిన బంగారు వస్తువులను నేరుగా వినియోగదారుల నునంచి కొనుగోలు చేస్తాయని తెలిపారు.

# మీటర్ రీడర్ల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి



విశాఖసిటీ ,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలో పరిచేస్తున్న 3800 మంది విద్యుత్ మీటర్ రీడర్ల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని కోరుతూ శనివారం శ్రీకాకుళం నుండి బయలుదేరి ద్విచక్రవాహనములు నగరంలోగల ఎపిఈపీడిసిఎల్ ఎండీ కార్యాలయం వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా మీటర్‌రీడర్స్ యూనియన్ రాష్ట్రవర్కింగ్ ప్రెసిడెంట్ కె.శివారెడ్డి, సిఐటియు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్‌లు మాట్లాడుతూ మీటర్ రీడర్ల సమస్యలు పరిష్కారిస్తానేని జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్రలో , అసెంబ్లీలోనూ మాట్లాడడం జరిగిందని గుర్తుచేశారు. గడిచిన చేటికి పరిష్కరించకపోవడం అన్యాయమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వీటర్ రీడర్లలకు పీస్‌రేటు రద్దుచేసి నెలవారీ జీతాలు చెల్లించాలని పనిదినాల కుదింపును ఆపాలని, ఉద్యోగభద్రత కల్పించాలని దశల వారీగా అర్హతను బట్టి సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ లతో రాష్ట్రవ్యాప్తంగా 3 బైక్‌యాత్రలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా ఎసిఈపిడీసిఎల్ సిఎండి ఎస్ఇ కి వినతి పత్రం అందజేశారు. మీటర్ రీడర్ల 3,800 మంది రాష్ట్రంలో ప్రతినెల ఒక కోటీ తొంభైనాలుగు లక్షల డభైఏడువేల806 సరీసులకు వెళ్ళి విద్యుత్ బిల్లులు అందించి విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఒక్కొక్క మీటర్‌కు 3 రూపాయలు నుండి 4 రూపాయలు మాత్రమే పీస్‌రేటు పద్ధతిలో చెల్లించడం జరుగుతుదన్నారు. వీరికి ఏ విధమైన సెలవులు లేవని రీడింగ్ తీసేందుకు తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురౌతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వీటర్ రీడర్లల సమస్యలు పరిష్కారించే విధంగా విద్యుత్‌శాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఈ వాహన యాత్రలో యూనియన్ అధ్యక్షులు ఎల్.రామకృష్ణ, కె.శివారెడ్డి, డి,క్రాంతికుమార్, , నగేష్ , గుప్త, శ్రీనివాస్, సుభాష్, పోలారావు, శ్రీకాంత్, ఆర్.ఈశ్వరరావు, ముత్యాలరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈ యాత్ర అనకాపల్లి బయలుదేరింది.

# పోలీసులకు మస్కా కొట్టి తప్పించుకున్న రిమాండ్ ఖైదీ

ఆరిలోవ, అక్టోబర్ 28, ప్రభాతవార్త:

విశాఖ కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న పిల్ల నూకరాజును శుక్రవారం ఉదయం విశాఖ నుండి యలమంచిలి కోర్టులో జడ్జీ ముందు హాజరుకావడానికి తీసుకువెళ్లారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో యలమంచిలి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎస్కార్ట్ పోలీసులు నుండి తప్పించుకొని పారిపోయాడని విశాఖ జిల్లా కేంద్రకారాగారం సూపరిండెంట్ కిషోర్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళ్తే విశాఖ కేంద్ర కారాగారం నుండి నలుగురు ముద్దాయిలను యలమంచిలి కోర్టులో న్యాయాధిపతి ముందు హాజరు పరచడానికి వెళ్ళారు. సుమారు 12 గంటల సమయంలో ఆర్‌టిసి కాంప్లెక్స్‌కు చేరుకున్నారు. మూత్ర విసర్జనకు వెళ్ళివల్సిందని సంబంధిత ఎస్కార్ట్ సిబ్బందికి చెప్పగా వారు చేతికి ఉన్న బేడీలను తీసి నూకరాజును మూత్రవిసర్జనకు పంపారు. దీంతో నూకరాజు బాత్ రూమ్‌నకు గడియ పెట్టి పైన జాలీని తొలగించి అక్కడ నుండి పారిపోయాడు. ఎప్పటికి రాక పోగా బాత్ రూంలోకి వెళ్ళి చూడగా బాత్‌రూంకి ఉన్న వెంటిలెటర్ తీసి వెళ్ళి పోయినట్లు ఎస్కార్ట్ గుర్తించారు.వెంటనే ఆ ప్రాంతం అంతా వెతికగా నూకరాజు జాడ తెలియలేదు. నూకరాజు పారిపోయాడని నిర్ధారించుకొని ఉన్నతధికారులకు సమాచారం అందించి అదే విధంగా యలమంచిలి పోలీసులకు కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. నూకరాజు ఆచూకీ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. నూకరాజుతో పాటు మరో ముగ్గురిని ముద్దాయిలను విశాఖ కేంద్ర కారాగారానికి తీసుకువచ్చినట్లు జైలు అధికారులు తెలిపారు.

# 2 నుంచి జలవనరుల సంరక్షణపై అంతర్జాతీయ సదస్సు

### - జాయింట్ కలెక్టర్ కె.ఎస్ విశ్వనాథన్



విశాఖసిటీ, ప్రభాతవార్త

జలవనరుల సంరక్షణపై నవంబర్ 2 నుంచి 8 వ తేదీ వరకు జిల్లాలో అంతర్జాతీయ సదస్సు జరుగుతుందని జాయింట్ కలెక్టర్ కె.యస్.విశ్వనాథన్ తెలిపారు. శనివారం కలక్టరేట్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ సదస్సుకు సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విశాఖ వేదికగా నవంబరు నెలలో 7 రోజులో జరగబోయే జలవనరుల సంరక్షణై అంతర్జాతీయ సదస్సును ప్రణాళికాబద్ధంగా సమన్వయంతో ముందుకెళ్లి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సదస్సు విజయవంతానికి అనుసరించాల్సిన పద్ధతులు, తీసుకోవాల్సిన చర్యలపై ఆయన మార్గనిర్ధేశం చేశారు. వివిధ దేశాల నుంచి వచ్చే అతిధులకు , ఐసిఐడి, సిడబ్ల్యూసీ ఉన్నతాధికారులకు లైజన్ అధికారులు సమన్వయవాధులుగా పనిచేయాలని సూచనలు జారీచేసారు. రైల్వేస్టేషన్, ఎయిపోర్టులతో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతినిధులు నగరంలో ఉన్న సమయంలో అరుకు, తాటిపూడి రిజర్వాయర్ వంటి పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తారన్నారు. లైజన్ అధికారులు తాము సేవలు అందించే ప్రతినిధులు జిల్లాలో సందర్శించినప్పుడు వారికి మర్యాద పూర్వకంగా స్వాగతం పలకాలని వాహనం ,బస, ఆహార ఏర్పాట్లు తదితర ఆతిధ్య సేవలను లోపరహి తంగా ఉండాలని కోరారు. అధికారులందరూ తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, కలక్టరేట్ పరిపాలనాధికా ఈశ్వరరావు, ఇరిగేషన్ ఎస్ఇ సూర్యకుమార్, టూరిజం రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస పాణి, లైజన్ అధికారులు పాల్గొన్నారు.

# మార్గాన్ని మూసివేస్తే ఎలా?

### -ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన బాధితులు



అన్నవరం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

అన్నవరం దేవస్థానం సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి అనుకొని ఉన్న నిర్వాసితులు తమకు న్యాయం చేయాలంటూ ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వతపూర్ణ చంద్రప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు. అన్నవరం దేవస్థానం కొండపైకి వెళ్ళే టోల్ గేట్ కు ఎదురుగా వున్న ఆర్ అండ్ బి రహదారిపై రాకపోకలకు రెండు మార్గాలు ఉండేవని చెప్పారు భక్తులో ప్రజల రాకపోకల కోసం ఏర్పాటు చేసిన ఒక మార్గాన్ని ఇటీవల దేవస్థానం అధికారులు ముళ్ళ కంచితో మూసివేయడం వల్ల తమ జీవనోపాధి దెబ్బతింటుందని ఆవేదన వెలిబుచ్చారు. అంతేకాకుండా ఆలయానికి రాకపోకలు సాగించే భక్తులు కూడా ఫ్రీ ఓపెనింగ్ మార్గాన్ని మూసి వేయడం వల్ల తీవ్ర అసౌకర్యానికి గురువతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. తమకు న్యాయం చేయాలని ముళ్ళకంచితో మూసివేసిన రహదారిని తెరిపించాలని కోరుతూ వింత పత్రం అందజేశారు. యంసంపై తాను ఆలయ ఈవో తో మాట్లాడి సామరస్యంగా పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## బి2బి సభ్యులకోసం

# ఫ్లిప్‌కార్ట్ 'దీపావళి షాపోత్సవ్

జగదాంబ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

భారతదేశంలో స్వదేశియంగా అభివృద్ధి చెందిన ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ డిజిటల్ బి2బి ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫారమ్ అయిన ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్స్, నేడు తమ బి2బి సభ్యుల కోసం దీపావళి షాపోత్సవ్ ఇటీవల ప్రారంభమయ్యిందని, ఇది నవంబర్ 12 వరకు నిర్వహించనున్నట్టు ప్రకటించింది. 'బోలో పైదే కి బోలి' అనే ట్యాగ్ లైన్‌తో జరిగే ఈ వార్షిక విక్రయం మొత్తం 26 స్టోర్‌లలో అలాగే ఫిప్‌కార్ట్ హోల్‌సేల్ యాప్‌లో అందుబాటులో ఉంటుంది.తమ ట్యాగ్‌లైన్‌కు అనుగుణంగా, దీపావళి షాపోత్సవ్ విభిన్న విభాగాలలో ఈ సీజన్‌లో అతిపెద్ద డీల్‌లను వేడుక చేసుకుంటుంది. ఈ ఏడాది గృహ, వంటగది ఉపకరణాలు, బహుమతి , పండుగ అలంకరణ వస్తువులు వంటి కొత్తగా ప్రారంభించబడిన కేటగిరిలపై ప్రత్యేక దృష్టి సారించింది.

# ఆంజనేయ ఆలయంలో మాన్యుసూక్త హోమం



విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

విశాఖ మెయిన్ రోడ్డు నందు పూర్ణామార్కెట్ దరి వేంచేసిన శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవాలయంలో శనివారం మాన్యుసూక్త హోమం ఘనంగా నిర్వహించారు. ప్రతినెల పౌర్ణమి నాడు ఉదయం 9 గంటలకు మాన్యుసూక్తహోమం నిర్వహిస్తారు. రుసుము 516/-రూపాయలకు గాను హోమం ఫలితం నరగోషా శుత్రుగోషా రుణబాధ, గ్రహదోషా నివారణ కార్యసిద్ధి కలుగునని దేవాలయం కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో వివరించారు.

# బస్సు యాత్ర ప్రారంభించిన వైవి సుబ్బారెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

వెనకబడిన వర్గాలని కలుసుకుని గడిచిన నాలు సంవత్సరాల్లో జరిగిన మంచిన గుర్తుచేసేందుకు ముఖ్యమంత్రి జగన్ అధ్యక్షతన జరుగుతున్న సామాజిక సాధికార బస్సుయాత్ర శనివారం చంద్రంపాలెం మధురవాడలో ప్రారంభమైంది. పార్టీ సీనియర్ నాయకులూ ఉత్తరాంధ్ర ప్రాంతీయ సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి దీనిని ప్రారంభించారు నాడు-నేడు లో జరిగిన అభివృద్ధిని తెలియజేస్తూ మధురవాడలో జడ్పీ పాఠశాలను సందర్శించారు. తదనంతరం అక్కడి విద్యార్థులు ఉపాధ్యయులతో సంభాషించి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు అక్కడి నుంచి సాయంత్రం తగరపువలస గ్రౌండ్స్‌లో జరగబోయే భారీ బహిరంగ సభకు పయనమవుతారు.

# అవయవ దానంతో ఇద్దరికి పునర్జన్మ



జగదాంబ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ఎంతో గారాబంగా పెంచుకుంటున్న తమ ప్రథమ కుమారుడు బ్రెయిన్‌డెడ్ అవడంతో అంతటి దు:ఖంలోను ఆ తల్లిదండ్రులు తమ బిడ్డ అవయవాలను దానం చేసి ఇద్దరికి పునర్జన్మ ఇచ్చారు. శ్రీకాకుళానికి చెందిన బి.రామారావు, లావణ్యల కుమారుడు బి.కృష్ణశ్రావణ్ (17) ఇంజనీరింగ్ చదువుతున్నాడు. ఈనెల 25న స్నేహితుడితో ద్విచక్రవాహనంలో విజయవాడ కనకదుర్గమ్మ దర్శనం చేసుకుని తిరిగి వస్తు రోడ్డుప్రమాదానికి గురవ్వడంతో కాకినాడ గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స చేయించారు. అక్కడి వైద్యులు మెరుగైన వైద్యంకోసం విశాఖలో మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. చివరికి బ్రెయిన్‌డెడ్ అయ్యాడని వైద్యులు ప్రకటించడంతో అవయవదానానికి అతని తల్లిదండ్రులు అంగీకరించి రెండు కిడ్నీలు దానం చేసారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బంది కృష్ణశ్రావణ్ మృతదేహం వద్ద నివాళులర్పించారు. ఒక కిడ్నీని మెడికవర్ ఆసుపత్రికి, మరో కిడ్నిని కిమ్స్ ఆసుపత్రికి పంపినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.తమ కుమారుడు చనిపోయినా ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపి నందకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఎపి జీవన్‌ధాన్ ద్వారా అవయవాలను ఆసుప్రతి యాజమాన్యానికి అందచేసారు.

# విశ్వసముద్ర సెహార్ ఆధ్వర్యంలో ది సముద్ర ఆర్టిస్ట్ క్యాంపు



విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

నీటి సంరక్షణ సుస్థిరత ప్రాముఖ్యతను సూచించే నీటిపారుదల మురుగు నీటిపారుదలపై ఇంటర్నేషనల్ కాంగ్రెస్ 25వ ఎడిషన్‌ను పురస్కరించుకొని విశ్వసముద్ర సెహార్ సంయుక్త ఆధ్వర్యంలో ది సముద్ర ఆర్టిస్ట్ క్యాంప్ శనివారం ఒక హోటల్ నందు ప్రారంభించారు. ప్రముఖ ఆర్టిస్టులు 20 మంది ఈ క్యాంపులో పాల్గొని తమ చిత్రాల ద్వారా నీటి సంరక్షణ మురుగునీరు నిర్వహణపై నివేదిం చనున్నారని మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్ ప్రెసిడెంట్ కరణ్ మేడప్ప తెలిపారు. ది ఇంటర్నేషనల్ కమిషన్ ఆన్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజీ ఐసిఐడి ఈ కార్యక్రమాన్ని చేపడుతుందని వివరించారు. శనివారం నుంచి నవంబర్ రెండు వరకు సుమారు వారం రోజులుపాటు ఈకార్యక్రమంలో వైజాగ్‌కు చెందిన ఐదుగురు అసాధారణ స్థానిక కళాకారులతో సహా భారతదేశం నుంచి 20మంది ప్రసిద్ధి కళాకారులు ఈ కార్యక్రమంలో భాగంగా ఒకచోట చేరారని చెప్పారు.ఈ కళాకారులు వైజాగ్ తీరానికి ప్రత్యేకమైన వాటర్ నేపథ్యంలో చుట్టూ ఆకట్టుకునే ఎగ్జిబిషన్ రూపొందించనున్నారన్నారు. వైజాగ్ అందాన్ని గుర్తించడం దీని లక్ష్యమని చెప్పారు నవంబర్ 3న వైజాగ్ జరగనున్న మీటింగులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హాజరుకానున్నారని చెప్పారు. సెహార్ వ్యవస్థాపకులు సంజీవ్‌భార్గవ మాట్లాడుతూ సెహార్ ప్రాజెక్టుల ప్రధాన కార్యక్రమాలలో ఒకటిగా కళాకారుల శిభిరాలు నిలుస్తాయని పేర్కొన్నారు. వైజాగ్‌లో ఈ సముద్ర ఆర్టిస్ట్ శిబిరాన్ని నిర్వహించి తీర్చిదిద్దడం పట్ల సంతోషంగా ఉందన్నారు.

# ఆధ్యాత్మిక వేత్తకు ఘన సన్మానం



జగదాంబ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

దేవాదాయ ధర్మాదాయశాఖ ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానంలో ధర్మప్రచార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఆలయ ఇఒ జివి రమాబాయి నేతృత్వంలో ఘనంగా ముగిశాయి. ముఖ్య అతిధిగా దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్.సుజాత హాజరై ధర్మప్రచార వారోత్సవాలను విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరిని ప్రశంసించారు. ఆలయ సన్నిదానంలో వారంరోజులపాటు ధర్మప్రచార వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సంగీత, నృత్య కార్యక్రమాలకు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త విరాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించి అందరి మన్ననలను పొందారు. అనంతరం రాజశేఖర్‌ను దేవాలయ అధికారిణి జి.వి.రమాబాయి, దేవాలయ చైర్మన్ ఎన్. సర్వేశ్వరరెడ్డి, ట్రస్టు బోర్డు సభ్యులు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.తదుపరి ఆధ్యాత్మికవేత్త ఎంవి. రాజశేఖర్ దేవస్థానానికి ధన్యవాదాలు తెలిఆరు. ఆలయఅర్చకులు శ్రీనివాస్‌శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ



జగదాబం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

'జనం కోసం జనసేన' ఈ కార్యక్రమంలో భాగంగా 37వ వార్డు జాలరీపేట ప్రాంతంలో పేద కుటుంబాలకు నిత్యావసర సరుకును కాసరపు అమెరికన్ బాబు, వాడమొదుల యల్ల య్యమ్మ, పిల్లా నూకరత్నంకు దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు చీకటి రమేష్ చేతుల మీదుగా అందచేసారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు చీకటిరమేష్ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కళా ్యణ్ రైతులకు చేసిన సహాయాన్ని ఆదర్శంగా తీసుకుని ఇటువంటి కార్యక్రమాలు ముందు, ముందు నియోజకవర్గం అంతా చేపడతామని తెలిపారు. 37వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఎర్రంశెట్టి సురేష్‌కుమార్, శ్రీఆనందగణపతియూత్ అసోసియేషన్ సభ్యులు,జనసేన అభిమానులు, చింతపల్లి వెంకటరమణ, వాడమొదుల పోలారాజు, అరిసిల్లి ప్రసాద్, వాడమొదుల తాతాజీ, మహిళా పొదుపు సంఘాలు ఒలిశెట్టిరాజమ్మ, చింతపల్లిశాంతి, చింతపల్లిజపాన్ అమ్మ, అర్జల్ల ఎల్లాజీ, చింతపల్లి యల్లాజీ పాల్గొన్నారు.


ప్రభాత వార్త

## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, పాయకరావుపేట టౌన్, రూరల్ విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 31-10-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


# ఆకట్టుకుంటున్న రైలు ఇంజన్



విశాఖసిటీ ప్రభాతవార్త

రైల్వే న్యూలనీ కూడలిలో నూతనంగా రైలు ఇంజన్‌ను ఏర్పాటు చేశారు. గతంలో ఇక్కడ ఒక చిన్న పార్కు ఎన్‌టీఆర్ విగ్రం ఉండేది. అయితే ఇక్కడ గత కొంత కాలంగా ఆపార్కు తీసేసి రైలు ఇంజన్ ఏర్పాటుకు పనులు ప్రారంభించారు. రైలు ఇంజన్ చుట్టూప్రక్కలా రాతి రోడ్డు కూడా ఏర్పాటు చేశారు. అయితే వీటి వలన తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు కూడా ఏర్పడ్డాయి. ఎట్టకేలకు ఆ ప్రాంతంలో రైలు ఇంజన్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఇంజన్ అటుగా వెళ్ళే వాహనదారులు తోపాటు చూపరులను ఆకట్టుకుంటుంది.




# దిగ్విజయంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



యలమంచిలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు పార్టీ కార్యాలయంలో శనివారం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసామని అన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రధానంగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు మూడే విషయాలు చెప్పారని ప్రజల్లో అందులో వైద్యం విద్య వ్యవసాయం ఈ మూడు ప్రధాన అంశాలుగా పేర్కొన్నారని మొట్టమొదటిగా వైద్యం మీదే ప్రధాన దృష్టి సారించారని అన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా వైద్య సహాయం అందజేయబడు తుందని సుమారు 160 రకాల మందులను అందుబాటులో తీసుకొచ్చారని తెలిపారు అంతేకాకుండా వీటిలో ఎవరికైనా ఎక్కువగా ఆరోగ్య సమస్యలతో బాధపడే వారికి తక్షణం వైద్యం అందించే ఏర్పాటు చేశారని తెలిపారు. దివంగత నేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆయన కాలంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 108,104 లను ప్రవేశపెట్టారని 108 ద్వారా ఎవరికైనా ఆకస్మికపరిస్థితుల్లో ఆ ప్రదేశానికి చేరుకొని తక్షణ వైద్య సదుపాయం అందించి వెంటనే ఆసుపత్రికి తరలించే వారిని 104 ద్వారా గ్రామాల్లో వారంలో రెండు రోజులు పర్యటించి ఆ గ్రామాల్లో ఉన్నటువంటి వారికి వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించే కార్యక్రమం నిర్వహించే వారిని అన్నారు. అటువంటిది ఆయన తర్వాత ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు పూర్తిగా వైద్యంపై నిర్లక్ష్యం చేశారని కనీసం ఆసుపత్రిలో వైద్యులు లేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడే వారిని దృష్టిలో పెట్టుకొనే ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశామని తెలిపారు రాబోయే రోజుల్లో తిరిగి జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ముఖ్యమంత్రిగా చేయడానికి నిర్ణయించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ రామకుమార్ ఎంపీపీ బోదుపు గోవింద వైస్ చైర్మన్ గుప్త పట్టణ వైసిపి అధ్యక్షులు ఎర్రయ్య దొర పాల్గొన్నారు. వచ్చే నెలలో యలమంచిలి ప్రజలు ఎంతో కాలంగా వేచి చూస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి అవుతుందని ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు అన్నారు. యలమంచిలి పట్టణ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా వేచి చూస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణాన్ని పూర్తిచేసి వచ్చే నెలలో వినియోగంలోకి తీసుకొస్తున్నట్టు ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు తెలిపారు ఫ్లైఓవర్ కాంట్రాక్టర్లు బిల్లు పెండింగ్ సమస్య ఉన్నందువలన ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తిస్థాయిలో పూర్తికాలేదని కొద్ది రోజుల క్రితం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాంబిల్లి పర్యటించినప్పుడు దీనిని ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వెంటనే నిధులు మంజూరు చేసి ఫ్లై ఓవర్ నిర్మాణం పూర్తయ్యేటట్లు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు. నేను స్వయంగా కాంట్రాక్టర్లను ఫ్లై ఓవర్ నిర్మాణంలో మీకు నేను కూడా సాయం చేస్తానని పూర్తి చేయాలని కోరానని తెలిపారు. ప్రజల సమస్యలను తన దృష్టిలో పెట్టుకునే ఈ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి చేస్తానని తెలిపారు.

# టిబి డిపార్ట్‌మెంట్ స్టాఫ్‌ను కూడా రెగ్యులర్ చేయమని వినతి



పీఎం పాలెం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మెడికల్ హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న టిబి డిపార్ట్‌మెంట్ స్టాఫ్‌ను కూడా రెగ్యులర్ చేయమని ఉత్తరాంధ్ర సమన్వయ కర్త వైవి సుబ్బారెడ్డికి టీబీ యూనిట్ జిల్లా ప్రెసిడెంట్ గోపి అలాగే సెక్రటరీ వీరబ్రహ్మం వినత పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే టీబీ డిపార్ట్మెంట్‌లో రాష్ట్ర మొత్తం సుమారుగా 330 మంది రెగ్యులర్ కోసం ఎదురుచూస్తున్నారు. విశాఖపట్నం జిల్లాలో ఉమ్మడి సుమారుగా 37 మంది అర్హత పొంది ఉన్నారు. వీళ్ళందరూ 2003 నుంచి ఇప్పటివరకు పనిచేస్తూ ఉన్నారు వీళ్ళందరికీ అన్ని అర్హతలు ఉన్నాయి. డీఎస్సీ ద్వారా సెలక్ట్ అయి పని చేస్తున్నారు.

# వైసిపి పాలనకు రోజులు దగ్గర పడ్డాయి : మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు



నర్సీపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

వైసిపి పాలనకు రోజులు దగ్గర పడ్డాయని మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆరోపించారు. శనివారం నర్సీపట్నంలో నియోజకవర్గ స్థాయి టీడీపీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ళ వైసిపి పాలనలో రాష్ట్రంలో దోపిడీలు, దౌర్జన్యాలు, అల్లర్లు పెరిగిపోయాయన్నారు. ప్రశ్నించే వారిపై కేసులు పెట్టి అరెస్టులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. కేసులకు, అరెస్టులకు భయపడేది లేదన్నారు. చంద్రబాబునాయుడును అన్యాయంగా అరెస్టు చేశారని, అరెస్టు చేసి జైల్లో కనీస సదుపాయాలు కల్పించకుండా ఆయన అనారోగ్య పాలయ్యేలా చేయడం ఎంతవరకు సమంజసం న్నారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా నియోజకవర్గంలో కార్యక్రమాలు చేయాలన్నారు అలాగే రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులంతా సైనికుల్లా పని చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్ఓఆర్ పట్టాలపై సమీక్షా సమావేశం



నర్సీపట్నం అక్టోబర్ 28, ప్రభాతవార్త

నర్సీపట్నం ఆర్డీవో జయరాం శనివారం ఆర్ఓఆర్ పట్టాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. నర్సీపట్నం డివిజన్ పరిధిలోని పోడు వ్యవసాయం చేసుకుంటున్న కుటుంబాలను గుర్తించి వారందరికీ పట్టాలు ఇచ్చేందుకు లబ్ధిదారులను గుర్తించే పని వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రాజారావు, డివిజన్ పరిధిలో ఉన్న రెవెన్యూ తహశీల్దార్లు, అటవీశాఖ అధికారులు, రేంజర్లు పాల్గొన్నారు.

# పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరమని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. శనివారం నర్సీపట్నం మున్సిపాలిటీ 3వ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ శిబిరం ద్వారా ప్రజలందరు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్య వంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వార్డు కౌన్సిలర్ దాడి కృష్ణవేణి, వైసిపి నాయకులు దాడి బుజ్జి, వైసిపి పట్టణ అధ్యక్షులు ఏకా శివ పాల్గొన్నారు.

# రెల్లి కులస్తులకు రాజ్యాధికారం కల్పించాలి

## రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు



నర్సీపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ప్రభుత్వాలు రెల్లి కులస్తులను గుర్తించి రాజ్యాధికారం కల్పించాలని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు డిమాండ్ చేశారు. శనివారం రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నర్సీపట్నం మున్సిపాలిటీ కార్యదర్శి ఎల్లపు బిస్సీలు అధ్యక్షతన నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం రెల్లివీధిలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన పాపారావు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లను సమన్యాయం జరగాలన్నారు. వివక్షకు గురవుతున్న రెల్లికుల ప్రభుత్వం గుర్తించి ప్రాధాన్యత కల్పించాలన్నారు. దళితుల్లో అన్ని రంగాలలో వెనుకబడిన రెల్లి కులస్తులకు సమన్యాయం, సామాజిక న్యాయం ఆమడ దూరంలో ఉందన్నారు. 2024 ఎన్నికల్లో రెల్లికుల రాజ్యాధికారం కావాలి, రావాలన్నారు. చట్టసభలలో రెల్లిల కోసం ప్రశ్నించే వారు లేకనే ఈ పరిస్థితి ఉందని, ఎక్కడా గుర్తింపు లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. రెల్లిలకు హక్కులు, చట్టాలు, విద్యా, ఉపాధి సంక్షేమాభివృద్ధిలో వెనుకబడ్డామన్నారు. రెల్లిలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, గతంలో ఉషామెహర్ కమిషన్ సిఫార్సులు, రామచంద్ర కమిటీ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎస్సీ రిజర్వేషన్లలో హక్కులు ఫలాలు కూడా రెల్లి కులస్తులకు దక్కడం లేదని, రెల్లికులాలు అన్నివిధాల అన్యాయమే జరుగుతోందన్నారు. రెల్లిలను ప్రభుత్వాలు గుర్తించి రెల్లిల వెనుకబాటు తనాన్ని గుర్తించి రెల్లికిలు సామాజిక న్యాయం కల్పించాలని, చట్టసభల్లో కాని రిజర్వేషన్లో గాని సమన్యాయం జరిగేందుకు రెల్లిలంతా ఐక్యంగా పోరాటాలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. సంఘ నాయకులు వడ్డాది త్రిమూర్తులు, రాయుడు, మహేష్, సతీష్, పెద్దలు పాల్గొన్నారు.

# హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్‌పై సుమోటోగా కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి



గాజువాక,అక్టోబర్ 28,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ప్రధాన ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబునాయుడుపై చంపేస్తామని బహిరంగ సభలో ప్రసంగించిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్‌పై చట్టపరంగా కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని భారతరత్న అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని గౌరవించాలని కోరుతూ గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం గాజువాక నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తమిరే శివప్రసాద్ గాజువాక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గం సమన్వయ కర్త ప్రసాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంపీ వివాదాస్పద వ్యాఖ్యలు సంబంధించి సోషల్ మీడియాలో పోలీసులకు ఫిర్యాదు చేశామని చంద్రబాబు నాయుడుకు ఏమైనా జరిగితే అది పూర్తిగా జగన్మోహన్ రెడ్డి బాధ్యత వహిస్తారని అన్నారు. గోరంట్ల మాధవ్ చేసిన వ్యాఖ్యలతో ఈ రాష్ట్ర ప్రజలు అనుమానం నిజమైందని వైసీపీ నాయకులు చేస్తున్న కుట్రపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని ప్రసాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు తమిరే శివప్రసాద్, తెడేపా కర్రి ధనేంద్ర జిల్లా తెలుగు యువత నాయకులు కున వెంకట్రావు, మహిళా నాయకులు స్వర్ణ పూడి రాంబాబు, తెలుగు యువత నాయకులు బి శ్రీనివాస్ వర్మ, ఎండి హసన్. తదితరులు పాల్గొన్నారు.

# 87వ వార్డులో పలు సమస్యలపై వైవి సుబ్బారెడ్డికు వినతి



గాజువాక, అక్టోబర్ 28,ప్రభాతవార్త

వికాస్ నగర్‌లో శనివారం జరిగిన పార్టీ విస్తృత సమావేశానికి విచ్చేసిన ఉత్తరాంధ్ర వైకాపా రీజినల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డికు 87వ వార్డులో పలు సమస్యల పై వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు కలిసి వినతి పత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 86, 87 వార్డ్ పరిధిలో పశువులు ఆసుపత్రి నిర్మించాలని, వార్డ్ పరిధిలో స్టీల్‌ప్లాంట్ నిర్వాసి తుల కాలనీలో ఆవులు గేదెలు మూగజీవాలు ఎక్కువగా ఉన్నాయి, మూగజీవలు ఎక్కువ జబ్బులుకు లోనై మృత్యువాత బారిన పడుతున్నాయని అన్నారు. సంబంధించిన అధికారులతో మాట్లాడి 86 87 వార్డు పశువుల ఆసుపత్రి నిర్మాణ కార్యక్రమం చేపట్టాలని అన్నారు. అలాగే 87 వ వార్డు పరిధిలో వడ్లపూడి నుంచి కణితి గాంధీ బొమ్మ వరకు ఉన్న మెయిన్ రోడ్డు విస్తీర్ణ పనులకు,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ అవుట్ లేట్ ఏర్పాటు చేయాలని కోరారు. 87వ వార్డులో ప్రధాన కాలువ మరమ్మత్తుల కొరకు, బిఎల్‌సి లబ్ధిదారులకు అందవలసిన స్కీములను హౌసింగ్ లోన్స్‌లను గతంలో శాంక్షన్ అయిన నిధులను ఇప్పటివరకు అందలేదని అన్నారు. దానికి సంబంధించిన అధికారులతో మాట్లాడితే సరైన వివరణ ఇవ్వట్లేదు మిగతా పాత లబ్ధిదారులకు పాత బకాయిలు రిలీజ్ కాలేదు సంబంధించిన అధికారులతో మాట్లాడి పాత కొత్త లబ్ధిదారులకు లోన్స్ స్కీమ్స్ శాంక్షన్ అయ్యేటట్లు చూడాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు. సంబంధించిన అధికారులతో మాట్లాడి తక్షణమే పనులు జరిగేటట్లు చూస్తానని వైవి సుబ్బారెడ్డి హామీ ఇచ్చారని తెలిపారు. వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి ప్రగడ వేణుబాబు, వార్డు కార్యదర్శి ముద్దపు దామోదర్, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి, సచివాలయం కన్వీనర్ దుగ్గపు దానప్పలు, గాజువాక జగన్ సేవాదళ్ అధ్యక్షులు బోండా గోవిందరాజులు, పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ



గాజువాక, అక్టోబర్ 28,ప్రభాతవార్త

జీవీఎంసీ 65వ వార్డులో సుమారు రూ.88 లక్షలతో చేపట్టనున్న రక్షణ గోడ నిర్మాణం,వికాస్ నగర్ సంక్షేమ సంఘం భవనం పునరుద్ధరణ పనులకు వైసీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి శంకు స్థాపన చేశారు. శనివారం వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడం ప్రజా ప్రతినిధులుగా మన బాధ్యత అని అన్నారు.కొండవాలు ప్రాంతాల అవసరాన్ని గుర్తించి రక్షణ గోడ నిర్మించడం చాలా గొప్ప విషయమని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నాగిరెడ్డి సహకారాన్ని తీసుకొని వార్డుని ఆదర్శంగా తీర్చిదిద్దడం అభినందించదగిన విషయం అన్నారు. వార్డులో ప్రజలతో మమేకం అవుతూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం,ప్రజాభిమానం పొందడం నాయకత్వ లక్షణమని అన్నారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి, కార్పొరేటర్ భూపతిరాజు సుజాత,దొడ్డి రమణ, పులి రాజారెడ్డి, లతీశ్, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ మహమ్మారిపై అవగాహన



గాజువాక అక్టోబర్ 28, ప్రభాతవార్త

వికాస తరంగిణి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గాజువాక యూనిట్ ఆధ్వర్యంలో శనివారం క్యాన్సర్ పై అవగాహన, కాన్సర్ పరీక్షలను నిర్వహించారు. ప్రముఖ డాక్టర్లు డాక్టర్ లీలా డాక్టర్ సుభాషినిలు 85 మందికి అవగాహన క్యాన్సర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరం వికాస తరంగిణి సభ్యులు లత, శ కుసుమ,మానవతా గాజువాక యూనిట్ ట్రెజరర్ పావని కోఆర్డినేట్ చేశారు. అనంతరం వికలాంగునికి ట్రై సైకిల్ అందజేశారు. గాజువాక మానవతా యూనిట్ చైర్మన్ దీనంకొండ కృష్ణంరాజు, కో చైర్మన్ డివి ప్రసాద్ రావు, డైరెక్టర్లు డి అప్పారావు, కె ఎం గోవిందరావు ఆధ్వర్యంలోనిర్వహించిన ఈ కార్యక్రమంలో గాజువాక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సూర్య కళ, ట్వింకల్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ డి శ్యామ్, స్థానికులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



నక్కపల్లి, అక్టోబరు 28, ప్రభాతవార్త

రామాయణం జీవన సంస్కారాన్ని నేర్పే మహాకావ్యం అని స్థానిక మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ అన్నారు. శనివారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయ ఆవరణలో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు నరేష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వాల్మీకి చిత్రపటానికి జ్యోతి వెలిగించి పూలమాలతో నివాళులర్పించారు. నరేష్ మాట్లాడుతూ సంస్కృత భాషలో రామాయణాన్ని రచించి ప్రజలహృదయాలలో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకున్న మహనీయుడు వాల్మీకి అన్నారు. అమ్మానాన్నలు అనురాగం,పుత్రులపై అభిమానం,అన్నదమ్ములు అనుబంధం, ధర్మఫలం,స్నేహఫలం, గురుభక్తి, శిష్యానురక్తి మొదలైన జీవిత పార్శ్వాలెన్నిటినో మన ప్రజలకు రామాయణము ద్వారా అందించారన్నారు.వాల్మీకి రచనలలో ఆర్ద్రత, నిజాయితీ వంటివి ఉట్టిపడేలా రచనలు చేశారని,వాల్మీకి అసలు పేరు ప్రాచేతనుడని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, మండలవిద్యాశాఖ సిబ్బంది ఝాన్సీ, శివ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

## మునగపాక సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అలీ



మునగపాక అక్టోబర్ 27 ప్రభాతవార్త

సైబర్ నేరాలు పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మునగపాక సబ్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అలీ సూచించారు. స్థానిక ఎంపీపీ పాఠశాలలో మండల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఎస్సై ఆధ్వర్యంలో అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి ఉన్నతమైన భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారని అన్నారు.యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక తీసుకోవాలని అన్నారు. మత్తుకు బానిసవుతున్న విద్యార్థులు సైబర్ నేరాలు చేయడానికి కూడా వెనకాడరని ఆయన అన్నారు. ఉపాధ్యాయులంతా విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎస్ఐ మహమ్మద్ అలీ సూచించారు. మండల విద్యాశాఖ అధికారి కృష్ణదేవరాయలు, మండలంలో గల అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు సమావేశంలో పాల్గొన్నాను.

# 13న నక్కపల్లికి జిల్లా కలెక్టర్ రాక.. జగనన్నకి చెబుదాం కార్యక్రమం



నక్కపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రతిష్టాత్మంగా జరుగుతున్న జగనన్నకి చెబుదాం కార్యక్రమానికి సంబంధించి పూర్తిస్థాయిలో ప్రజలను భాగస్వాములు చేసి వారి సమస్యలు తెలుసుకునేందుకు కార్యక్రమాన్ని ఆ మండల స్థాయిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా 13న నక్కపల్లిలో జరిగే జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి కలెక్టర్ రవి పటాన్ శెట్టి ప్రత్యేకంగా పాల్గొంటున్నారు. మండలంలో ఇప్పటివరకు జగన్ అన్నకు చెబుదాం వినతులు ఎంత మేరకు వచ్చాయి.. ఎన్ని పరిష్కారమయ్యాయి... ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా... అనే విషయంపై నేరుగా ఆయనే సమీక్షించనున్నారు. ఆ సందర్భంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి పలు సమస్యలపై వినతుల సేకరించినన్నారు. అందుకు ఆ ఆ కార్యక్రమం జరిగే ప్రదేశంలో అన్ని విభాగాలకు చెందిన సెక్షన్లులను ఏర్పాటు చేస్తారు. ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మండల స్థాయిలో అధికారులతో పాటు డివిజన్ స్థాయిలో అధికారులు హాజరు కావాల్సి ఉంది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విషయంలో సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ప్రత్యేక నివేదికలతో సిద్ధం కావాలని ఆదేశాలు అందాయి. ఈ మేరకు తహశీల్దార్ అంబేద్కర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రవి పటాన్‌శెట్టి ఈనెల 18న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొంటారని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శుక్రవారం కోరారు.

# చంద్రగ్రహణం కారణంగా ఉపమాక ఆలయం మూసివేత



నక్కపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

నక్కపల్లి మండలం ఉపమాక వెంకటేశ్వర స్వామి వారి దేవస్థా నాన్ని శనివారం సాయంత్రం ఐదు గంటలకు మూసివేశారు. రాహు గ్రస్త పాక్షిక చంద్రగ్రహణం కారణంగా పూజా కార్యక్ర మాలు అనంతరం ఆలయాన్ని మూసివేసినట్లు ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యుల చెప్పారు. మరలా ఆదివారం ఉదయం గ్రహణ సంప్రోక్షణ కార్యక్రమాలు చేపట్టి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తామన్నారు.

# మూలపేటలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

## పంపిణీ చేస్తున్న గ్రామ సర్పంచ్ గంగప్ప నాయుడు



మునగపాక,అక్టోబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న భూ హక్కు సమగ్ర భూ సర్వే ద్వారా రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ మూలపేట గ్రామ సర్పంచ్ బిశెట్టి గంగ అప్పలనాయుడు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఆయన అన్నారు. వీఆర్వో సత్యనారాయణ, గ్రామ పెద్దలు శరగడం భాస్కరరావు, కాండ్రేగుల ఆదినారాయణ, మొల్లేటి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమమే జగనన్న సురక్ష... ఉపయోగించుకోండి : ఎమ్మెల్యే గొల్ల బాబురావు



నక్కపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామీణ ప్రాంతపు ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందని ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమం అని ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మండలంలోని దోసలపాడు సచివాలయ పరిధిలో ఉన్న గ్రామంలో శనివారం ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు, సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్, సచివాలయ కార్యదర్శి సర్పంచులు ఎంపీటీసీల సారధ్యంలో ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారి వివరాలను డాక్టర్ మురళీ కృష్ణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే గొల్ల బాబురావు చేతుల మీదుగా మందులను పంపిణీ చేశారు. సురక్ష కార్యక్రమం ఆవరణలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్ ను పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలు ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మన వద్దకే తీసుకొచ్చారని ఇది చాలా గొప్ప కార్యక్రమం అని అన్నారు .ఇప్పటికే ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతో మంది పేదవాళ్లకు వైద్య పరంగా ఆదుకుంటున్నారని అన్నారు. ఇంకా గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేదవాళ్లకు ఈ జగనన్న సురక్ష ఉపయోగపడే విధంగా ఇంటి వద్ద వైద్యం వారి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రూపొందించారని, దేశంలో ఎక్కడ కూడా ఇటువంటి కార్యక్రమాలు లేవని అన్నారు. ఇటువంటి సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రజలకు అన్ని విధాలుగా మేలు జరుగుతుందని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహ మూర్తి ఎంపిటిసి రమణ సర్పంచులు కర్రి శ్రీను, వియ్యపు శ్రీను, వైకాపా నాయకులు పిఎసిఎస్ ఎలమంచిలి తాతబాబు, గండేపల్లి ప్రకాశరావులో పాల్గొనే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబురావు తోపాటు మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తిలను సత్కరించారు. సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, సచివాలయ, సిబ్బంది, పీహెచ్‌సి పరిధిలో ఉన్న వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలి

## ప్రమాదాలు నివారణకు ప్రత్యేక వాహన తనిఖీలు: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



పాడేరు,అక్టోబర్28, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రమాదాలు నివారణకు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించాలని అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎక్కువగా ఘాట్ రోడ్లు, ఘాట్‌లో మలుపులు, మంచు తీవ్రత ఎక్కువుగా ఉండటంతో పాటు పర్యాటక ప్రదేశాలు ఉన్న దృశ్యా పర్యాటకులు తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనాలు ఓవర్ లోడు వలన కూడా ప్రమాదాలు జరుగు తున్నాయని వాటిని నివారించడానికి పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రమాదాలు కారణంగా విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలు దృష్టిలో పెట్టుకొని పోలీస్ వెహికల్ చెకింగ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఈ నెల(23 వ తేదీ)శుక్రవారం ఓవర్ లోడ్ చేసిన వాహనాలపై పట్టుకొని 18 కేసులో నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరిగిందనీ ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు. ఇదే విధంగా వాహనాలను ఓవర్ లోడ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవడం కేసులు నమోదు చేశామన్నారు. కావున వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ పరిమితమైన స్పీడ్, లోడింగ్ విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి ఎస్పీ సూచించారు. అలాగే వాహనాలు స్పీడ్ కంట్రోల్ చేయుట కొరకు ముఖ్యమైన ప్రదేశాల్లో స్టాపర్ను స్పీడ్ బ్రేకర్‌ను ఏర్పాటు చేయాలని ఎస్పీ తుహిన్ సిన్హా సూచించారు.

# చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రిక ఆవిష్కరణ



పాడేరు,అక్టోబర్28,ప్రభాతవార్త

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 10వ తేదీ నుండి 2024 జనవరి 28 తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాల గోడపత్రికను అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఐ.టి.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ ఇతరఅధికారులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.త్రిమూర్తులు మాట్లాడుతూ విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్‌ని పెంచే దానికోసం జనవిజ్ఞాన వేదిక అనేక సంవత్సరాలుగా చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహిస్తుందన్నారు. సంబరాలు నిర్వహణ కోసం రాష్ట్ర విద్యాశాఖ ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. చెకుముకి సంబరాలు జయప్రదంగా నిర్వహించేలా ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, సహకరించాలని ఆయన కోరారు. చెకుముకి సైన్స్ సంబరాలు సందర్భంగా నవంబరు 10న పాఠశాల స్థాయిలోనూ, నవంబర్ 30వ తేదీన మండల స్థాయిలోనూ, డిసెంబరు 17వ తేదీన జిల్లా స్థాయిలోనూ, 2024 జనవరి 27, 28 తేదీలలో రాష్ట్రస్థాయిలోనూ సైన్స్ ప్రతిభాపాటవ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు, ఈ పోటీలలో 8,9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులు పాల్గొనడానికి అర్హులన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక అల్లూరి జిల్లా జె.వి.వి ప్రధాన కార్యదర్శి పారయ్య, ఐటిడిఎ ఎపీ ఓ ప్రభాకరరావు,వెంకటేశ్వరరావు, ఈఈ రాజు, ఏటిడబ్లుఓ రజని, స్థానిక జె.వి.వి నాయకులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అంబేరుపురంలో ధర్మ శ్రీ ఇష్టాగోష్టి



చోడవరం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

చోడవరం మండలం అంబేరుపురం గ్రామంలో శనివారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ స్థానిక కార్యకర్తలతో ఇష్టాగస్టు సమావేశం నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అనంతరం వార్డుల్లో నెలకొన్న సమస్యలు, చేపడుతున్న పనులు తెలుసుకునేందుకు మార్నింగ్ వాక్ పేరుతో ఇష్టా గోష్టి సమావేశాలు నిర్వహించి సమస్యలపై చర్చిస్తున్నారు. వార్డుల్లో కొత్తగా వచ్చిన సమస్యలను అధికారులు దృష్టి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్య రావు స్థానిక నాయకులు వార్డు ప్రజలు పాల్గొంటున్నారు.

# మనస్థాపానికి గురై విద్యార్థి ఆత్మహత్య



చోడవరం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

చోడవరం మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న సిరిసోల జగన్ కుమార్ (22) శుక్రవారం రాత్రి తన స్వగృహంలో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఫైనల్ ఇయర్ లో సబ్జెక్టులు ఉండిపోయిన కారణంగా మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడినట్టు చెపుతున్నారు. ఆత్మహత్య చేసుకున్న తర్వాత చోడవరం ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అక్కడ ప్రాథమిక చికిత్స నిర్వహించి అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి అక్కడ వైద్యులు మృతి చెందినట్లు దీంతో చోడవరం పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహానికి పంచనామ నిర్వహించి పోస్టుమార్టంకు తరలించారు.ఈ విద్యార్థి దువ్వాడలో చదువుతున్నాడు. మృతుడు తండ్రి ఈశ్వర రావు బెంగళూరులో ఆర్మీ ఉద్యోగి. తల్లి కుమారి గ్రామంలో పాన్ షాప్ నడుపుతుంది. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# సార్వత్రిక విద్యాపీఠం గోడ పత్రికను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం



మాడుగుల, అక్టోబర్28, ప్రభాతవార్త

చదువును మళ్ళీ కొనసాగిద్దాం.. బంగారు భవిత నిర్మించుకుందా మనే.. నినాదంతో దూర విద్యా విధానంతో ప్రధానంగా మహిళలకు, పలు రకాల వృత్తుల్లో, వ్యాపార రంగాలలో ఉన్న వారికి, ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు, వివిధ సంఘాల సభ్యులకు సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి సువర్ణ అవకాశం కల్పించే దిశగా ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం వారు దూరవిద్య విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు కే.కోటపాడు మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఎంఈఓ కే.సత్యనారాయణ, ఎంఈఓ 2 డివిడి ప్రసాద్, స్టేట్ కోఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు, జిల్లా కోఆర్డినేటర్ ఓ కుమార్, ఏరియా కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కె.ఖాశిం పాల్గొన్నారు.

# గల్లీ నుంచి ఢిల్లీకి మట్టి



మాడుగుల, అక్టోబర్ 28, ప్రభాతవార్త

నా భూమి నాదేశం జాతీయ సమగ్రతను పెంపొందించే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామస్థాయి నుండి చిటికెడు మట్టిని ప్రతి ఇంటి నుండి ఢిల్లీ నడిబొడ్డున స్వాతంత్రం అమరవీరుల స్మారక స్తూపాన్ని నిర్మించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆ విధంగా సేకరించిన మట్టిని ఢిల్లీకి చేర్చేందుకు పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మాడుగుల నియోజకవర్గం నుండి అసెంబ్లీ కన్వీనర్ మేడపు రెడ్డి శ్రీనివాసరావు, కే కోటపాడు మండలం ప్రధాన కార్యదర్శి కుమార అప్పారావు, యువ మోర్చా అధ్యక్షులు సబ్బవరపు శివ, దేవరపల్లి మండల ప్రధాన కార్యదర్శి చొప్ప గంగాధర్ మాడుగుల మండల మట్టా కొండబాబులు శనివారం అనకాపల్లి నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

# మీగడ సత్తిబాబుని పరామర్శించిన పంచకర్ల



నక్కపల్లి, అక్టోబర్ 28, ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న టిడిపి యువ నాయకుడు మీగడ సత్యనారాయణమూర్తిని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శనివారం రాత్రి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఉన్నారు.

# విశాఖ అందాలు.. అపురూపం

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖ అందాలు అపురూపమని, ఈ నగరం గురించి ఎప్పుడూ చర్చ జరుగుతూ ఉంటుందని, ఆకర్షణీయమై సముద్రతీరంతో సిటీ ఆఫ్ డెస్టినీగా విరాజిల్లుతోందని, ప్రముఖ విద్యాసంస్థలు, పరిశ్రమలకు నిలయంగా ఈ నగరం పేరుగాంచిందని. స్వచ్ఛమైన గాలి, అందమైన సముద్రతీరం, మృధువైన బంగారు ఇసుక, సున్నితమైన రోలింగ్ తరంగాలు చూసి ఎంతో మంత్రముగ్ధుడునయ్యానని ఉప రాష్ట్రపతి జగదీష్ ధన్కర్ అన్నారు. విశాఖ నగరం కేవలం ప్రకృతి అందాలకు నిలయమే కాదు, అత్యాధునిక వైద్య పరికరాల తయారీ, ఎగుమతులకు కేంద్ర బిందువుగా విశాఖ మెడ్‌టెక్‌జోన్ గా అవృద్ధి చెందుతోందన్నారు. వైద్య పరికరాల తయారీలో విశాఖ మెడ్‌టెక్ జోన్ ప్రపంచంలోనే కీలకలకంగా మారిందనా న్నరు. మరింత పురోభివృద్ధి సాధించడానికి నిపుణులు ఇక్కడ ఉన్నారన్నారు. ఆం ధ్రా మెడికల్ కళాశాల నుంచి ఇప్పటి వరకు వేలాది మమంది వైద్యులను ప్రపంచానికి, వైద్యరంగానికి బెంచ్‌మార్కుగా నిలిచిందని కొనియాడారు. శనివారం జరిగిన ఆంధ్ర మెడికల్ కళాశాల శతాబ్ధి ఉత్స వాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఏఎంసీలో 20 కోట్లతో నిరి ్మంచనున్న క్లినికల్ అండ్ బయో మెడికల్ రీసెర్చ్ సెంటర్‌కు శంకుస్థాపన చేసి కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. చేశారు.అనంతరం ఆయన జరిగిన కార్య క్రమంలో మాట్లాడుతూ ఏఎంసీ అందిస్తున్న వైద్యులనతో ప్రపంచానికి మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. 12 మందికి పద్మఅవార్డుల అందించడంలో ఏకైక వైద్య కళాశాలగా ఏఎంసీ చరిత్ర సృష్టించడం గర్వకారణమన్నారు. కోవిడ్ విషయంలో హెల్త్ వారియర్స్‌గా నిలిచారని, మరిన్ని పరిశోధనలు చేస్తూ వైద్యరంగంలో భారత్‌ను ప్రథమ స్థానంలో ఉంచడానికి ఏఎంసీ వంటి కళాశాలలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుతం విశాఖ మెడ్‌టెక్ జోన్‌గా కాకుండా అత్యాధునికమై వైద్య పరికరాలు తయారీతోపాటు ఎగుమతుల్లో ప్రపంచానికి కేంద్ర బిందువుగా మారిందన్నారు. ప్రస్తుతం దేశం ఎంతగానో అభివృద్ధిపథంలో పయనిస్తోందన్నారు. ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందన్నారు. ప్రపపంచంలోనే కీలక సమస్యలపై గ్లోబల్ ఎజెండాని సెట్ చేసే స్థాయికి భారత్ ఎదిగిందని, జీ 20 నిర ్వహణతో నిరూపించమన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అనేక ప్రాజెక్టులు , దేశ ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందన్నారు.సాంకేతిక రంగంలో నెంబర్ వన్‌గా నిలిచేందుకు నేషనల్ క్వాంటమ్ మిషన్ కోసం కేంద్రం ఆరువేల కోట్ల ను కేటాయించిందన్నారు. 2022లో బ్రిటన్, ఫ్రాన్స్‌ను అధిగమించి ప్రపంచంలోని అయిదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందన్నారు.రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ ప్రపంచంలో వైద్యులు, ఆరోగ్యసంరక్షణ , వర్క్ ఫోర్స్ ఎగుమతుల్లో భారత్ అగ్ర స్థానంలో ఉందన్నారు. 70 వేల కంటే ఎక్కువ మంది వైద్యులు యూరప్, యుకె వంటి దేశాల్లో మన దేశం నుంచి వెళ్లిన వాళ్లే ఉన్నారన్నారు. వైద్య విద్యా కార్యక్రమాల రూపకల్పన, నిర్వహణలో ఇంకా మెరగపడవలసిన అవసరం ఉందన్నారు. వైద్య రంగంలో ఉన్నత స్థాయి పరిశోధనలు అవసరమన్నారు. దేశంలో 606 మెడికల్ కళాశాలలు ఉన్నాయని, ఇందులో సుమారు 95 వేల మంది వరకు యుజీ కోర్సుల్లో ఉన్నారన్నారు. ఏటా 8 లక్షల మంది నీట్ పరీక్షల ద్వారా విద్యార్థులు హాజరవుతున్నారని, ఇందులో సుమారు 35 వేల మంది విద్యార్థులు విదేశాల్లో వైద్య విద్య నభ్యసిందానికి వెళ్తున్నారన్నారు. అందువల్ల మరిన్ని వైద్య కళాశాలలు ప్రారంభించాల్సిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 10వేల మందికి పైగా పూర్వ విద్యార్థులు వైద్య వృతితోపాటు పరిశోధనలకు గణనీయంగా కృషి చేస్తుండడం అభినందనీయమన్నారు కార్యక్రమంలో పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, సెంటనరీ సెలబ్రేషన్స్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టీవీ రవిరాజు, ఎంఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ బుచ్చిరాజు, కలెక్టర్ మల్లిఖార్జునతోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఉప రాష్ట్రపతి చేతుల మీదుగా ఏఎంసీ పైలాన్ ఆవిష్కరణ

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి

ఉపరాష్ట్రపతి జగదీష్ ధక్కర్ ఆంధ్రా వైద్య కళాశాలకు చేరుకొని ముందుగా మొక్కలు నాటారు. అనంతరం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పైలాన్ ఆవిష్కరించారు. శనివారం నిర్వహించిన ఆంధ్ర వైద్య కళాశాల శత వసంతాల వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. వైద్యుల విరాళాలతో 20 కోట్ల రూపాయలతో నిర్మించనున్న క్లినికల్ అండ్ బయోమెడికల్ రీసెర్చ్ సెంటర్ భవనానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఆంధ్ర వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన నాటి నుంచి నేటివరకు ఉన్న పరిస్థితుల ఛాయా చిత్ర ప్రదర్శనను ఆయన తిలకించారు. అనంతరం ఏర్పాటు చేసిన సెషన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ, విదేశాల్లో స్థిరపడిన మూడు వేల మంది వరకు పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. కెజిహెచ్ లో సహా పలు భవనాలను ఆధునీకరించారు.భారీగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ పర్యటనలో భాగంగా ఉపరాష్ట్రపతి ధనకర్ కి ఐఎన్ఎస్ డేగాలో ప్రభుత్వం తరఫున రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్వాగతం పలికారు.రాష్ట్ర వైద్య శాఖ మంత్రి విడదల రజని, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి , జిల్లా పరిషత్ అధ్యక్షులు సుభద్ర, రాజ్యసభ సభ్యులు జీవి ఎల్ నరసింహారావు, సీఎం రమేష్, పార్లమెంట్ సభ్యులు బీవీ సత్యవతి, ఎంవివి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లి ఖార్జున, వైద్యఆరోగ్య శాఖ కమిషనర్ జె.నివాస్, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, డాక్టర్ టి.రవిరాజు , కెజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.అశోక్ పాల్గొన్నారు.

# ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతం

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త ప్రతినిధి

ఉపరాష్ట్ర పతి జగదీప్ ధన్కర్‌కు శనివారం ఐఎన్ఎస్ డేగాలో ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, రాష్ట్ర ప్రభుత్వప్రతినిధి,రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి విడదల రజనిలు పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనస్వాగతం పలికారు. ఆంధ్రా వైద్య కళాశాల శతాబ్ది వేడుకల కు ఉపరాష్ట్రపతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా శనివారం ఐఎన్ఎస్ డేగాకు చేరుకున్న ఆయనకు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ ఛైర్మన్ సుభద్ర, రాజ్యసభసభ్యులు జీవీఎల్ .నరసింహారావు, కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున, , పోలీసు కమిషనర్ ఎ.రవిశంకర్ , జీవిఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మలు పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తూర్పు నావికాదళ అధికారి వైస్ అడ్మిరల్ రాజేష్ పెండార్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైనికుల గౌరవ వందనాన్ని ఉపరాష్ట్ర పతి స్వీకరించారు.

# సంపులో ఐదేళ్ల బాలుడి మృతదేహం

గాజువాక, అక్టోబర్ 28,ప్రభాతవార్త

అపార్ట్‌మెంట్ సంపులో ఐదేళ్ళ బాలుడు మృతదేహం కలకలం రేపింది. పోలీసులు....స్థానికులు తెలిపిన వివరాలు.....గాజువాక పోలీస్‌స్టేషన్ పరిధి వంతలుగారి మేడ అమృతనగర్ లోని రాజుగారి భవనం(గూడు హౌస్)లో వాచ్‌మెన్ గా విధులు నిర్వహిస్తున్న దూడిదొరబాబు గత ఆరు నెలలుగా భార్య మణి, కుమారులు శంకర్, వేదాంత్(5)తో జీవిస్తున్నాడు. ఈ నెల 25వ తారీఖున భార్య మణి ఇంటి నుంచి బయటకు వెళ్ళిపోయింది. అయితే అప్పటినుంచి చిన్న కొడుకు దూడి వేదాంత్ కనబడక పోవడంతో భార్య తీసుకొని వెళ్ళిందని అనుకున్నాడు. అయితే శనివారం అపార్ట్‌మెంట్‌లో ఉన్న నివాసితులు వాడుతున్న నీరు దుర్వాసన రావడంతో అపార్ట్‌మెంట్‌లోని సంపును పరిశీలించగా బాలుడు మృతదేహం లభ్యం అయ్యింది. సమాచారం తెలుసుకున్న గాజువాక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా దూడి వేదాంత్ మృతదేహంగా గుర్తించారు. మృతుడిని పోస్టు మార్టం నిమిత్తం కె.జి.హెచ్‌కు తరలించారు. గాజువాక సి.ఐ. ఎల్ భాస్కరరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతికి గల కారణాలు మరిన్ని తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. ఐదిఇలా వుంటే అప్పటి నుంచి మృతుడు తల్లి కనిపించకపోవడంతో పలు అనుమానాలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.

# మహిళా పారిశ్రామిక వేత్తల శిక్షణలో జీవీఎల్


విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు విశాఖపట్నంలో స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంఎస్ఎంఈ సహాయంతో భారతీయ మహిళా పారిశ్రామికవేత్తల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహింబడిన వర్క్ షాప్‌కు ముఖ్య అతిధిగా హాజరవడం జరిగింది. ఈసందర్భంగా ఆయన సమావేశానికి హాజరయిన అనేకమంది మహిళా పారిశ్రామికవేత్తలతో మాట్లాడించి వారుసాధించిన విజయాలను మిగతావారికి తెలియజేయడం జరిగింది. దేశ ఆర్థిక వ్యవస్థ సైతం ఒక మహిళ ద్వారా నడుపుబడుతున్న మోడీ ప్రభుత్వంలో మహిళ లకు మహిళా పారిశ్రామిక వేత్తలకు లభిస్తున్న ప్రాముఖ్యతను గమనించాలనిజీవీఎల్ హాజరయిన మహిళలకు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా లభిసు ్తన్న అనేక అవకాశాలను ఉపయోగించుకుని వారు స్వయంసమృద్ధి సాధించడమే కాక ఉద్యోగకల్పనలో కూడా ముందుడాలన్నారు.

# టీడీపీ పూర్వ వైభవానికి సమిష్టిగా కృషిచేద్దాం

## -మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త




తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవానికి సమిష్టిగా పని చేద్దాం అని శాసనసభ మాజీ సభ్యులు తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజక వర్గం ఇన్చార్జి గండి బాబ్జి అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో దక్షిణ నియోజకవర్గం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది సమావేశంలో బాబ్జి మాట్లాడుతూ జరగబోఏయే ఎన్నికలలో ప్రతి ఒక్కరు కూడా తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేసి తద్వారా టీడీపీ పూర్వ వైభవానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ప్రారంభమై 45రోజుల పాటు జరుగుతుందని కార్యక్రమంలో ప్రతి కార్యకర్త కూడా తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు. పార్టీ సంస్థాగతంగా జరగవలసిన కార్యక్రమాలు పూర్తి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు దక్షిణ నియోజవర్గం సభ్యులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

7వ పేజీ తరువాయి..

ఇన్చార్జి విజయబాబు, విశాఖ ఉత్తర నియోజకవర్గం ముఖ్యనాయకులు వార్డ ప్రెసిడెంట్లు, సెక్రటరీలు, క్లస్టర్ ఇంచార్జిలు యూనిట్ ఇన్చార్జిలు బూత్ ఇంచార్జిలు, జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అలాగే క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువవ్వాలని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ యొక్క ఆరు పథఖాలు సూపర్ సిక్స మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు త్వరలోనే విడుదలై ముఖ్యమంత్రి అయి తీరుతారని అన్నారు రాష్ట్రం సుభిక్ష సురక్ష పాలనకు ముందుకు తీసుకువెళతారని తెలిపారు. కావున ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు ఆహర్నిశలు కృషి చేసి రాబోయే ఎన్నికలలో చంద్రబాబుని అత్యధిక మెజారిటీతో ముఖ్యమంత్రిని చేయాలని సూచించారు, నాయకులకు కార్యకర్తలకు క్షేత్రస్థాయిలో కుటుంబ సాధికార సారధులను , బాట రిజిస్ట్రేషన్లు, ఓటర్ విరిఫికేషన్లు, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ప్రజల్లోకి తీసువువెళ్లట వంటి వాటిపై శ్రద్ధ పెట్టి మరింత కృషిచేసి ప్రజల్లో చైతన్యపరిచే బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. అనంతరం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులు నిరసిస్తూ కొవోవత్తులతో నిరసన ప్రదర్శన చేశారు. ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించారు.

# ఎంపీ గోరంట్ల అనుచిత వ్యాఖ్యలపై టీడీపీ నిరసన

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ఎంపీ గోరంట్ల అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎదుట వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈనేపధ్యంలో వినూత్నంగా కర్రలు చేతబూని నిరసన వ్యక్తం చేశారు కబడ్ధార్ గోరంట్ల అంటూ నినాదాలు ఇష్టానుసారంగా వాగితే ఈసారి కర్ర దెబ్బలు తప్పవంటూ హెచ్చరించారు ఈకార్యక్రమంలో పాల్గొన్న విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గండి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన వైసిపి సామాజిక సాధికార బస్సుయాత్ర

జగదాంబ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

భీమిలిలో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రను మంత్రులు బొత్స సత్యనారాయణ, మేరుగు నాగార్జున, కారుమూరి నాగేశ్వరరావు తదితరులు ప్రారంభించారు. ఆ తర్వాత పార్టీ నేత వైవి సుబ్బారెడ్డి, మంత్రి సీదిరి అప్పలరాజు, మాజీమంత్రి అవంతి శ్రీనివాస్ పాల్గొని సాయంత్రం తగరపువలసలో జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. ప్రజాసంకల్ప పాదయాత్ర ద్వారా ప్రజలకు ప్రతి సమస్యను తెల్సుకున్న సిఎం జగన్ వాటన్నింటిని పరిష్కరించ గాగరని , అందుకే ఇవాళ వైఎస్సారీసపి నేతలు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల నుంచి జరుగుతున్న సామాజిక సాధికార యాత్ర ద్వారా సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిపాలనలో ఏ విధంగా సామాజిక అన్యాయం చేశారన్నది ప్రజలు తెలియచెపే ్పందుకు బస్సు యాత్రను ప్రారంభించామన్నారు. గత నాలుగున్నరేళ్ళుగా ఆయా నియోజకవర్గాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తున్నామన్నారు. జగనన్న ప్రభుత్వంలో మేము మరింత ఆత్మాభిమానంతో విధులు నిర్వహిస్తున్నాం: మంత్రి బొత్స రెండురోజులుగా జరుగుతున్న బస్సు యాత్రను ప్రజలు ఆదరిస్తున్నారని చెప్పారు. వైసిపిలో అధికారం కొంతమంది చేతుల్లోనే ఉందని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్ధరహితమని మంత్ర బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వంలో ప్రభుత్వంలో బిసి మంత్రులమైన తమకువ్యక్తిత్వం, ఆత్మాభిమానం ఉన్నాయన్నారు. చంద్రబాబు హయాంలో బిసి మంత్రులుగా చేసిన వారికంటే అనేక రెట్లు గౌరవంగా తాము విధులు నిర్వహిస్తున్నామన్నారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌ది నైతిక రాజకీయామా అని ప్రశ్నించారు. అప్పులు పరిమితులు దాటితే కేంద్రప్రభుత్వమే అప్పునకు నో చెబుతుందని మంత్రిబొత్స స్పష్టంచేసారు. స్కిల్ డెవలప్‌మెంట్‌లో చంద్రబాబు నిందితుడని బొత్స వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చిన తర్వాతే ప్రజల ముందుకు వచ్చామని బొత్స పేర్కొన్నారు.

**కుల,మత, ప్రాంతాలకు అతీతంగా మేలు చేసిన వ్యక్తి జగన్ : మంత్ర కారుమూరి**

సామాజిక న్యాయం జరిగింది వైఎస్సార్సీపి ప్రభుత్వంలోనే జరిగిందని మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నాడు-నేడుతో చదువులు మెరుగుపడ్డాయని మంత్రి కారుమూర్తి తెలిపారు. బాబుహయాంలో విద్యలో ఎపి 15వ స్థానంలో ఉంటే, ఇప్పుడు 3వ స్థానంలో ఉందని పేర్కొన్నారు. ఎపిలో పేదరికం 11.5 శాతం నుంచి 6శాతానికి తగ్గిందని తెలిపారు. పేదల ఇళ్ళ నుంచి డాక్టర్లు , ఐఎఎస్‌లు రావాలని సిఎం జగన్ ఆకాంక్ష అని చెప్పారు. బాబు హయాంలో ప్రజాధనం దోచుకున్నారని, ఇఎం జగన్ పైసా, పైసా పొదుపుచేసి ప్రజాసంక్షేమం కోసం ఖర్చుచేస్తున్నారని తెలిపారు.

**స్కీమ్‌ల పేరిట చంద్రబాబు చేసింది స్కామ్‌లే : మంత్రి మేరుగ నాగార్జున**

14 ఏళ్ళు సిఎంగా ఉన్న చంద్రబాబు బలహీన వర్గాలకు ఏంచేసారని, నాయిబ్రాహ్మణులతోకలను కత్తిరిస్తానంటు చంద్రబాబు బెదిరించారని ఆరోపించారు. బలహీనవర్గాలాంటే బాబుకు చాలా చులకన భావం. చంద్రబాబు దొరికిన దొంగఅని, స్కీమ్‌ల పేరిట చంద్రబాబు చేసింది స్కామ్‌లే.. ఎస్సీ,ఎస్టీ,బిసిలకు అన్ని రకాలుగా అండగా ఉంటున్నారు సిఎం జగన్. పేదవాడి పిల్లలు ఇంగ్లీష్‌లో రాణించాలని నాడు-నేడుతో విప్లవాత్మక మార్పులు తెచ్చారు. రాజ్యాంగ బద్ధంగా పేదలకు హక్కులు కల్పించింది సిఎం జగన్ అని మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు.

**50 రోజులు జైల్లో గడిపినందుకు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలపండి:మంత్రి సీదిరి అప్పలరాజు**

జైల్లో ఉన్న చంద్రబాబుకు 50 రోజుల శుభాకాంక్షలు హర్షధ్వానాలతో చెప్పాలని ప్రజలను కోరిన మంత్ర సీదిరి అప్పలరాజు కోరారు. చంద్రబాబుకు తాను తప్పు చేయలేదని బెయిల్ అడగాలని డిమాండ్‌చేసారు. బస్సులు ఎక్కి డాన్సులు వేసినప్పుడు కనిపించని వయోభారం బెయిల్‌కు వెళ్ళినప్పుడు వస్తుందా అని మంత్రి సీదిరి మండిపడ్డారు. ఆరోగ్యంపై రోజుకొక విధంగా పుకార్లు పుట్టిస్తున్నారని అన్నారు. ఎల్లో మీడియా బాబుకు చుట్టమని, కానీ దళితులు, బిసిలు, ఆదివాసీలు సిఎంజగన్ బంధువులని అన్నారు.

# ప్రజలకు నాణ్యమైన పాలన అందించడమే లక్ష్యం


విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు నాణ్యమైన పాలన అందించడమే లక్ష్యముగా సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన ఉందని విశాఖపార్లమెంట్ సభ్యులు తూర్పునియోజకవర్గం సమన్వయకర్త ఎం వి వి సత్యనారాయణ అన్నారు. ఈమేరకు శనివారం విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 13వ వార్డు ద్గుబజార్ మెయిన్ రోడ్డు విష్ణుపురి కాలనీ సచివాలయం నుంచి స్థానిక కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్ళి ఏపీ ముఖ్యమంత్రివైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పాలన గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంవివి విష్ణుపురికాలనీ దుర్గబజార్ నుంచి ఈమేరకు 5వ రోజు గడపగడపకు వెళ్ళి 250 గడపలకు వెళ్ళి ఈ నాలుగేళ్ళలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై విమర్శించి ప్రజల అభిప్రాయంలు స్థానిక సమస్యలు అడిగి తెలుసుకన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరిగే విధంగా వివిధ సంక్షేమ ఫలాలు నిజాయితీగా నిష్పక్షపాతంగా అర ్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించడమే కాకుండా మౌలిక వసతులు అభివృద్ధి చేసి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా స్థానిక అధికారులను వాలంటీరీ సచివాల వ్యవస్థకు పలు సూచనలు చేశారు. ఎం వి వి మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వంచేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. రానున్న ఎన్నికలలో మరల ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకునే దశగా ప్రతి ఒక్కరు సంక్షేమ అభివృద్ధి పాలనకు అద్దం పట్టేలా ప్రతి ఒక్కరూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశీర్వదించి ఇక్కడ తూర్పునియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎసీ సెల్ అధ్యక్షుడు బణి శివరామకృష్ణ విశాఖ నగర యువజన విభాగం అధ్యక్షుడు ఆళ్ల శివ గణేష్, బోండా శ్రీనివాసరావు, కార్యదర్శి చొక్కర శేఖర్‌రావు నగర మహిళా అధ్యక్షురాలు కృషా జ్యోతి జిల్లా ఏపీ టూరిజం డైరెక్టర్ కారి శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ -మన సీఎం లక్ష్యం

## -ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కెకె రాజు

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని విశాఖ ఉత్తర నియోజవర్గం సమన్వ యకర్త , రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేయబడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గంలో 44వ వార్డు సచివాలయం , దాడి రామూర్తి కళ్యాణ మండపం యుపిహెచ్‌సిలో, 24వ వార్డు సచివాలయం రేసపువానిపాలెం యుపిహెచ్‌సిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో ముఖ్య అతిధిగా కెకె రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ఏపీ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనేక విధాలుగా కృషిచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, జెఏసి కన్వీనర్ లజపతిరాయి, కార్పొరేట్లు పెద్దిశెట్టి ఉషశ్రీ, సాడి పద్మారెడ్డి, మండల కన్వీనర్లు, రమణి బులుసు జగదీష్, మురళీక్రిష్ణ రెడ్డి, సీనియర్ నాయకులు, బాచి కాయల రామారావు , కృష్ణారెడ్డి కామేశ్వర రెడ్డి, శివరంజని కుసుము రమ, సీతాకుమారి, లావణ్య శాంతి జమున, తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడులు చేస్తూ .. బస్సు యాత్రలా?

## - టీడీపీ నేత పల్లా శ్రీనివాసరావు

విశాఖసిటీ, ప్రభాతవార్త



బీసీల కోసం సామాజిక బస్సు యాత్ర చేస్తున్నాని చెప్పి చేస్తున్నా యాత్ర మళ్ళీ రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికే అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఆయన ఎన్‌టీఆర్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదవాళ్ళ గొంతులు కోసి వైసీపీ నాయకులు మంత్రులు, ఎమ్మెల్యేలు సామాజిక యాత్ర ప్రారంభించారని ఆయన ధ్వజం ఎత్తారు. బీసీలు అని చెప్పి తడిగుడ్డతో గొంతులు కోసిన వాళ్ళ జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత బీసీ,ఎస్సీ,ఎస్టీ లను ఉక్కుపాదం తో తొక్కేసారని ఆయన చెప్పారు. బీసీ, ఎస్టీ, ఎస్సీ ల సంక్షేమం ఏమైందని అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి బీసీ మైనార్టీల 120 పధకాలు రద్దు చేశారని ఆయన తెలిపారు. 1లక్ష 14 వేల కోట్లు బీసీ మైనార్టీలు రద్దు చేసి ఆ సోమ్ములు ఇష్టానుసారం ఖర్చులు చేశారని ఆయన తెలియజేశారు. అంబేద్కర్ విదేశీవిద్యా చంద్రబాబు పెడితే ఆ లోన్‌లు అన్ని రద్దు చేశారని తెలిపారు. ఇటు వంటి వ్యక్తి దగ్గర సామాజీక న్యాయం సాధ్యపడుతుందా అని ఆయన ప్రశ్నించారు. దళితులపై దమనకాండ లో డాక్టర్ సుధాకర్ , రాజమండ్రి ప్రాంతంలో కారు డ్రైవర్‌ను మర్డరు చేసి డోర్ డెలివిరీ చేసిన సంఘటన , పెదిరెడ్డి రామచంద్రరెడ్డి నియోజవకర్గంలో దళిత న్యాయవాదులు పై, ఇసుక మాఫియా అడ్డుకుంటే ఆ దళిత వ్యక్తి పై దాడులు వంటివి జరిపారని ఆయన గుర్తు చేశారు. ఇటు వంటి వారితో సామాజిక న్యాయం సాధ్యపడుతుందా అని 29 పధకాలు 5 వేల 4వందల కోట్లు రూపాయలు దారిమళించి ఎస్ ఎస్సీ లకు అన్యాయం జరిగిందని అన్నారు. వీటిపై టీడీపీ ఆధ్వర్యంలో సుప్రీం కోర్టుకు కూడా వెళ్ళా మని చెప్పారు. జగన్ చెప్పింది ఒకటి చేసింది ఒకటి అని ఆయన ఎద్దేవా చేశారు. 56 కార్పొరేషన్‌లు పెట్టారని ఏ రోజైనా ఒక కార్పొరేన్‌కు నిధులు కేటాయించారని ఆయన ప్రశించారు. కనీసం ఈ కార్పొరేషన్ చైర్మన్‌లకు కూర్చోడానికి కార్యాలయాలు ఏర్పాటు చేశారా అన్ని ప్రశ్నించారు. ముస్లీం మైనార్టీ పధకాలు రద్దు చేసి వారికి తీవ్ర అన్యాయం చేశారని ఆయన తెలిపారు. క్రిస్టియన్ ఆస్తులను కొట్టేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కోడి కత్తి శ్రీను పై నిందమోపి 5 సంత్స రాలుగా జైల్‌లోనే ఉంచారని ఆయన చెప్పారు. రాజమండ్రి నుంచి విశాఖపట్నం తీసుకొని వచ్చి ఇప్పటికీ ఇంకా లోతుగా దర్యాప్తు జరగాలని కాలయాపన చేస్తున్నారని ఆయన తెలియజేశారు. జీవిఎంసీ ఫ్లో ్లర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, నాయకులు ఎర్నాకుల జగదీశ్వరరావు తమ్మిన విజయకుమార్, సర్వసిద్ధి అనంతలక్ష్మి, పొడుగుకుమార్ , షేక్ రహీంతుల్లా , మహమ్మద్‌గౌస్, గనగళ్ళ సత్య, జీ.భవని, పి.జ్యోతి ,తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

## -జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ

విశాఖపట్నం అక్టోబర్ 28, ప్రభాతవార్త




జిల్లా పోలీసు కారా ్యలయంలో ఎస్పీ కె వి మురళికృష్ణ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించి దర్యాప్తు లో ఉన్న సాధారణ త్రీవమైన, ముఖ్యమైన కేసులు ప్రాపర్టీ కేసులు, పోక్సో యాక్ట్ కేసులు 174సిఆర్‌పిసి కేసులు గంజాయి కేసులు, మిస్సింగ్ కేసులను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సబంధింత అధికారులను అడిగి తెలుసుకుని త్వరితగతిన దరా ్యప్తు పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ క్రికెట్ ప్రపంచకప్ జరుగుతున్న తరుణంలో క్రికెట్ బెట్టింగ్ ముఠాలు అమాయక ప్రజలను సులువుగా డబ్బు సంపాదించవచ్చునే ఆశ చూపి చెట్టింగ్ లకు పాల్పడేటట్లు ప్రేరేపించడం వలన యువత ఆర్థికంగా నష్టపోతున్నారు. అలాగే గేమింగ్ యాప్‌లు పార్ట్ టైం జాబ్ లు టాస్కలు పూర్తి చేయాలని లింక్ పంపించి క్లిక్ చేసే విధంగా తదితర సైబర్ క్రైమ్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాత్రి పగలు గస్తీ తిరిగే పోలీసు సిబ్బంది అనుమానాస్పద వ్యక్తుల వేలిముద్రలను ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా సేకరించి సరిపోల్చుకోవాలన్నారు. ఈసమావేశంలో ప్రతిభ కనబరిచిన 40మంది అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలతో పాటు నగదు రివార్డ్ లతో జిల్లా ఎస్పీ సత్కరించారు. సమావేశంలో అదనపు ఎస్పీ బి. విజయభాస్కర్ అదనపు ఎస్పీ పి సత్యనారా యణరావు, నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అధిరాజ్‌సింగ్‌రాణా అనకాపల్లి సబ డివిజన్ డీఎస్పీ మళ్ళ మహేశ్వరరావు, డిటిసిడీ ఎస్పీ పి శ్రీనివాసరావు ఇన్స్పెక్టర్లు లక్ష్మణ్‌మూర్తి, చంద్రశేఖర్ అప్పలనాయుడు, సతీష్, వెంకటరావు, ఎస్సైలు రమణయ్య జిల్లా సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# 3న క్రైమ్ కామెడీ థ్రిల్లర్ కీడ కోలా




## -హీరో చైతన్యరావు

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

కీడ కోలా సినిమా బృందం శనివారం విశాఖ నగరంలో సందడి చేసింది ప్రముఖ హీరో రానా దగ్గుపాటి సమర్పణలో విజి సిన్మా బ్యానర్ పై వివేక్ సదస్సు సాయికృష్ణ గద్వాల్ ఉపేంద్ర వర్మ నిర్మాతులుగా పెళ్లి చూపులు ఈ నగరానికి ఏమైంది వంటి బ్లాక్ బ్లాస్టర్ చిత్రాల డైరెక్టర్ తరుణ్ భాస్కర్ దాస్యం మూడో చిత్రంగా కీడ కోలా చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు చిత్ర ప్రమోషన్ లో భాగంగా శనివారం ఎంవిపీ కాలనీ లో గల ఒక హోటల్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. హీరో చైతన్యరావు మాదాడి మాట్లాడుతూ నవంబర్ మూడో తేదీన విడుదల అవుతుంది అన్నారు. విశాఖలో చిత్ర ప్రమోషన్ కోసం వచ్చాము అన్నారు. కీడా అంటే లక్ష్యం అన్నారు. బ్రాహ్మనందం వంటి సీనియర్ నటునితో నటించడం ఆనందంగా ఉందని అన్నారు. గతంలో తనాఉ అన్నపూర్ణఫోటో స్టూడియో తిమ్మరుసు ప్రేమం వంటి సినిమాలు గుర్తుచేసుకున్నారు. నటుడు రాగమయి మాట్లాడుతూ ఇది మంది వినోదాత్మక చిత్రం అన్నారు. నటుడు విష్ణు మాట్లాడుతూ తాను మేడ్ సినిమాలో నటించడం జరిగిందన్నారు. ఈ సినిమాతో నవ్వుల నవంబర్ మొదలుఅవుతుంది అన్నారు. మధ్య తరగతి కుంటుంబాలకు చెందిన నలుగురు వ్యక్తులు డబ్బు అవసరాలు నేపధ్యంలో సినిమా కథ ఆధ్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుందన్నారు. ఎనిమిది పాటలు తో వివేక్ సాగర్ సంగీతం అందించారు. ప్రేక్షకులు తప్పకుండా ఈ చిత్రాన్ని ఆదరిస్తారు అని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆరిలోవ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎంపీ ఎంవివి

ఆరిలోవ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



విశాఖపట్నం ఆరిలోవ పోలీస్ స్టేషన్‌ను శనివారం విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ సందర్శించారు. ఈసందర్భంగా స్టేషన్లో ఉన్న మౌలిక సమస్యలు గురించి స్టేషన్ సీఐ సోమశేఖర్ ను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా స్టేషన్ పై కప్పు మరమ్మత్తులు మరుగుదొడ్లు ఆధునికరణ తదితర సమస్యలపై అడిగి తెలుసుకుని వాటిని ఆధునికరించే రీతిలో సబందింత అధికారులతో మాట్లాడి నిర్మాణ పనులు చేపట్టేలా చేస్తామని పోలీసు సిబ్బందికి హామీ ఇచ్చారు అదేవిధంగా స్థానికంగా సమస్యలు , ట్రాఫిక్ రోడ్లు వంటి సమస్యల గురించి ఎంపీ ఎంవివి కి సిఐ సోమశేఖర్ ను అడిగి తెలుసుకున్నారు.

# ఎంవిఆర్ చేతుల మీదుగా చెక్కు అందజేత

విశాఖపట్నం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



ఎంవిఆర్ చేతుల మీదుగా చెక్కు రూపంగా అందజేసిన ఓనర్ కమ్ డ్రైవర్ అసోసియేషన్ మీ విజ్రేశ్వర ఎయిర్పోర్ట్ అండ రైల్వే స్టేషన్ ఏరియా టాక్సీ ఓనర్ కం డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి యూనిఫారం నిమిత్తంగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు, అనకాపల్లి స్థానిక నర్సింగరావు ఎం వి ఆర్ కార్యాలయం నందు టాక్సీ ఓనర్ కమ్ డ్రైవర్స్ వారికి 50వేలు రూపాయలు చెక్కు ందజేశారు. ఈకార ్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ పాల్గొన్నారు.

# క్షతగాత్రురాలికి ఎంపి ఎంవివి పరామర్శ

విశాఖపట్నం అక్టోబర్ 28, ప్రభాతవార్త

విశాఖపట్నం పార్లమెంట సభ్యులు తూర్పు నియోజవర్గం వైఎస్ఆర్సిపీ సమన్వయకర్త ఎం వి వి సత్యనారాయణ మేయర్ గొలగాని హరివెంకటకుమారి , శ్రీనివాస్ విశాఖ తూర్పు నియోజకవర్గం 11వ వార్డు ఆరిలోవ టీఐసి పాయింట్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి లోనయిన తేజస్వరి (23) ను విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైఎస్ఆర్సిపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ, మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్ పరామర్శించారు.అండగా వుంటామని అధైర్యపడవద్దు అని ఈసందర్భంగా ఇరువురు ఆమెకు ఆమె కుటుంభ సభ్యులకు భరోసాని ఇచ్చారు.

## టీడీపీ ఆధ్వర్యంలో నిజం గెలవాలి కార్యక్రమం



మాధవధార, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి జాతీయ తెలుగుదేశ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ నారా భువనేశ్వరి చేపట్టిన నిజం గెలవాలి అనే ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు గంట శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఇన్చార్జి చిక్కాల విజయ్ బాబు సూచన ప్రకారం 51వ వార్డులో సీనియర్ నాయకుడు సనపల కీర్తి ప్రజా వేదిక ఏర్పాటు చేశారు. అనంతరం భువనేశ్వరి అమ్మ పెట్టిన నిజం గెలవాలి అనే కరపత్రాన్ని ఇంటింటా పంచామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్లస్టర్ ఇన్చార్జి జయరాజ్ యూనిట్ ఇన్చార్జి బొడ్డేపల్లి లలిత యూనిట్ ఇన్చార్జి గుబుబిల్లి షణ్ముఖరావు యూనిట్ ఇన్చార్జి పేడాడ మధుసూదన్ రావు వార్డు మహిళా అధ్యక్షురాలు ధవళకుమారి నియోజకవర్గ మహిళ సెక్రెటరీ పేడాడ లలిత కుమారి జిల్లా అధికార ప్రతినిధి మెట్ల ప్రమీలరాణ్ బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ మాల అప్పారావు వివిధ వార్డు జిల్లా నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొంకరాయిలో సీఆర్పీఎఫ్ ఎఫ్-42 కంపెనీ ఆధ్వర్యంలో ఫిట్ ఇండియా ఫ్రీడం రన్ 4.0



మోతుగూడెం, అక్టోబర్ 28 ప్రభాతవార్త

అక్టోబర్ 31 వ తేదీన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా అక్టోబర్ 1వ తేదీ నుండి 31వ తేదీ వరకూ ఫిట్ ఇండియా ఫ్రీడం రన్ 4.0 నిర్వహిస్తున్నట్లు ఎఫ్42 కంపెనీ ఇన్స్పెక్టర్ ఆశ కుమార్ తెలిపారు. దొంకరాయి గ్రామంలో నిర్వహించిన ఈ రన్లో దొంకరాయి ఎస్సై శివకుమార్తో పాటూ కానిస్టేబుల్ సుధాకర్ పాల్గొన్నారు. మహాకవి గురజాడ అప్పారావు తిండి కలిగితే కండ కలదోయ్ కండ కలవాడేను మనిషోయ్ చెప్పినట్లు ప్రతీ రోజూ మంచి ఆహారం తీసుకోవడంతో పాటు ప్రతీ రోజూ వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటామని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్లా తయారవుతామని, నిత్యం వ్యాయామం చేయటం వల్ల ఆరోగ్యంతో పాటు తెలివి తేటలు పెరుగుతాయని ఎస్సై శివకుమార్ తెలిపారు.

## మారుమూల ప్రాంతాలలో ప్రత్యేక వైద్య శిబిరాలతో గిరిజనులకు ఎంతో మేలు

### ఆదివాసీలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : దారకొండ వైద్యాధికారి డీకే హిమబిందు

గూడెంకొత్తవీధి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



ఆదివాసీలు సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మారుమూల ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల గిరిజనులకు వైద్యంపై పూర్తిగా అవగాహన వెలువడుతుందని దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డీకే హిమబిందు అన్నారు. పీహెచ్సీ పరిధిలోని దొరగొంది గ్రామంలో ఆదివాసీలు జ్వరాలతో బాధపడుతున్నారని ఆశా కార్యకర్త ఇచ్చిన సమాచారం మేరకు శనివారం ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. దొరగొంది గ్రామానికి దారకొండ నుంచి మూడు కిలోమీటర్లు వాగులు, వంకలు దాటుకుంటూ కాలినడకన వైద్యాధికారి, వైద్య సిబ్బంది చేరుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో 112 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆరుగురు జ్వర బాధితులకు రక్త పరీక్షలు నిర్వహించారు. గర్భిణీలకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ గిరిజనులు సీజనల్ వ్యాధులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. వాతావరణంలో కలిగిన మార్పు వల్ల జ్వరాలు, జలుబులు, దగ్గు తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటున్నారు. చలితో కూడిన జ్వరం వస్తే వెంటనే ఆసుపత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలన్నారు. మలేరియా నిర్ధారణ జరిగితే క్రమంగా మందులు వేసుకోవాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే వ్యాధి తీవ్రత పెరిగి పోతుందని ఆమె తెలిపారు. అలాగే గర్భిణీలు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రసవ సమయానికి ముందుగానే ఆసుపత్రిలో చేరాలన్నారు. ఆసుపత్రికి దూరంగా నున్న గర్భిణీలు ప్రసవ సమయానికి 10 రోజుల ముందు చింతపల్లి గర్భిణీల వసతి గృహంలో చేరి సుఖ ప్రసవం పొందాలని ఆమె తెలిపారు. ఎంపిహెచ్ఈఓ పోతురాజు, పీహెచ్ ఎన్.రాణి, ఎంఎల్హెచ్పి లోవకుమారి పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పనులపై సిబ్బందితో సమావేశం

### ఉపాధి హామీ కార్డుదారులందరికీ పనులు కల్పించేలాగా చర్యలు చేపట్టండి : సర్పంచ్ కుందేరి రామకృష్ణ

గూడెంకొత్తవీధి,అక్టోబర్ 28, ప్రభాతవార్త



జాతీయ ఉపాధి హామీ కార్డుదారులైన లబ్దిదారులందరికీ ఉపాధి హామీ పనులు కల్పించేలాగా అధికారులు చర్యలు చేపట్టాలని దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ అన్నారు. శనివారం దామనపల్లి పంచాయితీ సచివాలయంలో ఎంజిఎన్ఆర్ఈజీఎస్ కి సంబంధించిన వెబ్సైట్లో జాడలేని లబ్దిదారుల విషయమై పంచాయితీలోని విఆర్వోలు వాలంటీర్లు ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దామనపల్లి పంచాయితీలో జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పని కల్పించాలని అలాగే జాబు కార్డు ఉండి పనులకు ఎందుకు వెళ్లడం లేదో ఆరా తీశారు. ఉపాధి పని యొక్క ఆవశ్యకతను వాళ్లకు తెలియజేసి వాళ్ళను కూడా పనులకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. వెబ్సైట్లో కానరాని ప్రతి ఒక్క జాబ్ కార్డును వారి వివరాలను తీసుకొని కార్డులను పునరుద్దరించాలని అన్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రాల ద్వారా ఇప్పటివరకు ఎంతవరకు పంట ఈ క్రాప్ బుకింగ్ జరిగిందో అడిగి తెలుసుకున్నారు. రైతు భరోసా నగదు జమకాని రైతుల వివరాలపై సంబంధిత అధికారులు చొరవ చూపి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. క్లాప్ మిత్రుల ద్వారా జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించటం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది సెక్రటరీ కళ్యాణ్కృష్ణ వెల్ఫర్ అసిస్టెంట్ డిజిటల్ అసిస్టెంట్. ఇంజనీరింగ్ అసిస్టెంట్ మహిళా పోలీస్. అగ్రికల్చర్ అసిస్టెంట్, వీఆర్వోలు సత్తిబాబు, వివేకానంద దొర వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## వరి పోలాల్లో దోమల వ్యాప్తి తీవ్రంగా ఉంది

హుకుంపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త



వరి పోలాల్లో 25 శాతం దోమల వ్యాప్తి చాలా తీవ్రంగా ఉందని ఏరువాక కేంద్ర సమన్వయకర్త డా.జి.జగన్నాథం పేర్కొన్నారు. మండలంలో తడిగిరి పంచాయితీలో పలు వరి పొలాల్లో పర్యటించి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పోలాల్లో నీరు శాతం 25% కంటే తక్కువగా ఉందని దీని మూలంగానే పైరు రెండు మూడు రోజుల్లో ఎండిపోయే దశకు చేరుతుందని తెలిపారు. దీని నివారణకు లీటర్ వేప నూనేలో 5 లీటర్ల నీరుతో పాటు పైమెట్రొజిన్ 6గ్రాములు చొప్పున 200 లీటర్ల మందు ద్రావణం పిచికారి చేయాలని సూచించారు. రైతులు వచ్చే ఏడాది అయినా సాంద్రత పాటించి ప్రతి రెండు మీటర్లకు 20 సెంటిమీటర్లు కాలిబాటలు తూర్పు, పడమరల దిశలో తీసుకోవాలని కోరారు. పోటాష్ ఎరువును 15 కేజీలు చొప్పున 20-25 రోజులకు ఒకసారి, చిరుపొట్ట దశలో రెండు సార్లు వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం విస్తరణ శాస్త్రవేత్త డా.పి.వెంకటరావు, ఏవో విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన పాలన అందించడమే జగనన్న ప్రభుత్వం లక్ష్యం

### ఎమ్మెల్సీ అనంతబాబు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

అడ్డతీగల, అక్టోబర్ 28, ప్రభాతవార్త




అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం అడ్డతీగల మండలంలోని బోడ్డంక సచివాలయ పరిధిలో గల పింజరికొండలో అడ్డతీగల, చెనుపాకలు గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా గ్రామలలో ప్రతి ఇంటికి వెళ్లి ఈ నాలుగు సంవత్సరాలలో ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఆయా పథకాల ద్వారా లబ్ధిదారులకు నగదు ఎంత వచ్చిందో తెలియజేశారు. రానున్న కాలంలో సంక్షేమ పథకాలను మరింత పకడ్బందీగా అమలు చేస్తామని తెలియజేశారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు తెలియజేశారు. పింజరి కొండ, చిన్న అడ్డతీగల గ్రామాల్లోని రైతులకు 90% సబ్సిడీపై పవర్ టెల్లర్లను, పింజరికొండ గ్రామంలో యువతకు వాలీబాల్ కిట్ను ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరారీలో ఉన్న గంజాయి నిందితుడి అరెస్టు

### అరెస్టు చేసి రిమాండ్కు తరలించిన పోలీసులు

ముంచింగిపుట్టు, అక్టోబర్ 28, ప్రభాతవార్త



గంజాయి క్రయ, విక్రయాల కేసులో మూడు నెలలుగా పరారీలో ఉన్న నిందితుడిని ఎట్టకేలకు ముంచంగి పుట్టు పోలీసులు శనివారం పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. ఇందుకు సంబంధించి స్థానిక ఎస్సై కె.రవీంద్ర కథనం మేరకు వివరాలిలా వున్నాయి. మండలంలోని జోలాపుట్ పంచాయతీ లబ్బూరు జంక్షన్ వద్ద పోలీసులు తనిఖీలు చేపడుతున్న క్రమంలో ఈ ఏడాది జూలై 4వ తేదిన ఒడిశా నుంచి బొలెరో వాహనంలో 30కిలోల గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు స్మగ్లర్లును అరెస్టు చేశామని, గంజాయిని ఎక్కడ నుండి కొనుగోలు చేశారన్న దానిపై వారిని ఆరా తీయగా అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం, బుంగాపుట్టు పంచాయతీ, బొర్రామామిడి గ్రామానికి చెందిన గొల్లోరి లోకాన్ ఏ సుభాష్ ఒడిశా రాష్ట్రం తబలగూడ గ్రామం నుంచి గంజాయిని కొనుగోలు చేసి వీరికి అమ్మినట్లు నిర్ధారించమన్నారు. అయితే అప్పటి నుంచి మూడు నెలలుగా పరారీలో ఉన్న నిందితుడు సుభాష్ను శనివారం అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్కు తరలించామని ఎస్సై కె.రవీంద్ర తెలిపారు. గంజాయి సాగు చేయడం మానవాళి మనుగడకే ప్రమాదమని, గంజాయి కొనడం, అమ్మడం, సాగు చేయడం గంజాయి పండించడం, రవాణా చేయడం వంటివి చట్ట వ్యతిరేక పనులు చేయరాదని, గంజాయిని సాగు చేసే బదులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని ప్రజలను ఆయన కోరారు.

## అడ్డతీగల మండల వ్యాప్తంగా ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



అడ్డతీగల, అక్టోబర్28, ప్రభాతవార్త

అడ్డతీగల మండలంలో పలు గ్రామాల్లో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేటమామిడి గ్రామంలో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడ్డతీగల ఎంపీపీ బొడ్డపాటి రాఘవ పాల్గొన్నారు. జంక్షన్లో వున్న వాల్మీకి మహర్షి విగ్రహానికి అడ్డతీగల మండల ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, గంగవరం ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, వేటమామిడి సర్పంచ్ మడకం రాజమణిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శమని ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరం ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, వాల్మీకి జిల్లా సంఘం జాయింట్ సెక్రెటరీ అక్కపల్లి పండు, సేవా శేఖర్ బాబు, వెంపటి బాలమూర్తి, మల్ల రాజేష్, బుల్లబ్బాయి రెడ్డి, నల్లబాబు, మద్ది కొండ చిన్నాబ్బయి, బేలం అబ్బాయి పాల్గొ న్నారు. అడ్డతీగల మండల కేంద్రం వాల్మీకి నగర్లో గల వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద, గొండోలు గ్రామంలో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహాలకు వాల్మీకి జయంతి సందర్భంగా రాష్ట్ర ఏపీసీసీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దంగేటి సత్తిబాబు, ఇరిగేషన్ డిఈ బళ్ళ చంద్రశేఖర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## వాల్మీకులపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించం : వాల్మీకి సంఘం నాయకులు

అడ్డతీగల మండల కేంద్రం వాల్మీకి నగర్లో గల వాల్మీకి మహర్షి విగ్రహానికి జయంతి వేడుకను అడ్డతీగల మండల వాల్మీకి సంఘ అధ్యక్షులు బోండ్ల ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా విగ్రహానికి పలువురు వాల్మీకి సంఘ నాయకులు, యూత్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ తూర్పు మన్యంలో ఇటీవల కొన్ని స్వార్థపూరిత సంఘాలు వాల్మీకి తెగపై తప్పుడు ఆరోపణలు చేయడం మంచిది కాదని అన్నారు. కొందరు నిరాధారమైన ఆరోపణ చేస్తూ గిరిజన జాతుల మధ్య వైశామ్యాలు సృష్టిస్తున్నారని అన్నారు. అలాంటివి మానుకోవాలని హితవు పలికారు. వాల్మీకి తెగ విషయమై బహిరంగ చర్చకు సిద్ధమని అన్నారు. జివో58ను అన్ని గిరిజన తెగలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నడిగట్ల రమేష్ బాబు, మండల నాయకులు మిర్తివాడ సూర్యారావు, పంచాయితీ వార్డు నెంబర్ మిర్తివాడ రాజుబాబు, ఎన్.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగనన్నే మళ్లీ సీఎం కావాలి

### వైసిపి సీనియర్ నాయకుడు పాంగి చిన్నారావు



అరకులోయ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన కొనసాగుతుందని, సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసాగాలంటే తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలని అరకులోయ నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకుడు పాంగి చిన్నారావు అన్నారు. శనివారం అరకులోయ నియోజకవర్గం, డుంబ్రిగుడ మండలంలోని కితలంగి పంచాయతీ పరిధిలోకి వచ్చే వయ్యా గ్రామంలో ఏపీకి జగనన్నే ఎందుకు ముఖ్యమంత్రి కావాలి అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారావు మాట్లాడుతూ ఎన్నికల హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. మళ్లీ జగనన్నను సీఎంని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చిన్నరావు అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, నాణ్యమైన విద్యను పేదలకు అందిస్తున్నరన్నారు. పింఛన్ల సొమ్ము పెంపు, రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా, అమ్మ ఒడి, సచివాలయ, వాలంటరీ వ్యవస్థల ఏర్పాటు, 4 లక్షల శాశ్వత ఉద్యోగాలు, ఆరోగ్యాంధ్రప్రదేశ్గా ఏపీని చేసేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు, ఇలా ఎన్నో సంక్షేపథకాలు అమలు చేస్తున్నందున జగనే ముఖ్యమంత్రి కావాలని అని అన్నారు. రానున్న రోజుల్లో సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి కావాలంటే జగనే మళ్లీ సీఎం కావాలని అన్నారు. అంతకుముందు వయ్యా గ్రామస్తులతో చిన్నారావు, వైసిపి నాయకులు జై జగన్ అంటూ నిన దిస్తూ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు సమర్ది భాస్కరరావు, సాకేరి రాజారావు, కిముడు హరి, శోభా రఘుపతి, కొర్రా రామన్న, హరిబారికి అప్పల రాజు, తాంగుల రాందాస్, పొట్టంగి రాంప్రసాద్, గుడివాడ ప్రకాశరావు, గొల్లోరి సీతారాం, వంతాల గురు నాయుడు నందేల సుక్రయ్య, రాము నాయుడు, తామల చిన్నయ్య, గొల్లోరి శ్రీను, పడనాయిక్ రంజిత్ కుమార్, గొల్లోరి జగబందు, వంతాల అప్పన్న, మధు, జన్ని సోములు, జన్ని రమేష్, గెమ్మెలిరాజు పాల్గొన్నారు.

## అందరు కలిసి పనిచేయండి, వచ్చేది టీడీపీ ప్రభుత్వమే

### అరకు అసెంబ్లీ పరిశీలకులు దువ్వారపు రామారావు

అరకులోయ, అక్టోబర్ 28, ప్రభాతవార్త



రాష్ట్రంలో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమని, టిడిపి గెలుపుకు ప్రతి ఒక్కరు ఐకమత్యంతో పని చేయాలని ఆ పార్టీ అరకు అసెంబ్లీ పరిశీలకులు దువ్వారపు రామారావు పిలుపునిచ్చారు. శనివారం అరకు నియోజకవర్గం అరకులోయ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇంచార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జుల ట్రైనింగ్ ప్రోగ్రాం జరిగింది. అసెంబ్లీ పరిశీలకులు ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు ముఖ్యతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నిజాయితీ గల చంద్రబాబును అరెస్టు చేయడమంటే, న్యాయానికి సంకెళ్లు వేయడమేనన్నారు. చంద్రబాబుకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే, చేయని తప్పుకు అక్రమంగా కేసులు బనాయించి అరెస్టు చేశారని ఆరోపించారు. త్వరలోనే చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని అన్నారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం తప్పకుండా గ్రామస్థాయిలో ప్రచారం చేయాల్సిన బాధ్యత క్లస్టర్, యూనిట్ బూత్ ఇంచార్జాలదేనన్నారు. నాయకులు ప్రజలకు తెలిసేలా గ్రామాల్లో తిరిగి పార్టీ బలోపేతానికి కృషి చేయాలనీ మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు సివేరి దొన్ను దొర, మాజీ ఎస్సి ఎస్టీ కమిషన్ సభ్యులు సివేరి అబ్రహం, అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు శెట్టి బాబురావు, డుంబ్రిగుడ తుడుము సుబ్బారావు,అనంతగిరి మండల అధ్యక్షులు బుజ్జిబాబు, హుకుంపేట మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు మహిళ సీనియర్ నాయకురాలు బూర్జ లక్ష్మి, రాష్ట్ర ఎస్టి సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకూరు వెంకటరమణ రాజు, పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, దారెలా సర్పంచ్ పాండురంగ స్వామి, గూడ సర్పంచ్ జ్ఞాన ప్రకాష్,అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ అధ్యక్షులు పలసీ శశి భూషణం నాయుడు, మాదల సర్పంచ్ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శులు ఆనంద్, సూర్యకాంతం, అరకు పార్లమెంట్ మహిళ అధ్యక్షులు కళావతి, ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి, అరకు పార్లమెంట్ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు కమిడి సుబ్బారావు, డుంబ్రిగుడ మాజీ ఎంపీపీ కొర్రా దాన్నేరావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ కిల్లో సాయిరాం, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, మాజీ ఎంపీటీసీ దయానిధి, అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రి బాబు, టీడీపీ నాయకులు మాంద్యగురు స్వామి, తడబారికి గెన్ను, గుజ్జెలి బొంజుబాబు, పాల్టాసింగి కామేశ్వరరావు, కొర్ర వాసుదేవరావు, బిడ్డ లక్ష్మణ్, అర్జున్, చిరంజీవి, సుందర్ రావు, సోములు, దన్నయిక రమేష్, చట్టు అప్పలరాజు, నిలకంఠ, సుబ్రహ్మణ్యం శివ సాగర్, రాంబాబు, గోపాల్, రాము తదితరులు పాల్గొన్నారు.

## 2న సీపీఎం పార్టీ ప్రజా రక్షణ భేరి

### మన్యం బస్సుయాత్రను జయప్రదం చెయ్యండి : సీపీఎం పిలుపు

ముంచంగిపుట్టు, అక్టోబర్ 28, ప్రభాతవార్త



ముంచంగిపుట్టు వరపుసంతలో ప్రచారంచేస్తు విరాళాలు సేకరిస్తున్న సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కిల్లో సురేంద్ర ఈసందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆదివాసీ గిరిజన, వ్యతిరేక, విధానాలను ప్రజలకు వివరించేందుకు వచ్చేనెల 2న సీపీఎం పార్టీ రాష్ట కమిటీ ఆధ్వర్యంలో శ్రీకాకుళం మన్యం జిల్లాలో ప్రారంభం కానున్న రాష్ట్ర వ్యాపిత బస్సుయాత్ర 2న గురువారం ముంచంగిపుట్టు మండలంలో వస్తుందని.తెలిపారు బీజేపీ వైసీపీ ఈ రెండు ప్రభుత్వాలు, ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో ఉన్న అటవీ ప్రాంతలను బడా కార్పొరేట్లకు కట్టాబెట్టడానికి, అటవీ పర్యావరణ చట్టం తీసుకొచ్చి ఆదివాసుల అడవినుండి గెంటివెయ్యలని, న్యాయవ్యవస్థలో ఉన్న క్రిమినల్ అట్రాసిటీ చట్టాలను సవరించడానికి పార్లమెంట్లో నూతన బెల్లులు తీసు కొచ్చింది అలాగే జీఓ.నెం.3 రద్దు చేసి ఆదివాసీ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకుండా,పాడేరు అల్లూరి జిల్లాలో కాఫీ రైతులకు 2017 నుండి 2022 వరుకు బకాయి డబ్బులు ఐటీడీఏ చెలించలేదు. ప్రస్తుతం మన్యంలో ఆదివాసీ గిరిజనులు పండించే కాఫీ పళ్ళుకు కేజీకి రూ.250, పేర్చి పాంట్కి రూ.800, మిర్యాలకు వెయ్యి రూపాయల చొప్పున మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముంచంగి పుట్టు మండలం వైస్ ఎంపీపీ పాటుబోయి సత్యనారాయణ, ఎంఎం శ్రీను, కొర్ర నరసయ్య జి.నారాయణ, జి జీనబంధు, కొర్ర డొంబ్రు వంతల లైకోన్ పి.గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగురాయిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



ముంచంగిపుట్టు, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అల్లూరి సీతారామ రాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, ఏనుగురాయి గ్రామ సచివాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. సచివాలయంలో గల గ్రామ ప్రజలను జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాంలో సుమా రుగా తొమ్మిది వందలు పైగా పేషెంట్లను టోకెన్స్ అందించి వైద్య సేవలు నిర్వహించడం జరిగింది. విజయవంతంగా సక్సెస్ అయింది. ఈ సందర్భంగా (జగనన్న సురక్ష ప్రోగ్రాం) లో వచ్చిన ప్రజలందరికీ పులిహోర పేకట్లు మండల ఎంపీడీవో కిరణ్ కుమార్, అలాగే స్థానిక సర్పంచ్ సిరగం నరసింగ రావు, వనబసింగి పంచాయతీ వీ లక్ష్మణ్, మండల ఎంపీపీ అరిసెల సీతమ్మ, సుజన కోట సెగ్మెంట్ ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి, చేతులమీదుగా పేషెంట్లకు పులిహోర చీకట్లు అందించటం జరిగినది. డాక్టర్లు, ఏఎన్ఎంలు, సీనియర్ డిడిఓ సింహాచలం, పంచాయతీ సెక్రెటరీ సింహాద్రి, సచివాలయం కన్వీనర్ కూడా రామారావు, పంచాయతీ వార్డు మెంబర్స్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ అంగన్వాడి టీచర్స్, ఆశ వర్కర్స్, మండల సర్పంచ్లు జె.అర్జున్, బి.భాగ్యవతి, డి.నీలకంఠం, కె.శివ శంకర్, పద్మరెడ్డి, ఎంపిటిసి టి. గణపతి పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

## డ్రాప్ అవుట్స్పై వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమీక్ష



గొలుగొండ, అక్టోబర్ 28, ప్రభాతవార్త

మండలంలో ఉన్న అన్ని చచివాలయాల పరిధిలో విద్యకు దూరంగా ఉన్న డ్రాప్ అవుట్స్ విద్యార్థుల వివరాలపై విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వెల్ఫేర్ అసిస్టెంట్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో బడి మానేసిన విద్యార్థుల వివరాలను సేకరించేలా తగి సూచనలు సలహాలు అందజేశారు. విద్యాశాఖ అధికారి ఆదేశాలతో రిసోర్స్ పర్సన్ చుక్కల సత్యనారాయణ, రాయపురెడ్డి రామకృష్ణ సచివాలయ సిబ్బందికి తమ వద్ద ఉన్న వివరాలను అందజేశారు. మండలంలో ఇప్పటివరకు విద్యాశాఖ ద్వారా గుర్తించిన సమాచారం ఆధారంగా 244 మంది విద్యార్థులు చదువుకు దూరంగా ఉన్నారని తెలియజేశారు. ఈ వివరాలనే మండలంలో ఉన్న 20 సచివాలయాలకు వెల్ఫేర్ అసిస్టెంట్లుకు అందజేసి సర్వే నిర్వహించాలని సూచించారు. తెలిపిన వివరాలను నవంబర్ 4వ తేదీ లోపు సర్వే చేసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ డేవిడ్ రాజు ద్వారా మండల విద్యాశాఖ అధికారి చేరవేయాలని వీరు అన్నారు. బడికి దూరంగా ఉన్న విద్యార్థులను మరల తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఈ సమీక్షలో వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో సచివాలయాల వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## జనసంద్రంగా మారిన గాజువాక నియోజకవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు సమావేశం

గాజువాక,అక్టోబర్ 28,ప్రభాతవార్త

సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా అమలు అవుతున్నాయని ఉత్తరాంధ్ర వైకాపా ఇంచార్జ్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని వికాస్ నగర్ రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం ఆవరణలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన వైఎస్ఆర్సిపి సామజిక సాధికార యాత్ర సమావేశం విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉత్త రాంధ్ర వైకాపా రీజినల్ కో-ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు 70 శాతానికి పైగా ప్రజలకు అందుతున్నాయని అన్నారు. 2024లో మళ్ళి వైఎస్ జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిని చెయ్యాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలకు అందుతున్న సంక్షేమాలు రాష్ట్రంలో అభివృద్ధి సామాజిక సాధికారిక బస్సు యాత్ర విషయాలను వెల్లడించారు. 2014 అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరువందల హామీలు ఇచ్చి ఒక్కటి కూడా అమలు చెయ్యలేదని మండిపడ్డారు. మనమంతా నేటి నుండి ఎలక్షన్ వరకు ప్రతి ఒక్కరు కష్టపడాలని అన్నారు. నవంబర్ నెల 6న జరిగే సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం చేయాలని కోరారు. విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కొల గురువులు, గాజువాక వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి,మాజీ శాసనసభ్యులు చింతలపూడి, జిల్లా వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఇంచార్జ్, 74వ కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి, కార్పొరేటర్లు బిన్ పాత్రుడు, ఈల్లపు వరలక్ష్మి ప్రసాద్, భూపతిరాజు సుజాత, రాజాన రామారావు, ఇమ్రాన్, చందు, జిల్లా వైకాపా ఉపాధ్యక్షులు దామ సుబ్బారావు, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శిలు పల్ల చిన్న తల్లి,కోమటి శ్రీనివాసరావు, రోజా రాణి, స్టేట్ డైరెక్టర్లు యువశ్రీ, పూర్ణానంద, పార్టీ మండల ప్రెసిడెంట్లు ధర్మాల శ్రీనివాసరావు, రాజన్న వెంకట్రావు, మహ్మద్ గౌస్, గోవింద్ క్లస్టర్ ఇంచార్జి వాడపల్లి రామచంద్ర రావు, వార్డు ఇంచార్జు శీరెట్లు వాసు, సింహాచలం బోర్డు ట్రస్ట్ మెంబర్ దొడ్డి రమణ, ముఖ్య నాయకులు మర్దపూడి పరదేశీ, మస్తానప్ప, నక్కా రమణ, ఎల్లేటి రమణ, జగనన్న సచివాలయ కన్వీనర్లు, గృహ సారథిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భార్యభర్తలు దుర్మరణం

గాజువాక, అక్టోబర్ 28,ప్రభాతవార్త

కంటైనర్ లారీ ఢీకొన్న ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న భార్య భర్తలు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఈ సంఘటన చోటు చేసుకుంది. దువ్వాడ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలావున్నాయి.. గాజువాక సింహగిరి కాలనీకి ప్రాంతానికి చెందిన గుజ్జు వెంకట రమణా రెడ్డి (23), భార్య వరలక్ష్మీ దేవి(23)తో కలిసి శనివారం ఉదయం 10గంటల సమయంలో కూర్మన్నపాలెం నుంచి జాతీయ రహదారి మీదుగా గాజువాక వైపు బుల్లెట్ (ఏపీ 39 డీకే 3921) వాహనంపై ప్రయాణిస్తున్నారు. అదే సమయంలో పాసింజర్ ఆటోను తప్పించబోయి ముందుకు వెళ్లారు. ఆ సమయంలోనే అటుగా వెళ్తున్న కంటైనర్ లారీ (ఏపీ 16టీఎఫ్ 7777) ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో వాహనం అదుపు తప్పి భార్యభర్తలిద్దరూ కంటైనర్ లారీ వెనుక చక్రాలు కిందపడడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. శరీరాలు నుజ్జు నుజ్జు అయ్యాయి. సమాచారం అందుకున్న దువ్వాడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాల్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్కు తరలించారు. ప్రమాదానికి కారణమైన కంట్కెనర్ డ్రైవర్ను అదుపులోకి తీసుకుని, వాహనాల్ని స్టేషన్కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని దువ్వాడ సిఐ బోలా శ్రీనివాసరావు తెలిపారు.

## ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### చింతూరు ఐటిడిఎ పిఒ కావూరి చైతన్య



వి.ఆర్.పురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతీ మారుమూల పల్లెల్లోని నిరుపేద ప్రజలకు సైతం ఆధునిక సర్కారీ వైద్యం అందించే లక్ష్యంతో, వైద్యానికి పెద్దపీట వేస్తుందని, ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళి చికిత్సలు పొందాలని, చింతూరు ఐటిడిఎ పిఒ కావూరి చైతన్య ప్రజలకు పిలుపు నిచ్చారు. శనివారం పిఒ మండలంలోని పెద్దమట్టపల్లి ఆరోగ్య ఉపకేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య ఉప కేంద్రంలో సిబ్బంది పనితీరు, రోగులకు అందిస్తున్న వైద్య సేవల గురించి ఆయన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎ.ఎన్.ఎంలు, ఆశా వర్కర్లు నిరంతరం తమ తమ పరిధిలోని ప్రజల ఆరోగ్య పరిస్తతుల పట్ల పకడ్బందీ ప్రణాలికతో పనిచేయాలన్నారు. గ్రామాల్లోని ప్రజలకు ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వారు, ప్రవేటు వైద్య శాలలకు వెళ్లకుండా ప్రభుత్వ వైద్యశాలలకు వెళ్ళేటట్లు వారిని చైతన్య పర్చాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్ధానిక సర్పంచ్ వెట్టి లక్ష్మి, ఎంపిటిసి పూనెం ప్రతీఫ్ కుమార్, డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పుల్లయ్య, ఎంపిడిఒ పి.ఫణీంద్ర, రేఖపల్లి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్, సిహెచ్ఓ పాయం పోషమ్మ, హెల్త్ అసిస్టెంట్ పాయం రామారావు, ఎ.ఎన్.ఎం సోడి బూబామ్మ, ఆశా వర్కర్లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఎటపాక మండలాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలి : న్యాయవాది ప్రవీణ్



ఎటపాక, అక్టోబర్ 28, ప్రభాతవార్త

ఎటపాక మండలాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించాలనీ న్యాయవాది పల్లంటి ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం ఎటపాక మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర జిల్లా విభజనలో భాగంగా మా ప్రాంత ఏజెన్సీ వాసులకుతీవ్ర నష్టంము జరిగిందన్నారు. మా ఏజెన్సీ వాసులకి అల్లూరి సీతారమరాజు జిల్లాగా పాడేరు కేంద్రంగా ప్రకటించారనీ, దాని వల్ల ఎటపాక నుండి పాడేరుకు వెళ్ళాలంటే సుమారు 278 కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి వుందన్నారు. జిల్లా కేంద్రానికి రాను పోను సుమారు 556 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వుంటుందనీ, రోడ్ల సదుపాయం సరిగా లేదనీ, ఘాట్ రోడ్డులో ప్రయాణం అంటే వ్యయ ప్రయాసలు కూడిన పననీ జిల్లా కేంద్రం పాడేరుకు వెళ్ళి రావడానికి రెండు రోజులు సమయం పడుతుందనీ, ఏజెన్సీలో గిరిజనులు, భీదవారు. అట్టడుగు సామాజిక వర్గానికి చెందిన ప్రాచీన కాలం నుండి సాంప్రదాయ కోయ గిరిజన తెగలకు చెందిన వారు ఎక్కువ శాతం ఈప్రాంతంలో ఉన్నారన్నారు. అలాగే జిల్లా కోర్టులను పాడేరు కేంద్రంగా ఏర్పాటు చేశారనీ, పాడేరుకు యటపాక నుండి ప్రయాణం చేయాలంటే సుమారు, మూడు రోజులు సమయం పడుతుందని, ప్రజల ముంగిట న్యాయం అని ఓ ప్రక్క చెబుతు ఇటుపక్క న్యాయస్థానాలు బహుదూరంలో ఉండుటము వల్ల ప్రజలు, కక్షిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నరని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంగా ఎటపాకను ఏర్పాటు చెయ్యవలసిందిగా లేదా అదనంగా ఎటపాక, భద్రాచలం జిల్లాను ఏర్పాటు చెయ్యవల్సిందిగా కోరారు. ఇట్టి విషయంపై చీఫ్ సెక్రటరీ అమరావతికి లేఖను పంపమని న్యాయవాది తెలిపారు.

## యలమంచిలి సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాయిదా

యలమంచిలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త



యలమంచిలి సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం కోరం లేక వాయిదా వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కొండలరావు తెలిపారు. ఎలమంచిలి పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. మధ్యాహ్నం 12గం.కు కావస్తున్న కౌన్సిలర్స్ రాకపోవడంతో ఒకే ఒక్క కౌన్సిలర్ హాజరవడంతో కోరం లేక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలియజేశారు. ఈ సమావేశాలకు ఒకే ఒక్క తెలుగుదేశం కౌన్సిలర్, కొందరు కౌన్సిలర్లు హాజరవ్వడం మిగతా వాళ్ళు హాజరు కాలేదు కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లు హాజరు అవ్వకపోవడం పట్ల మున్సిపల్ చైర్పర్సన్ అసహనం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఎటువంటి సమస్యలున్న మున్సిపల్ కౌన్సిలర్ ద్వారా ఈ మున్సిపల్ సాధారణ సమావేశంలో చర్చించి వాటి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాంటిది కౌన్సిల్ సభ్యులు సమావేశానికి హాజరు కాకపోవడం తను విస్మయానికి గురిచేసిందని మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి అని అన్నారు. త్వరలోనే తిరిగి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.

## వెంకోజిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం

పీఎం పాలెం, అక్టోబర్ 28, ప్రభాతవార్త



యుపిహెచ్సి వెంకోజిపాలెం (సింహాద్రిపురం), యుపిహెచ్సి దొండపర్తి (భగత్ సింగ్ నగర్) యుపిహెచ్సి జబ్బరితోట (సాలిపేట)లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంను డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు సందర్శించి పేషెంట్లతో సంభాషించి, ఈ జగనన్న ఆరోగ్య సురక్ష స్పెషలిస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్యాధికారులకు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఇవి పట్టణ ఆరోగ్య కేంద్రములలో గల 24 సచివాలయాలలో నిర్వహించారు. పట్టణ ప్రాంతంలో 10634 మందికి వైద్య సేవలు అందించడమే కాకుండా ఉచితంగా మందులు కూడా ఇవ్వడం జరిగింది. పైన చూసిన ఓపీలో స్పెషలిస్ట్ సేవలు ఉచితంగా అందించడం జరిగిందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు తెలియచేశారు. ఈ వైద్య శిబిరాల్లో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, వార్డు సభ్యులు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, జివిఎంసి అధికారులు, బి.నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలకు ఇచ్చిన వంటసామగ్రి నాణ్యమైనవే

బొబ్బిలి, అక్టోబర్28ప్రభాతవార్త



బొబ్బిలి మండలం కోమటిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాణ్యమైన వంటసామగ్రిని అందజేసారని అన్నారు. వీటిని ఎమ్మెల్యే శంబంగి సోదరులు కోమటిపల్లి గ్రామంలో గడపగడపకు కార్యక్రమంలో బాగంగా పాఠశాల సందర్శించి పాఠశాలలో వసతులు , ఎలా ఉన్నాయని పాఠశాల లో ఉపాధ్యాయులును అడిగితెలుసు కొన్నారు.విద్యావిధానంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పెనుమార్పులు చేసారని అన్నారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలకు మౌలికవసతులు కల్పనలో ముఖ్యమంత్రి పౌష్టికాహారంతోపాటు నాణ్యమైన వస్తువులు పంపినీ చేసారన్నారు. పాఠశాలలో ఇంకామిి సమస్యలు ఉన్నాయని తెలుసు కొన్నారు.వాటి పరిష్కారంకు చర్యలతీసుకొంటామని అన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేసోదరులు వంబంగివేణుగోపాలనాయుడు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణారావు, మండల సచివాలయ కన్వీనర్ తమ్మిరెడ్డిదామోదరరావు,గ్రామ పార్టీ పెద్ద వెలమలసింహాచలం, గొట్టాపుసూర్యనారాయణ,వంగపండు శ్రీరాములునాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

విజయనగరం అర్బన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త



మహర్షి వాల్మీకి జయంతి శనివారం ఘనంగా జరిగింది. కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా బీసీ సంక్షేమశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వాల్మీకి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్.డి అనిత పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి అనిత మాట్లాడుతూ రామాయణం వంటి మహా గ్రంథాన్ని మనకు అందించిన వాల్మీకి మహర్షి చిర్మరణీయులని కొనియాడారు. రామాయణం మన జీవన విధానానికి ఒక మార్గమని పేర్కొన్నారు. ఎల్లప్పుడూ ధర్మమే గెలుస్తుందని చెప్పడానికి రామాయణం ఒక నిదర్శనమని అన్నారు. నేటి తరంలో పుస్తక పఠనం తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు రామాయణం, మహాభారతం లాంటి గొప్ప గ్రంథాలను, వారికి అర్థమయ్యే బాషలో అందించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా బీసీ సంక్షేమాధికారి యశోదనరావు, బోయ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పువ్వల వెంకటరావు మాట్లాడుతూ వాల్మీకి చరిత్రను, అతని గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమంలో రెడ్డిక సంక్షేమ సంఘం డైరెక్టర్ బాస్కరరెడ్డి, ఎబిసిడబ్ల్యుఒలు శ్యామలాకుమారి, రాజులమ్మ, బీసీ వసతి గృహ సంక్షేమాధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సైకిల్ ర్యాలీ ప్రారంభం

విజయనగరం అర్బన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త



విజయనగరం ఉత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా శనివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ జంక్షన్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్, బాలాజీ జంక్షన్, కోట, మూడులాంతర్లు, గంటస్తంభం మీదుగా రాజీవ్ క్రీడా మైదానం వరకు ఈ ర్యాలీ జరిగింది. ర్యాలీని కలెక్టరేట్ వద్ద సెట్విజ్ సీఈఒ రామ్‌గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీఆ పోటీల్లో బాగంగా ఐదు కిలోమీరట్ల సైకిల్ ర్యాలీని నిర్వహిస్తున్నామని చెప్పారు. దీనిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులలోపాటు పది మందికి ప్రోత్సహక బహుమతులు కూడా అందిస్తామని వీటిలో ఐదు ప్రోత్సాహక బహుమతులను బాలికలకు కేటాయించామని తెలిపారు. ఈ పోటీలో బాలబాలికలు, యువకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## చినశ్రీను కుమార్తె పెద్ద మనస్సు

విజయనగరం అర్బన్, అక్టోబర్ 28 ప్రభాతవార్త



విజయనగరం కోట వెనుక గల గురజాడ అప్పలరామ్‌గారి విగ్రహం జంక్షన్ వద్ద చిన్నశ్రీను సోల్జర్స్ ఆధ్వర్యంలో ఒక పేద కుటుంబానికి వ్యాపార అవసరార్థం అవసరమైన సామాగ్రి వ్యాపారం చేసుకునే మార్గం చూపించిన జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుమార్తె మజ్జి సిరమ్మ చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షులు స్థానిక విజయనగరానికి చెందిన గంట్యాడ శంకర్, లక్ష్మి దంపతులు ఒక నిరుపేద కుటుంబం వారు బతుకు తెరువుకు దారి చూపమని చిన్నశ్రీను సోల్జర్స్ సంస్థను సహాయం కోరారు. తాను బార్య పిల్లలతో ఆర్థికంగా ఆరోగ్యపరంగా ఇబ్బంది పడుతున్నామని చెప్పగా అత్యంత తొందరగా స్పందించిన చిన్నశ్రీను సోల్జర్స్ జిల్లా అధ్యక్షురాలు మజ్జి సిరమ్మ శనివారం తమ బృందం సభ్యులతో కలిసి ఆ కుటుంబానికి ఉపాధి కల్పిస్తూ ఒక టీ వ్యాపారం చేసుకుని బతకడానికి కావాల్సిన సామాగ్రిని, ఒక బండి, సమకూర్చి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప అధ్యక్షుడు తోట వాసు, కార్యదర్శి జాకీర్ హుస్సేన్, రామకృష్ణ, శ్రీనివాస్, జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు సభ్యుడు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం మాక్కు ముఖ్యం ఎమ్మెల్సీ

శృంగవరపుకోట, అక్టోబర్ 28 ప్రభాతవార్త



ప్రజల ఆరోగ్యం మాకు చాలా ముఖ్యమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శనివారం మండలంలోని బొడ్డవర వినాయక ఆలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ రఘురాజు ముందుగా ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష శిబిరంను సందర్శించారు. డేటా సెంటర్, ల్యాబ్, ఐటీ రూమ్, ఓపి, రిజర్వేషన్, వైద్యుల తనిఖీలు గదులు, మందులు పంపిణీ కౌంటర్ కంటి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. అలాగే ఐసీడీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంపూర్ణ పౌష్టికాహార స్టాల్స్‌ను కూడా పరిశీలించారు. ఈ ఆరోగ్య సురక్ష కార్యక్మాలను ఏర్పాటు చేయడంతో ఎంతో ఖర్చుతో కూడకున్నదని అయినప్పటికీ రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఆరోగ్యంగా ఉండాలనే ఒక సంకల్పంతో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేశారని ఎమ్మెల్సీ రఘురాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, వైస్ ఎంపిపి సుధారాజు, బొడ్డవర సర్పంచ్ దేవాపురపు మీనా, ఎస్.కోట సర్పంచ్ సంతోష్‌కుమారి, ఎంపిటిసి లక్ష్మి, కిల్తంపాలెం సర్పంచ్ ఎస్.ఈశ్వరరావు, ఇఒపిఆర్‌డి లక్ష్మి, మాజీ ఎంపిపి ఒంటి అప్పారావు వైసిపి నాయకులు డి.మురళీరాజు, డి.దేముడు, కె.సత్యనారాయణ, వైద్యాధికారులు సిబ్బంది, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## వైసిపికి బుద్ధి చెప్పేందుకు మరింత చురుగ్గా పనిచేయాలి

### టిడిపి సీనియర్ నాయకుడు సూర్యనారాయణమూర్తి రాజు



విజయనగరం అర్బన్, అక్టోబరు 28 ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని టిడిపి శ్రేణులు మరింత చురుగ్గా పనిచేసేందుకు, వైసిపి పాలనకు చెక్ పెట్టేందుకు సన్నద్ధం కావాలని పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి సూర్యనారాయణమూర్తి రాజు అన్నారు. నెల్లిమర్లలో టిడిపి నియోజక వర్గ స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని పురస్కరించుకుని గత నెలలో సుమారు 30 రోజులకు పైగా 'బాబుతో మేము' రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని విజయవంతం చేసినందుకుగాను నియోజక వర్గ నాయకులందరికి పూలమాలలు వేసి సత్కరించారు.ఈ సందర్భంగా సూర్యనారాయణమూర్తి రాజు మాట్లాడుతూ చంద్రబాబుకు జరిగిన అన్యాయాన్ని వివరించేందుకు పార్టీ నాయకులు ప్రజల్లోనికి వెళ్లేందుకు సిద్ధం కావాలని అన్నారు. సిఎం జగన్ పిచ్చిచేష్టలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి విజయమే లక్ష్యంతగా ప్రతి ఒక్కరు కంకణం కట్టుకుని పనిచేయాలని ఆయన సూచించారు.

## మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

శృంగవరపుకోట, అక్టోబర్ 28 ప్రభాతవార్త



అక్రమంగా మద్యం సీసాలు అమ్మకాలు నిర్వహిస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేశామని ఎస్.కోట ఎస్ఈబి సిఐ దర్మారావు తెలిపారు. మండలలోని కొత్తూరు గ్రామంలో సిబ్బందితో దాడులు నిర్వహిస్తుండగా ఇమ్మడిశెట్టి సాయిరాం అనే వ్యక్త దగ్గర అక్రమంగా కలిగి ఉన్న 17 మద్యం సీసాలతో పట్టుకుని అరెస్టు చేశామని సిఐ దర్మారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ ఎస్.రమ్యశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

## వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందజేత

తెర్లాం, అక్టోబర్ 28 ప్రభాతవార్త



శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో గత నెల 27న రాజాం శ్రీ సత్యసాయిబాబా సేవ సమితి ఆధ్వర్యంలో ప్రకృతే ఉత్తమ గురువులు వకృత్వా పోటీని నిర్వహించడం జరిగింది. ఆ పోటీలో 160 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఆ విజేతలకు ప్రథమ బహుమతి, కె.ప్రీతిక, ద్వితీయ బహుమతి ఎ.లక్ష్మణ, తృతీయ బహుమతి ఎం.హిమబిందు ప్రత్సోహక బహుమతి ఎ బార్గవికి శనివారం శ్రీ సత్యసాయి బాబా సేవ సమితి వారు వచ్చి బహుమతులను శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సిబ్బంది ప్రదానం చేయడం జరిగింది. శ్రీ సత్యసాయిబాబా సేవ సమితి వారికి మా కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాఠశాలలకు వంటపాత్రల పంపిణీ

దత్తిరాజేరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త



మండలంలోని 65 పాఠశాలలకు సంబంధించిన వంట పాత్రలను ఎంపిపి సింహాద్రప్పలనాయుడు, జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి మండల కేంద్రమైన జిల్లా పరిషత్ హైస్కూల్లో శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపిపి మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి విద్య, వైద్యం వ్యవసాయానికి అధిక ప్రాధాన్యమిస్తూ విద్యార్థులకు మంచి పౌష్టికాహారం వండి పెట్టాలని స్టీల్ రాగి పాత్రలను పంపిణీ చేశారన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ దీటుగా తయారు చేసి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించే విధంగా స్కూల్ రూపురేఖలు మార్చారని మధ్యాహ్న భోజన పథకం కూడా నాణ్యతలో కూడిన మెనూను పిల్లలకు వండి పెట్టాలని ఉపాధ్యాయులను తెలిపారు. విద్య కోసం సీఎం జగన్మోహన్‌రెడ్డి వేల కోట్ల ఖర్చుపెట్టి దేశంతో మన రాష్ట్రం విద్యార్థులు చదువులో పోటీ పడాలని ఆలోచనతో పేదవారు డబ్బున్న వారిని కాకుండా అందరికీ సమానంగా విద్యను అందించాలన్నదే ఆయన కోరిక ఆ కుటుంబంలో ఆ ఇంట్లో డాక్టరో ఇంజనీరు అవ్వాలని ఆశయంతో విద్యార్థులు చదువులు కోసం అమ్మఒడి పథకం కింద సంవత్సరానికి పిల్లలు చదరువు నిమిత్తం 15 వేల రూపాయలు తల్లి అకౌంట్‌కి జమ చేస్తున్నారు. విద్యార్థులపై చదువుల కోసం సంవత్సరానికి 20 వేలు రూపాయలు తల్లులు ఖాతాలకు జమ చేసిన సీఎం ఏ రాష్ట్రంలో ఇంత అభివృద్ధి జరగలేదని మన రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు బమ ఇమ్మడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు ఎంపిడిఒ సుబ్రహ్మణ్యం, ఎంఇఒ వెంకటరావు, జె.సి ఎస్ కన్వీనర్ మహదేవ పణీంద్ర, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## చేపల పెంపకం లాభదాయకం

గరుగుబిల్లి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



చేపల పెంపకం లాభదాయకమని మాజీ ఉప ముఖ్యమంత్రి కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. మండల పరిధిలోని తోటపల్లి బారీ నీటిపారుదల శాఖ ప్రాజెక్టులో ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం ద్వారా శుక్రవారం ఎమ్మెల్యే పుష్పశ్రీవానితో పాటు పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షత్‌రాజుతో పాటు, మండల పరిషత్ అధ్యక్షుడు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడులు దాదాపు తొమ్మిది లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. చేపల పెంపకంపై మత్స్యకారులు దృష్టిసారించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీ నాయుడు, జిల్లా మత్స్యశాఖాధికారి వేముల తిరుపతయ్య , మత స్యశాఖ అధికారి వై.శ్రీదేవి, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు దాసరి లక్ష్మణరావు, మత్స్యశాఖ సహాయకులు నందివాడ శ్రీకాంత్, ప్రదీప్, శంకరరావు, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జగన్ కుట్రలను తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉండాలి

### టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు

నెల్లిమర్ల, అక్టోబరు 28 ప్రభాతవార్త



టిడిపి అధినేత, మాజీ ముఖ్యమ ంత్రి చంద్రబాబునాయుడుపై అక్రమకేసులు బనాయించిన సిఎం జగన్మోహనరెడ్డి కుట్రలను తిప్పికొట్టేందుకు సిద్ధంగా ఉండాలని టిడిపి నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు అన్నారు. నెల్లిమర్ల నియోజ క వర్గంలోని మండల ప్రతినిధులకు, గ్రామకమిటి, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లకు నెల్లిమర్లలో శనివారం శిక్షణా కార్యక్రమం జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమాన్ని నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర ్భంగా పార్టీ పూసపాటిరేగ మండల కమిటి అధ్యక్షుడు మహంతి శంకరరావు ఆధ్వర్యంలో జరిగిన శిక్షణా కార్యక్రమంలో కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ కుటిల రాజకీయాలు చేస్తున్న జగన్ పాలనా తీరును, అమలుచేస్తున్న విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, రా ష్ట్రంలో రానున్న ఎన్నికల్లో ప్రజా తీర్పుకు జగన్మోహనరెడ్డి ఖంగు తినక తప్పదని అన్నారు. బాబు త్వరలోనే బయటకు వస్తారని అన్నారు.శిక్షణా కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నియోజక వర్గ పరిశీలకుడు ఎల్.ఎల్.నాయుడు మాట్లాడుతూ నిజం గెలవాలి పేరుతో భువనేశ్వరి చేపట్టిన పర్యటనలను విజయవంతం చేయాలని అన్నారు. శిక్షణా కార్యక్రమాన్ని అవగాహన చేసుకుని పార్టీ లక్ష్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్ , మండల కమిటి అధ్యక్షుడు కగడల ఆనంద్‌కుమార్‌లతో పాటు జిల్లా మాజీ అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు, పతివాడ తమ్మినాయుడు, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖరరావు,జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు.జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, మాజీ జెడ్‌పిటిసి పతివాడ అప్పలనారాయణ, పూసపాటిరేగ, భోగాపురం, డెంకాడ మండల కమిటీల అధ్యక్షులు మహంతి శంకరరావు, కర్రోతు సత్యనారాయణ,పల్లె భాస్కరరావు,ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, నగర ఎంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, నగర పంచాయితీ క్లస్టర్ ఇన్‌చార్జ్ అట్టాడ శ్రీధర్ (బుజ్జి),పాణిరాజు,తెలుగుయువత జిలా ్ల నాయకుడు పతివాడ విద్యాసాగర్ నాయుడు, కర్రోతు రాజు,మండల తెలుగు యువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, మండల అధికార ప్రతినిధి దన్నాన రామ్మూర్తి, రైతు విభాగం నాయకుడు తాడ్డి సత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి గురాన చక్రధర్, పార్టీ నాయకులు పసుపులేటి గోపి, టిడిపి పద్మశాలి సాధికారత సమితి జిల్లా కన్వీనర్ వానపల్లి వీరభద్రరావు,శిక్షణా కార్యక్రమం రీసోర్స పర్సన్ కాళ్ల రాజశేఖర్,శ్రీహరి, పార్టీ మహిళా నాయకులు లెంక హైమావతి, కింతాడ కళావతి, చీకటి సుహాసిని, నరవ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు కు సంపూర్ణ ఆరోగ్యం ఇవ్వాలని రవిశేఖర్ పూజలు

విజయనగరం అర్బన్, అక్టోబరు 28 ప్రభాతవార్త



టిడిపి అధినేత చంద్రబాబునాయుడుకు పూర్తి ఆరోగ్యం ఇవ్వాలని, బేషరతుగా విడుదల కావాలని కోరుకుంటూ టిడిపి సీనియర్ నాయకుడు, శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజక వర్గ పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ విజయనగరంలోని పైడితల్లి అమ్మవారి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఇచ్ఛాపురం నియోజక వర్గ పరిశీలకుడుగా నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకుని బాధ్యతలు స్వీకరించేందుకు శనివారం ఇచ్ఛాపురం బయలుదేరిన రవిశేఖర్ తొలుత అమ్మవారి ఆలయానికి వెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకుల నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ సందర్భంగా రవిశేఖర్ మాట్లాడుతూ చంద్రబాబుకు జరిగిన అన్యాయం గురించి గ్రామాల్లో పర్యటించి ప్రతి కుటుంబానికి తెలియజేసే సమయం ఆసన్నమయిందని అన్నారు. సిఎం జగన్‌మోహనరెడ్డి ఇష్టారాజ్య పాలనకు చెక్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## జిల్లా వెయిట్‌లిఫ్టింగ్ ఎంపిక పోటీలు నవంబర్ 4న

నెల్లిమర , అక్టోబరు 28 ప్రభాతవార్త



శ్రీకాకుళం జిల్లా నరసన్నపేట లో వచ్చే నెల 17,18,19 తేదీల్లో జరుగునున్న రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనే విజయనగర ం జిల్లా వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారుల జట్లఎంపిక పోటీలు నవంబరు 4వ తేదీన నెల్లిమర్ల మండలం కొండవెలగాడలోని తన వెయిట్‌లిఫ్టింగ్ సెంటర ్‌లో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధి చల్లా రాము శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరీల్లో బాల, బాలికల జట్లను ఎంపిక చేయనున్నట్లు ఆయనతెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఆధార్ కార్డులను, ఇండియన్ ఫెడరేషన్ ఇచ్చిన గుర్తింపు కార్డులను తీసుకురావాలని రాము సూచించారు.

## పక్షవాత రోగికి రూ.10 వేలు ఆర్థిక సాయం

### ఎన్ఆర్ఐ సాగర్‌నాయుడు ఉదారత



నెల్లిమర్ల, అక్టోబరు 28 ప్రభాతవార్త

మండలంలోని అలుగోలు గ్రామానికి చెందిన పక్షవాత రోగి మరువాడ శ్రీను పట్ల అదే గ్రామానికి చెంది, లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడిన కురిమినేని సాగర్ నాయుడు ఉదారత చూపారు. తన తండ్రి కురిమినేని నారాయణరావు ద్వారా శ్రీను అనారోగ ్య పరిస్థితిని తెలుసుకున్న సాగర్ నాయుడు పది వేల రూపాయిల ఆర్థిక సాయాన్నిపంపించాడు.ఈ మొత్తాన్ని ఆగ్రామానికి చెందిన టిడిపి నాయకుడు, సాగర్ నాయుడు చినా ్నన్న కురిమినేని దివాకర్ చేతుల మీదుగా శనివారం రోగి శ్రీను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు ఆల్తి బాబూరావు, మత్స బోజి చక్రపాణిమాస్టారు, కల్లేపల్లి అడవి రాము, గుణ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సర్వసభ్య సమావేశం

పార్వతీపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త



చంద్రబాబునాయుడు అంటే తనకు అభిమానమని, తాను తీసుకునే నిర్ణయాలు పార్టీ బలోపేతం కోసమే తప్ప తన స్వలాభం ఇందులో ఏమీ లేదని, పార్టీ పెద్దల అమోదంతోనే తన నిర్ణయాలు ఉంటాయని నియోజకవర్గ ఇన్‌చార్జి బోనెల విజయచంద్ర అన్నారు. శనివారం స్థానిక లైన్స్ కల్యాణ్ మండలపం నందు ఓటరు వెరిఫికేషన్ బాబు ష్యూరిటీ -భవిష్యత్‌కు గ్యారంటీ క్యాక్రమాలపై నియోజకవర్గ ఇన్‌చార్జి బోనాల విజయచంద్ర ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌చార్జి విజయచంద్ర మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో దొంగ ఓట్లు నమోదు కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పార్టీ ప్రవేశ పెట్టిన మినీ మ్యానిఫెస్టో ప్రజల్లోకి ఏ విధంగా తీసుకెళ్ళాలనే అంశాలపై పార్టీ శ్రేణులకు దిశా, నిర్దేశం చేయబడుతుందన్నారు. అలాగే నవంబర్ 1వ తేదీ నుంచి ప్రతీ ఇంటికి వెళిశ చేయబోయే బాబు ష్యూరిటీ, భవిష్యత్‌కు గ్యారంటీ కార్యక్రమం యుద్ధ ప్రాతిపదికన చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ పరిశీలకులు గోవిందరాజులు, మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవి పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ 2024 తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం రావటం ఖాయమని, దానికి అందరూ కలిసికట్టుగా శ్రమించాల్సిన అవసరం ఉందన ఆనరు. ఈ సందర్భంగా నూతనంగా ఏన్నుకోబడిన మండల అధ్యక్షుడు బోను చంద్రమౌళి, జనరల్ సెక్రటరీ గోరజాన చంద్రమౌళి ఎన్నికోవడం జరిగిందని వీరిని పార్టీ నాయకులందరూ అభినందిస్తూ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంల పట్టణ పార్టీ అధ్యక్షుడు కార్యదర్శులు బూత్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు యూనిట్ ఇన్‌చార్జిలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, బర్నాల సీతారాం, పోల సత్యనారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 674 మందికి జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్య పరీక్షలు


కురుపాం, అక్టోబర్ 28 ప్రభాతవార్త



కురుపాం మండలం బియ్యాలవలస, గుమిగూడ పంచాయతీలకు బియ్యాలవలసలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్షలో 674 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎంపిపి శెట్టి పద్మావతి ప్రారంభించారు. జగనన్న ఆరోగ్య సురక్షకు చుట్టు పక్కల నుంచి జనం పోటెత్తారు. శిబిరాన్ని ప్రారంభించిన ఎంపిపి శెట్టి పద్మావతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేయటమే ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. గుమ్మడిగూడ, బియ్యాలవలస పంచాయతీలలో సుమారు పన్నెండు గ్రామాల్లో నుంచి హాజరైన వారికి నలుగురు వైద్య నిపుణులు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించి పౌష్టికాహారం అందజేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ పార్టీ అధికార ప్రతినిధి శెట్టి నాగేశ్వరరావు, బియ్యలవలస, గుమ్మిదిగుడ సర్పంచ్‌లు పువ్వాల అజర్, శెట్టి సురేష్‌కుమారి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమణమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సామాజిక సాధికార యాత్ర సభ సక్సస్‌తో టీడీపీలో వణుకు : ఎమ్మెల్యేబొత్స అప్పలనర్సయ్య

గజపతినగరం, అక్టోబర్ 28 ప్రభాతవార్త




సామాజిక సాధికారయాత్ర పేరుతో గజపతినగంలో తమ పార్టీ చేపట్టిన బారీ బహిరంగ సభ విజయవంతం కావడంతో టీడీపీ, జనసేన పార్టీ నాయకులతో భయం మొదలైందని స్థానిక ఎమ్మెల్యే, వైకాపా నేత బొత్స అప్పలనర్సయ్య అన్నారు. శనివారం మద్యాహ్నం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన బహిరంగ సభ సక్సెస్ మీట్ విషయాలు విలేకర్లకు వెల్లడిస్తూ మాట్లాడారు. మంత్రుల బస్సుయాత్ర నియోజకవర్గంలో విజయవంతం కావడం ప్రతిపక్ష టీడీపీ, జనసేన పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని, ఆ అక్కస్‌తో పిచ్చి ప్రేలాపనలు పేలుతున్నారన్నారు. ఈ బారీ బహిరంగ సభ సక్సెస్‌తో ఆపార్టీ నాయకులకు మతిభ్రమించి పోయిందన్నారు. ఈ సభ విజయవంతానికి కృషి చేసిన నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు ఆయన ఈ సందర్భంగా దన్యవాదాలు తెలియజేశారు. ఇదే స్పూర్తితో రానున్న రోజుల్లో పని చేయాలన్నారు. ఈ నియోజకవర్గంలో టీడీపీ, జనసేన పార్టీలకు రాబోయే ఎన్నికల్లో డిపాజిట్‌లు కూడా దక్కవని జోష్యం చెప్పారు. టీడీపీ తమ పదేళ్ళ పాలనలో బీసీ, ఎస్.సి, ఎస్.టి మైనారిటీ వర్గాలను అణిచివేసిందన్నారు. ఈ జిల్లాలో టీడీపీ అదికారంలో ఉండగా, అటు బొబ్బిలిలో ఇటు విజయనగరం రాజులకు పదవులు పంచి, బీసీ, ఎస్.సి, ఎస్.టిలను అణిచివేచిందన్నారు. సామాజిక న్యాయం జగన్మోహన్‌రెడ్డి పాలనలోనే చూడగలిగామన్నారు. సంక్షేమం, అభివృద్ధి రాజకీయ పదవులు, క్యాబినెట్ పదవులలో కూడా సామాజిక సాధికారత చూపిన ఘనత జగన్మోహన్‌రెడ్డి అన్నారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున సామాజిక న్యాయం గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ అవగాహన లేమితో నాగార్జున మాట్లాడుతున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రికెట్ సంఘం కార్యదర్శి నారాయణ మూర్తిరాజు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, పిసిఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ, బెల్లాన త్రినాథరావు, సామంతుల పైడిరాజు, మండల సురేష్, కనకల సుబ్రహ్మణ్యం, పి.ఎస్.ఎస్ మూర్తి, గేదెల ఈశ్వరరావు, గేదెల జగదీష్, తాతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

కొంత మంది చిన్నారులు ఇంటికెవరైనా బంధువులు, స్నేహితు లొచ్చినప్పుడు ప్రవర్తన మారుతుంది. అందరి ఎందుట అమ్మని ఎంత మాటైనా వెనుకాడకుండా అనేస్తారు. ఈ మార్పు వారిలో ఎందుకొస్తుందో గుర్తించాలి అంటున్నారు నిపుణులు. ఎదుటివారి ముందు ఎలా ప్రవర్తించాలో, ఎలా మాట్లాడాలో నేర్పించాలి. వీటిని అలవరచాలంటే వారిపట్ల పెద్దవాళ్లు ప్రేమగా, సున్నితంగా ప్రవర్తించాలంటున్నారు.



# ప్రేమతో వారిని మార్చుకోవాలి

**చూసి నేర్చుకుంటే..** తోటి పిల్లలు, ఇంట్లో తోబుట్టువులు లేదా తల్లిదండ్రుల ప్రవర్తన చూసి పిల్లలు చాలా నేర్చుకుంటారు. చూసి నేర్చుకోడం మాత్రమే తెలిసే బాల్యాన్ని మంచి అలవాట్లతో నింపే బాధ్యత తల్లిదండ్రులదే. వారెందుట పెద్దవాళ్లు ఒకరినొకరు మాటలతో నిందించుకోవడం, అవమానించుకోవడం వంటివి చేస్తే వారి మనసులో ఆయా వ్యక్తులపై కొన్ని స్థిరమైన అభిప్రాయాలను ఏర్పరుచుకుంటారు. ఎవరైనా వచ్చినప్పుడు తమ మాటల్లో వాటిని ఉపయోగిస్తారు. ఈ సందర్భాల్లో పిల్లలను దండించకూడదు. ఎదుటివారి ముందు వారిని అవమానించకూడదు. ముందుగా ఇంటి వాతావరణం పిల్లలకు అనువుగా ఉందా లేదా ఆలోచించాలి. వారి శారీరక ఎదుగుదల కోసం ఆహారాన్ని ఎలా తినిపిస్తామో, అలాగే వారి మానసికారోగ్యాన్ని పెంపొందించేలా వాతావరణాన్ని కల్పించాలి.

**భయపెట్టి...** కొందరు చిన్నారులేదైనా పొరపాటు చేస్తే క్రమశిక్షణ లేదంటూ వారిని భయపెట్టడానికి పెద్దవాళ్లు చూస్తారు. మరికొందరైతే మరోసారి ఇలా ప్రర్తించావంటే ఇంట్లోంచి గెంటేస్తా అని బెదిరిస్తారు. ఇవన్నీ చిన్నారులపై తీవ్ర ప్రభావం చూపుతాయి. క్రమశిక్షణ మాట అటుంచి వారు మానసికంగా కుంగుబాటుకు గురవుతారు. ఇది పెద్దవాళ్లపై కోపంగానూ మారే ప్రమాదం ఉంది. దీంతో చదువులో వెనకబడటం, తోటి పిల్లలతో కలిసి ఆడకపోవడం లేదా ఎవరైనా వచ్చినప్పుడు వారి కోపాన్ని ప్రదర్శించడం వంటివి చేస్తారు. చిన్నచిన్న పొరపాట్లు చేసినప్పుడు పిల్లలను దండించడం, భయపెట్టడం కాకుండా ప్రేమగా దగ్గరకు తీసుకొని అది సరైనది కాదని నెమ్మదిగా చెబితే చాలు. క్రమేపీ వారిలో మార్పు కనిపిస్తుంది. ❑

# మొదటి తెలుగు మహిళా మైనింగ్ ఇంజినీర్‌గా..

**'భూగర్భ గనులు, తవ్వకాలంటే.. మగవాళ్లే గుర్తుకురావాలా? ఈ రంగంలో అమ్మాయి లెందుకు అడుగుపెట్ట కూడదు? పత్రికా ఇంటర్వ్యూలో ఓ మహిళా శాస్త్రవేత్త అన్నమాటలని ఆ అమ్మాయి మర్చిపోలేకపోయింది. ఆ మాటలే ఆమె కెరియర్‌ని మలుపు తిప్పాయి. కోల్ ఇండియాలో అంకం అఖిల సాహితిని మొదటి తెలుగు మహిళా మైనింగ్ ఇంజినీర్‌గా తీర్చిదిద్దాయి. ఆ అనుభవాలని గూర్చి మనం తెలుసుకుందాం.**

అబ్బాయిలకు మాత్రమే.. 2019 వరకూ భూగర్భగనుల్లో ఉద్యోగావకాశాల ప్రకటనలు ఇలానే ఉండేవి. ఇప్పుడిప్పుడే అమ్మాయిలు ఈ రంగంలోకి అడుగుపెడుతూ చరిత్ర సృష్టిస్తున్నారు. మాది జగిత్యాల జిల్లా కొదడ కొడిమ్యాల మండలం. నాన్న జనార్దన్ ఆర్టీసీలో కండక్టర్‌గా పనిచేస్తున్నారు. అమ్మ పద్మ.. కొడిమ్యాల మాజీ ఎంపిటిసి సభ్యురాలు. కరీంనగర్‌లో ఇంటర్ అయ్యాక.. కొత్తగూడెం స్కూల్ ఆఫ్ మైన్స్‌లో ఇంజినీరింగ్ చదివా. 2022లో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ కూడా చేశా. ఇంట్లో వాళ్లని ఒప్పించి ఈ రంగంలోకి రావడానికి కారణం ఓ ఇంటర్వ్యూ.

**ఆమె స్ఫూర్తితో...** చంద్రాని వర్మ ప్రసాద్.. మన దేశంలో మొదటి మహిళా మైనింగ్ ఇంజినీర్‌ఆమె. వాళ్ల నాన్న మైన్ మేనేజర్. దాంతో ఆసక్తి కొద్దీ ఈ రంగంలో డిప్లొమా చేసినా, మహిళ అన్న కారణంతో క్షేత్రస్థాయిలో పనిచేయడానికి అప్పట్లో తనకి అవకాశం ఇవ్వలేదు. దానికోసం ఆమె పెద్ద పోరాటమే చేశారు. ఆ తర్వాత సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైన్స్ అండ్ ఫ్యూయల్ రిసెర్చ్ సెంటర్‌లో సీనియర్ శాస్త్రవేత్తగా స్థిరపడ్డారు. ఆమె ఇంటర్వ్యూ చూసి, నేనూ మైనింగ్‌పై ప్రేమను పెంచుకున్నా. ఇంట్లో చెబితే ఒప్పుకోలేదు. అమ్మాయిలు అడుగుపెట్టని రంగం ఎలా ఉంటుందోనని కంగారు పడ్డారు. కానీ నా ఉత్సాహం చూసి కాదనలేకపోయారు. వేసవిలో ఒకేషనల్ శిక్షణలో భాగంగా బీటెక్ రెండు, మూడు సంవత్సరాల్లో సింగరేణి ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌లో 45 రోజుల చొప్పున శిక్షణ అందుకున్నా. ఆ తర్వాత చేస్తే అక్కడే పని చేయాలన్నంత పట్టుదలగా ఉండేదాన్ని. కానీ అప్పటికి దక్షిణాది నుంచి భూగర్భ గనుల్లో పనిచేసే అమ్మాయిలే లేరు. మా ప్రొఫెసర్ల ప్రోత్సాహమే నన్ను ముందుకు నడిపించింది.

**కోల్ ఇండియాలో ఉద్యోగం....** ఎంటెక్ చివరి ఏడాది చదువుతుండగానే గేన్‌వెల్ కోమోసేల్స్ సంస్థలో ఉద్యోగం వచ్చింది. ఆ వెంటనే టాటా స్టీల్‌లో. దాంతో టాటా సంస్థలో చేరి నాలుగు నెలలు పనిచేశా. ఆ తర్వాత కోల్ ఇండియాలో అవకాశం వచ్చింది. తెలుగు రాష్ట్రాల నుంచి ఈ సంస్థలో ఉద్యోగం సాధించిన మొదటి అమ్మాయిని. ఇందులో ఎనిమిది విభాగాలు





ఉంటాయి. అందులో వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ కంపెనీ ఒకటి. ఇందులో చేరిన మొదటి మహిళా ఇంజినీర్‌ని నేను. ప్రస్తుతం మహారాష్ట్రలోని బల్లార్షాలో భూగర్భ గనుల్లో పనిచేస్తున్నా. నిత్యం సవాళ్లు నిండిన పని ఇది. రోజూ భూగర్భ గనుల్లోకి 3కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లాలి. మగవాళ్లతో కలిసి పనిచేయాలి. ఎప్పుడైనా ప్రమాదకర వాయువులు వెలువడే అవకాశం ఉంటుంది. దానిని దృష్టిలో పెట్టుకొనే పనిచేసుకోవాలి. కానీ మేమెంతో మంది అమ్మాయిలకు స్ఫూర్తి. అందుకే సవాళ్లకు వెనుకడుగు వేయను. జనవరిలో నిర్వహించిన కర్మయోగా ప్రారంభ్ కార్యక్రమంలో భాగంగా మాపై చిత్రీకరించిన వీడియోను ప్రధాని నరేంద్రమోడీ ఎదుట ప్రదర్శించారు. అబ్బాయిలకు దీటుగా అమ్మాయిలు కూడా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు. మైనింగ్‌లో మన దేశంతోపాటు విదేశాల్లోనూ అమ్మాయిలకు మంచి ఉద్యోగావకాశాలున్నాయి. ❑

# బ్రిస్క్ వాక్ చేస్తున్నారా..

**బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు** ఎలా నడుస్తున్నారన్నది చాలా ముఖ్యం. 'సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్' (సిడిసి) నిబంధన ప్రకారం నిమిషానికి 100 అడుగులు ఉండేలా బ్రిస్క్ వాక్ చేయాలి. దీన్ని కన్నా ఎక్కువ అడుగులతో బ్రిస్క్ వాక్ చేస్తే తప్పుగా బ్రిస్క్ వాకింగ్ చేస్తున్నారని గమనించుకోవాలి.



▸ నడిచేటప్పుడు చేతులను ఎక్కువగా ఊపుతూ నడుస్తుంటారు. అలా చేస్తే బ్రిస్క్ వాకింగ్ సరిగా చేయడం లేదని అర్థం. చేతులను ఎక్కువగా ఊపడం వల్ల నడక వేగం ఏమీ పెరగదు. అందుకే మీ శరీరం సెంటర్ లైన్‌ని చేతుల కదలికలు దాటకుండా చూసుకోవాలి. బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు మోచేతులను 90 డిగ్రీల పొజిషన్‌లో ఉంచాలి. చేతులను బిగదీసినట్టు ఉంచకుండా రిలాక్సింగ్‌గా ఉంచాలి.

▸ బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు నడుమును అటు ఇటు తప్పుతుంటారు. ఫాస్ట్ రన్నింగ్ చేసేటప్పుడు అలా సహజంగా జరుగుతుంది. కానీ బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు మాత్రం అలా నడుమును ఇష్టమొచ్చినట్టు అటు ఇటు ట్విస్టు చేయకూడదు.

▸ బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు తల వంచుకుని నడిస్తే అటు ఇటు ట్విస్టు చేయకూడదు.

▸ బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు వెన్నుముకను నిటారుగా ఉంచామా లేదా అన్న దానిపై దృష్టిపెట్టాలి. వీపుగూనిగా పెట్టి ముందుకు వంగుతూ నడవొద్దు.

▸ బ్రిస్క్ వాక్‌లో కాళ్ల కదలికలు కూడా ముఖ్యమే. బొటనవేళ్ల ముందుకుపడేలా అడుగులు వేయాలి. కాలుపైకి ఎత్తి ముందుకు వేస్తూ హిప్ భాగం వద్ద తొడలు ఫ్లెక్సిబుల్‌గా పెట్టుకోవాలి.

▸ ఏటవాలు ప్రాంతంలో బ్రిస్క్ వాక్ చేసేటప్పుడు పాదాలను బ్యాలెన్స్ చేసుకోవాలి. వీపు భాగం నిటారుగా ఉంచాలి. చిన్న చిన్న అడుగులు వేస్తూ నడక వేగం తగ్గించాలి. మోకాళ్లను కొద్దిగా ముందుకు వంచాలి. ఇలా చేయడం వల్ల కీళ్లపై తక్కువ ప్రభావం పడుతుంది.

బ్రిస్క్ వాకింగ్ చేసేటప్పుడు ఈ విషయాలను గుర్తు పెట్టుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. ❑

## చెలి చిట్కా

గోధుమపిండి, ఉప్పు ఒకే మోతాదులో తీసుకొని తగినంత వెనిగర్ చేర్చి మిశ్రమంలా తయారు చేయాలి. దీంతో రాగిపాత్రలు తోమితే కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑



# టిక్కా.. టిక్కా.. రుచులు

రేష్మి, తోపు, కాసుంది ముర్గ్, ముల్తానీ పనీర్.. ఇలా టిక్కాల్లో ఎన్ని వైరైటీలో! దేన్ని చూసినా నోరూరుతుంది. కానీ పెద్ద ప్రహసనంలా ఎక్కువ సమయం పడుతుందంటే.. చేసేందుకు కొంచెం వెనకాడతాం. అందుకే.. సులువుగా పూర్తయ్యే ఈ టిక్కా రకాలు చేసి ఆస్వాదించండి!

## మష్రూమ్స్‌తో..



**కావలసినవి :** యోగర్ట్-కప్పు, అల్లం వెల్లుల్లి ముద్ద - చెంచా, కాశ్మీరీ కారప్పొడి-రెండు చెంచాలు, గరం మసాలా-చెంచా, మెంతి ఆకుల పొడి-చెంచా, వెన్న-చెంచా, నిమ్మరసం-అర చెంచా, బటన్ మష్రూమ్స్-16, రెడ్ క్యాప్సికం-3, గ్రీన్ క్యాప్సికం-3, నూనె, ఉప్పు.

**తయారీ :** ముందుగా మష్రూమ్స్‌ను కడిగి సిద్ధం చేసుకోవాలి. రెడ్, గ్రీన్ క్యాప్సికం కొంచెం పెద్ద ముక్కలుగా కోసుకోవాలి. ఒక పాత్రలో యోగర్ట్, అల్లం వెల్లుల్లి ముద్ద, కాశ్మీరీ కారప్పొడి, గరం మసాలా, మెంతి ఆకుల పొడి, ఉప్పు, నిమ్మరసం, మష్రూమ్స్, క్యాప్సికం ముక్కలు వేసి బాగా కలపాలి. అరగంట నానబెట్టి.. మష్రూమ్స్, రెడ్, గ్రీన్ క్యాప్సికంలను పుల్లలకు గుచ్చిర అవెన్‌లో బేక్ చేయాలి. పది నిమిషాల తర్వాత బయటకు తీసి, బ్రష్‌తో కొంచెం వెన్న అద్దితే సరిపోతుంది. ఇవి గ్రీన్ చట్నీతో చాలా బాగుంటాయి.

## రాజ్మా గలౌటి



**కావలసినవి :...** రాజ్మా బీన్స్-కప్పు, బంగాళదుంపలు-2, బ్రెడ్ ముక్కలు-3 చెంచాలు, ఉల్లిపాయ-1, అల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా, పచ్చిమిర్చి-2, పసుపు-అర చెంచా, కాశ్మీరీ రెడ్ చిల్లీ పౌడర్-రెండు చెంచాలు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా-చెంచా చొప్పున, మిరియాల పొడి-అరచెంచా, పుదీనా ఆకులు-కొద్దిగా, కొత్తిమీర తరుగు-చారెడు, వెన్న-చెంచా, నూనె, ఉప్పు.

**తయారీ :** ముందు రోజు రాత్రి నానబెట్టిన రాజ్మా గింజలు, బంగాళదుంపలను ఉడికించాలి. రాజ్మాలో నీటిని తీసేసి గ్రైండ్ చేయాలి. బంగాళదుంపల పొట్టు తీసి మెదపాలి. కడాయిలో నూనె కాగాక.. ఉల్లిపాయ ముక్కలు, పుదీనా ఆకులు, అల్లం వెల్లుల్లి ముద్ద, పచ్చిమిర్చి ముక్కలు, ఉప్పు, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, మిరియాల పొడి, కారం-వరుసగా వేయాలి. అవి కొంచెం వేగాక గ్రైండ్ చేసిన రాజ్మా, బంగాళదుంపల ముద్ద, బ్రెడ్ ముక్కలు వెన్న వేసి రెండు నిమిషాలు సన్న సెగ మీద ఉంచి దించేయాలి. కాస్త చల్లారనిచ్చి.. కొత్తిమీర తరుగు వేసి మెత్తగా అయ్యేలా కలిపి.. ఆ మిశ్రమంతో గలౌటీలు చేసి, ప్యాన్‌లో వేయిస్తే సరిపోతుంది.

## ఇడ్లీతో..



**కావలసినవి :** ఇడ్లీ పిండి-పావు కిలో,కొత్తిమీర తరుగు-చారెడు, క్యారెట్ తురుము, సన్నగా తరిగిన బీన్స్, పచ్చి బఠాణీలు - ఒక్కో కప్పు చొప్పున, జీలకర్ర పొడి, కారం-చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా, గరంమసాలా-అరచెంచా, నూనె, ఉప్పు-తగినంత.

**తయారీ :** ఆవిరి మీద ఉడికించి తీసిన ఇడ్లీలు చల్లారాక.. చిన్న ముక్కలుగా చేసుకోవాలి. అందులో కొత్తిమీర, క్యారెట్ తురుము, బీన్స్ ముక్కలు, ఉడికించిన బఠాణీలు, కారం, ఉప్పు, పసుపు, గరంమసాలా, జీలకర్ర పొడి-వేసి బాగా కలపాలి. ఆ మిశ్రమాన్ని నిమ్మకాయ పరిమాణంలో తీసుకుని టిక్కాలుగా చేసకోవాలి. చేతులకు నూనె రాసుకుని చేస్తే.. అతుక్కోకుండా ఉంటాయి. ప్యాన్‌లో కొద్దిగా నూనె వేసి దోరగా వేయించాలి. వాటిని తిరగేసి రెండోవైపు కూడా వేయిస్తే సరి.. ఇడ్లీలు విసుగనిపించినప్పుడు ఇలా చేస్తే అంతా ఇష్టంగా తింటారు.

## పనీర్‌తో...



**కావలసినవి :** బంగాళ దుంపలు-3, పనీర్-కప్పు, పచ్చిమిర్చి-4, అల్లం వెల్లుల్లి ముద్ద-చెంచా, పసుపు-పావు చెంచా, జీలకర్ర పొడి, ఛాట్ మసాలా, ఆమ్‌చూర్, కారం-చెంచా చొప్పున, పుదీనా ఆకులు-చారెడు, కత్తిమీర తరుగు అరకప్పు, మొక్కజొన్న పిండి-అరకప్పు, నిమ్మరసం-చెంచా, నూనె, ఉప్పు.

**తయారీ :** బంగాళ దుంపలను ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో పచ్చిమిర్చి ముక్కలు, అల్లం వెల్లులి ముద్ద, పసుపేఉ, కారం, ఉప్పు, జీలకర్ర పొడి, ఆమ్‌చూర్, ఛాట్ మసాలా, పుదీనా ఆకులు, కొత్తిమీర తరుగు, మొక్కజొన్న పిండి, నిమ్మరసం వేసి బాగా కలపాలి. మిశ్రమం మృదువుగా అయ్యాక చిన్న ఉండలుగా తీసుకుని టిక్కాలు చేసి బంగారు రంగు వచ్చేదాకా రెండు వైపులా వేయిస్తే సరి. ఘుమఘుమలాడే పనీర్ టిక్కా రెడీ!

## కాశ్మీరీ పాలక్ మలై ..

**కావలసినవి :** యోగర్ట్, మలై- పావుకప్పు చొప్పున, కాశ్మీరీ కారప్పొడి-చెంచా, నిమ్మరసం-చెంచా, వెన్న-చెంచా, అల్లం వెల్లుల్లి ముద్ద, మిరియాలపొడి-అర చెంచా, పచ్చిమిర్చి-3, గరం మసాలా-పావు చెంచా, జీలకర్ర పొడి-అరచెంచా, కస్తూరి మెంతి-చెంచా, మొక్కజొన్నపిండి-చెంచా, ఉల్లిపాయ-1, క్యాప్సికం-2, పనీర్-12 క్యూబ్స్, నూనె, ఉప్పు.

**తయారీ :....** మలై, యోగర్ట్, నిమ్మరసం, అల్లం వెల్లుల్లి ముద్ద, సన్నగా తరిగిన పచ్చిమిర్చి, కాశ్మీరీ కారప్పొడి, ఉప్పు, మిరియాల పొడి, గరం మసాలా, జీలకర్ర పొడి, మెత్తగా నలిపిన కస్తూరి మెంతి, మొక్కజొన్న పిండి, వెన్న, ఉల్లి, క్యాప్సికం ముక్కలు వేసి కలపాలి. అందులో పనీర్ కూడా వేసి చితకకుండా కలిపి అరగంట పాటు నాననివ్వాలి. తర్వాత ఉల్లి, క్యాప్సికం, పనీర్.. ముక్కలను పుల్లలకు గుచ్చి ప్యాన్‌లో కొద్ది నూనెతో వేయించాలి. అంతే వహ్వా అనిపించే కాశ్మీరీ పాలక్ మలై సిద్ధం. ❑



# పెట్రోలియం జెల్లీతో..

చర్మ సంరక్షణలో భాగంగా అనేక సౌందర్య సాధనాలు వాడుతాం. అయితే పెట్రోలియం జెల్లీ రెండు మూడు రకాలుగా ఉపయోగపడుతుంది. మేకప్ తొలగించేందుకు, కనుబొమలను అందంగా మలచుకునేందుకు, పర్ఫ్యూమ్ ఎక్కువ సమయం నిలిచి ఉండేందుకు పెట్రోలియం జెల్లీని వాడవచ్చు. అదెలాగంటే..

▸ పెట్రోలియం జెల్లీ పర్ఫ్యూమ్ ప్రైమర్‌గా పనిచేస్తుంది. ఇది పర్ఫ్యూమ్ అణువులను పట్టి ఉంచి ఎక్కువ సమయం పరిమళం నిలిచి ఉండేలా చూస్తుంది. ఫ్లస్ పాయింట్ల 'చెవుల వెనుక, మెడపై భాగం, ముంజేతి) మీద కొద్ది పెట్రోలియం జెల్లీ రాసుకున్న తరువాత పర్ఫ్యూమ్ స్ప్రే చేసుకోవాలి.

▸ కళ్ల మీది నల్లటి వలయాలు పోవాలంటే కాటన్ బాల్ లేదా మేకప్ రిమూవర్ ప్యాడ్ మీద కొద్ది పెట్రోలియం జెల్లీ రాసి కళ్ల మీద 10 నిమిషాలు ఉంచాలి. దాంతో ఐషాడో కరిగి తొలగించడం సులభం అవుతుంది. అంతేకాదు కళ్ల కింద గీతలు ఏర్పడకుండా చూస్తుంది.

▸ కాటుక సరిపడా లేనప్పుడు పెట్రోలియం జెల్లీతో కనురెప్పలను అందంగా మార్చేయవచ్చు. క్యూటిప్ అంత పెట్రోలియం జెల్లీ తీసుకొని కాటుక మాదిరి కనురెప్పల మీద దిద్దుకుంటే సరి. ❑

## అంతర్వాణి

# దేవుడికి తగిన సమయాన్ని ఇస్తున్నామా?

'యెహోవా యొద్ద ఒక్క వరము అడిగితిని, దానిని నేను వెదకుచున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకును నా జీవితకాల మంతయు నేను యెహోవా మందిరములో నివసింపగోరుచున్నాను' (కీర్తన 27:4). దావీదు మహారాజు రాసిన ఈ కీర్తనలో దేవుడి మందిరంపట్ల ఆయనకున్న ఆసక్తిని, ఆరాధన భావాన్ని మనం గ్రహించవచ్చు. దావీదు ఒక రాజు. ఎన్నో బాధ్యతలు కలిగి ఉండేవి. నిత్యం ప్రజల యోగక్షేమాల్ని చూస్తూ ఉండాలి. శత్రువుల నుంచి తన దేశాన్ని, ప్రజల్ని కాపాడుకోవాలి. ఎన్నో పనుల ఒత్తిడిలు ఉంటాయి. అయినా ఇవేవీ దేవుడి ఆలయానికి వెళ్లేందుకు కానీ, ఆయనను ఆరాధించేందుకు కానీ అడ్డుగా మారలేదు. అవును నిజంగా మనం దేవుడి సన్నిధికి వెళ్లాలి, ఆయనను ఆరాధించాలి అనే దృఢమైన మనసు ఎవరికైతే ఉంటుందో వారు ఆయన సన్నిధికి పరుగులుతీస్తూ వెళ్తారు. ఎన్ని పనులున్నా, పరిస్థితులు అనుకూలించకపోయినా సరే దేవుడి సన్నిధికోసం తపిస్తుంటారు.

మనం దేవుడిని ఎంతగా ఘనపరుస్తామో దేవుడు మనల్ని అంతగా ఘనపరుస్తాడు. మనం దేవుడిపై ఎంతటి భయభక్తులు కలిగి ఉంటామో ఆయన కూడా మనపై అంతటి ఆసక్తిని చూపిస్తాడు. 'ఎవడు దీనుడై నలిగిన హృదయముగలవాడై నా మాట విని ...వణకు ...చుండు ...నో వానినే నేను దృష్టించుచు న్నాను' (యెషయా 66:2). దేవుడి కనుదృష్టి మనపై ఉండాలంటే మనం కూడా ఎప్పుడూ దీనమనసుతో దేవుడిని సేవించడం అలవర్చుకోవాలి. ఆయన వాక్యాన్ని ధ్యానించాలి.



'వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి' (అపొ 2:42). దేవుడిని విశ్వసించిన మనం నిత్యం ఈ నాలుగు విధానాల్లో ఉన్నప్పుడే మన ఆధ్యాత్మిక జీవితం బాగుంటుంది. తద్వారా దేవుడిని అన్నివిధాలుగా సేవించగలం. ప్రస్తుతం అపవాది మనల్ని దేవుడి సన్నిధిలో ఎక్కువ సమయం గడపకుండా అనేక పనుల భారాన్ని మనపై వేసి, సమయం లేనివిధంగా చేస్తున్నాడు. కాబట్టి దేవుడికి తగిన సమయాన్ని కేటాయించి, ఆయనను సేవిద్దాం. దేవుడు మనకందరికీ అట్టి కృపను దయచేయును గాక..

-పి.వాణిపుష్ప

# జైలులో ఉన్నా బుద్ధి మారని చంద్రబాబు!

**ఇంకా కోర్టులను మేనేజ్ చేయాలనే తపన -న్యాయమే అంతిమంగా గెలుపు, హైకోర్టులో చతికిలబడ్డ చంద్రబాబు -వైఎస్సార్ సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్**

ఆమదాలవలస, అక్టోబర్ 28 ప్రభాతవార్త



సుమారు 50 రోజులుగా జైలులో ఉన్న చంద్రబాబు తన వక్రబుద్ధిలో ఎటువంటి మార్పు లేదని, ఈ విషయం నిన్న హైకోర్టులో బెయిల్ పిటిషన్ విషయంలో మరోసారి బయట పడిందని చంద్రబాబు ఎల్లకాలం వ్యవస్థలను మేనేజ్ చేయలేరని అంతిమంగా న్యాయమే గెలుస్తుందని వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్ అన్నారు. శనివారం ఆమదాలవలసలో గల జగనన్న ప్రజాసేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ నిన్న హైకోర్టులో చంద్రబాబు మధ్యంతర అత్యవసర బెయిల్ పిటిషన్ జస్టిస్ జ్యోతిర్మయి దగ్గర నుంచి తప్పించాలని ఇప్పటి వరకు ఎటువంటి సంబంధం లేని జీవిఎల్ మూర్తి అన్న ఒక న్యాయవాదితో చంద్రబాబు పిటిషన్‌కు వకల్తా వేయించి విలువలకు కట్టుబడిన జస్టిస్ జ్యోతిర్మయితో నాట్ బిఫోర్ మి అని చెప్పించుకుని వెకేషన్ జడ్జీలుగా ఉన్న మిగతా ఇద్దరు జడ్జిలు అయిన జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, జస్టిస్ అడుసుమిల్లి రవీంద్రబాబు గార్ల బెంచ్‌లకు చేర్చాలనే చంద్రబాబు తపన చూస్తే చంద్రబాబు వ్యవస్థలను ఎంతలా మేనేజ్ చేయాలని చూస్తారో అర్థమవుతుందని, సుమారు 50 రోజులుగా జైలులో ఉన్న చంద్రబాబు బుద్ధిలో కనీస మార్పు కూడా రాలేదని రవికుమార్ అన్నారు. జస్టిస్ జ్యోతిర్మయి ఎవరి ముందు ఉంచాలనే విషయాన్ని చీఫ్ జస్టిస్ ముందు సోమవారం పెట్టాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశిస్తే అప్పుడు సిద్దార్థలూథ్రా, దమ్ములపాటి శ్రీనివాస్‌లు ఇప్పుడే వెకేషన్ బెంచ్ ముందే విచారించాలని పడిన తాపత్రయం చూస్తే ఇందులో దాగి ఉన్న కుట్ర కోణం అర్థమవుతుందని రవికుమార్ అన్నారు. అయినా అంతిమంగా న్యాయమే గెలుస్తుందని నిన్న హైకోర్టు ఉదంతంతో నిరూపణ జరిగిందని రవికుమార్ అన్నారు. వ్యవస్థలో ఇంకా ఎంత మంది చంద్రబాబు కోవర్టులు ఉన్నార ఇక చంద్రబాబు పప్పులు ఉడకవని, చంద్రబాబు తన శేష జీవితాన్ని ఇక జైలులోనే గడపాల్సి ఉంటుందని చింతాడ రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కెప్టెన్ పైడి రామారావు, అన్నెపు కృష్ణ, రామ్మోహన్, రాజశేఖర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# రూ.5వేలు ఆర్థికసాయం

ఆమదాలవలస, అక్టోబర్ 28 ప్రభాతవార్త

ఆమదాలవలస పట్టణంలో 17వ వార్డు పూజారిపేటకు చెందిన నాయుడు సత్యన్నారాయణ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వృత్తిపరంగా ట్రైలర్‌గా పని చేస్తున్న సత్యన్నారాయణ కుటుంబానికి ఎటువంటి ఆధారం లేకపోవడంతో తల్లి రాములమ్మకు కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిగురుపల్లి చిన్ను, ఎస్ఎస్‌టి ఆధ్వర్యంలో 5వేల రూపాయలు పౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హరనాథ్, అశోక్, రాజేష్, రామారావు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ రహదారుల అభివృద్ధికి కృషి

**అభివృద్ధి, సంక్షేమం దేశానికే ఆదర్శం :ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం**

ఆమదాలవలస, అక్టోబర్ 28 ప్రభాతవార్త



నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రోడ్ల కనెక్టివిటీ పెంచడం ద్వారా ప్రజారవాణా అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం శ్రీకాకుళం పాలకొండ ప్రధాన రహదారి రాగోలు నుంచి తొగరాం వరకు సుమారు పది కిలోమీటర్ల ఆర్అండ్‌బి రహదారి నిర్మాణం కొరకు సుమారు మూడు కోట్ల 25లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి పర్చుటకు బీటీ రహదారి పనులు ప్రారంభోత్సవానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయి రహదారులు అభివృద్ధి కల్పనకు కట్టుబడి ఉన్నానని తెలిపారు. వృద్ధులకు పింఛన్లు, పేదలకు రేషన్ తదితర అన్ని సంక్షేమ ఫలాలను ప్రజల ముంగిటకు తీసుకు వచ్చిన ఏకైక సిఎం జగన్ అని పునరుద్ఘాటించారు. కుల, మత, ప్రాంతీయ విభేదాలకు తావు లేకుండా అవినీతి రహిత పారదర్శకంగా సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. యువతకు ఉపాధి కల్పన, రైతు భరోసా, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, జగనన్న విద్యాదీవెన, విద్యాకానుక, అమ్మఒడి, మత్స్యకార భరోసా, కాపునేస్తం, అగ్రకులాల్లోని పేదలకు ప్రత్యేక కార్పోరేషన్ల ద్వారా అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశానికే తలమానికంగా నిలిచిందన్నారు. ప్రజల్లో తన స్థానాన్ని మరింత పదిలపర్చుకుని ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా ఎంతో నిర్భరంగా పాలన సాగిస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నవరత్నాల పథకాలు అమలు పరుస్తూ ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరిస్తానంటూ ఇచ్చిన భరోసా అనుగుణంగా పెద్దఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం, ఎంపీపీ ప్రతినిధి తమ్మినేని శ్రీరామ్మూర్తి, జెడ్పీటీసీ బెండి గోవిందరావు, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, అక్కివరం సర్పంచ్ ప్రతినిధి గురుగుబెల్లి నీలారావు, కొత్తవలస ఎంపీటీసీ ప్రతినిధి కోటికుప్పల సన్యాసిరావు, ఆర్అండ్‌బి డీఈ జగన్నాధరావు, పంచాయతీ కార్యదర్శి సీపాన హరీష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఫాస్టర్స్ కాలనీ ఏర్పాటు చేయండి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త



నియోజకవర్గంలో ఫాస్టర్స్ కాలనీ ఏర్పాటు చేయాలని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ప్రత్తి ఆశీష్ చెప్పారు. ఈ మేరకు కార్యాలయంలో నియోజకవర్గ ఫాస్టర్ల సమావేశం జరిగింది. స్మశానవాటికలు, బోరివెల్ నిర్మాణాలు కావాలని కోరారు. ప్రభుత్వం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. జిల్లాలో ఉన్న చర్చిలకు ప్రభుత్వం ద్వారా ఎన్నో నిధులను సద్వినియోగం చేయాలని అన్ని పార్టీల నాయకులు సామాజిక న్యాయం చేయాలని చెప్పారు. క్రైస్తవులంతా ఐకమత్యంగా ఉండి పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన ఎంపాల్, సాలెం, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి పుల్లెల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# 70 మందికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ పంపిణీ

ఇచ్ఛాపురం, అక్టోబర్ 28 ప్రభాతవార్త



మండలం మున్సిపాలిటీ పరిధిలో 70 మందికి ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసినట్టు బిజెపి ఆసిపల్లి నియోజకవర్గ కన్వీనర్ బుద్దాల నిర్మలరెడ్డి చెప్పారు. ఈ మేరకు స్థానిక ఇండేన్ వెంకట సిద్ధభైరవ గ్యాస్ ఏజెన్సీ వద్ద గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేశారు. నిరుపేద బీపీఎల్ కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో రామ్మూర్తి, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సురక్ష అందరికీ రక్ష

సోంపేట, అక్టోబర్ 28 ప్రభాతవార్త



మండలం జింకిభద్ర పంచాయతీ పరిధిలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని డాక్టర్ల ఇచ్చిన సలహాలు మేరకు ఉండాలని, అలానే ఇంటి వద్దనే సంపూర్ణ ఆరోగ్యం అందించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రారంభించారని ప్రతి కుటుంబం అనారోగ్యం బారిన పడకుండా చూడడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అని తెలిపారు. అనంతరం అంగన్వాడీ సభ్యులు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్ ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసు, ఎంపీటీసీ ప్రతినిధి తిరుపతి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి బైపల్లి రామారావు, వార్డు మెంబర్లు, వాలంటీర్లు, కన్వీనర్లు, గృహసారథులు, వాసుపల్లి కేశవరావు, బైపల్లి కామయ్య, ముఖ్య నాయకులు, పంచాయతీ కార్యదర్శి సునీల్, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

# నవంబర్ 10న చెకుముకి సైన్స్ ప్రతిభ పరీక్ష

సంతబొమ్మాళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో పాఠశాల స్థాయిలో ఈ నెల 10న చెకుముకి సైన్స్ ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రికను సంతబొమ్మాళిలో మండల విద్యాశాఖ అధికారి డి.అర్జునుడు శనివారం ఆవిష్కరించారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 10న మండలస్థాయిలో నవంబర్ 30న, జిల్లా స్థాయిలో డిసెంబర్ 17న రాష్ట్ర స్థాయిలో 27 మరియు 28 జనవరి 2024 తేదీల్లో ఈ ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు తెలిపారు.



# నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

**సేవానిరతిని చాటుకున్న పొట్నూరు కుటుంబం**

వీరఘట్టం, అక్టోబర్ 28 ప్రభాతవార్త

నిరుపేదలకు అండగా మేమున్నామంటూ ముందుకు వచ్చి నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసి తమ సేవానిరతిని చాటుకున్నారు. పొట్నూరు కుటుంబ సభ్యులు మండలంలోని తెట్టంగి గ్రామానికి చెందిన ఎఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు తనయుడు పొట్నూరు ముఖేష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం గ్రామంలోని నిరుపేద వృద్ధులకు 150 దుప్పట్లును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సభకు హాజరైన గ్రామ పెద్దలు మాట్లాడుతూ లక్ష్మణరావు గ్రామ అభివృద్ధితో పాటు నిరుపేదలకు అండగా ఉంటూ ఊరికి ఉపకారిగా మారారని వారంతా కొనియాడారు. అయితే ఆయన తనయుడు మృతి తీరని లోటని ఆయనకు ఎప్పుడు, ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఆయనతోనే గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి సతివాడ, చిన్నంనాయుడు, సర్పంచ్ పొటూ న్రు పరిశినాయుడు, సర్పంచ్ ప్రతినిధి అలజంగి జలియ గ్రామపెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యోగ పోటీలకు మందరాడ విద్యార్థులు ఎంపిక

సంతకవిటి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



మండలంలో మందరాడ గ్రామంలో యోగ పోటీలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి పి.నిహారిక 9వ తరగతి విద్యార్థి ఎం.స్వాతి, 10వ తరగతి విద్యార్థి కె.మోహిని ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రవిశంకర్ తెలిపారు. సెప్టెంబర్ 27 శ్రీకాకుళం జిల్లాస్థాయిలో జరిగిన యోగా పోటీలో ఎంపికై నవంబర్ 1 నుంచి నవంబర్ 3 వరకు పశ్చిమగోదావరిలో జరుగు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు యోగా ఉపాధ్యాయులు పి.అనంత్, ఎం.మార్కండేయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.జాఫర్, పి.సింహాచలం తెలిపారు.

# వెంకటేశ్వర వేక్స్‌పై కార్‌తో టర్టిల్ వాక్స్ ఇండియా ఎంఓయు

సరుబుజ్జిలి, అక్టోబర్ 28 ప్రభాతవార్త

టర్టిల్ వేక్స్ ఇంక్ అవార్డు గెలుచుకున్న చికాగోకు చెందిన కార్‌కేర్ కంపెనీ శ్రీ వెంకటేశ్వర వేక్స్‌పై కార్ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళంలో మరో కో-బ్రాండెడ్ కార్-కేర్ స్టూడియోను ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. శ్రీకాకుళంలోని పెద్దపాడు రోడ్డు, వీరన్నషెడ్ దగ్గర అల్ట్రా ఆధునిక ట్యూట్లి వ్యాక్స్ డిటైలింగ్ టెక్నాలజీలు మరియు అధిక అర్హత కలిగిన శిక్షణ పొందిన సేవా సిబ్బందితో ట్యూట్లి వ్యాక్స్ కార్ కేర్ స్టూడియో కార్ అందుబాటులో తీసుకొచ్చారు. ఔత్సాహికుల వ్యక్తిగతీకరించిన అభిరుచికి అనుగుణంగా ప్రత్యేకంగా రూపొందించబడిన కార్ డిటైలింగ్ సర్వీసుల ఉత్పత్తుల యొక్కల విస్తృతశ్రేణిని అందిస్తుందని టర్టిల్ వాక్స్ కార్ కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సాజన్ మురళి వురవంగర చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కార్ కేర్ పట్ల పెరుగుతున్న ఆసక్తి గమనిచి శ్రీకాకుళంలో ఇక్కడ మరొక కార్‌కేర్ స్టూడియోను ప్రారంభించాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.

# ఈ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించండి : ఎంపీని కోరిన ప్రజాప్రతినిధులు

సంతబొమ్మాళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మరువాడ మేఘవరం పంచాయతీలలోని వరి పంట వర్షాభావ పరిస్థితులకు తీవ్రంగా నష్టం వాటిల్లింది. అందుకే మా ప్రాంతాలను కరువు ప్రాంతంగా ప్రకటించాలని శ్రీకాకుళం ఎంపి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకి పలువురు ప్రజా ప్రతినిధులు కోరారు. శనివారం బోరుభద్ర గ్రామానికి వచ్చిన శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడును పంట నష్టం వివరాలను మరువాడ సర్పంచ్ ప్రతినిధి సూరాడ దాసురాజు వివరించారు. ఇంతకు మునుపు అధికారులకు వివరించినా స్పందన లేదని కావున కరువు మండలంగా సంతబొమ్మాళిని గుర్తించే విధంగా కృషి చేయాలని కనీసం మరువాడ, మేఘవరం పంచాయతీలనైనా కరువు ప్రాంతాలుగా ప్రకటించాలని కోరారు. రాష్ట్రం మొత్తం వ్యవసాయంతో నష్టపోయిందని, ప్రత్యేక దృష్టి సారించి ఆదుకోవడానికి కృషి చేస్తానని ఎంపి దాసురాజుకు హామీ ఇచ్చారు. మాజీ ఎంపీపీ ధర్మార్జునరెడ్డి, మాజీ నీటి సంఘ అధ్యక్షులు కర్రి రామిరెడ్డి, సూరాడ ధనరాజు, వారధి చంటి, టీడీపీ నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్న లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు

పాతపట్నం, అక్టోబర్ 28 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం జగనన్న ఆరోగ్య సురక్షలో శ్రీకాకుళం జిల్లా వైఎస్సార్‌సీపీ కోశాధికారి లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసి వరప్రసాదరావు పెషెంట్లతో మాట్లాడుతూ వైద్యం బాగా అందిస్తున్నారా లేదా అని అలాగే నాణ్యమైన మందులు ఉచితంగా అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు ఉచితంగా వైద్యం అందడం చాలా గొప్ప విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు మజ్జి భుజంగరావు, సర్పంచ్‌లు తెంబూరు సర్పంచ్ బెనియా వెంకటరమణ, పెద్దలక్ష్మీపురం సర్పంచ్ అన్నెపు ఉమామహేశ్వరరావు, పెద్దసరియాపల్లి సర్పంచ్ రోణంకి అన్నారావు, యర్ర ఈశ్వరరావు, కోయిల సంజీవరావు, డోల ఆనందరావు, అగతముడి నాగేశ్వరరావు, కలమట తిరుపతిరావు, ఇసై ప్రశాంత్‌కుమార్, బూడిద రఘు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాన కుటుంబాన్ని పరామర్శించిన లోతుగెడ్డ

పాతపట్నం, అక్టోబర్ 28 ప్రభాతవార్త



ధర్మాన హిమగిరి నాయుడు ఇటీవల ఆకస్మికంగా మరణించిన కారణంగా ఆ కుటుంబ సభ్యులను లోతుగెడ్డ తులసివరప్రసాదరావు పరామర్శించారు. ఆ కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కోయిలాపు సంజీవరావు, మజ్జి భుజంగరావు, పీడీ మాస్టారు, డోల ఆనందరావు, అగతముడి నాగేశ్వరరావు, కలమట తిరుపతిరావు, ఇసై ప్రశాంత్‌కుమార్, బూడిద రఘు, తదితరులు పాల్గొన్నారు.

# పంట చేతికి అందాలని గ్రామదేవతకు పూజలు

బూర్జ, అక్టోబర్ 28 ప్రభాతవార్త



మండలంలోని ఉప్పినవలస గ్రామంలో గ్రామస్తులందరూ ఒకటై ఊరేగింపుగా వెళ్లి గ్రామదేవతకు పత్రికొమ్మల పండగను శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో పండించిన వరి పంటకు ఎటువంటి తెగుళ్లు రాకుండా అతివృష్టి, అనావృష్టి తుపాన్లు, అగ్నిప్రమాదాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు వలన ఎటువంటి నష్టం వాటిల్లకుండా ఉండాలని రైతులందరూ ఒకే చోటుకు చేరి ప్రతి ఏడాది గౌరిపౌర్ణమి రోజు పత్రికొమ్మలు వేసి కోళ్లు, గొర్రెలు, చీరలతో మొక్కులు చెల్లించుకుని పసుపు, కుంకాలు, కలసాలతో ముగ్రాట్లు పోసి మొక్కులు చెల్లించుకుని గ్రామ దేవతకు పూజలు చేశారు. అనంతరం ఆ కొమ్మలను పంట పొలాల్లో పాతిపెట్టి అధిక దిగుబడులు సాధించాలని దేవున్ని ప్రార్థించారు.

# జగనన్న ఆరోగ్య సురక్షలో పాల్గొన్న రోగులు

సారవకోట, అక్టోబర్ 28 ప్రభాతవార్త

బద్రి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపు శనివారం నిర్వహించగా బైదలాపురం, బద్రి గ్రామ ప్రజలు వైద్యులు వద్దకు వచ్చి వైద్య సేవలు వినియోగించుకున్నారు. స్పెషలిస్ట్ వైద్యులు ఎస్.ఎస్.ఎన్ పార్వతి ఎంఎస్ ఆప్తమాలజిస్ట్ హాజరయ్యారు. మరో స్పెషలిస్ట్ వైద్యులు రావల్సి ఉండగా సమాచారం అందనందున హాజరు కాలేదు. స్థానిక వైద్యులు సౌమ్య, సుశ్మితలు పాల్గొన్నారు. స్థానిక నాయకులు నక్క తులసీదాసు, మెండ సూర్యనారాయణ, మద్ది అప్పన్న ఎంపిడిఓ రాంబాబు పాల్గొన్నారు.



**పాతపట్నం మండలం, లాబర గ్రామంలో ఇటీవల మరణించిన ధర్మాన హిమగిరి నాయుడు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపిన పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకులు సలాన మోహనరావు.**
**ప్రభాతవార్త-పాతపట్నం**

శ్రీకాకుళం వార్త
25 Glorious years



# జగనన్న పాలనకు ప్రజాదరణ : స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ, అక్టోబర్ 28 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంచి ప్రజాదరణ లభిస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. శనివారం బూర్జ మండలం వావాం గువ్వపేట గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి స్పీకర్ హాజరయ్యారు. ఆయనకు ఆయా గ్రామాల్లో హారతులు ఇచ్చి ఆహ్వానించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎంతో ధృఢ సంకల్పంతో రాష్ట్రాభివృద్ధి కోసం కులాలు, మతాలు, వర్గాలు, ప్రాంతాలు, రాజకీయాలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలైన నవరత్నాలతో ప్రజల్లో జగన్‌పై నమ్మకం పెరిగిందన్నారు. తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న పల్లెల్లో ఇంటింటికి కొళాయిల ద్వారా స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్న ఘనత జగనన్నకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర టిట్కో డైరెక్టర్ కండాపు గోవిందరావు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు బగాది నారాయణమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఎంపీటీసీ గుమ్మడి రాంబాబు, సర్పంచ్ గొల్వి మంజుల, ఈఓఆర్‌డి విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి వి.రాజేశ్వరరావు, వైఎస్ఆర్ సీపీ నాయకులు బొడ్డేపల్లి నాగరాజు, మజ్జి నరసింగరావు, జగన్, నాయుడు, పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు వినియోగించుకోవాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు వినియోగించుకోవాలని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి రాష్ట్ర కళింగ కార్పోరేషన్ చైర్మన్ పేరాడ తిలక్‌లు అన్నారు. మండలంలోని గంగరాం గ్రామ సచివాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఆరోగ్య పరీక్షలు, మందులు ప్రజలకు ఉచితంగా అందివ్వడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రిని వైఎస్సార్ సీపీని ప్రజలంతా ఆదరించాలని వారు కోరారు. ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావులు మాట్లాడుతూ పల్లె ముందుకే స్పెషలిస్ట్ వైద్యులు అందుబాటులోకి రావడం సంతోషకర విషయమన్నారు. అనంతరం వైద్యులు అందజేస్తున్న వైద్య సేవలు ఐసిడిఎస్ సిబ్బంది అందజేస్తున్న పౌష్టికాహారాన్ని వారంతా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పేడాడ జ్యోత్స్న వెంకటరావు, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ సంపతి రావు హేమసుందరరాజు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజు, యలమంచిలి పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి కవిటి రామరాజు, ఎంపీడీఓ కె.ఫణేంద్రకుమార్, ఉప తహశీల్దార్ ఆర్.మధు, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నవారిలో ఉన్నారు.

# 35 సం.గా చెకుముకి సైన్స్ ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తున్నాం

కోటబొమ్మాళి,అక్టోబర్ 28 ప్రభాతవార్త



గత 35 సంవత్సరాలుగా చెకుముకి సైన్స్ పరీక్షలు నిర్వహిస్తున్నామని జెవివి జిల్లా అధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు అన్నారు. 8, 9, 10 తరగతుల విద్యార్థులచే పరీక్ష నిర్వహించి శాస్త్రీయ ధృక్పదాన్ని కలిగించవల్సిందిగా ప్రధానోపాధ్యాయులను కోరడమైందన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించు చెకుముకి సంబరాల గోడపత్రికను స్థానిక విద్యాశాఖ కార్యాలయం వద్ద ఎంఈఓలు సంపతిరావు అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్‌లు శనివారం గోడపత్రికలను ఆవిష్కరించారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 10న మండలస్థాయిలో నవంబర్ 30న, డిసెంబర్ 17న జిల్లాస్థాయిలో జనవరి 2024 27, 28 తేదీల్లో రాష్ట్రస్థాయిలో ఈ ప్రతిభ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.వి.వి.నాయుకులు సామ సంజీవరావు, ఆర్.నీలకంఠేశ్వరరావు, తంగి రమణమూర్తి, డి.గణపతిరావు, జి.నారాయణరావులు అన్నారు.

# చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు రావాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు రావాలని కోరుతూ మండలం కొత్తపల్లి గ్రామంలోని రాధాకృష్ణ దేవాలయంలో ఆ పంచాయతీ మాజీ సర్పంచ్ ప్రతినిధి సిమ్మ సింహాచలం ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కక్ష సాధింపులో భాగంగా అక్రమంగా అరెస్ట్ చేసి తన ఆరోగ్య పరిస్థితులు ఇబ్బందిగా ఉన్నా ప్రభుత్వం పట్టించుకోకుండా వేధింపులు కొనసాగు కారణంగా వారి ఆరోగ్యం మెరుగుపడాలని ఈ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# కొత్తమ్మతల్లి ఆలయంలో సుందరాకాండ పారాయణంలు


కోటబొమ్మాళి, అక్టోబర్ 28 ప్రభాతవార్త



కోటబొమ్మాళి కొత్తమ్మతల్లి ఆలయంలో ఈఓ వాకచర్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో గంటా జగన్నాధం నాయుడు విశాఖపట్నం వారిచే శనివారం సుందర కాండ పారాయణంలు నిర్వహించారు. దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలపై ధర్మ ప్రచార వారోత్సవంలో భాగంగా చివరిరోజున సాయంకాలం ఈ కార్యక్రమం చేపట్టారు. భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బోయిన మాధవి కృష్ణారావు, భక్తులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# ఆధ్యాత్మికతకు అలవాటు పడాలి

సారవకోట, అక్టోబర్ 28 ప్రభాతవార్త



కిన్నెరవాడ శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో ప్రతి నెల పౌర్ణమినాడు ఆధ్యాత్మిక సత్సంగం ఆలయ అర్చకులు కొరపాక సిద్ధయ్యస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. సోమవారం ఆధ్యాత్మిక గురువులు ఈ సత్సంగ సభలో పాల్గొని ప్రతి వ్యక్తి మంచిని కోరుకుని చెడును దూరం చేసి ఆధ్యాత్మిక దైవ చింతనకు అలవాటుపడితే అందరూ బాగుంటారని ప్రసంగించారు. పార్వతీపురం నుంచి కె.రామ్మోహనరావు, పాలకొండ నుంచి పి.అప్పలాచారిస్వామి, విశ్రాంత సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వై.గురన్న మాస్టారు బుడితి బోయిన వెంకట రమణ సారవకోట జాడి మోహనరావు, హెచ్.శ్రీరామదాసు, వి.ఆదినారాయణ, కె.తవుడు, కొప్పలపేట ఆధ్యాత్మిక భక్తులు పాల్గొన్నారు.

# ఐటిడిఎలో వాల్మీకి జయంతి

సీతంపేట,అక్టోబర్ 28 ప్రభాతవార్త



ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఎంతో ఘణంగా నిర్వహించారు. శనివారం కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి ఐటిడిఎ ఏపీవో రోస్‌రెడ్డి పూల మాలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం వాల్మీకి జీవితచరిత్ర గూర్చి పలువురు వక్తలు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో డిడి మంగవేణి,ఏటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు,ఏఎంఓ కోటిబాబు,జీసిడివో రాములమ్మ,ప్రధానోపాధ్యాయులు సుబ్బారావు,చందర్రావు,సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

29-10Pg10exV:Layout 1 1/1/02 6:32 AM Page 1



# పోరాడి ఓడిన న్యూజిలాండ్



## ఉత్కంఠ పోరులో 5పరుగుల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు

**ధర్మశాల:** వన్డేప్రపంచకప్‌లో భాగంగాన్యూజిలాండ్‌తో జరిగిన ఉత్కంఠ పోరులో ఆస్ట్రేలియా ఐదు పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అసీస్‌జట్టు 49.2ఓవర్లలో 388పరుగులకు ఆలౌటైంది. ఈలక్ష్యచేధనలో కివీస్ నిర్ణీత 50ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 383 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర (108: 82బంతుల్లో 8ఫోర్లు, 5సిక్స్‌లు ) సెంచరీ వృధా అయ్యింది. డారిల్ మిచెల్ (54: 51బంతుల్లో 6ఫోరున్ల ,1సిక్స్)తో ఆఫ్‌సెంచరీ చేశాడు.
చివర్లో జేమ్స్ నీషమ్ (58: 39బంతుల్లో 3ఫోర్లు, 3సిక్స్‌లు ) దూకుడుగా ఆడినా జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయారు. దేవాన్ కాన్వే (28), విల్‌యంగ్ (32), టామ్ లేథమ్ (21), గ్లెన్ పిలిప్స్ (12) మిచెల్ శాంట్నర్ (17) భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. అస్ట్రేలియా బోలర్లలో ఆడమ్ జంపా 3, హేజిల్‌వుడ్ 2, కమిన్స్ 2, మ్యాక్స్‌వెల్ ఒకవికెట్ తీశారు. అసీజ్‌కు ఇది వరుసగా నాల్గోవ విజయం కాగా .న్యూజిలాండ్‌కు రెండో ఓటమి.
అంతకుముందు బ్యాటింగ్ చేసిన అసీస్‌జట్టులో ఓపెనర్ ట్రావిస్‌హెడ్ (109: 67బంతుల్లో 10ఫోర్లు ,7సిక్సులు) సెంచరీ సాధించాడు. కేవలం 59బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి వేగవతంమైన సెంచరీ చేసిన ఓపెనర్‌గా రికార్డు సృష్టించాడు. డేవిడ్ వార్నర్ (81: 65బంతుల్లో 5ఫోర్లు, 6సిక్స్‌లు )మరోసారి కీలక ఇన్నింగ్స్ ఆడారు. వీరిద్దరూ కలిసి మొదటివికెట్‌కు 175 పరుగులు జోడించారు.
అయితే కివీస్ బౌలర్లు పుంచుకుని వికెట్లు తీయడంతో అసీస్ ఇన్నింగ్స్ కాస్త నెమ్మదించింది. కానీ చివర్లో గ్లెన్ మ్యాక్స్‌వెల్ (41: 24బంతుల్లో 5ఫోర్లు ,2సిక్స్‌లు), కెప్టెన్ ప్యాట్ కమిన్స్ (37: 14బంతుల్లో 2ఫోర్లు, 4సిక్సులు )దూకుడుగా ఆడారు. ఇంగ్లీష్ (38), మిచెల్ మార్ష్ (36) పర్వాలేదనిపించారు. స్టీవ్ స్మిత్ (18), మార్నస్ లబుషేన్ (18) విఫలమయ్యారు. కివీస్‌బౌలర్ల లో బౌల్ట్ 3, గ్లెన్ పిలిప్స్ 3, మిచెల్ శాంట్నర్ 2, మ్యాట్ హెన్రీ, జేమ్స్ నీషమ్ చెరో వికెట్ తీశారు.



## నేడు ఇంగ్లాండ్‌తో భారత్ ఢీ

### లక్నో వేదికగా 2గంటలకు మ్యాచ్ ప్రారంభం

**లక్నో:** 2023 వరల్డ్‌కప్‌లో టీంఇండియా దూసుకుపోతుంది. అడిన 5మ్యాచ్‌లల్లో అన్నింటిలోనూ గెలిచి విజయకేతనం ఎగురవేసింది. ఇక తర్వాతి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్స్ ఇంగ్లాడ్‌తో నేడు తలపడనుంది. లక్నోవేదికగా మధ్నాహ్నం 2గంటల నుంచి ఈమ్యాచ్ జరగనుంది. ఓటమి ఎరుగకుండా తన ఫామ్‌ను కొనసాగిస్తున్న చేస్తున్న టీమిండియా ఇంగ్లాండ్‌పై గెలుపుకోసం కన్నేసింది. వరోవైపు భారత్‌పై గెలిచి తమసత్తానిరూపించుకోవాలని ఇంగ్లాండ్ భావిస్తుంది. ఇదిలా ఉంటే ..గాయం కారణంగా ఈమ్యాచ్‌కు కూడా టీమిండియా ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యా దూరమయ్యాడు. దీంతో ఆతని స్థానంలో సూర్యకుమార్‌ను ఆడించాలనే ఆలోచనతో టీంమేనెజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే .న్యూజిలాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సూర్య ఏమాత్రం ప్రభావం చూపలేదు. అయితే ఇంగ్లాండ్‌తో మ్యాచ్‌లో టీంఇండియా ఒకేమార్పుతో బరిలోకి దిగనున్నట్లు సమాచారం. మహ్మద్‌సిరాజ్ ఆడే అవకాశాలు లేకపోవడం..లోక్నోలో స్పిన్‌కు ఎక్కువగా అనుకూలం ఉండటం కారణంగా అతని స్థానంలో వెటరన్ స్పిన్నర్ రవించంద్రన్ అశ్వన్‌ను ఆడించనున్నట్లు తెలుస్తుంది.

## ప్రపంచకప్‌లో మరో సంచలనం

### బంగ్లాదేశ్‌పై నెదర్లాండ్స్ గెలుపు

### 87 పరుగుల తేడాతో ఘనవిజయం



**కలకత్తా:** భారత్ వేదికగా జరుగుతన్న వన్డే ప్రపంచకప్ సంచలనాలకు నెలవుగా మారింది. ఈమెగా టోర్నిలో నెదర్లాండ్స్ మరోజట్టుకు షాకిచ్చింది. మొన్న సౌతాఫ్రికాను ఓడించిన నెదర్లాండ్ నేడు బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. శనివారం కోల్‌కతాలోని ఈడెన్‌గార్డెన్స్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 87పరుగుల తేడాతో విజయం సాధించింది. 230 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ జట్టు 42.2 ఓవర్లలో 142పరుగులకు ఆలౌటైంది. బంగ్లా బ్యాటర్లలో మెహిదీ హసన్ మిరాజ్ (35: 40బంతుల్లో 5ఫోర్లు, 1సిక్స్ )ఫర్వాలేదనిపిచ్చాడు. మమ్మాదుల్లా (20), ముస్తాఫిజుర్ రెహమాన్ (20), మహేదీ హసన్ (17), తాంజిద్ హసన్ (15) రెండు అంకెల స్కోరు సాధించారు. లిటన్‌దాస్ (3), నజ్ముల్ హుస్సేన్ శాంటో (9), కెప్టెన్ షకీబ్ అల్ హసన్ (5), ముష్ఫికర్ రహీమ్ (1)లు విఫలం కావడంతో బంగ్లాదేశ్‌జట్టుకు ఓటమి తప్పలేదు. నెదర్లాండ్స్ బౌలర్లలో పాల్‌వాన్ మీకెరెన్ నాలుగు వికెట్లు తీశాడు. బాస్‌లీడే రెండు వికెట్లు పడగొట్టాడు. లోగాన్ వాన్‌బీక్, అర్యన్ దత్, కోలిన్ అకెర్మాన్ తలా ఒక వికెట్ తీశారు.

**రాణించిన కెప్టెన్ స్కాట్‌ఎడ్వర్డ్స్...**

టాస్‌గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ నిర్ణీత 50ఓవర్లలో 229 పరుగులలకు అలౌటైంది. కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (68: 89బంతులోన్ల 6ఫోర్లు)తో హాఫ్ సెంచరీ చేశాడు. వెస్లి బరేసి 41, సిబ్రాండ్ ఎంగెల్‌బ్రెచ్ట్ 35, లోగాన్‌వాన్ బీక్ 23పరుగులు చేశారు. అయితే నెదర్లాండ్ బ్యాటింగ్ మొదట్లో స్వల్ప వ్యవధిలోనే రెండు షాకులు తగిలాయి. 4పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈదశలో అకెర్మాన్ (15)తో జట్టుకట్టిన బరేసి నిలకడగా ఆడి ఇన్నింగ్ చక్కదిద్దాడు. ఈక్రమంలో హాఫ్‌సెంచరీ దిశగా సాగుతున్న బరేసిని ముఫ్తాఫిజుర్ పెవిలియన్‌కు పంపాడు. తరువాతి ఓవర్‌లోనే షకీబ్‌బౌలింగ్‌లో అకెర్మాన్ ఔటయ్యాడు. బంగ్లాదేశ్ బౌలర్లలో ముస్తాఫిజుర్ రెహమాన్, షోరిఫుల్ ఇస్లాం, మహేదీ హసన్, తస్కిన్ అహ్మద్‌లు తలా రెండు వికెట్లు తీశారు. కెప్టెన్ షకీబ్ ఓవికట్ పగగొట్టాడు.

## 'మాకు రూ.20 కోట్లు ఇవ్వకుంటే చంపేస్తాం'..

### ముఖేష్ అంబానీకి మరోసారి బెదిరింపులు



**ముంబై, అక్టోబరు 28:** ప్రముఖ పారిశ్రామికవేత్త, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీకి మరోసారి బెదిరింపులు రావడం కలకలం రేపింది. అంబానీ కంపెనీకి చెందిన ఓ ఇ-మెయిల్ ఐడికి గుర్తుతెలియని వ్యక్తి నుంచి బెదిరింపు మెయిల్ వచ్చింది. 'మా దగ్గర మంచి షూటర్లున్నారు. రూ.20కోట్లు ఇవ్వకపోతే చంపేస్తాం' అని ఆ మెయిల్‌లో ఆగంతకులు బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో, ముఖేష్ అంబానీ సెక్యూరిటీ ఇన్‌ఛార్జ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన ముంబై గాయ్‌దేవీ పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టారు. షాదాబ్ ఖాన్ అనే వ్యక్తి నుంచి ఆ బెదిరింపు మెయిల్ వచ్చినట్లు గుర్తించారు. అతడి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గతేడాది కూడా అంబానీ కుటుంబానికి ఇలాంటి బెదిరింపులు వచ్చిన విషయం విదితమే. 2022 ఆగస్టు 15వ తేదీన ఓ వ్యక్తి రిలయన్స్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న హార్‌కిసాన్ దాస్ ఆసుపత్రికి బెదిరింపు ఫోన్ వచ్చింది. ఆసుపత్రిని పేల్చేస్తామని, అంబానీ కుటుంబాన్ని చంపేస్తామని నిందితుడు బెదిరించాడు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. 2021లో అంబానీ నివాసం ఆంటిలియా సమీపంలో పేలుడు పదార్థాలతో కూడిన ఓ స్కార్పియో కారును నిలిపి ఉంచడం సంచలనం సృష్టించిన విషయం విదితమే. ఈ ఘటన జరిగిన వారం రోజులకే స్కార్పియో యజమాని మన్‌సుఖ్ హీరేన్ అనుమానాస్పద రీతిలో చనిపోయారు. ఈ కేసులను తొలుత ఇన్‌స్పెక్టర్ సచిన్ వాజే దర్యాప్తు చేపట్టగా, తర్వాత ఆయనే ప్రధాన సూత్రధారిగా తేలడం విశేషం. దీంతో ఎన్ఐఎ అధికారులు ఆయనను అరెస్టు చేశారు. ఈ ఘటన తర్వాత నుంచి ముఖేష్ అంబానీ, ఆయన కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వమే భద్రత కల్పిస్తోంది.

## ఐపిఒకు 'హోసనా కన్జుమర్' లిమిటెడ్




**ముంబై, అక్టోబరు 28:** ఇటీవల వరుస ఐపిఒలకు కొద్దిగా విరామం వచ్చింది. అయితే ఈ గ్యాప్ తర్వాత మార్కెట్లోకి కొత్త కంపెనీ ఐపిఒ ఈ నెలలో ప్రారంభం అవుతోంది. చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్ల కన్ను ఇప్పుడు దీనిపై పడింది. వినియోగదారులకు నేరుగా ఉత్పత్తులను విక్రయించే మామాఎర్త్ మాతృ సంస్థ హోసనా కన్జుమర్ లిమిటెడ్ తన ఐపిఒతో ఈ నెల మార్కెట్లోకి వచ్చేస్తోంది. రిటైల్ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం ఈ ఐపిఒ అక్టోబరు 31న తెరవబడుతోంది. నవంబరు 2న ఐపిఒ క్లోజ్ అవుతున్నప్పటికీ అక్టోబరు 30న యాంకర్ ఇన్వెస్టర్ల కోసం తెరవబడనున్నట్లు సెబి ఫైలింగ్స్ ప్రకారం వెల్లడైంది. ఈ ఐపిఒలో రూ.365 కోట్ల విలువైన ఈక్విటీ షేర్ల ప్రైస్ ఇష్యూ ఉంటుందని కంపెనీ వెల్లడించింది. ఇదే క్రమంలో 41.25 మిలియన్ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ఇది గతంలో విక్రయించాలనుకున్న 46.82 మిలియన్ షేర్ల కంటే తక్కువ కావడం విశేషం. ఐపిఒ కోసం కంపెనీ మార్కెట్ రెగ్యులేటరీ సెబీ వద్ద డిసెంబరు 2022లోనే ముసాయిదా సమర్పించినప్పటికీ, ఆగస్టు 2023లో దీనికి సంబంధించిన అనుమతులు వచ్చాయి. కంపెనీ తన షేర్ల ఎన్ఎస్ఇ, బిఎస్ఇలలో ఏకకాలంలో లిస్టింగ్ చేయాలని నిర్ణయించింది. కంపెనీ షేర్లు స్టాక్ మార్కెట్ లిస్టింగ్ నవంబరు 10నఉంటుందని తెలిసింది. ఈ కంపెనీని 2016లో భార్యాభర్తలు వరుణ్-గజల్ అలఘ్ కలిసి స్థాపించారు. అయితే 2022లో కంపెనీ యూనీకార్న్‌గా గుర్తింపుపొందింది. తాజా ఐపిఒ ద్వారా చాలా మంది పెట్టుబడి దారులు కంపెనీలో తమ వాటాలను విక్రయించాలని చూస్తున్నారు. తాజా ఐపిఒలో కంపెనీతన ఉద్యోగులకు కోటి రూపాయలు విలువైన షేర్లను రిజర్వ్ చేసింది. కంపెనీ వ్యాపారం విషయానికి వస్తే బ్యూటీ, బేబీకేర్, స్కిన్‌కేర్ ఉత్పత్తులను తయారుచేసి నేరుగా వినియోగదారులకు విక్రయిస్తోంది.

## '70 పని గంటల' వ్యాఖ్యను స్వాగతించిన జిందాల్



**న్యూఢిల్లీ, అక్టోబరు 28:** అభివృద్ధి చెందిన దేశాల సరసన భారత్ చేరాలంటే దేశ యువత వారానికి 70 గంటల చొప్పున పనిచేయాల్సిన అసవరం ఉందని ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి వ్యక్తం చేసిన అభిప్రాయంపై పలువురు ప్రముఖులు స్పందిస్తున్నారు. జెఎస్ డబ్ల్యూ చైర్మన్ సజ్జన్ జిందాల్ నారాయణమూర్తి అభిప్రాయానికి సానుకూలత వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని రోజుకు 14 నుంచి 16 గంటలు పనిచేస్తారని వెల్లడించారు. 'నారాయణ మూర్తి అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను. ఆయన మాట్లాడింది అంకితభావం గురించి. మనమంతా గర్వపడేలా 2047లో భారత్‌ను సూపర్‌పవర్‌గా మార్చాలి. వేగంగా అభివృద్ధి చెందుతున్న మనలాంటి దేశానికి వారానికి ఐదు రోజుల పని విధానం అవసరం లేదు. మన ప్రధాని మోడీ రోజూ 14 నుంచి 16 గంటలు పనిచేస్తున్నారు. నా తండ్రి రోజుకు 12 నుంచి 14 గంటలు సంస్థ ఎదుగుదలకు కేటాయించేవారు. నేను 10 నుంచి 12 గంటలు పనిచేస్తున్నా' అని జిందాల్ అన్నారు. మోడీ గతంలో చెప్పిన విషయాన్ని ఉదహరించారు. 'మన పనలో ఆనందాన్ని, దేశ అభివృద్ధిని చూడాలి. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన పరిస్థితులు, సవాళ్లు భిన్నమైనవి. ఆ దేశాల ప్రజలు వారానికి నాలుగు నుంచి ఐదు రోజులు పనిచేస్తున్నారు. వారి ముందు తరాలు సుదీర్ఘంగా పనిచేయడమే అందుకు కారణం. అందుకే వేరే దగ్గరి వర్క్ వీక్‌ను మనకు ప్రమాణంగా చూడలేం. భారత్‌కున్న అతిపెద్ద సానుకూలత యువతే. అందుకే భారత్‌కు సూపర్ పవర్ హోదా కోసం యువత విశ్రాంతి కంటే పనికే ప్రాధాన్యత ఇవ్వాలి. మనం పురోగతి చెందుతుంటే, వాటంతట అవే సౌకర్యాలు కూడా వస్తాయి. 2047 నాటికి దేశ యువత మన త్యాగాల ప్రయోజనాలను పొందుతారు' అంటూ అధిక పనిగంటల ప్రాముఖ్యతను జిందాల్ వివరించారు.

## బులియన్ మార్కెట్ కళకళ



**ముంబై, అక్టోబరు 28:** బంగారం ధరలు భగ్గున మండిపోతున్నాయి. ప్రపంచ పరిస్థితులతో అనూహ్యంగా యూటర్న్ తీసుకున్న గోల్డ్ ధరలు భారతీయ కొనుగోలుదారులను నిరాశకు గురిచేస్తున్నాయి. 22 క్యారెట్ల పసిడి ధరలు శనివారం 10 గ్రాములకు రూ.600 పెరిగాయి. దీంతో దేశంలోని ప్రధాన నగరాల్లో రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే, చెన్నైలో రూ.57,550, ముంబైలో రూ.57,400, ఢిల్లీలో రూ.57,550, కోల్‌కతాలో రూ.57,400, కేరళలో రూ.57,00, పుణెలో రూ.57,400, వడోదరలో రూ.57,450, జైపూర్‌లో రూ.57,550, కోయంబత్తూరులో రూ.57,550, నాసిక్‌లో రూ.7,430, మైసూర్‌లో రూ.57,400, గురుగామ్‌లో రూ.57,550, బళ్లారిలో రూ.57,400, నోయిడాలో రూ.57,550 వద్ద కొనసాగాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల బంగారం ధర 10గ్రాములకు రూ.660 మేర పెరిగింది. దీంతో చెన్నైలో రూ.62,780, ముంబైలో రూ.62,620, ఢిల్లీలో రూ.62,770, కోల్‌కతాలో రూ.62,620, కేరళలో రూ.62,620, పుణెలో రూ.62,620, వడోదలో రూ.62,670, జైపూర్‌లో రూ.62,770, కోయంబత్తూరులో రూ.62,780, నాసిక్‌లో రూ.62,650, మైసూరులో రూ.62,620, గురుగామ్‌ల రూ.62,770, బళ్లారిలో రూ.62,620, నోయిడాలో 62,770 రూపాయలుగా ఉన్నాయి. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల్లోని నగరాల్లో హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల పసిడి ధర 57,400 రూపాయలు, 24 క్యారెట్ల గోల్డ్ రేటు 62,620 రూపాయల వద్ద కొనసాగాయి. ఇక వెండి ధరలు కేజీకి 77,500 రూపాయలుగా ఉంది. ప్రస్తుతం ఉన్న స్థితిలో చాలా మంది బంగారం కొనాలా, వాయిదా వేసుకోవాలా అనే అయోమయంలో ఉన్నారు. యుద్ధ భయాలు కొనసాగుతున్న వేళ మరింత కాలం బంగారంలో పెట్టుబడులకు సరైన సమయం కాదని తెలుస్తోంది.


## వాణిజ్యం

## ప్రైవేటు బ్యాంకులకు ఆర్‌బిఐ ఆదేశం



**ముంబై, అక్టోబరు 28:** బోర్డులో ఎండీ, సిఇఒతోపాటు ఇద్దరు హోల్‌టైమ్ డైరెక్టర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్ని ప్రైవేటు బ్యాంకులు, విదేశీ బ్యాంకుల సబ్సిడరీలను ఆర్‌బిఐ కోరింది. వారసత్వ బదిలీకి వీలుగా ఈ సూచన చేసింది. బ్యాంకింగ్ రంగంలో పెరుగుతున్న సంక్లిష్టతల నేపథ్యంలో ప్రస్తుత, భవిష్యత్తులో రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు వీలుగా సమర్థవంతమైన సీనియర్ మేనేజ్‌మెంట్ బృందం అవసరమని గుర్తు చేసింది. 'ఇలాంటి సమర్థవంతమైన బృందాన్ని ఏర్పాటుచేయడం వల్ల నాయకత్వ బదిలీకి కూడా సాయపడుతుంది. ఎండీ, సిఇఒలకు సంబంధించి గరిష్ట వయసు నిబంధనల అమలుకు వీలు కల్పిస్తుంది' అని ఆర్‌బిఐ తన తాజా ఆదేశాల్లో పేర్కొంది. కార్యకలాపాల స్థాయి, వ్యాపారం, సంక్లిష్టతలు, ఇతర అంశాల ఆధారంగా బోర్డులో గరిష్టంగా ఎంత మంది హోల్‌టైమ్ డైరెక్టర్లు ఉండాలనే అంశాన్ని బ్యాంకుల బోర్డులు నిర్ణయించుకోవచ్చని పేర్కొంది. హోల్‌టైమ్ డైరెక్టర్లకు సంబంధించి ప్రస్తుత బ్యాంకు బోర్డులు కనీస అవసరాలకు అనుగుణంగా లేవంటూ, ఇక్కడినుంచి నాలుగునెలల్లోగా హోల్ టైమ్ డైరెక్టర్ల నియామకం విషయమై ప్రతిపాదనలను సమర్పించాలని కోరింది.

## వన్‌ప్లస్, రెడ్‌మీ స్మార్ట్‌టివిల విక్రయాలు బంద్!



**ముంబై, అక్టోబరు 28:** చైనీస్ స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థలు వన్ ప్లస్, రెడ్‌మీలు భారత్‌లో తమ స్మార్ట్‌టివిల ఉత్పత్తి, అమ్మకాలను నిలిపి వేయనున్నట్లు ఒక నివేదిక పేర్కొంది. దీనికి గల కారణాలు ఇంకా స్పష్టంగా తెలియలేదు. అయితే కంపెనీల అధికారులు ఈ విషయంపై ఇంకా ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. పరిశ్రమ వర్గాలు పేర్కొన్న దాని ప్రకారం, ఇండియాలో స్మార్ట్ టెలివిజన్ విభాగంలో ఈరెండు కంపెనీలు కూడా మంచి మార్కెట్‌ను కలిగి ఉన్నాయి. అయి నా కూడా తమ ఉత్పత్తి, అమ్మకాలను నిలిపివేయాడానికి నిర్ణయించుకున్నాయని తెలిపాయి. మొదటగా భారత్‌లో స్మార్ట్ ఫోన్ విభాగంలో అడుగుపెట్టిన వన్‌ప్లస్, రెడ్‌మీ కంపెనీలు స్మార్ట్‌టివి విభాగంలోకూడా బాగారాణిస్తున్నాయి. 2022లో కౌంటర్ పాయింట్ రీసెర్చ్ అధ్యయనం ప్రకారం, వన్‌ప్లస్ గత సంవత్సరం వేగంగా అభివృద్ధి చెందుతున్న స్మార్ట్‌టివి బ్రాండ్‌లలో ఒకటి. మరోవైపు షావోమీ కూడా 2022లో దేశంలో స్మార్ట్‌టివిల మార్కెట్లో మెరుగైన స్థానంలో ఉంది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, డిస్నీ ప్లస్‌హాట్‌స్టార్ వంటి స్ట్రీమింగ్ సేవలకు డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో స్మార్ట్ టివిలకు కూడా ఎక్కువగా గిరాకీ ఉంది. ఈ సమయంలో రెండు కంపెనీలు కూడా భారత్‌నుంచి నిష్క్రమించడం అతి పెద్ద విషయం. స్మార్ట్‌టివిల విభాగంలో భారత్ నుంచి వైదొలగినప్పటికీ స్మార్ట్‌ఫోన్ల విభాగంలో మాత్రం ఉత్పత్తి, అమ్మకాలను కొనసాగించనున్నాయని నివేదిక పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.